శ్రీరస్తు.

నామహేశ్వరసేవకాగ్రేసర

కేశ్వర ప్రోక్తమయిన

అభినయదర్పణము.

ఇది

భరతశాస్త్రాభిలాషులగు నిఖిలరసికులకును ప్రియంబుగా

మహారాజరాజశ్రీ,

విడవలపాటి-సుబ్బరామయ్యసెట్టిగారి ప్రేరణమున

గ్రంథాంతరములయందలి ఉదాహరణములను జేర్చి,

తెనుఁగుతాత్పర్యములతోడ

భరతవిద్యాపాదన ప్రవీణులగు,

శ్రీమాన్

సీవామంగలం-తిరువేంకటాచార్యులవారిచే

రెండవమారు,

ముద్రింపింపఁబడియెను.

[illegible]:

THE EMPRESS OF INDIA PRESS.

1887.

విషయము తెలపడును కనుకను,నాయికానాయక వ్యాపారములు జ్ఞాన
పదార్థమునందు గురుశిష్యులయొక్క సేవ్యసేవకభావబోధకములేగాని
యితరములుకావు అని బ్రహ్మాదులచేత చెప్పబడియున్నది కనుకను,ధర్మా
ర్థకామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములకును సాధకమును,
సర్వోత్కృష్టమును దేవతాదికర్తృకమునునైన యీభరతశాస్త్రము
ఎల్లవిధములచేతను మనకు పరిగ్రహణీయమును అభ్యసనీయమునగు
ను. అనివిచారించి, కాలానుసారముగా దినదినక్షీణదశనొందుచున్న
దీనినియథోచితప్రచారమునకు తేదలచి, భరతకర్తలలో నొకరగునం
దికేశ్వరునిచేత జెప్పడిన యభినయదర్పణము అను గ్రంథమును తొలుత
ముద్రింపించిప్రకటించితిమి. అయినను అది యెల్లవారికి తేటతెల్లముగా
దెలియక యుండుటంబట్టి రా॥ శ్రీ॥ విడవలపాటి సుబ్బరామసెట్టిగారు
అనువైశ్యశిఖామణి ప్రేరేపణవలన, పతాకాదిముఖ్యహస్తముల స్వరూ
పములను దెలిపెడి చిత్రపుగురుతుల నాయాహస్తముల లక్షణశ్లోక
ములకు మొదట జేర్చియు, గ్రంథాంతరములందు చెప్పబడిన ఆయాహ
స్తముల యుత్పత్తికాలము, ఋషిదేవతాజాతి వర్ణములు, మొదలగు
వానిగూర్చియు, విశేషసంయుత హస్తములను, ప్రసిద్ధరాజుల హస్త
ములను, పుణ్యానదుల హస్తములను, అశ్వత్థాది వృక్షహస్తములను,
సింహాదిమృగహస్తములను, హంసాదిపక్షి హస్తములను, నక్రాదిజల
జంతుహస్తములను, శిరోభేదాద్యనేక విషయములను సంగ్రహించియు
నిట్టుచేరిన నన్నూటయెనిమిది విషయములను తెలుపునట్టి శ్లోకములకు
స్త్రీబాలకాదులకు గూడ తేటగా దెలియునట్లుసులభములైన మాటల
తో తెనుగు తాత్పర్యమువ్రాసి రెండవమారు ముద్రింపించితిమి.

ఇదిగాక అభినయమునందు నవరసములుమొదలగువానిని దెలు
పదగిన భరతరసప్రకరణమనెడి గ్రంథమును నిట్లే తెనుగు తాత్పర్యము
తో మాచేతముద్రింపబడియున్నది.

మరియు దీనికిలక్ష్యభూతంబుగ భరతశాస్త్రప్రవీణులనురాజమ
న్నారు గుడిసభాపతయ్యగారు రచియించిన పదములను ఉపోద్ఘాతము,
రాగము, తాళము, నాయిక, నాయకుడు, రసము, సంచారీభావము,
అలంకారము, అందుల కుదాహరణముగా రసమంజరిశ్లోకమును క్రమ
ముగాగూర్చి యచ్చువేయించి యున్నారము కనుక రసజ్ఞులగు సత్పు
రుషులెల్లను ఇంకనునిట్టికార్యములను జేయ మాకు ఇతోధికోత్సాహ
ముకలిగింతురని నమ్ముచున్నారము. ఇట్లు,

శ్రేయోభిలాషి-నీడామంగలం-మాడభూషి-తిరువేంకటాచార్యులు.

శ్రీసంతానరామపరబ్రహ్మణేనమః.

పీఠిక.

శ్రీమత్సకల భువనకర్త్రయైన శ్రియఃపతికిం బ్రియతమంబై నిఖిల రసికజనాహ్లాదభాజనంబై సర్వలోక వ్యాపకంబై విలసిల్లెడి భరతశాస్త్రము, శ్లో॥ శంభుర్గౌరీతథా బ్రహ్మామాధవో నందికేశ్వరః। దత్తిలో కోహళశ్చైవయాజ్ఞవల్క్యశ్చనారదః॥ హనూమాన్విఘ్నరాజశ్చ షణ్ముఖోథబృహస్పతిః। అర్జునో రావణశ్చైవ కన్యాబాణసుతాతథా॥ ఏతే భరతకర్తారో భువనేషుప్రకీర్తితాః॥ అనగా, శివుడు, పార్వతి, బ్రహ్మ, విష్ణువు, నందికేశ్వరుడు, దత్తిలుడు- కోహళుడు, యాజ్ఞవల్క్యుడు, నారదుడు, ఆంజనేయుడు, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యుడు, బృహస్పతి, అర్జునుడు, రావణుడు, ఉషాకన్యక అనువారు భరతశాస్త్రకర్తలు అని లోకములయందు కొనియాడబడుచున్నారు. అనునీయర్థముగలప్రమాణశ్లోకములచేత వన్నెకెక్కియున్నది. అట్లుండియు ప్రకృతమునందుమనవారందరును అభినయవిద్యను సాధారణవిద్యలలో నొకటిగాదలచి యాదరింపకపోవుటయేగాక, అదికేవల పామరరంజక విద్యయనియు, శిష్టులకు పరిగ్రహణీయముకాదనియు, నాట్యప్రవర్తకులకేయభ్యసనీయమనియు నుల్లంఘించి యున్నారనుట యెల్లవారికిని తెల్లమేకదా? మోక్షసాధకమగు యోగశాస్త్రమును బోలినయీశాస్త్రము ఇట్టిదశకువచ్చుటకు నాయికానాయక వ్యాపారములను తదంగములయినయితరవిషయములను జూపిధర్మమునందు ప్రవృత్తి గలుగజేయుటయేగాక గూఢార్థప్రదర్శకమునై, ఆంగికాభినయమువలన రసికులగు నభిజ్ఞులకు నానందప్రదమై యట్టిరసికాగ్రగణ్యులచే నాయభినయవిద్యాప్రవీణులు సన్మానింపబడు విషయము కేవలనటీప్రేష్యముగా నెన్నబడుటయు, జనులమనసులందు దోచువిషయములను అంగచలనాదులచే దెలిసికొనుటవలన కామవికారము కలుగుననుభ్రాంతియును కారణములగుచున్నవి. అట్లుగాక సూక్ష్మదృష్టిచే చక్కగావిచారించునెడల ఈశాస్త్రము శృంగారరసాధిష్ఠాన దేవతయు లోకజనకుడునగు శ్రీకృష్ణదేవుని లీలావినోదములను ఆయారసానుభవములతోడనూహించి తెలిసికొనుటవలన బ్రహ్మజ్ఞానమును, అజ్ఞానమువలన చూడబడునవియన్నియు అస్థిరములయిన వ్యాపారములు అనుతాత్పర్యమును, ఆతాత్పర్యముచేత అట్టివ్యాపారములందు విరక్తియు, శాంతిదాంత్యాది విశిష్టగుణములు నుజనింపగానిత్యసుఖ ప్రదమయిన బ్రహ్మానందమును బొందించు నను

విషయసూచిక.

౮- రౌద్రవ్యభిచారిణామానుకూల్యం.


శ్లో॥ హర్షోసూయాతథాగర్వ ఉత్సాహోమదఏవచ।
చాపల్యముగ్రతాచేతి రౌద్రేభావాఃప్రకీర్తితాః॥౭౦౬

తా॥ హర్షము, అసూయ, గర్వము, ఉత్సాహము, మదము, చాపల్యము, ఉగ్రత్వము, ఈభావములు రౌద్రరసమందుగలుగును. ...

శ్లో॥ రామాదేర్వ్యాదికారణోపజనితః కార్యైఃప్రతీతింగతః
సంపుష్టస్సహకారిభి ర్జనయతిస్థాయీసుఖంవాసుఖం।
భావానామనువర్ణనానుకరణైః కావ్యేపినాట్యేపిచ
వ్యక్తోయంతునిరాశ్రయస్సుఖకరస్సైర్వైరసశ్చర్వ్యతే॥౭౦౭

తా॥ ఆలంబనభూతనాయికానాయకులమనస్సునకారణముచేగలిగినదై కార్యములయినఅనుభావములచే జ్ఞానవిషయమునుబొంది సహకారులవ్యభిచారిభావములచేపోషింపబడినస్థాయి సంభోగశృంగారమునందు సుఖమునువిప్రలంభశృంగారమందుదుఃఖమును గలుగజేసి భావములఅనువర్ణనానుకరణములచే కావ్యమందును నాట్యమందును వ్యక్తమై నిరాశ్రయమై సుఖకరమైనరసము రసికులచేనాస్వాదింపబడుచున్నది.

ఇతిభరతరసప్రకరణంసంపూర్ణం.



శుభమస్తు.

శ్రీహయగ్రీవాయనమః

నన్దికేశ్వరప్రోక్తాఽభినయదర్పణమ్.

ఇష్టదేవతాప్రార్థనా.

శ్లో॥ ఆఙ్గికంభువనంయస్య వాచికంసర్వవాఙ్మయమ్।
ఆహార్యంచన్ద్రతారాఽది తన్నమస్సాత్త్వికంశివమ్॥

తా॥ లోకము, శివునియొక్క ఆఙ్గాభినయమో; వాఙ్మయమునైనవి యెల్లశివుని యొక్క వాచికాఽభినయమో; చంద్రతారాదులు శివునియొక్క ఆహార్యాఽభినయమో; అటువంటి సత్త్వప్రధానుండైన శివునికి నమస్కరించెదను.

ఇంద్రఉవాచ॥ శ్లో॥ కైలాసాఽచలవాసాయకరుణారససిన్ధవే।
నమోఽస్తునందికేశాయ నాట్యశాస్త్రాఽర్థదాయినే॥

తా॥ కైలాసపర్వతనిలయుడును దయాసముద్రుడును నాట్యశాస్త్రార్థప్రదుడునైన నందికేశ్వరునికి నమస్కరించెదను.

నన్దికేశ్వరఉవాచ॥ శ్లో॥ స్వాగతంతేసురాఽధీశకుశలంత్రిదివౌకసామ్।
కిమర్థమాగతంబ్రూహిభవతామమసన్నిధౌ॥

తా॥ ఓయింద్రుడా? నీరాకమంచిది, స్వర్గవాసులందరును క్షేమమా? నాదగ్గరకేమిటికివచ్చితివి చెప్పుము.

ఇన్ద్రఉవాచ॥ శ్లో॥ త్వదీయకృపయాపూర్వం నాట్యశాలామలఙ్కృతామ్।
త్వదీయనర్తకస్సోఽయంత్వత్కృపా మభివాఞ్ఛతి॥

తా॥ ఓయినందికేశ్వరుడా ? తొల్లినీకృపారసముచే నలంకరింపబడిన నర్తనశాలాఽధిపతియైన యానీదాసుడగు నర్తకుడు నీదయను గోరివచ్చియున్నాడు.

నన్దికేశ్వరఉవాచ॥ శ్లో॥ మయావిధేయంకింతస్యవదవాసవతత్త్వతః॥

తా॥ ఓయింద్రుడా ? వానికి నాచేతజేయదగినది యేమున్నది-దాని నిజముగ జెప్పుము.

ఇన్ద్రఉవాచ॥ శ్లో॥ దైతేయనాట్యశాలాయాంనర్తకోనటశేఖరః।
తంవిజేతుమయంనాట్య విన్యాసైఃక్రమవేదిభిః,
భవద్విరచితంగ్రంథం భరతాఽర్ణవమిచ్ఛతి॥

తా॥ అసురనాట్యశాలయందు నటశేఖరుడనెడునటుడుగలడు-వానినాట్యక్రమములను దేటపరచు విన్యాసములచే జయించుటకు మీచేరచియింపబడిన భరతార్ణవమనెడుగ్రంథము నపేక్షించుచున్నాడు.

నన్దికేశ్వరఉవాచ॥ శ్లో॥ చతుస్సహస్రసంఖ్యాతైర్గ్రంథైశ్చపరిపూరితమ్।
భరతాఽర్ణవశాస్త్రన్తు సుమతే శృణునాదరమ్॥

తా॥ ఓయింద్రుడా నాలుగువేలగ్రంథములుగల భరతార్ణవమనెడు గ్రంథమును జెప్పెదను-నీవత్యంత ప్రీతిగలవాడవై వినుము.

ఇన్ద్రఉవాచ॥ శ్లో॥ నన్దికేశదయామూర్తేవిస్తరాత్సంవిహాయమే।
సంక్షిప్యనాట్యశాస్త్రార్థంక్రమపూర్వముదాహర॥

తా॥ దయామూర్తివైన నందికేశ్వరుడా? ఈగ్రంథమునుసంగ్రహించినాట్యశాస్త్రసూక్ష్మార్థములను యథాక్రమముగా నాకుజెప్పుము.

నన్దికేశ్వరఉవాచ॥ శ్లో॥ వదామిసుమతే దేవసంక్షిప్యభరతార్ణవమ్।
దర్పణాఖ్యమిదంసూక్ష్మమవధారయసాదరమ్॥

తా॥ ఓయింద్రుడా? భరతార్ణవమనెడుగ్రంథమును సంగ్రహించి కొంచెముగా జేయబడినదర్పణమనునీగ్రంథమును జెప్పెదను-దీనినాదరణగలవాడవైవినుము.

శ్లో॥ నాట్యంనృత్తంనృత్యమితిమునిభిఃపరికీర్తితమ్॥

తా॥ ఓయింద్రుడా ? ఇది ఋషులచే నాట్యము నృత్తము నృత్యము అనిమూడు విధములవిభాగించి జెప్పబడియున్నది.

శ్లో॥ నాట్యంతన్నాటకేష్వేవ యోజ్యంపూర్వకథాయుతమ్॥

తా॥ నాట్యమనునది యెట్టిదనగా-నాటకమునందు పూర్వకథతోడ వినియోగింపబడునది.

శ్లో॥ రసభావవిహీనంతు నృత్తమిత్యభిధీయతే॥

తా॥ నృత్తమనగా-రసభావములచేత తక్కువపడినదై తాళలయానుగుణ్యమై యుండునది

శ్లో॥ రసభావవ్యఞ్జకాఽదియుతంనృత్యమితీర్యతే॥

తా॥ నృత్యమనగా-రసము, భావము, మొదలగువానితో కూడియుండునది.

శ్లో॥ ఏతత్త్రియంద్విధాభిన్నంలాస్యతాణ్డవసంజ్ఞికమ్॥

తా॥ ఈనాట్యనృత్తనృత్యములు మూడును మరలలాస్యమనియు, తాండవమనియు రెండువిధములుగా విభజింపబడియున్నవి.

శ్లో॥ సుకుమారంతుతల్లాస్య ముద్ధానంతాణ్డవంవిదుః॥

తా॥ కూర్చుండియభినయించునట్టివి యెల్లనులాస్యమనియు, నిలిచియభినయించునవి యెల్లనుతాండవమనియు తెలియదగినది

శ్లో॥ ద్రష్టవ్యేనాట్యనృత్యేచ పర్వకాలేవిశేషతః॥

తా॥ నాట్యనృత్యములు రెండును పర్వకాలములయందు తప్పకచూడదగినవి. అది శ్రేయస్కరమనుట.

శ్లో॥ నృత్యంతత్రనరేన్ద్రాణా మభిషేకేమహోత్సవే । యాత్రాయాం దేవ
యాత్రాయాంవివాహే ప్రియసఙ్గమే । నగరాణామగారాణాం ప్రవే
శేపుత్రజన్మని । శుభార్థిభిఃప్రయోక్తవ్యం మాఙ్గళ్యంసర్వకర్మసు॥

తా॥ మీదజెప్పబడినమాటలలో మూడవదియగు నృత్యము మేలుకోరినవారిచే పట్టాభిషేకము, తిరునాళ్ల, ఊరేగింపు, దేవునియూరేగింపు, పెండ్లి, మిత్రసభ, పురప్రవేశము, గృహప్రవేశము, పుత్రోత్సవము వీనియందుజరుపవలయును.

శ్లో॥ ఋగ్యజుస్సామ వేదేభ్యోవేదాచ్చాఽథర్వణాత్క్రమాత్ । పాఠ్యం
చాఽభినయంగీతంరసాన్ సఙ్గృహ్యపద్మభూః ॥ వ్యరీరచచ్ఛాస్త్రమి
దం ధర్మకామాఽదిశిక్షితమ్ । దుఃఖార్త్తి శోకనిర్వేద ఖేదవిచ్ఛేద
సాధనమ్ । అపిబ్రహ్మపరానన్దాదిదమప్యధికంమతమ్॥

తా॥ పూర్వకాలమునందు బ్రహ్మదేవుడు ఋగ్వేదమునుండి వాద్యమును, యజుర్వేదమునుండి యభినయమును, సామవేదమునుండి గానమును, అథర్వణవేదమునుండి రసములను, సంగ్రహించి యీశాస్త్రమును చేసెను. ఇది ధర్మార్థకామమోక్షములను ఇచ్చునదియు కాక దుఃఖము, ఆర్త్తి, శోకము, నిర్వేదము, ఖేదము, మొదలైనవానిని పోఁగొట్టునదియు ఆగుచు మరియు బ్రహ్మానందమునకంటె ఎక్కువయానందమును గలుగజేయునది. కలహ, వస్తునాశ, ప్రయత్నభంగాదులచేత గలుగునది దుఃఖము. ఇతరులుచేయు హింసాదులచేత గలుగునది ఆర్త్తి. మరణముమొదలగువానిచేత సంభవించునది శోకము. తనకిష్టవస్తుప్రాప్తికానపుడును సాహసహీనతతోఁచినపుడును కలుగునది నిర్వేదము. గతశోకకృత్యములను తలచినపుడు పుట్టునదిఖేదము.

శ్లో॥ తత్రనృత్యం మహారాజసభాయాం కల్పయేత్సదా॥

తా॥ ఈమీదజెప్పిన మాటియందును నృత్యము మహారాజసభలో నెల్లప్పుడును సంతోషముతో నడపుచుండవలయును.

సభాలక్షణమ్.

శ్లో॥ సభాకల్పతరుర్భాతి వేదశాఖోపశోభితః । శాస్త్రపుష్పసమాకీర్ణో విద్వ
ద్భ్రమరసంయుతః॥

తా॥ సభయనెడికల్పవృక్షము వేదములనెడి కొమ్మలచేత ప్రకాశించునదియు, శాస్త్రములనెడి పుష్పములచేత నిండుకొన్నదియును, విద్వాంసులనెడి తుమ్మెదలతోఁగూడినదియునై వెలుగుచున్నది.

శ్లో॥ సత్యాచార సభాగుణోజ్జ్వలసభాసద్ధర్మకీర్తిస్సభా । వేదాలఙ్కృత రా
జపూజితసభా వేదాన్త వేద్యాసభా । వీణావాణివిశేషలక్షిత సభావిఖ్యా
తవీరా సభా । రాజద్రాజకుమార శోభితసభారాజత్ప్రకాన్తిస్సభా॥

తా॥ సత్యముతప్పక నడపువారుగలదియును, సద్గుణములచే మెరయునదియును, మంచిదర్శనమును కీర్తియుంగలిగినదియు, వేదము చదివినరాజులచేతపూజింపబడినదియు, వేదాంతము నెరిగినదియు, వీణాగానము, వాచికగానము మొదలగువానితో గూడినది

యు, ప్రసిద్ధవీరులు గలదియు, తేజస్సుచేత వెలుగుచున్న రాజకుమారులచేత ప్రకాశించు నదియు, ప్రకాశించుచున్న కాంతిగలదియు సభ అనబడును. అనగా సభయనునది యి న్నిలక్షణములనుగలదయి యుండవలయుననుట.

శ్లో॥ విద్వాంసః కవయోభట్టాః గాయకాః పరిహాసకాః।
ఇతిహాసపురాణజ్ఞాస్సభా సప్తాఙ్గలక్షణమ్॥

తా॥ విద్వాంసులు, కవులు, పెద్దలు, పాఠకులు, పరిహాసకులు, ఇతిహాసములను తెలిసినవారు, పురాణములను తెలిసినవారు అనునవియేడునుసభయొక్క యేడుఅంగము లు అగును

సభానాయకలక్షణమ్.

శ్లో॥ శ్రీమాన్ ధీమాన్ వివేకీ వితరణ నిపుణోగానవిద్యాప్రవీణః। సర్వజ్ఞః కీర్తి శాలీసరసగుణయుతో హావభావేష్వభిజ్ఞః। మాత్సర్యాఽద్యైర్విహీ నశ్చప్రకృతిహితసదాఽచారశీలోదయాళుః। ధీరోదాత్తః కలావాన్ నృపనయచతురోసౌసభానాయకస్స్యాత్॥

తా॥ సంపదగలవాడును, మంచిబుద్ధిమంతుడును, యుక్తాయుక్త వివేకముగల వాడును, దానశీలుడును, గానవిద్యయందు నేర్పుగలవాడును, అన్నియు తెలిసినవా డును, కీర్తిచేత ఒప్పినవాడును, సరసగుణములుగలవాడును, హావభావములయందలి తె లివిగలవాడును, మాత్సర్యాది దుర్గుణములులేనివాడును, ఆయాకాలమునకుదగిన మం చినడవళ్లనెరిగినవాడును, దయగలవాడును, ధీరోదాత్తుడును, విద్వాంసుడును, రా జనీతియందు చతురుడును, అగువాడు సభానాయకుడు అగును. బుద్ధియనగా అప్పటికి తోచునట్టిది॥ శ్లో॥ గ్రీవారేచక సంయుక్తో భ్రూనేత్రాఽదివిలాసకృత్। భావఈషత్ప్ర కాశోయస్సహావఇతికథ్యతే॥ అనగా మనోగతభావమును సంజ్ఞమొదలగు వానిచేదెలు పుటహావము॥ శ్లో॥ నిర్వికారస్య చిత్తస్యభావస్స్యాత్ప్రథమవిక్రియా॥ వికారరహిత చిత్తము నకునత్యంతవికారముకలుగుటభావము॥ శ్లో॥ గమ్భీరస్సారసమ్పన్నః కృపావానవికత్థ నః। పరకీయగుణగ్రాహీధీరోదాత్తస్సకథ్యతే॥ గంభీరుడనుఅనగా కోపసంతోషము లను అభినయాదికృత్యములచే దెలుపునట్టివాడును, దేహబలము గలవాడును, పరులదుఃఖ మునుజూచి యోర్వలేనివాడును, తన్నుదాబొగడుకొననివాడును, ఇతరులగుణములను తెలిసికొనువాడు నైనవాడు ధీరోదాత్తనాయకుడు.

మన్త్రిలక్షణమ్.

శ్లో॥ ఏధానస్థిరభాషిణోగుణపరాశ్శ్రీమద్యశోలమ్పటాః। భావజ్ఞాగుణదోష భేదనిపుణాశ్శృంగారలీలారతాః। మధ్యస్థానయకోవిదాస్సహృద యాస్సత్పణ్డితాభాన్తితే। భూపాభేదవిచక్షణాస్సుకవయోయస్యప్ర భోర్మన్త్రిణః॥

తా॥ మాటనిలుకడగలవారును, సద్గుణములను గ్రహించువారును, భావము తెలి సికొనువారును, గుణదోషములను పరిశీలించుటయందు సమర్థులును, శృంగారలీలాసక్తు లును, స్వజనపక్షపాతములేనివారును, నీతిపరిజ్ఞానులును, మంచిమనస్సుగలవారును,

మంచిపండితులును, రాజులయొక్క అభేదవర్తనమునందు చతురులును, పండితులును, అగుమంత్రులు ఏప్రభువుదగ్గరగలరో యాప్రభువు న్యాప్తిపొందగలవాఁడు.

రఙ్గలక్షణమ్.

శ్లో॥ ఏవంవిధస్సభానాయకః ప్రాఙ్ముఖో నివసేత్సదా।
వసేయుః పార్శ్వతస్తస్య కవిమన్త్రిసుహృజ్జనాః॥

తా॥ ఇట్లు సభానాయకుఁడు సంతోషముతో తూర్పుముఖముగా కూర్చుండఁగా వానిప్రక్కలను, కవి, మంత్రి, సుహృజ్జనము లుండవలయును.

శ్లో॥ తదగ్రేనటనంకార్యంతత్స్థలంరఙ్గముచ్యతే।

తా॥ ఆరాజునకెదుట నటనము చేయవలయును. ఆస్థలము రంగమనబడును.

శ్లో॥ రఙ్గమధ్యస్థితేపాత్రే తత్సమీపేనటోత్తమః। దక్షిణే తాళధారీచ పార్శ్వద్వయే మార్దఙ్గికః। తయోర్మధ్యేగీతకారశ్శ్రుతికారస్తుపృష్ఠతః।
ఏవంతిష్ఠేత్క్రమేణైవనాట్యాఽరఙ్గసఙ్గమే।

తా॥ రంగమంటపమునడుమ పాత్రముండఁగా దానిచెంతను నటోత్తముఁడును, కుడితట్టు తాళగాఁడును, ఇరుప్రక్కలను మద్దెలగాఁడును, వారినడుమ పాత్రమునననుసరించి గాయకులును, వారికివెనుక శ్రుతిపోయువాఁడును, వరుసగానుండవలయును.

పాత్రలక్షణమ్.

శ్లో॥ తన్వీరూపవతీశ్యామా పీనోన్నతపయోధరా। ప్రగల్భాసరసాకాన్తా కుశలాగ్రహమోక్షయోః॥ చారుతాళలయాఽభిజ్ఞా మణ్డలస్థానపణ్డితా। హస్తాఽఙ్గస్థాననిపుణాకరణేషువిలాసినీ॥ విశాలలోచనాగీతవాద్యతాళాఽనువర్తినీ। పరార్ధ్యభూషాసమ్పన్నాప్రసన్నముఖపఙ్కజా॥ నాఽతిస్థూలానాఽతికృశానాఽత్యుచ్చానాఽతివామనా। ఏవంవిధగుణోపేతా నర్తకీసముదాహృతా॥

తా॥ నటించెడు పాత్రము రూపమువతియు, యౌవనమధ్యస్థురాలును, బలిసినిక్కిన పాలిండ్లుగలదియు, ప్రౌఢత్వముగలదియు, రసికురాలును, సొగసుగలదియు, పట్టువిడుపులందు సమర్థురాలును, తాళలయగతులను దెలిసినదియు, మండలస్థానన్నృత్యమందు పండితురాలును, హస్తవిన్యాసాంగ విన్యాసములయందు నేర్పుగలదియు, అవయవచాకచక్యముగలదియు, విశాలములగు కన్నులుకలదియు, గీతవాద్యతాళములననుసరించినడచునదియు, వెలగలసొమ్ములు ధరించినదియు, తేటనైనముఖముగలదియు, మిగులలావైనదిగాని మిగులపొడువైనదిగాని మిగులచిక్కినదిగాని మిగులపొట్టిదిగాని కానిదియు నైయుండవలెను.

అపాత్రలక్షణమ్.

శ్లో॥ పుష్పాక్షీ కేశహీనాచపీనోష్ఠీలమ్బకస్తనీ। అతిస్థూలాఽప్యతికృశాఽప్యత్యుచ్చాఽప్యతివామనా॥ కుబ్జాచస్వరహీనాచ వేశ్యా నాట్యవివర్జితా॥

తా॥ పూలుపడియున్న కన్నులుగలదియు, తలవెండ్రుకలు లేనిదియు, బలిసిన పెదవులుగలదియు, వ్రేలబడిన స్తనములు గలదియు, మిక్కిలి బలిసినదియు, మిక్కిలి చిక్కినదియు, మిక్కిలి పొట్టినదియు, గూనుగలదియు, హీనస్వరముగలదియు, అగువేశ్య నాట్యమునకు తగినది గాదు.

కిఙ్కిణీలక్షణమ్.

శ్లో॥ కిఙ్కిణీర్ఘకాంస్యరచితాః తామ్రేణరజతేనవా। సుస్వరాశ్చసురూపాశ్చసూక్ష్మానక్షత్రదేవతాః ॥ బద్ధయేన్నీలసూత్రేణగ్రన్థిభిశ్చ సమన్వితమ్॥ శతద్వయంశతంవాఽపిపాదయోర్నాట్యకర్మణి । శతంవాదక్షిణే పాదేద్విశతంవామపాదకే॥

తా॥ గజ్జెలుకంచువిగానైనను, రాగివిగానైనను, వెండివిగానైనను, ఉండవలయును. అవి మంచిస్వరముగలవిగాను అందమయినవిగాను చిన్నవిగాను ఉండవలెను. అట్టి నక్షత్రాధిదేవతలుగల గజ్జెలను నల్లదారమునగ్రుచ్చి గజ్జెగజ్జెకు ముడివేయవలయును. నాట్యమాడెడి కాలములయందు పాత్రము కాళ్లలో ఇన్నూరిన్నూరుగాని నూరు నూరుగాని యుండవలయును. లేక కుడికాలియందు నూరును ఎడమకాలియందిన్నూరునైన నుండవలయును.

నటలక్షణమ్.

శ్లో॥ రూపవాన్మధురాఽభాషీ కృతీవాగ్మీపటుస్తథా। కులాఙ్గనాసుతశ్చైవశాస్త్రజ్ఞోమధురస్వరః ॥ గీతవాద్యాఽదినృత్యజ్ఞో సిద్ధకగిప్రతిభానవాన్ । ఏతాదృశగుణైర్యుక్తో నటఇత్యుచ్యతేబుధైః॥

తా॥ చక్కనివాడును, ఇంపుగమాటలాడువాడును, పండితుడును, మాటకారియు, సమర్థుడును, కులాంగనాసుతుడును, భరతశాస్త్ర పరిజ్ఞానముగలవాడును, మంచి శారీరముగలవాడును, గానవాద్య నృత్యాదులలో పూర్ణజ్ఞానముగలవాడును, పట్టుగలిగినవాడును, కల్పనాశక్తిగలవాడు నగుజనుడు పెద్దలచేత నటుడని చెప్పబడుచున్నాడు.

పాత్రబహిర్ప్రాణలక్షణమ్.

శ్లో॥ మృదఙ్గశ్చసుతాళాచ వేణుగీతిస్తతశ్శ్రుతిః।ఏకవీణాకిఙ్కిణీశ్చగాయకశ్చసువిశ్రుతః ॥ ఇత్యేవమన్వయజ్ఞైశ్చ పాత్రప్రాణాబహిస్స్మృతాః॥

తా॥ మృదంగము, మంచినాదము గలతాళములు, పిల్లనగ్రోవి, పాట, శ్రుతి, వీణ, గజ్జెలు, ప్రఖ్యాతుడైన నటుడు, ఇవి నాట్యమాడెడు పాత్రమునకు బహిర్ప్రాణములని చెప్పబడును.

అన్తర్ప్రాణలక్షణమ్.

శ్లో॥ జవస్థిరత్వరేఖాచ భ్రమరీదృష్టిరశ్రమః ।
మేధాశ్రద్ధావచోగీతి స్స్వన్తర్ప్రాణాదశస్మృతాః॥

తా॥ వడి, నిలుకడ, సమత్వము, చపలత్వము, చూపు, శ్రమములేమి, బుద్ధి, శ్రద్ధ, మంచిమాటలు, పాట ఈ పదియును అంతఃప్రాణము లనబడును.

నీచనాట్యలక్షణమ్.

శ్లో॥ అకృత్వాప్రార్థనం పాత్ర మాచరేద్యదినాట్యకమ్ ।
తన్నాట్యం నీచమిత్యాహుర్నాట్యశాస్త్రవిచక్షణాః ॥

తా॥ నటించెడి పాత్రము ఇష్టదేవతాప్రార్థనము మొదలగువానిని చేయకయే చేయునాట్యము నీచనాట్యమని నాట్యశాస్త్రజ్ఞులు చెప్పుదురు.

నీచనాట్యదర్శనఫలమ్.

శ్లో॥ నీచపాత్రకృతం నాట్యం యదిః పశ్యన్తి మానవాః ।
పుత్రహీనా భవిష్యన్తి జాయన్తే పశుయోనిషు ॥

తా॥ నాట్యవర్జితపాత్రచే చేయబడిన నాట్యమును జూచిన జనులు పుత్రహీనులై పశుయోనియందు జనింతురు.

నాట్యక్రమమ్.

శ్లో॥ తస్మాత్సర్వం సమాలోక్య పూర్వైర్యదుదాహృతమ్।
దేవతాప్రార్థనాదీని కృత్వా నాట్యముపక్రమేత్॥

తా॥ ఆకారణమువలన పూర్వులచేత నాట్యవిషయమునందు ఏమేమి చెప్పబడియున్నవో, వానినెల్లను చక్కగాచూచి తెలిసికొని దేవతాప్రార్థనాదులనుచేసి నాట్యమునకు ప్రారంభింపవలయును

శ్లో॥ కణ్ఠేనాలమ్బయేద్గీతం హస్తేనార్థం ప్రదర్శయేత్।
చక్షుర్భ్యాం దర్శయేద్భావం పాదాభ్యాం తాళమాచరేత్॥

తా॥ నటించుపాత్రము కంఠముచేత గానమును హస్తాభినయముచే దానియర్థమును నేత్రములచే అందలి భావమును కాళ్లతో తాళమును నడపవలయును.

శ్లో॥ యతో హస్తస్తతో దృష్టిర్యతో దృష్టిస్తతో మనః।
యతో మనస్తతో భావో యతో భావస్తతో రసః॥

తా॥ ఎచ్చట హస్తము వినియోగింపబడునో అచ్చట దృష్టియు దృష్టియున్నచోటనే మనస్సును మనసున్నచోటనే భావమును ఉండునెడల రసము పుట్టును.

అభినయలక్షణమ్.

శ్లో॥ అత్రత్వభినయస్యైవ ప్రాధాన్యమితి కథ్యతే॥

తా॥ రసభావాది పరిజ్ఞానవిషయమందు అభినయమే ముఖ్యమని చెప్పబడుచున్నది.

అభినయశబ్దవ్యుత్పత్తిః.

శ్లో॥ అభిపూర్వస్యణీఞ్ధాతో రాభిముఖ్యార్థనిర్ణయః।
యస్మాత్పదార్థాన్నయతి తస్మాదభినయస్స్మృతః॥

తా॥ అభియను నుపసర్గము పూర్వమునఁగలిగిన నీఞ యను ధాతువుచే చెప్పబడు నట్టి పదముల అర్థముయొక్క నిర్ణయము కలదికనుక ఆపదములయొక్క అర్థములను తెలుపుట అభినయము అనబడును

గ్రన్థాన్తరే.

శ్లో॥ అభివ్యఞ్జన్విభావాను భావాదీన్నాటకాశ్రయాన్ । ఉత్పాదయన్ సహృదయేరసజ్ఞానంనిరంతరమ్ । అనుకర్తృస్థి తోయోఽర్థో భినయ స్సోఽభిధీయతే॥

తా॥ నాటకాశ్రయములయిన విభావానుభావాదులను తెలియజేయునదిగాను రసికుల మనసులకు నిరంతర రసజ్ఞానమును కలుగజేయునదిగాను అనుకర్తృనిష్ఠమైన రసభావాదులను జూపువారి యిం(ఘగల) అర్థము అభినయ మనబడును.

శ్లో॥ ఆఙ్గికోవాచికస్తద్వ దాహార్యస్సాత్త్వికస్పరః । చతుర్థాభినయస్తత్ర చాఽఙ్గికోఽఙ్గైర్నిదర్శితః । వాచావిరచితస్సకావ్య నాటకాఽదిషు వాచికః । ఆహార్యోహార కేయూర వేషాదిభిరలఙ్కృతిః । సాత్త్విక స్సాత్త్వికైర్భావై ర్భావజ్ఞైశ్చనిదర్శితః॥

తా॥ ఈ యభినయము, అంగికము, వాచికము, ఆహార్యము, సాత్త్వికము అని నాలుగు విధముగలది. అందు అంగములచేత జూపబడునది అంగికము. మాటలచేత తెలుపబడునది వాచికము. ఇది కావ్యనాటకాదులయందు గానబడుచున్నది. హారకేయూరాదుల నలంకరించుకొనుట ఆహార్యము. సాత్త్వికాది భావములచేత అభినయిం చెడు పదభావము సాత్త్వికము. అని భావజ్ఞులచేత జెప్పబడుచున్నది.

అఙ్గికాఽభినయత్రైవిధ్యమ్.

శ్లో॥ తత్రాఙ్గికోఽఙ్గప్రత్యఙ్గో పాఙ్గభేదాత్త్రిధామతః॥

తా॥ అంగికాభినయము- అంగాభినయము, ప్రత్యఙ్గాభినయము, ఉపాంగాభి నయము అని, మూడువిధములుంగలది.

అఙ్గలక్షణమ్.

శ్లో॥ అఙ్గాన్యత్రశిరోహస్తౌ కక్షౌపార్శ్వకటీతటౌ ।
పాదావితిషడుక్తానిగ్రీవామప్యపరేజగుః॥

తా॥ ఈ యంగాభినయమందు, తల, చేతులు, చంకలు, లేక పార్శ్వములు, నడుము, పాదములు ఈ యారును అంగములనబడును. కొందరు కంఠమును సయితము అంగమని చెప్పెదరు.

ప్రత్యఙ్గలక్షణమ్.

శ్లో॥ ప్రత్యఙ్గాన్యథస్కన్ధౌ బాహూపృష్ఠంతథోదరమ్ । ఊరూజఙ్ఘేషడిత్యాహురపరేమణిబన్ధకౌ । జానునీకూర్పరమితి త్రయమప్యధికంజగుః॥

తా॥ ప్రత్యఙ్గాభినయమందుమూపులు, చేతులు, వీపు, కడుపు, తొడలు, పిక్కలు ఈ యారును ప్రత్యంగములు. కొందరు మణికట్లు, మోకాళ్లు, మోచేతులును గూడ ప్రత్యంగములని చెప్పెదరు.

ఉపాఙ్గలక్షణమ్.

శ్లో॥ దృష్టిభ్రూపుటతారాశ్చ కపోలౌ నాసికాహనుః । అధరో దశనా జిహ్వా చుబుకం వదనం తథా । ఉపాఙ్గాని ద్వాదశైతే శిరస్యఙ్గాన్తరే తథా। పార్ష్ణిగుల్ఫౌ తథాఙ్గుల్యః కరయోః పదయోస్తలే । ఏతాని పూర్వశాస్త్రానుసారేణోక్తాని వై మయా॥

తా॥ చూపు, రెప్పపాటు, నల్లగుడ్డు, చెక్కిళ్లు, ముక్కు, దవుడలు, అధరము, దంతములు, నాలుక, గడ్డము, మొగము, శిరస్సు ఈ పండ్రెండును ఉపాంగములు. వీని అంగాంతరములుగా మడికాలు, చీలమండ, కాళ్లచేతుల వ్రేళ్లు, అరచేతులు ఇవి పూర్వశాస్త్రమును సరించి నాచేత చెప్పబడినవి.

శ్లో॥ అఙ్గానాం చలనాదేవ ప్రత్యఙ్గోపాఙ్గయోరపి।
చలనం ప్రభవేత్తస్మాత్సర్వేషాం నాఽత్ర లక్షణమ్॥

తా॥ అంగములయొక్క చలించుటవలన నే ప్రత్యంగోపాంగములకు చలనము కలుగును కాబట్టి వీనికన్నిటికిని వేరువేరుగా లక్షణములు చెప్పుట అనావశ్యకము.

శ్లో॥ నృత్యమాత్రోపయోగ్యాని కథ్యన్తే లక్షణైః క్రమాత్ । ప్రథమన్తు శిరోభేదః దృష్టిభేదస్తతః పరమ్। గ్రీవాహస్తప్రకార్యశ్చ పశ్చాచ్చాన్యే ప్రకాశ్యతే॥

తా॥ నృత్యమునకు ఉపయోగమైనవి మాత్రము లక్షణయుక్తముగ చెప్పబడును. మొదట శిరోభేదము, దృష్టిభేదము, గ్రీవాభేదము, హస్తభేదము, వీనివలన కలిగెడు భేదములు అందుబయలు పరపబడును.

అథ నవవిధశిరోభేదాలక్ష్యన్తే.

శ్లో॥ సమముద్వాహితమధోముఖమాలోలితం ధుతమ్ । కమ్పితఞ్చ పరావృత్తముత్క్షిప్తం పరివాహితమ్ । నవధా కథితం శీర్షం నాట్యశాస్త్రవిచక్షణైః॥

తా॥ సమము, ఉద్వాహితము, అధోముఖము, ఆలోళితము, ధుతము, కంపితము, పరావృత్తము, ఉత్క్షిప్తము, పరివాహితము, అని శిరోభేదములు తొమ్మిది విధములు గలవిగా నాట్యశాస్త్రజ్ఞులచేత చెప్పబడును.

౧ – సమము॥ శ్లో॥ నిశ్చలం సమమాఖ్యాతమున్నత్యాఽనతివర్జితమ్॥

తా॥ తలనువంపక, పొడవుగానెత్తక, కదలింపక సమముగా నిలుపునది సమశిరస్సు.

వినియోగము॥ శ్లో॥ నృత్తారమ్భే జపాదౌ చ గర్వే ప్రణయకోపయోః । స్తమ్భనే నిష్క్రియత్వే చ సమశీర్షముదాహృతమ్॥

తా॥ నృత్తారంభము, జపాదులు, గర్వము, ప్రీతి, కోపము, స్తంభించియుండుట, క్రియారహితత్వము, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౨ – ఉద్వాహితము॥ శ్లో॥ ఉద్వాహితశిరో జ్ఞేయమూర్ధ్వభాగోన్నతాఽచలమ్॥

తా॥ మీదికెత్తి సమముగా నిలుపబడినది యుద్వాహితశిరము.

వి॥ శ్లో॥ ధ్వజేచన్ద్రేచగగనే పర్వతేవ్యోమగామిషు।
తుఙ్గవస్తునిసంయోజ్యముద్వాహితశిరోబుధైః॥

తా॥ ధ్వజము, చంద్రుఁడు, ఆకాశము, పర్వతము, ఆకాశమున సంచరించెడు వస్తువు, పొడువగు పదార్థము, వీనియందు ఈ శిరస్సు వినియోగింపబడును

౩ – అధోముఖము॥ శ్లో॥ అధస్థాన్నమితంవక్త్రమధోముఖమితీరితమ్॥

తా॥ క్రిందిప్రక్కగా వంచిన శిరస్సు అధోముఖమనబడును.

వి॥ శ్లో॥ లజ్జాభేదప్రణామేషుదుశ్చిన్తామూర్ఛయోస్తథా। అధస్థితాఽర్థనిర్దేశే యుజ్యతేజలమజ్జనే॥

తా॥ సిగ్గు, ఖేదపడుట, మ్రొక్కుట, దురాలోచన చేయుట, మూర్ఛిల్లుట, క్రిందుగానుండు పదార్థమును నిర్ణయించుట, స్నానము. వీనియందు ఈశిరస్సుఉపయోగింపబడును.

౪ – ఆలోళితము॥ శ్లో॥ మణ్డలాకారవద్భ్రాన్తమాలోళితశిరోభవేత్॥

తా॥ చక్రాకారముగా ద్రిప్పబడినది యాలోళిత శిరస్సనబడును.

వి॥ శ్లో॥ నిద్రోద్వేగగ్రహాఽవేశేమదేమూర్ఛాఽతురాన్వితే। భ్రమణేచవికల్పాఽద్యా హాస్యేచాఽలోళితంశిరః॥

తా॥ తూగాడుట, దయ్యము సోకుట, మదము, మూర్ఛపోయినవాడు, గిరగిర తిరుగుట, వికల్పాదులు, నవ్వు, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౫ – ధుతము॥ శ్లో॥ వామదక్షిణభాగేతుచలితంతద్ధుతంశిరః॥

తా॥ ఎడమ కుడిప్రక్కలకు కదలించునట్టిది ధుత శిరస్సనబడును

వి॥ శ్లో॥ నాఽస్తీతివచనేభూయఃపార్శ్వదేశాఽవలోకనే। జనాఽశ్వాసే విస్మయేచ విషాదేఽనీప్సితేతథా। శీతార్తేజ్వలితేభీతే సద్యఃపీతాఽసవేతథా। యుద్ధయత్నేనిషేధేచ అమర్షేస్వాఙ్గవీక్షణే। పార్శ్వాఽహ్వానేచతస్యోక్తిః ప్రయోగోభరతాఽగమే॥

తా॥ లేదనుట, మాటిమాటికి ప్రక్కలజూచుట, జనుల నూరడించుట, ఆశ్చర్యము, ఖేదము, ఇచ్ఛలేమి, చలి, మండుట, భయపడినది, అప్పుడు త్రాగినకల్లు, యుద్ధప్రయత్నము, త్రోపుడు, కోపము, అవయవములను జూచుకొనుట, ప్రక్కలనుండు వారలను బిలుచుట, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౬ – కంపితము॥ శ్లో॥ ఊర్ధ్వాఽధోభాగచలితం కమ్పితంతచ్ఛిరోభవేత్॥

తా॥ క్రిందుమీదుగా గదలింపబడినది కంపిత శిరస్సనబడును.

వి॥ శ్లో॥ రోషేతిష్ఠేతివచనే ప్రశ్నసంజ్ఞోపహూతయోః।
ఆవాహనేతర్జనేచ కమ్పితంతచ్ఛిరోభవేత్॥

తా॥ కోపము, ఉండుమనుట. అడుగుట, పిలుచుట, ఆవాహనము, వెదకించుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును

౨ - పరావృత్తము॥ శ్లో॥ పరాఙ్ముఖీకృతంశీర్షం పరావృత్తమితీరితమ్॥

తా॥ ప్రక్కకుగా త్రిప్పినది పరావృత్త శిరస్సనబడును.

వి॥ శ్లో॥ తత్కార్యకోపలజ్జాదికృతేవక్త్రాపసారణే । అనాదరేచ చేతూణ్యాం పరావృత్తశిరోభవేత్॥

తా॥ అట్లుచేయుమనుట, కోపము, సిగ్గుమొదలైన వానివలనిచేష్ట, ముఖమునుచాచుట, ఉపేక్షించుట, జడ, అమ్ములపొది వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౩ - ఉత్క్షిప్తము॥ శ్లో॥ పార్శ్వోర్ధ్వభాగచలిత ముత్క్షిప్తం నామశీర్షకమ్॥

తా॥ ఇరుప్రక్కలమీదిభాగములందుచలింపజేయుబడునదిఉత్క్షిప్తశిరస్సనబడును.

వి॥ శ్లో॥ గ్రహాణగచ్ఛేత్యాద్యర్థే సూచనే పరిపోషణే।
అఙ్గీకారే ప్రయోక్తవ్య ముత్క్షిప్తంనామశీర్షకమ్॥

తా॥ తీసికొనుము పొమ్ము అనుటమొదలగునవి, జాడచూపుట, పోషించుట, సమ్మతించుట, వీనియందు ఉత్క్షిప్తశిరస్సు ఉపయోగింపబడును.

౪-పరివాహితము॥ శ్లో॥ పార్శ్వయోశ్చామరవన్నతం చేత్పరివాహితమ్॥

తా॥ వింజామరమువలె ఇరుప్రక్కలకువంపబడినది పరివాహితశిరస్సనబడును.

వి॥ శ్లో॥ మోహేచ విరహేస్తోత్రే సన్తోషేచానుమోదనే।
విచారేచప్రయోక్తవ్యం పరివాహితశీర్షకమ్॥

తా॥ వలపు, ఎడబాటు, పొగడు. సంతోషము, ఒప్పుకొనుట, విచారము, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

గ్రంథాంతరస్థ శిరోభేదాః.

శ్లో॥ ధుతంవిధుతమాధూత మవధూతంచకంపితమ్ । ఆకంపితోద్వాహితంచ పరివాహితమంచితమ్। నిహంచితం పరావృత్తముత్క్షిప్తాధో ముఖేతథా । లోలితంచేతివిజ్ఞేయం చతుర్దశవిధంశిరః॥ తిర్యఙ్నతోన్నతం స్కంధానత మారాత్రికంసమమ్ । పార్శ్వాభిముఖ మిత్యన్యద్భేదం పంచపరేజగుః॥ సౌమ్యమాలోకితంచైవ తిరశ్చీనంప్ర కంపితమ్। సౌందర్యంపంచధాప్రోక్తం శిరసాంలక్షణంతథా॥ భరతాదిభిరాచార్యైశ్చతుర్వింశదితీరితాః॥

తా॥ ధుతము, విధుతము, ఆధూతము, అవధూతము, కంపితము, ఆకంపితము, ఉద్వాహితము, పరివాహితము, అంచితము, నిహంచితము, పరావృత్తము, ఉత్క్షిప్తము, అధోముఖము, లోలితము, తిర్యఙ్నతోన్నతము, స్కంధానతము, ఆరాత్రికము, సమము, పార్శ్వాభిముఖము, సౌమ్యము, ఆలోకితము, తిరశ్చీనము, ప్రకంపితము, సౌందర్యము, అనిశిరోభేదములు ఇరువదినాలుగువిధములుగా భరతాచార్యులు మొదలైనవారిచేజెప్పబడియున్నవి.

౧ - ధుతము॥ శ్లో॥ పర్యాయేణశనైస్తిర్యగ్గతముక్తంధుతంశిరః॥

తా॥ క్రమముచొప్పున మెల్లగాను అడ్డముగాను త్రిప్పబడునట్టి శిరము ధుతము అనబడును.

వినియోగము॥ శ్లో॥ శూన్యస్థానేస్థితేచైవపార్శ్వదేశావలోకనే । అనాశ్వాసేవిస్మయేచవిషాదేనీప్సితేతథా । ప్రతిషేధేచశస్యోక్తిప్రయోగోభరతాదిభిః॥

తా॥ ఏమిలేనిచోటు, ప్రక్కలుచూచుట, ఊరటలేమి, ఆశ్చర్యము, ఖేదము, ఇచ్ఛలేమి, త్రోపుడు వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౨ - విధుతము॥ శ్లో॥ ద్రుతగత్యాధతత్తస్మాద్విధుతంతత్ప్రచక్షతే॥

తా॥ ఆశిరస్సువడితో అడ్డముగా త్రిప్పబడినయెడ విధుతము అనబడును.

వి॥ శ్లో॥ శీతార్తేజ్వలితేభీతేసద్యఃపీతాసవేతథా॥

తా॥ చలి, వేండ్రము, పిరికివాడు, అప్పుడు త్రాగినకల్లుగలవాడు వీరియందు ఈశిరస్సువినియోగింపబడును.

3 - ఆధూతము॥ శ్లో॥ ఆధూతంతుసకృత్తిర్యగూర్ధ్వనీతశిరోమతమ్॥

తా॥ రవంతఅడ్డముగానిక్కించినశిరస్సు ఆధూతము అనబడును.

వి॥ శ్లో॥ సర్వేషుస్వాంగవీక్షాయాంపార్శ్వస్థోర్ధ్వనిరీక్షణే।
శక్తోస్మీత్యభిమానేచప్రయోగస్తేనచోదితః॥

తా॥ సమస్తమనసుట, తనదేహమును జూచుకొనుట, పార్శ్వములందునిక్కిచూచుట, సమర్థుడనైతినసుట, గర్వము వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౪ - అవధూతము॥ శ్లో॥ యదధస్సకృదానీతమవధూతంతదుచ్యతే॥

తా॥ఏశిరస్సుఒకానొకప్పుడుక్రిందుగాపంపబడునో అది యవధూతము అనబడును.

విని॥ శ్లో॥ స్థితస్థదేశనిర్దేశేప్రశ్నసంజ్ఞోపహూతయోః।
ఆలాపేచప్రయోక్తవ్య మిదమాహుర్మనీషిణః॥

తా॥ ఉండుమనుట, తావుచూపుట, అడిగెడుజాడ, పిలుచుట, ముచ్చటలాడుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౫ - కంపితము॥ శ్లో॥ బహుళోర్ధ్వతమూర్ధ్వంచ కంపనాత్కంపితంశిరః॥

తా॥ మిక్కిలిపొడుగునెత్తి చలింపజేయబడినశిరస్సు కంపితమనబడును.

విని॥ శ్లో॥ జ్ఞానాభ్యుపగమేరోషే వితర్కేతర్జనేతథా।
త్వరితేప్రశ్నవాక్యేచప్రయోక్తవ్య మిదంశిరః॥

తా॥ జ్ఞాపకముతెచ్చుకొనుట, కోపము, ఆలోచన, బెదరించుట, త్వరితము, ప్రశ్నముచేయుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౬ - అకంపితము॥ శ్లో॥ అకంపితంతదేవస్యాద్విరక్తం తుశనైర్యది॥

తా॥ ఆశిరస్సేమెల్లమెల్లగ చలింపజేయబడెనేని అకంపితము అనబడును.

విని॥ శ్లో॥ పురఃప్రస్థితనిర్దేశ ప్రశ్నసంజ్ఞోపదేశయోః।
ఆవాహనేస్వజనసికథనేతత్ప్రయుజ్యతే॥

తా॥ ముందుపోవుదానిజూపుట, అడిగెడిజాడచూపుట, ఉపదేశించుట, ఆవాహనముచేయుట, తనమనస్సునుట, పలుకుట, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౭ - ఉద్వాహితము॥ శ్లో॥ సకృదూర్ధ్వంశిరోనీతముద్వాహితశిరఃస్మృతమ్॥

తా॥ ఒకానొకప్పుడు మీదికెత్తబడినశిరస్సు ఉద్వాహితము అనబడును.

వి॥ శ్లో॥ శక్తోహమస్మికార్యేషు అభిమానేప్రయుజ్యతే॥

తా॥ నేనుచాలుదుననుట, గర్వించుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౮ - పరివాహితము॥ శ్లో॥ పరంమండలికాకారం భ్రామితం పరివాహితమ్

తా॥ చక్రాకారముగ మిక్కిలి త్రిప్పబడినశిరస్సు పరివాహితమనబడును.

విని॥ శ్లో॥ లజ్జాభావే భ్రమేమానే వల్లభానుకృతౌతథా। విస్మయేచస్మితే హర్షేరోమాంచే ప్రియమోదనే। విచారేచవిచారజ్ఞైః కార్యమాహురిదంశిరః॥

తా॥ సిగ్గులేమి, భ్రమము, మానము, ప్రియునిపోలిక, ఆశ్చర్యము, చిరునవ్వు, సంతోషము, పులకాంకురము, సంతోషింపజేయుట, విచారము, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౯ - అంచితము॥ శ్లో॥ శిరస్యాదంచితంకించి త్పార్శ్వయోర్నతకంధరమ్॥

తా॥ ఇరుప్రక్కలకును ఇంచుకవంపబడినమెడగలశిరస్సు అంచితము అనబడును.

విని॥ శ్లో॥ దుశ్చింతామోహమూర్ఛాదౌతత్కార్య మధరేక్షణే॥

తా॥ దురాలోచనము, మోహము, మూర్ఛ మొదలైనవి, పెదవినిజూచుకొనుట, వీనియందు ఈశిరస్సు ఉపయోగింపబడును.

౧౦ - నిహంచితము॥ శ్లో॥ ఉత్క్షిప్తబాహు శిఖరలగ్నగ్రీవంనిహంచితమ్॥

తా॥ పాడువుగనెత్తబడినమూపుతోజేరినయెడ ఆశిరస్సునిహంచితముఅనబడును.

విని॥ శ్లో॥ విలాసేలలితే గర్వేబిబ్బోకే కిలికించితే। మోట్టాయితే కుట్టమితే మానేస్తంభేచతద్భవేత్॥

తా॥ విలాసము, లలితము, గర్వము, బిబ్బోకము, కిలికించితము, మోట్టాయితము, కుట్టమితము, మానము, స్తంభము, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును. ఇందలి విలాసము మొదలగువానిఅర్థము భరతరసప్రకరణమునందు వివరింపబడియున్నవి.

౧౧ - పరావృత్తము॥ శ్లో॥ పరాఙ్ముఖీకృతం శీర్షంపరావృత్త శిరోభవేత్।

తా॥ వెనుమొగముగలదిగా త్రిప్పబడినశిరస్సు పరావృత్తము అనబడును.

విని॥ శ్లో॥ తత్కార్యకోపలజ్జాది కృతేవక్త్రప్రసారణే।
పరావృత్తాను కరణేపృష్ఠతః ప్రేక్షణేభవేత్॥

తా॥ అదిచేయుమనుట, కోపము, లజ్జ మొదలగుదానిచేనగుచేష్ట, ముఖమును చాచుట, ఒకతట్టుతిరిగినదాని ననుకరించుట, వెనుకతట్టుచూచుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౧౨ - ఉత్క్షిప్తము॥ శ్లో॥ ఊర్ధ్వవక్త్రంశిరోజ్ఞేయ ముత్క్షిప్తంతత్రశస్యతే॥

తా॥ మీదికెత్తబడిన మొగముగలశిరస్సు ఉత్క్షిప్తము అనబడును.

విని॥ శ్లో॥ దర్శనేతుంగవస్తూనాం చంద్రాదివ్యోమగామినామ్॥

తా॥ పొడువైనపదార్థములను జూచుట, చంద్రుడు మొదలైన ఆకాశమునందు సంచరించువానిని జూచుట, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును.

౧౩-అధోముఖము॥ శ్లో॥అధోముఖ శిరోయత్ర తత్ర ప్రాహురధోముఖమ్॥

తా॥ క్రిందుమొగముగా వంచబడినశిరస్సు అధోముఖము అనబడును.

శ్లో॥ లజ్జాఖేదప్రణామేషు స్యాదన్వర్థమధోముఖమ్॥

తా॥ సిగ్గు, దుఃఖము, మ్రొక్కుట, వీనియందు ఈశిరస్సు వినియోగించును.

౧౪ - లోళితము॥ శ్లో॥ శిరసాన్యల్లోళితం గర్వాధిక్యం శిథిలలోచనమ్॥

తా॥ గర్వాధిక్యముచేత తేలవేయబడిన కన్నులుగలశిరస్సు లోళితముఅనబడును.

విని॥ శ్లో॥ నిద్రాగమగ్రహావేశమదమూర్ఛాసు తన్మతమ్॥

తా॥ నిదురవచ్చుట, దయ్యముసోకుట, మదము, మూర్ఛ, వీనియందు ఈశిరస్సు చెల్లును.

౧౫ - తిర్యఙ్నతోన్నతము॥ శ్లో॥ తిర్యఙ్నతోన్నతిం ప్రాప్తం శిరస్తిర్యఙ్నతోన్నతమ్॥

తా॥ అడ్డముగవంచియెత్తబడిన శిరస్సు తిర్యఙ్నతోన్నతము అనబడును.

వి॥ శ్లో॥ బిబ్బోకాదిషు కాంతానాంతత్ప్రయోజ్యం ప్రచక్షతే॥

తా॥ స్త్రీలయొక్క బిబ్బోకముమొదలగు విలాసచేష్టలయందు ఈశిరస్సు వినియోగింపబడును.

౧౬ - స్కంధానతము॥ శ్లో॥ స్కంధానతం తథాఖ్యాతం స్కంధేయన్నిహితంశిరః॥

తా॥ మూపుమీదికి వంపబడినశిరస్సు స్కంధానతము అనబడును.

విని॥ శ్లో॥ తన్నిద్రామద మూర్ఛాసు చింతాయాంచ ప్రయుజ్యతే॥

తా॥ ఆశిరస్సు నిద్ర, మదము, మూర్ఛ, చింత వీనియందు ఉపయోగింపబడును.

౧౭-ఆరాత్రికము॥శ్లో॥ స్కంధేతుకించిదాశ్లిష్య భ్రాంతమారాత్రికంమతమ్॥

తా॥ రెండుమూపులను కొంచెము తాకించి త్రిప్పబడుశిరస్సు ఆరాత్రికము అనబడును.

విని॥ శ్లో॥ విస్మయేదృశ్యతే తన్యపరాభిప్రాయవేదనే॥

తా॥ ఆశ్చర్యము, ఇతరులయభిప్రాయమునెఱుగుట వీనియందు ఈశిరస్సునకు వినియోగము.

౧౮ - సమశిరము॥ శ్లో॥ స్వాభావికం సమంశీర్షం స్వభావాభినయాదిషు॥

తా॥ ఉన్నదియున్నట్టుండు శిరస్సు సమము ఇదిస్వభావధర్మమును తెలుపుట మొదలైనవానియందు వినియోగించును.

౧౯ - పార్శ్వాభిముఖము॥ శ్లో॥ పార్శ్వాభిముఖమస్యాగ్రం పార్శ్వస్థస్యావలోకనే॥

తా॥ ఒకప్రక్కకు త్రిప్పబడినశిరస్సు పార్శ్వాభిముఖము అనబడును. అదిప్రక్కనుండువారిని జూచుటయందు ఉపయోగించును.

౨౦ - సౌమ్యము॥ శ్లో॥ నిశ్చలంసౌమ్యమాఖ్యాతం నృత్తారంభే ప్రయుజ్యతే॥

తా॥ చలనములేకయుండు శిరస్సు సౌమ్యము అనబడును. అదినాట్యారంభమందు ఉపయోగింపబడును.

౨౧ - ఆలోలితము॥ శ్లో॥ సమంతాల్లోలితం యత్తదాలోలితమితీరితమ్॥

తా॥ అంతటను త్రిప్పబడినశిరస్సు ఆలోలితము అనబడును.

విని॥ శ్లో॥ పుష్పాంజలి క్రమేచారినటనే లవణేతథా।
ఆలోలితస్య శిరసోవినియోగోభిధీయతే॥

తా॥ పుష్పాంజలి క్రమము, చారినాట్యము, లావణ్యము, వీనియందు ఈశిరస్సు వినియోగింపబడును

౨౨ - తిరశ్చీనము॥ శ్లో॥ పార్శ్వద్వయోరూర్ధ్వభాగే చలనాత్తిర్యగీరితమ్॥

తా॥ ఇరుప్రక్కలందును మీదితట్టుచలించుటగలశిరస్సు తిరశ్చీనముఅనబడును.

విని॥ శ్లో॥ లజ్జానిరూపణే నృత్తేమూఖచారీయనామని। తత్తదాదిత్యకాలేషు తిరశ్చీనముదీరితమ్॥

తా॥ సిగ్గునుకనబరచెడి ఆట, ముఖచారి అను ఆట, వీనియందును, ఆయాతగినకార్యములందును ఈశిరస్సుచెల్లును.

౨౩ - ప్రకంపితము॥ శ్లో॥ పునఃపునఃప్రచలనా త్పూర్వోభాగేచ పార్శ్వయోః। ప్రకంపితశిరఃప్రోక్తం నాట్యశాస్త్రేషు సమ్మతమ్॥

తా॥ ముందరికిని ఇరుప్రక్కలకును మాటిమాటికి చలించుటవలననైనశిరస్సు ప్రకంపితము అనబడును.

విని॥ శ్లో॥ అద్భుతాఖ్యరసేగీతే ప్రబంధేభ్రమరేతథా। ప్రత్యర్థియుద్ధభావేపి ప్రకంపితశిరోభవేత్॥

తా॥ ఆశ్చర్యరసము, పాట, ప్రబంధమునువినుట, తుమ్మెద, శత్రుయుద్ధభావము, వీనియందు ఈశిరస్సుచెల్లును.

౮౪ - సౌందర్యము॥ శ్లో॥ ఊర్ధ్వాభిముఖవిన్యాసా త్పశ్చాద్భాగేనచాలనాత్।
సౌందర్యాఖ్యశిరః ప్రోక్తఃసర్వనాట్యే ప్రశస్యతే॥

తా॥ క్రిందుమీదులకు త్రిప్పుటవలన వెనుకతట్టుచలించుటగలది సౌందర్యశిరస్సు అనియెల్లనాట్యములందు ప్రశంసచేయబడుచున్నది.

వి॥ శ్లో॥ కారణాభినయేహస్తభ్రమణాఖ్యేచనర్తనే।
సౌందర్యాఖ్యశిరఃప్రోక్తంయోగాభ్యాసేషుయుజ్యతే॥

తా॥ కారణాభినయము, హస్తభ్రమణము అనుఆట, యోగాభ్యాసము వీనియందు ఈశిరస్సుచెల్లును.

అథాష్టదృష్టిభేదాలక్ష్యన్తే.

శ్లో॥ సమమాలోకితం సాచీప్రలోకితనిమీలితే। ఉల్లోకితాఽనువృత్తేచతథాచై
వాఽవలోకితమ్॥ ఇత్యష్ట దృష్టిభేదాస్స్యుర్గకీర్తితో భరతాఽగమే॥

తా॥ సమము, ఆలోకితము, సాచి, ప్రలోకితము, నిమీలితము, ఉల్లోకితము అనువృత్తము, అవలోకితము, అనిదృష్టియెనిమిదివిధములుగలదిగా భరతశాస్త్రమునందు జెప్పబడినది.

౧ - సమము॥ శ్లో॥ వీక్షితంసురనారీభిస్సమానంసమవీక్షణమ్॥

తా॥ దేవతాస్త్రీలవలె రెప్పపాటులేక చూచుట సమదృష్టియనబడును.

వి॥ శ్లో॥ నాట్యాఽరమ్భేతులాయాఞ్చ అన్యచిన్తావినిశ్చయే।
ఆశ్చర్యేదేవతారూపే సమదృష్టిరుదాహృతా॥

తా॥ నాట్యారంభము, త్రాసుసుచూచుట, ఇతరచింతనునిశ్చయించుట, ఆశ్చర్యము, దేవతారూపము వీనియందు ఈదృష్టియుపయోగింపబడును.

౨ - ఆలోకితము॥ శ్లో॥ ఆలోకితంభవేదాశుభ్రమణంస్ఫుటవీక్షణమ్॥

తా॥ వడితోడితిరుగుడుగలస్పష్టమైనచూపు ఆలోకితము అనబడును.

వి॥ శ్లో॥ కులాలచక్రభ్రమణే సర్వవస్తుప్రదర్శనే।
ఇచ్ఛాయాంచప్రయోక్తవ్యమాలోకితనిరీక్షణమ్॥

తా॥ కుమ్మరిసారెతిరుగుట, అన్నివస్తువులనుజూపుట, ఇచ్ఛ వీనియందు ఈదృష్టి వినియోగింపబడును.

3 - సాచి॥ శ్లో॥ స్వస్థానేతిర్యగాకార మపాఙ్గచలనక్రమాత్।
సాచీదృష్టిరితిజ్ఞేయా నాట్యశాస్త్రాఽర్థకోవిదైః॥

తా॥ స్వస్థానమందుండి కడకంటివరకు అడ్డముగా చలించునది సాచీదృష్టియనబడును.

వి॥ శ్లో॥ ఇఙ్గితేశ్మశ్రుసంస్పర్శేశరలక్ష్యేఽంశుకేస్మృతా।
సూచనాయాంచరులటానాట్యేసాచీనిరీక్షణమ్॥

తా॥ అభిప్రాయము, మీసముదువ్వుట, గురి, వస్త్రము, తలపు, సయిగ, రంకులాడియాట, వీనియందు ఈదృష్టి వినియోగింపబడును.

౪ – ప్రలోకితము॥ శ్లో॥ ప్రలోకితంపరిజ్ఞేయంచలనాత్పార్శ్వభాగయోః॥

తా॥ ఇరుప్రక్కలయందును చలించునట్టిదృష్టి ప్రలోకిత మనబడును.

వి॥ శ్లో॥ ఉభయోరపిపార్శ్వయోర్వస్తుదర్శనేచసంజ్ఞికే।
చలనేబుద్ధిజాడ్యేచప్రలోకితనిరీక్షణమ్॥

తా॥ ఇరుప్రక్కలనుండు వస్తువులనుజూచుట, సయిగచేయుట, కదలుట, కలవరము, వీనియందు ఈదృష్టియుపయోగింపబడును.

౫ – నిమీలిత॥ శ్లో॥ దృష్టేరర్ధవికాసేనిమీలితాదృష్టిరీరితా॥

తా॥ సగముకన్ను దెరచిచూచెడి చూపునిమీలితయనబడును.

వి॥ శ్లో॥ ఋషివేషే పారవశ్యేజపేధ్యానేనమస్కృతౌ।
ఉన్మాదే సూక్ష్మదృష్టౌనిమీలితాదృష్టిరీరితా॥

తా॥ ఋషివేషము, పరవశత్వము, జపము, ధ్యానము, నమస్కారము, చిత్తచలనము, సూక్ష్మదృష్టి, వీనియందు ఈదృష్టి ఉపయోగింపబడును.

౬ – ఉల్లోకితము॥ శ్లో॥ ఉల్లోకితమితిజ్ఞేయమూర్ధ్వభాగోన్నతాఽనతమ్॥

తా॥ మీదికినిక్కించివంపబడినదృష్టి ఉల్లోకితము అనబడును.

వి॥ శ్లో॥ ధ్వజాఽగ్రేగోపురేదేవమణ్టపేపూర్వజన్మని।
ఔన్నత్యేచన్ద్రికాదౌచ ఉల్లోకితనిరీక్షణమ్॥

తా॥ ధ్వజముకొన, గోపురము, దేవమండపము, పూర్వజన్మము, పొడుగు, వెన్నెల మొదలగునవి వీనియందు ఈదృష్టి వినియోగింపబడును.

౭ – అనువృత్తము॥ శ్లో॥ ఊర్ధ్వాఽధోవీక్షణంవేగాదనువృత్తనిరీక్షణమ్॥

తా॥ క్రిందమీదుగాజూచునట్టి వడిగలచూపుఅనువృత్తము అనబడును.

వి॥ శ్లో॥ కోపదృష్టౌప్రియామన్త్రేఽప్యనువృత్తనిరీక్షణమ్॥

తా॥ కోపముతోజూచుట, ప్రీతితోపిలుచుట, వీనియందుఈదృష్టివినియోగించును.

౮ – అవలోకితము॥ శ్లో॥ అధస్తాద్దర్శనంయత్తదవలోకితముచ్యతే॥

తా॥ క్రిందుచూచెడిచూపు అవలోకితము అనబడును.

వి॥ శ్లో॥ ఛాయాఽలోకేవిచారేచ శయ్యాయాంపఠనక్రమే।
స్వాఽఙ్గావలోకనేయానే ష్వవలోకితముచ్యతే॥

తా॥ నీడనుచూచుట, విచారము, పాన్పు, చదువుట, తనయవయవములనుజూచుకొనుట, పోవుట వీనియందు ఈదృష్టి వినియోగింపబడును.

గ్రన్థాన్తరస్థదృష్టిభేదాః.

శ్లో॥ సమాప్రలోకితాస్నిగ్ధా శృంగారాలోకితాద్భుతా । కరుణావిస్మయా దృష్టావిపణ్ణాచభయానకా । సాచీద్రుతావీరరౌద్రేదూరేంగితవిలోకితా । వితర్కితాశంకితాచఅభితప్తావలోకితా । శూన్యాహర్షోగ్రవిభ్రాన్తా శాన్తామీలితసూచనా । లజ్జితామలినాత్రస్తామ్లానాముకుళకుఞ్చితే । ఆకాశాత్యర్ధముకుళాఅనువృత్తాచవిప్లుతా । జిహ్మావికోశామదిరాహృద్యాలలితసంజ్ఞికా । చతుశ్చత్వారింశతీతిదృష్టిభేదాఃప్రకీర్తితాః॥

తా॥ సమ, ప్రలోకిత, శృంగార, స్నిగ్ధ, ఉల్లోకిత, అద్భుత, కరుణ, విస్మయ, దృష్ట, విపణ్ణ, భయానక, సాచి, ద్రుత, వీర, రౌద్ర, దూర, ఇంగిత, విలోకిత, వితర్కిత, శంకిత, అభితప్త, అవలోకిత, శూన్య, హర్ష, ఉగ్ర, విభ్రాంత, శాంత, మీలిత, సూచన, లజ్జిత, మలిన, త్రస్త, మ్లాన, ముకుళ, కుంచిత, ఆకాశ, అర్ధముకుళ, అనువృత్త, విప్లుత, జిహ్మ, వికోశ, మదిర, హృద్య, లలిత, అనిదృష్టిభేదములు నలువదినాలుగు

౧ - అందు, సమ॥ శ్లో॥ వీక్షితంసురనారీవస్సమా చేదభిధీయతే॥

తా॥ దేవతాస్త్రీవలె రెప్పపాటులేకచూడబడినదిసమదృష్టియనబడును.

విని॥ శ్లో॥ సమాదిషుప్రయోక్తవ్యమితినాట్య విదోవిదుః॥

తా॥ సమముగజూచుట మొదలైనవానియందు ఈదృష్టివినియోగింపబడునని నాట్యశాస్త్రజ్ఞులుచెప్పుదురు.

౨ - ప్రలోకిత॥ శ్లో॥ ప్రలోకితా పరిజ్ఞేయాదర్శనంపార్శ్వభాగయోః॥

తా॥ ఇరుప్రక్కలనుజూచెడిచూపుప్రలోకిత యనబడును.

విని॥ శ్లో॥ ఉభయోః పార్శ్వయోర్వస్తు దర్శనాదిషుయుజ్యతే॥

తా॥ ఇరుప్రక్కలనుండు వస్తువులుమొదలైనవానిని జూచుటయందు ఈదృష్టి వినియోగించును.

౩ - స్నిగ్ధ॥ శ్లో॥ సహర్షా సాభిలాషాచమనోజ్ఞాన్తఃప్రకాశినీ।
స్మరోద్రేకాభవేత్స్నిగ్ధా స్నిగ్ధాదిషునియుజ్యతే॥

తా॥ సంతోషముతోడను అభిలాషముతోడను గూడినదియు, మనోజ్ఞత గలదియు, అంతర్వికాసముగలదియు, మన్మథోద్రేకముగలదియునైన దృష్టిస్నిగ్ధయనబడును. ఇదిస్నేహముగల వస్తువుమొదలైనవానియందు వినియోగించును.

౪-శృంగార॥ శ్లో॥ హర్షోత్పన్నప్రమోదోత్థా కామంకామవశంవదా॥ శృఙ్గారదృష్టిః కాన్తానాం భ్రూక్షేపాపాఙ్గసమ్భవా ॥ భవేన్మనోభవావిష్టకామినీవీక్షణాదిషు॥

తా॥ సంతోషముచేతనభ్రూవిక్షేపమునందుగలిగినదియు, మిక్కిలిమన్మథాధీనమయినదియు, కనుబొమ్మలు నిక్కించుటగల మనోజ్ఞమగు కడకంటి చూపువలన గలిగినదియునైన చూపుశృంగారదృష్టియనబడును. ఈదృష్టిమన్మథావేశముగల స్త్రీలను జూచుటమొదలగువానియందు చెల్లును.

౫ - ఉల్లోకిత॥ శ్లో॥ ఉల్లోకితాపరిజ్ఞేయాఊర్ధ్వభాగావలోకనత్॥

తా॥ మీదిభాగమునుజూచుటగలది ఉల్లోకితదృష్టియనబడును.

విని॥ శ్లో॥ అత్యున్నతాదివస్తూనాంపూర్వజన్మనియుజ్యతే॥

తా॥ పొడువులగు పదార్థములనుజూచుటయందును, పూర్వజన్మమును తలచుట యందును, ఈదృష్టి చెల్లును.

౬ - అద్భుత॥ కిఞ్చిత్కుఞ్చితపక్ష్మాగ్రా [illegible] విస్మితా।
పరితోభ్రమణదృష్టి [illegible] తేతిప్రకీర్త్యతే॥

తా॥ కొంచెముపంపబడినరెప్పలకొనలును, ఆశ్చర్యముచేత నెత్తబడినకనుగ్రుడ్లును గలవిలాసముతోడినదియునైనచూపు అద్భుతదృష్టియనబడును.

విని॥ శ్లో॥ ఏషాతుభావశాస్త్రజ్ఞైరద్భుతాదిషుకీర్తితా॥

తా॥ ఈదృష్టిఆశ్చర్యముమొదలైనవానియందు వినియోగించును.

౭ - కరుణ॥ శ్లో॥ విస్రస్తోర్ధ్వపుటానాసాగ్రవ్యాప్తమన్దతారకా।
నాసావలోకినీదృష్టిఃకరుణాకరుణారసే॥

తా॥ దిగువకువ్యాపించినదియు,సగముతెరవబడినదియు, కన్నీళ్లుగలదియు, మంచిదియు, మెల్లగాతిరుగు మిన్న నల్లగ్రుడ్లుగలదియు, ముక్కుకొనయందు నిలుపబడినదియునైనచూపు కరుణాదృష్టియనబడును. ఈదృష్టి కరుణారసమునందు వినియోగపడును.

౮ - విస్మయ॥ శ్లో॥ ఉద్ధతారచనాత్యర్థంసమావికసితాతథా।
విస్మృష్టపుటయుగ్మాచవిస్మయావిస్మయాదిషు॥

తా॥ మిక్కిలినిక్కును చూపునదియు, సమమయినదియు, వికాసముగలదియు, చక్కగాతెరవబడినరెప్పలు గలదియునైన చూపు విస్మయదృష్టి యనబడును ఈదృష్టి ఆశ్చర్యముమొదలైనవానియందు చెల్లును.

౯ - దృప్త॥ శ్లో॥ స్థిరావికాసనహితానిశ్చలీకృతతారకా।
స్వసన్నివేశినీదృప్తాదృష్టిరుత్సాహగోచరా॥

తా॥ నిలుకడగలదియు,వికాసముతోగూడినదియు, చలింపనినల్లగ్రుడ్లుగలదియు, స్వస్థానగతమయినదియునైనదృష్టిదృప్తయనబడును. ఇదిఉత్సాహమందు చెల్లును.

౧౦ - విషణ్ణ॥ శ్లో॥ విస్తారితపుటద్వన్ద్వా విగ్రస్తా [illegible] నిమేషణా।
స్తబ్ధతారామనాగ్దృష్టిర్విషణ్ణేతినిగద్యతే॥

తా॥ విరిచినరెప్పలును, తొలగినరెప్పపాట్లును, చలింపనినల్లగ్రుడ్లును గలదివిషణ్ణాదృష్టియనబడును.

వి - శ్లో॥ విషాదేచైవచిన్తాయాందృష్టిరేషాప్రకీర్తితా॥
తా॥ ఖేదమునందును, విచారమునందును, ఈదృష్టివినియోగించును.

౧౧ - భయానక॥ శ్లో॥ స్తబ్ధోద్వృత్తపుటాత్యర్థంచఞ్చలాపుల్లతారకా॥
భయానకాభవేద్దృష్టిఃభృశంభీతేభయానకే॥

తా॥ చలింపనిమీదికి ఎత్తబడినరెప్పలతో మిక్కిలిచలించుచు వికాసమునొంది యున్ననల్లగ్రుడ్లుగలచూపుభయానకదృష్టియనబడును. ఇదిమిక్కిలి భయపడినదానియందును, భయానకరసమునందును, వినియోగపడును.

౧౨ - సాచి॥ శ్లో॥ సాచీదృష్టిరితిజ్ఞేయా అపాఙ్గచలనక్రమాత్॥
ఇఙ్గితాదిష్వియంప్రోక్తాభరతాగమవేదిభిః॥

తా॥ క్రమముగాకడకంటివరకుచలించునది సాచీదృష్టియనబడును. ఈదృష్టిజాడచూపుటమొదలైనవానియందు వినియోగించునని భరతశాస్త్రజ్ఞులుచెప్పుదురు.

౧౩ - ద్రుత॥ శ్లో॥ తారాద్వయస్యచలనాద్ద్రుతదృష్టిరుదాహృతా॥
తా॥ రెండునల్లగ్రుడ్లయొక్కచలనముగలదిద్రుతదృష్టియనబడును.

వి॥ శ్లో॥ ఏతస్యావినియోగస్తుసమ్భ్రమాదిషుకీర్తితా॥
తా॥ ఈదృష్టిసంభ్రమముమొదలైనవానియందువినియోగింపబడును.

౧౪ - వీర॥ శ్లో॥ దీప్తావికసితాపుల్లామధ్యాగామ్భీర్యశాలినీ।
వీరావీరరసేప్రాహురత్క్షుబ్ధాసమతారకా॥

తా॥ వెలుగునదియు, తేటయయినదియు, విరిసినదియు, ఉగ్రమును శాంతమును గాక మధ్యస్థమై యుండునదియు, లోపలనణగిన యభిప్రాయము గల్లదియు, కలక లేనిదియు, సమములయిన నల్లగ్రుడ్లు గలదియునైన చూపు వీరదృష్టి యనబడును. ఈ దృష్టి వీరరసమునందు వినియోగించును.

౧౫ - రౌద్ర॥ శ్లో॥ అస్నిగ్ధాలోహితాక్రూరానిస్తబ్ధపుటతారకా । భ్రుకుటీకుటిలోద్వృత్తా రౌద్రారౌద్రేదృగుచ్యతే॥

తా॥ ప్రీతిలేనిదియు, ఎరుపయినదియు, క్రూరమయినదియు, చలించెడిరెప్పలు నల్లగ్రుడ్లు గలిగినదియు, వంకరైన కనుబొమలు గలిగినదియు, మీదికి తెరవబడియునైన చూపు రౌద్ర దృష్టియనబడును. ఈ దృష్టి రౌద్రరసమునందు వినియోగించును.

౧౬ - దూర॥ శ్లో॥ కిఞ్చిదూర్ధ్వవికాసేనదూరదృష్టిరుదాహృతా॥
తా॥ కొంచెముమీది కెత్తబడిన చూపు దూర దృష్టి యనబడును.

వి॥ శ్లో॥ దూరావలోకనేప్రోక్తా భావశాస్త్రవిచక్షణైః॥
తా॥ దూరముననుండు వస్తువులను జూచుటయందు ఈదృష్టి వినియోగపడును.

౧౭ - ఇంగిత॥ శ్లో॥ పక్ష్మాశ్లేషితదృష్టిస్యాత్కటాక్షచలనక్రమాత్।
ఇఙ్గితాదిష్వియంభావనేత్రభిస్సముదాహృతా॥

తా॥ కడకన్నులచలనమువలన సంతోషముతో గూడిన చూపు ఇంగిత దృష్టి అనబడును. ఇది జాడచూపుట మొదలైనవానియందు వినియోగింపబడును.

౧౮ – విలోకిత॥ శ్లో॥ వీక్షణంపృష్ఠభాగేయ త్తద్విలోకితముచ్యతే।
ఇయందృష్టిర్భవేత్పశ్చాద్దేశదృశ్యావలోకనే॥

తా॥ వెనుకతట్టు చూచునట్టిచూపు విలోకిత దృష్టియనబడును ఇది వెనుకతట్టు ఉండువానినిజూచుటయందు వినియోగపడును.

౧౯ – వితర్కిత॥ శ్లో॥ వికాసితోద్వృత్తపుటా తద్వైవోత్ఫుల్లతారకా।
త్రాసితాసమతారాచ దృష్టిర్జ్ఞేయావితర్కితా॥

తా॥ తేటమై మీదికి తెరవబడిన రెప్పలు గలదియు, ప్రకాశములైనవల్లగుడ్లు గలదియు, భయముతో గూడినదియు, సమములైన నల్లగుడ్లుగలదియునైన చూపు వితర్కితా దృష్టియనబడును.

విని॥ శ్లో॥ ఏషాతుభావశాస్త్రజ్ఞై రూహాదిషునియుజ్యతే॥

తా॥ ఈదృష్టి ఊహించుట మొదలైనవానియందు వినియోగించును.

౨౦ – శఙ్కితా॥ శ్లో॥ కిఞ్చిచ్చలాస్థిరాకిఞ్చి దున్నతాతిర్యగాయతా।
గూఢాచకితతారాచ శఙ్కితాదృష్టిరుచ్యతే॥

తా॥ కొంచెము చలనము గలదియు, కొంచెము నిలుకడగలదియు, నిక్కినదియు, అడ్డమువిరివిగలదియు, మరుగైనదియు, బెదరును తోపించెడి నల్లగుడ్లుగలదియునైనచూపు శంకిత దృష్టియనబడును.

విని॥ శ్లో॥ శఙ్కాదిషుప్రయోక్తవ్యాప్రోక్తానాట్యవిశారదైః॥

తా॥ ఇదిశంక మొదలయినవానియందు వినియోగింపబడును.

౨౧ – అభితప్త॥ శ్లో॥ పుటప్రచలనంయత్రతారకాదర్శవాలసా।
అభితప్తానకృద్దృష్టిర్ని ర్వేదశ్రమఖేదయోః॥

తా॥ రెప్పలకదలికయు నల్లగుడ్లతోపికయుగలమెల్లనిచూపు అభితప్తదృష్టియనబడును. ఇదివిసుగుమొదలగు వానియందు వినియోగించును.

౨౨ – అవలోకిత॥ శ్లో॥ అధస్తాద్దర్శనంయత్తదవలోకితముచ్యతే॥

తా॥ క్రిందుగచూచెడిచూపు అవలోకితదృష్టియనబడును

వి॥ శ్లో॥ వినియోగోఽథవేదస్యావిచారపఠనాదిషు॥

తా॥ ఈదృష్టివిచారము చదువుట మొదలైన విషయములందువినియోగించును.

౨౩ – శూన్య॥ శ్లో॥ సమతారాపుటాబాహ్యా నిష్కమ్పాశూన్యదర్శనా॥
బాహ్యార్థగ్రహణేచేయంశూన్యదృష్టిరుదాహృతా॥

తా॥ సమములైననల్లగుడ్లును రెప్పలను గలదియు, బయలుపడినదియు, చలనములేనిదియు, శూన్యమునుచూచునదియునైన చూపుశూన్యదృష్టియనబడును.ఇదిబాహ్యార్థగ్రహణమునందువినియోగించును.

౨౪ - హృష్ట॥ శ్లో॥ చఞ్చలాదృశ్యతేయత్రరుచిరాచనిమేషభాక్।
ఈషత్సఙ్కుచితాదృష్టిర్హృష్టాహాసేప్రయుజ్యతే॥

తా॥ చలించునదియు, మనోహరమయినదియు, రెప్పపాట్లుగలదియు, కొంచెము వంచబడినదియునైనచూపుహృష్టదృష్టియనబడును. ఈదృష్టినవ్వునందు వినియోగపడును.

౨౫ - ఉగ్ర॥ శ్లో॥ సమ్యగ్వికసితాకిఞ్చిదపాఙ్గద్వయశోణిమా।
ఉగ్రదృష్టిస్సమాఖ్యాతాఉగ్రాదిషునియుజ్యతే॥

తా॥ లెస్సగావికసించినదియు రెండుకనుగొనలందును ఎరుపుగలదియునైనచూపు ఉగ్రదృష్టియనబడును. ఇదిఉగ్రముమొదలైనవానియందుచెల్లును.

౨౬ - విభ్రాన్త॥ శ్లో॥ చలత్తారాచవిభ్రాన్తాదృష్టిర్విస్మయదర్శనా॥
మధ్యేప్యావికలోత్ఫుల్లావిభ్రాన్తాసమ్భ్రమాదిషు॥

తా॥ చలించుచున్న నల్లగ్రుడ్లుగలిగినదియు, భ్రమించునదియు, ప్రీతినిగనబరుచు నదియు, నడుమనడుమ వెలవెలపాటును తేటదనమును గలిగినదియునైన చూపు విభ్రాంతదృష్టియనబడును. ఇదిసంభ్రమము మొదలైనవానియందువినియోగపడును.

౨౭ - శాన్త॥ శ్లో॥ క్రమమాణపుటాసన్నాకిఞ్చిచ్చఞ్చలలోచనా।
చలత్తారాకృతాపాఙ్గాదృష్టిశ్శాన్తాశమాదిషు॥

తా॥ క్రమమయిన రెప్పలకూడికగలదియు, కొంచెముచలించునట్టికన్నులు గలిగినదియు, చలించుచున్న నల్లగ్రుడ్లు గలిగినదియునైనచూపు శాంతదృష్టియనబడును. ఇది శమముమొదలైన వానియందుచెల్లును.

౨౮ - మీలిత॥ శ్లో॥ దృష్టేరర్ధవికాసేనమీలితాదృష్టికీరితా॥

తా॥ సగముతెరవబడిన కన్నులుగలది మీలితదృష్టియనబడును.

వినిః॥ శ్లో॥ పారవశ్యాదిభావేషు ప్రయోక్తవ్యానిమీలితా॥

తా॥ పరవశత్వముమొదలైనభావములయందు ఈదృష్టియుపయోగింపబడును.

౨౯ - సూచనా॥ శ్లో॥ హస్తాభియోగచలనాత్కిఞ్చిన్ముకుళితాకృతిః।
సూచనాదృష్టిరాఖ్యాతాసూచనాదిషుయుజ్యతే॥

తా॥ చేసైగననుసరించి కొంచెము మూయబడినకన్నులుగలది సూచనాదృష్టియనబడును. ఇదిజాడచూపుట మొదలైనవానియందుచెల్లును.

30 - లజ్జిత॥ శ్లో॥ పతితోర్ధ్వపుటావ్రీడాఅధరచ్యుతతారకా।
కిఞ్చిత్కుఞ్చితపక్ష్మాగ్రాలజ్జితాలజ్జితాదిషు॥

తా॥ వాలినమీది రెప్పలును, సిగ్గువలనవాల్చబడిన నల్లగ్రుడ్లును, కొంచెము ముడిగినరెప్పలకొనలునుగలది లజ్జితదృష్టియనబడును. ఈదృష్టిసిగ్గుపడుట మొదలైనవానియందు వినియోగించును.

3౧ - మలిన॥ శ్లో॥ మలినాన్తాచలత్పక్ష్మాకిఞ్చిన్ముకుళితాకృతిః।
అక్ష్యాచాకృష్టతారాదృఙ్మలినాదృశ్యతేస్త్రియామ్॥

తా॥ సంకోచించినకనుగొనలును చంచలములైనరెప్పలును గలిగికొంచెముముడిగినకన్నులచే ఆకర్షింపబడిన నల్లగుడ్లుగలది మలినదృష్టి యనబడును. ఇది స్త్రీయందు గనబడును.

౩౨ - త్రస్త॥ శ్లో॥ అన్తర్వికసితాపూర్వంకమ్పాద్విరళతారకా।
త్రస్తాత్రాసమదేదృష్టి స్ఫుటోద్వృత్తపుటద్వయా॥

తా॥ తొలుతవికాసముగలదై పిమ్మటచలించుచున్న నల్లగుడ్లతో సరిగామీదికెత్తబడినరెప్పలుగలది త్రస్తదృష్టియనబడును. ఇదిభయమందును మదమునందును చెల్లును.

౩౩ - మ్లాన॥ శ్లో॥ శిథిలామన్థరచలాక్రమాన్నిర్భుగ్నతారకా।
పక్ష్మాగ్రభ్రూపుటామ్లానా యోజ్యామ్లానాదికేష్వియమ్॥

తా॥ సడలినకొంచెపుకదలికతో క్రమముగాసోలుచున్న నల్లగుడ్లుగలిగి రెప్పలకొనలనంటుచున్న కనుబొమ్మలుగలది మ్లానదృష్టియనబడును. ఇది వాడినవస్తువులందు చెల్లును.

౩౪ - ముకుళ॥ శ్లో॥ స్ఫురదాసక్తపక్ష్మాగ్రా సామ్యమీలితతారకా।
మీలితోర్ధ్వపుటాదృష్టిరానన్దేముకుళాభవేత్॥

తా॥ కదలుచున్న రెప్పలకొనలచేకియు, తిన్నదనమును, కలసిననల్లగుడ్లును, మూయబడిన పైరెప్పలునుగలది ముకుళదృష్టియనబడును. ఇదియానందమునందువినియోగించును.

౩౫ - కుఞ్చిత॥ శ్లో॥ కిఞ్చిత్కుఞ్చితపక్ష్మాగ్రపుటాత్యర్థం నికుఞ్చితా।
తారాభ్యాంకుఞ్చితాదృష్టి రనిష్టానూయతాదిషు॥

తా॥ కొంచెమువాల్చబడిన కొనరెప్పలును మిక్కిలిలోగొనబడిన నల్లగుడ్లునుగలది కుంచితదృష్టియనబడును. ఇదిఅనిష్టమునందును అసూయతో మొదలైనవానియందును వినియోగపబడును.

౩౬ - ఆకాశ॥ శ్లో॥ ఆకాశదృష్టిరాకాశే బహువ్యావృతతారకా।
ఏషావ్యాకాశసఞ్చారి వస్త్వాదిషునియుజ్యతే।

తా॥ ఈదృష్టి ఆకాశమునందును, మీదిభాగమునందు సంచరించెడి వస్తువులందును చెల్లును.

౩౭ - అర్ధముకుళ॥ శ్లో॥ సస్మితాచభవేత్తా రాకిఞ్చిచ్చముకుళితాపుటా।
స్యాదర్ధముకుళాదృష్టిర్భానన్దాఘ్రాణగోచరా॥

తా॥ చిరునవ్వుతో మీదికి కూరుకొనబడుచున్న రెప్పలుగలది అర్ధముకుళదృష్టి యనబడును. ఇదిఆనందామోదములకు గోచరమైయుండును.

౩౮ - అనువృత్త॥ శ్లో॥ అనువృత్తాయదుక్తం తద్భూయోభూయోనిరీక్షణమ్॥

తా॥ మాటిమాటికిచూచుటగలది అనువృత్తదృష్టియనబడును.

వి॥ శ్లో॥ త్వరాదిషుప్రయోక్తవ్యాకలితాభావకోవిదైః॥

తా॥ ఇదితత్తరపాటుమొదలగువానియందు వినియోగింపబడును.

౩౯ - విప్లుత॥ శ్లో॥ స్ఫురితోత్ఫుల్లపతితపుటావ్యగ్రవిప్లుతాభవేత్॥

తా॥ కదలింపబడి విరిసివాలబడిన రెప్పలుగలదివిప్లుతదృష్టియనబడును.

విని॥ శ్లో॥ ఏషాతుసర్వవస్తూనాంసౌన్దర్యాద్యవలోకనే॥

తా॥ ఈదృష్టి అన్నివస్తువులయొక్క సౌందర్యాదులను జూచుటయందుచెల్లును.

౪౦ - జిహ్మ॥ శ్లో॥ ఆకుఞ్చితపుటాగూఢతిర్యఙ్మన్థరలోకినీ।
జిహ్మాదృగ్గూఢతారాస్యాగూఢార్థాసూయతాదిషు॥

తా॥ అంతటనువాల్పబడిన రెప్పలుగలిగి పయికితెలియక అడ్డముగాను మెల్లగాను చూచుటగలది జిహ్మాదృష్టియనబడును. ఇదిగూఢార్థములయందును అసూయ మొదలైన వానియందునుచెల్లును.

౪౧ - వికోశ॥ శ్లో॥ అనిమేషాచలత్తారా వ్యాకోచితపుటద్వయా।
వికోశాఖ్యాభవేద్దృష్టిః హర్షాదిషునియుజ్యతే॥

తా॥ రెప్పపాటులేనిదియు, చలించుచున్న నల్లగ్రుడ్లుగలదియు, సంకుచితములైన రెప్పలుగలదియునైన చూపువికోశదృష్టియనబడును. ఇది సంతోషము మొదలైనవాని యందుచెల్లును.

౪౨ - మదిర॥ శ్లో॥ అఞ్చితామార్గితా మధ్యా ఘూర్ణాక్షీ కుఞ్చితాచలా।
మునినాకీర్తితాదృష్టిః మదిరాతరుణేమదే॥

తా॥ ఒప్పిదమును దిక్కులుజూచుటయు కలతపాటునుగలదియు, మధ్యస్థమయి క్రిందికివాల్పబడినదియు, బెదరుగలదియునైన చూపుమదిరాదృష్టియనబడును. ఇదితరుణ మదమునందు చెల్లును.

౪౩ - హృద్య॥ శ్లో॥ అవ్యవస్థితసమ్భ్రాన్తామనాగ్లలితతారకా।
ఆకుఞ్చితపుటాహృద్యామధ్యమాదిషు యుజ్యతే॥

తా॥ నిలుకడలేనిదైతడబాటుగలిగి కొంచెముచలింప జేయబడిననల్లగ్రుడ్లునువంపబడినరెప్పలునుగలమనోజ్ఞమైన చూపు హృద్యదృష్టి యనబడును. ఇదిమధ్యమములైన వస్తువులయందుచెల్లును.

౪౪ - లలిత॥ శ్లో॥ భ్రూక్షేపాకుఞ్చితాపాఙ్గాస్మితాస్మరకృతేనచ।
వికాసేనాన్వితాదృష్టిఃలలితాలలితాదిషు॥

తా॥ కనుబొమ్మలకదలికచేముడుగజేయబడిన కడకన్నులుమన్మథవికారమువలనిచిరునవ్వును, తేటదనమునుగలది లలితదృష్టియనబడును. ఇదిఆనందకరములైన వస్తువులయందుచెల్లును.



అథగ్రన్థాన్తరస్థభ్రూభేదానిరూప్యన్తే.

శ్లో॥ సహజాపతితోత్క్షిప్తాచతురారేచితాతథా।
కుఞ్చితేతిషడైవాత్రభ్రూచాతుర్యవతిక్రియా॥

తా॥ సహజ, పతిత, ఉత్క్షిప్త, చతుర. రేచిత, కుంచిత, అని భ్రూభేదములు (కనుబొమలచతురత్వముగల క్రియలు) ఆరువిధములుగా జెప్పబడుచున్నది.

౧ - సహజ॥ శ్లో॥ సహజాస్యాత్స్వభావభ్రూః వికారరహితాముఖే,
సహజాదిషుయుజ్యేతఇతిభావవిదోవిదుః॥

తా॥ ముఖమందేవికారమును లేక స్వాభావికముగనుండెడి క్రియగలకనుబొమ్మ సహజభ్రూవనబడును ఇది స్వభావము మొదలైనవానియందు చెల్లును.

౨ - పతిత॥ శ్లో॥ అసంచలభ్రూయుగంచపతనాత్పతితామతా॥

తా॥ చలింపనికనుబొమ్మలను వాల్చునట్టి క్రియగలది పతితభ్రూవనబడును.

విని॥ శ్లో॥ జుగుప్సాయాం విస్మయేచ అసూయాయాంచ వేదసా॥

తా॥ ఇదిరోతపడుటయందును, ఆశ్చర్యమందును, ఓర్వనితనమందును, చెల్లును.

౩ - ఉత్క్షిప్త॥ శ్లో॥ ఏకావాసాద్వితీయావాయదుత్క్షిప్తవతీతరామ్। ఉత్క్షిప్తాసాభవేత్ స్త్రీణాంకోపేసత్యవచస్యపి ॥ శృఙ్గారభావేలీలాయాంభ్రూరేషావినియుజ్యతే॥

తా॥ కనుబొమ్మలురెంటియందును ఒక్కటిగాని రెండునుగాని మిక్కిలినిక్కింపబడునేని ఉత్క్షిప్తభ్రూవనబడును. ఇదిస్త్రీల కోపమునందును, సత్యవచనమునందును, శృంగారభావచేష్టయందును, లీలయందును, వినియోగింపబడును.

౪ - చతుర॥ శ్లో॥ ద్వితీయసహితాస్తోకాస్ఫురితాయదవస్థతా,
చతురాముఖసంస్పర్శామృదయానన్దసమ్భ్రమే॥

తా॥ రెండు కనుబొమ్మలకూడికతో కొంచెము మెల్లగాచలింపజేయబడెనేని చతురభ్రూవగును. ఇదిముఖముతాకుట, మనస్సంతోషము, వేగిరపాటు, వీనియందు ఉపయోగింపబడును.

౫ - రేచిత॥ శ్లో॥ లావణ్యమనురాక్షిప్తాయద్యేకారేచితామతా॥

తా॥ అందముగాను ఇంపుగాను ఒకబొమ్మ వంపబడునేనిఅదిరేచితభ్రూవనబడును.

విని॥ శ్లో॥ రహస్యశ్రవణే సాధుకలనేపదవీక్షణే॥

తా॥ ఇదిరహస్యమువినుట, మంచిదిఅనుట, స్థానవీక్షణము వీనియందుచెల్లును.

౬ - కుంచిత॥ శ్లో॥ ఏకావాసాద్వితీయావా కుఞ్చితాకుఞ్చితామతా॥

తా॥ ఒకబొమ్మయేనియును రెండుబొమ్మలు నేని ముడిగింపబడినయెడ అదికుంచితభ్రూవనబడును.

విని॥ శ్లో॥ మోట్టాయితే కుట్టమితే విలాసేకిలికించితే॥

తా॥ ఇదిమోట్టాయితము, కుట్టమితము, విలాసము, కిలికించితము, అనుశృంగారచేష్టావిశేషములందు వినియోగింపబడును. మోట్టాయితముమొదలగువానియర్థము భిరంతరప్రకరణమందు వివరింపబడియున్నది.

అథచతుర్విధగ్రీవాభేదానిరూప్యన్తే.

శ్లో॥ సున్దరీచతిరశ్చీనాతథైవపరివర్తితా।
ప్రకమ్పితాచభావజ్ఞైర్జ్ఞేయాగ్రీవాచతుర్విధా॥

తా॥ సుందరి, తిరశ్చీన, పరివ_ర్తిత, ప్రకంపిత అని గ్రీవా(మెడ) భేదములు నాలుగు విధములుగా భావజ్ఞులచే చెప్పబడియున్నవి.

౧ - సున్దరి॥ శ్లో॥ తిర్యక్ప్రచలితా గ్రీవా సున్దరీతి నిగద్యతే॥

తా॥ అడ్డముగా కదలింపబడినది సుందరీగ్రీవయనబడును.

వి॥ శ్లో॥ స్నేహారమ్భే తథా యత్నే సమ్యగి త్యర్థ ఉపదర్శనే।
సరసత్వానుమోదే వా గ్రీవా సున్దరీమతా॥

తా॥ స్నేహారంభము, యత్నముచేయుట, మంచిదనుట, తలచుట, సరసము, అనుమోదము వీనియందు ఈ గ్రీవయుపయోగింపబడును.

౨ - తిరశ్చీన॥ శ్లో॥ పార్శ్వద్వయోర్ధ్వ భాగే తు చలనాత్సర్పయానవత్।
సా గ్రీవా తు తిరశ్చీనేత్యుచ్యతే నాట్యకోవిదైః॥

తా॥ ఇరుప్రక్కల నూర్ధ్వభాగములయందు సర్పగతివలె గదలించుట గలది తిరశ్చీనా గ్రీవయనబడును.

వి॥ శ్లో॥ ఖడ్గభ్రమే సర్పగత్యాం తిరశ్చీనా నిగద్యతే॥

తా॥ కత్తిని త్రిప్పుటయందును నాగుబాముపోవుటయందును ఈ గ్రీవ వినియోగించును.

౩ - పరివ_ర్తిత॥ శ్లో॥ సవ్యాఽపసవ్య చలితా గ్రీవా యత్రార్ధచన్ద్రవత్।
సా తు నాట్యకలాఽభిజ్ఞైర్విజ్ఞేయా పరివ_ర్తితా॥

తా॥ ఇరుప్రక్కలయందును అర్ధచంద్రాకారముగా కదలింపబడునది పరివ_ర్తితా గ్రీవయనబడును.

వి॥ శ్లో॥ శృఙ్గారనటనే కాన్తాకపోలపరిచుమ్బనే।
నాట్యతన్త్రకలాభిజ్ఞైర్విజ్ఞేయా పరివ_ర్తితా॥

తా॥ శృంగారనటనమునందును, స్త్రీల చెక్కిళ్లు ముద్దుపెట్టుకొనుటయందును, ఈ గ్రీవయుపయోగించును.

౪ - ప్రకమ్పిత॥ శ్లో॥ పురః పశ్చాత్ప్రచలనాత్కపోతీకణ్ఠ కమ్పవత్।
ప్రకమ్పితేతి సా గ్రీవా ప్రోక్తా నాట్యవిశారదైః॥

తా॥ ముందువెనుకలుగా పావురాయి మెడకదలించునట్లు గదలింపబడునది ప్రకంపిత గ్రీవయనబడును.

వి॥ శ్లో॥ యుష్మదస్మదితి ప్రోక్తే దేశీనాట్యవిశేషకే । డోలాయాఙ్గణికే చాఽపి ప్రయోక్తవ్యా ప్రకమ్పితా॥

తా॥ నీవు నేను అనుటయందును, దేశీయనాట్యమునందును, ఉయ్యాలయందును, లెక్కపెట్టుటయందును, ఈ గ్రీవ యుపయోగింపబడును.



అథ ద్వాదశహస్తప్రాణలక్షణం నిరూప్యతే.

శ్లో॥ హస్తానాం ద్వాదశ ప్రాణాస్తేషాం లక్షణముచ్యతే॥

తా॥ హస్తప్రాణములు పండ్రెండు, వానిలక్షణము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ప్రసారణం కుఞ్చితం చ రేచితం పుఙ్ఖితం తథా । అపవేష్టితకం చాఽపి ప్రేరితోద్వేష్టితే తథా ॥ వ్యావృత్తిః పరివృత్తిశ్చ సఙ్కేతస్తదనన్తరమ్। చిహ్నం పదాఙ్కితం చేతి ప్రాణా ద్వాదశ హస్తజాః॥

తా॥ ప్రసారణము, కుంచితము, రేచితము, పుంఖితము, అపవేష్టితము, ప్రేరితము, ఉద్వేష్టితము, వ్యావృత్తి, పరివృత్తి, సంకేతము, చిహ్నము, పదాంకితము అనిహస్తజప్రాణములు పండ్రెండు.

౧ - ప్రసారణము॥ శ్లో॥ ప్రసారణమితి ఖ్యాతమఙ్గుళీనాం ప్రసారణాత్॥

తా॥ వ్రేళ్లనుజాచుటవలననైన హస్తప్రాణము ప్రసారణమనబడును.

౨ - కుఞ్చితము॥ శ్లో॥ కుఞ్చనాదఙ్గుళీనాం తు కుఞ్చితం సముదీరితమ్॥

తా॥ వ్రేళ్లనుముడిగించుటవలననైనహస్తప్రాణము కుంచితమనబడును.

౩ - రేచితము॥ శ్లో॥ అఙ్గుళీనాం ప్రచలనాద్రేచితం పరికీర్తితమ్॥

తా॥ వ్రేళ్లను గదిలించుటవలననైన హస్తప్రాణము రేచితమనబడును.

౪ - పుఙ్ఖితము॥ శ్లో॥ పురోభాగే కుఞ్చితో వా రేచితో వా ప్రసారితః॥ యో హస్తస్తు పతాకాఽఽదిర్జ్ఞేయస్సౌ పుఙ్ఖితో భవేత్॥

తా॥ పతాకాదిహస్తములందు వ్రేళ్లముందరికివంచుట కదలించుట చాచుట వీనివలననైన హస్తప్రాణము పుంఖితము అనబడును.

౫ - అపవేష్టితము॥ శ్లో॥ అధస్తాద్గమనం యస్తు హస్తో నామ్నాఽపవేష్టితః॥

తా॥ వ్రేళ్లనుక్రిందుగా చాచుటయనెడి హస్తప్రాణము అపవేష్టితమనబడును

౬ - ప్రేరితము॥ శ్లో॥ పశ్చాద్భాగే కుఞ్చితో వా ప్రేరితో వా ప్రసారితః। యో హస్తః కథితస్సోఽయం ప్రేరితః పూర్వసూరిభిః॥

తా॥ వ్రేళ్లను వెనుకప్రక్కకు ముడిగించుట, కదలించుట, చాచుటయునైన హస్తప్రాణము ప్రేరితము అనబడును.

౭ - ఉద్వేష్టితము॥ శ్లో॥ హస్తానామూర్ధ్వభాగే యద్గమనం చాఽస్తి సత్కృతే। తదుద్వేష్టితమిత్యాహుర్భరతాగమవేదినః॥

తా॥ నాట్యకర్మమునందు చేతులను మీదికెత్తుటచేనైన హస్తప్రాణము ఉద్వేష్టితము అనబడును.

౮ - వ్యావృత్తము॥ శ్లో॥ ఉదగ్రతశ్చేత్పార్శ్వభాగే హస్తో వ్యావృత్తకో భవేత్॥

తా॥ పార్శ్వభాగములందు మీదికెత్తబడిన చేతులుగలహస్తప్రాణము వ్యావృత్తమనబడును.

౯ - పరివృత్తము॥ శ్లో॥ పార్శ్వాభ్యాం చ పురోభాగే యో హస్తో నటనే కృతః ॥ పరివృత్తస్స ఆఖ్యాతో నామ్నా హస్తవిశారదైః॥

తా॥ నాట్యముచేయునపుడు పార్శ్వములనుండి ముందరితట్టునకు చేతులను తెచ్చుట అనుహస్తప్రాణము పరివృత్తము అనబడును.

౧౦ - సఙ్కేతము॥ శ్లో॥ ఊహా విధాన రచనా వినా స్థూలోక్తి పూర్వకమ్।
యోహస్తోనియమం ప్రాప్తస్సనఙ్కేత ఉదాహృతః॥

తా॥ స్థూలోక్తిపరంపరలేక ఊహచేత తెలిసికొందగిన సైగగలహస్తప్రాణము సంకేతమనబడును.

౧౧ - చిహ్నము॥ శ్లో॥ ప్రత్యక్షాణాం పరోక్షాణాం వస్తూనాంనాట్యకర్మణి।
స్థావరత్వం జఙ్గమత్వమేవ మష్టాఽపితాదృశాః। తదాకారప్రకటనం తన్ముఖస్యనిరీక్షణమ్। తత్స్థానదర్శనంచాపి తద్ధ్వజానాంచదర్శనమ్। తదాయుధప్రకటనం తద్గతాఽర్థ నివేదనమ్। తద్వ్యాప్తదర్శనంచాఽపి తచ్చేష్టా దర్శనంతథా। తేషాంచ దర్శనేత్యాది నానాచిహ్నం విధీయతే॥

తా॥ నాట్యకర్మమునందు ప్రత్యక్షపరోక్షవస్తువులయొక్క స్థావరజంగమత్వములను దెలుపు చిహ్నములు గొనిమిది. అవి వానియాకారములనుజూపుట, వానిముఖములనుజూపుట, అవి యుండుతావులనుజూపుట, వాని టెక్కెములనుచూపుట, వానియాయుధములను దెలుపుట, వానియందు గలప్రయోజనములను దెలుపుట, వానిచేవ్యాపింపజేయబడినవానిని దెలుపుట, వానిచేష్టలను దెలుపుట, వానిగురుతులను దెలుపుట. ఈ యొనిమిదిలక్షణములుగల హస్తప్రాణము చిహ్నము అనబడును.

౧౨ - పదార్థటీకము॥ శ్లో॥ పదానాంకథితానాంస్యాదర్థనిర్వాహతాయది।
ఇయంపదార్థటీకేతికథితోఽభరతాదిభిః॥

తా॥ చెప్పబడుచుండెడు భావవ్యంజకములైన పదములయర్థములను నిశ్చయపరచునట్టిహస్తప్రాణముపదార్థటీకము అనబడును.

అథహస్తభేదానిరూప్యన్తే.

శ్లో॥ అథభేదానీస్తుహస్తానాంలక్షణానియథాక్రమమ్।
అసంయుతాస్సంయుతాశ్చద్వేధాహస్తాప్రకీర్తితాః॥


తా॥ ఇకనుహస్తములయొక్క లక్షణములుచెప్పబడును. అవియసంయుతములు సంయుతములు అనిరెండువిధములుగలవి.

అథాష్టావింశతివిధాఽసంయుతహస్తా నిరూప్యన్తే.

శ్లో॥ పతాకస్త్రిపతాకోఽర్ధపతాకఃకర్తరీముఖః। మయూరాఽఖ్యోఽర్ధచన్ద్రశ్చాఽప్యరాళశ్శుకతుణ్డకః। ముష్టిశ్చశిఖరాఽఖ్యశ్చకపిత్థం కటకాముఖః। సూచీచన్ద్రకలాకోశః సర్పశీర్షకరస్మృతః। మృగశీర్షస్సింహముఖో లాఙ్గూలస్సోలపద్మకః। చతురోభ్రమరశ్చైవ హంసాఽస్యోహంసపక్షకః। సందంశోముకుళశ్చైవతామ్రచూడస్త్రిశూలకః। అష్టావింశతిహస్తానామేవంనామానివైక్రమాత్॥

తా॥ పతాకము, త్రిపతాకము, అర్ధపతాకము, కర్తరీముఖము, మయూరము, అర్ధచన్ద్రము, అరాళము, శుకతుండము, ముష్టి, శిఖరము, కపిత్థము, కటకాముఖము, సూచి, చంద్రకల, కోశము, సర్పశీర్షము, మృగశీర్షము, సింహముఖము, లాంగూలము, సోలపద్మము, చతురము, భ్రమరము, హంసాస్యము, హంసపక్షము, సందంశము, ముకుళము, తామ్రచూడము, త్రిశూలము, అనుఇరువదియెనిమిదియు అసంయుతహస్తములనబడును.

పతాకహస్తలక్షణమ్.



శ్లో॥ అఙ్గుళ్యగ్రకుఞ్చితాఽఙ్గుష్ఠాస్సంశ్లిష్టాః ప్రసృతా యది।
సపతాకః కరః ప్రోక్తో నృత్యకర్మవిశారదైః॥

తా॥ అన్నివ్రేళ్లను చాచిబొటనవ్రేలిని వంచిపట్టినది పతాకహస్తమని నృత్యశాస్త్రవిశారదులు చెప్పుదురు.

వి॥ శ్లో॥ నాట్యారమ్భే వారివాహే వనే వస్తునిషేధనే। కుచస్థలే నిశాయాం చ నద్యామమరమణ్డలే॥ తురఙ్గే ఖణ్డనే వాయౌ శయనే గమనోద్యమే। ప్రతాపే చ ప్రసాదే చ చన్ద్రికాయాం ఘనాతపే। కవాటపాటనే సప్తవిభక్త్యర్థే తరఙ్గకే। వీథీప్రవేశభావేఽపి సమత్వే చాఙ్గరాగకే। ఆత్మార్థే శపథే చాఽపి తూష్ణీంభావనిదర్శనే। ఆశీర్వాదక్రియాయాం చ నృపశ్రేష్ఠస్య భావనే। తాళపత్రే చ ఖేటే చ ద్రవ్యాదిస్పర్శనే తథా। తత్ర తత్రేతి వచనే సిన్ధౌ తు సుకృతిక్రమే। సమ్బోధనే పురోగేఽపి ఖడ్గరూపస్య ధారణే। మాసే సంవత్సరే వర్షదివసే సమ్మార్జనే తథా। ఏవమర్థేషు యుజ్యన్తే పతాకహస్తభావనాః॥

తా॥ నాట్యారంభము, మేఘము, వనము, వస్తువులను నిషేధించుట, కుచస్థలము, రాత్రి, నది, దేవసమూహము, అశ్వము, ఖండించుట, వాయువు, శయనము, గమనము, ప్రతాపము, ప్రసాదము, చంద్రిక, మిక్కిలి యెండకాయుట, తలుపుతట్టుట, ఏడువిభక్తులు, అల, వీథిలో ప్రవేశించుట, సమముగానుండుట, గంధము పూయుట, తాననుట, పంతము, ఊరకుండుటను తోపించుట, ఆశీర్వదించుట, గొప్పరాజును జూపించుట, తాటాకు, చెంపపెట్టు, పదార్థములను స్పృశించుట, అక్కడనేయక్కడనేయనుట, సముద్రము, సుకృతిక్రమము, సంబోధనము, ముందుగాబోవువాడనుట, కత్తియాకృతినిజూపుట, మాసము, సంవత్సరము, వర్షము, దినము, సమ్మార్జనము, (అనగాతుడుచుట) ఈ అర్థములయందు ఈహస్తము వినియోగపడును.

గ్రన్థాన్తరస్థపతాకహస్తలక్షణమ్.


శ్లో॥ సంలగ్నతర్జనీమూలే యత్రాఙ్గుష్ఠో నికుఞ్చితః। ప్రసారితతలాఙ్గుళ్యః పతాకః స ప్రభవేత్కరః। ఏకాకినా పురా ధాత్రా పరబ్రహ్మసమాగమే। జయేతి స్తుతివేళాయాం పతాకస్యాకృతిః కరః। యతో భేజే తతో లోకే పతాక ఇతి విశ్రుతః॥ అత ఏవ సమస్తానాం హస్తానామయమాదిమః। పతాకో బ్రహ్మణో జాతః శ్వేతవర్ణో ఋషిశ్శివః। బ్రహ్మజాతిర్భవేత్తస్య పరబ్రహ్మాధిదైవతమ్॥

తా॥ తర్జనీమూలమందుజేర్చబడిన బొటనవ్రేలును చాచబడినఅరచేయియు వ్రేళ్లునుగలదిపతాకహస్తమనబడును. ముందుబ్రహ్మయొంటరిగా పరబ్రహ్మను చేరబోయినప్పుడుపతాకాకృతిగా చేయిచాచి జయవిజయీభవయనిస్తోత్రముచేసెను ఆకారణముచేత అట్లుపట్టబడినచేయి నాటనుండిలోకమునందుపతాకయనిప్రసిద్ధినొందెను. కనుక ఇదియెల్లహస్తములకును మొదటిదాయెను- ఈ పతాకహస్తము బ్రహ్మవలనబుట్టినది. దీని జాతి బ్రాహ్మణజాతి. వర్ణము తెలుపు ఋషి శివుడు. అధిదేవతబ్రహ్మము.

విని॥ శ్లో॥ జయేతివచనే మేఘే నిషేధే విపినే నిశి । యాహీతివచనే యానే వాహే మరుతి వక్షసి । పుణ్యే చాతిశయే ప్రవాహే విబుధాలయే । హాహాకారే వస్త్రికాయా మాతపే సురసంఘాతే । అర్గళాపుటనేమద్యే ఖడ్గేనేపరితోషణే । కపోలే చక్రవాలేపి కృపాణే వారివారణే । సమూహే సైన్యసన్నాహే నమయే భయవారణే । అపాశ్రయే ఆచయే పిధానే శయనే భువి । జ్వాలాసు వహ్నిధారాసు తరంగే పక్షిపక్షకే । ప్రభువిజ్ఞాపనే త్రేతి వాక్యే యాదృశి తాదృశి । చపేటే వస్తుసంస్పర్శే సరసా ఖడ్గమర్దనే । వ్యాజస్తుతౌ ప్రతాపే చ దేవతానాం నివేదనే । పార్శ్వాశ్లేషే పతాకాయాం ప్రవాతే వసనాఞ్చలే । శైత్యే తాపే ధాళధళ్యే ఛాయాయాం వత్సరే ఋతౌ । అయనే వాసరే పక్షే మాసే స్వచ్ఛే నుహాసవే । సమానత్వే పాలయేతిలాలయేతిచభాషణే । బ్రహ్మజాతౌ శుభ్రవర్ణే పతాకోత్రనియుజ్యతే॥

తా॥ జయజయయనుట, మేఘము, నిషేధము, అడవి, రాత్రి, పొమ్మనుట, నడచుట, గుఱ్ఱము, గాలి, రొమ్ము, ఎదురు, పుణ్యము, అతిశయము, ప్రవాహము, దేవలోకము, హాహాకారము, వెన్నెల, ఎండ, దేవతాసమూహము, గడియతీయుట, గోడ, సరకుట, సంతోషము, చెక్కిలి, గుండముపూయుట, కత్తి, నీటికికట్టువేయుట, గుంపు, దండుయొక్కఆయిత్తము, సమయము, వెరపుతీర్చుట, ఆశ్రయములేమి, కప్పుట, పానుపు, భూమి, నిప్పుమంట, వానధార, అల, పక్షిరెక్క, ప్రభువుతో మనవిచేయుట, కన్ను, మాట, ఎట్టిది అట్టిదియనుట, చెంపపెట్టు, వస్తువులనుఅంటుట, కొలను, ఒడలుపిసుకుట, వెనుముపెట్టిపొగడుట, ప్రతాపము, దేవతానివేదనము, ప్రక్కకౌగిలింత, పెక్కెము, పెద్దగాలి, కొంగు, చలి, ఉక్క, తళతళ, నీడ, సంవత్సరము, ఋతువు, అయనము, పగలు, పక్షము, మాసము, తేట, గొప్పవంశము, సమీపించినదిఅనుట, పాలింపుముఅనుట, బ్రాహ్మణజాతి, శుభ్రవర్ణము, వీనియందు ఈహస్తము వినియోగించును.

త్రిపతాకహస్తలక్షణమ్.



శ్లో॥ సఏవత్రిపతాకస్స్యా ద్వక్రితానామికాఙ్గుళిః॥

తా॥ ముందుచెప్పిన పతాకహస్తమందలి యనామిక, (అనగా చిటికినవ్రేలికి ముందువ్రేలు) వంచబడెనేని యది త్రిపతాకహస్తమగును.

వి॥ శ్లో॥ మకుటేవృక్షభావేచ వజ్రేతద్ధరవాసవే । కేతకీకుసుమేదీపే వహ్నిజ్వాలా విజృమ్భణే ॥ కపోతేపత్రలేఖాయాం బాణార్థే పరివర్తనే । స్త్రీపుంసయోస్సమాయోగే యుజ్యతే త్రిపతాకకః॥

తా॥ కిరీటము, వృక్షవిశేషము, వజ్రాయుధము, ఇంద్రుడు, మొగలిపువ్వు, దీపము, అగ్నిజ్వాలలపైకి లేచుట, చెక్కిలి, మకరికా పత్రికలు, బాణాభ్యాసము, మారుట, స్త్రీపురుషులచేరిక, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరే త్రిపతాక హస్తలక్షణమ్.


శ్లో॥ పతాకే తు యదా వక్రానామికా తు కరో భవేత్ । శక్రేణాకారయతో వజ్రో హస్తస్త్యనామికాం వినా । పతాకస్య త్రిభాగేన త్రిపతాక ఇతి స్మృతిః । వాసవాత్ త్రిపతాకోఽయం జజ్ఞే తస్య ఋషిర్గుహః । రక్తవర్ణో క్షత్రజాతిరధిదేవో మహేశ్వరః॥

తా॥ క్రిందచెప్పబడిన పతాకహస్తమందు అనామిక (ఉంగరపువేలు) వంచబడెనేని యది త్రిపతాకహస్తమగును. ఆదికాలమందు దేవేంద్రుడు వజ్రాయుధము పెట్టుకొనునపుడు అనామికనువదలి పతాకముయొక్క మూడుభాగములచేత గ్రహించుటచే నేర్పడినది గనుక ఇది త్రిపతాకము అనబడెను. ఇది ఇంద్రునివలన పుట్టినది. ఎఱ్ఱవన్నెగలది. క్షత్రియజాతి. దీనికి ఋషిగుహుడు అధిదేవత శివుడు.

వి॥ శ్లో॥ ఆవాహనేఽవతరణే వదనోన్నమనే తథా । స్పర్శే శుభానాంద్రవ్యాణాం ముఖ్యానాం పరిరమ్భణే । సన్దేహే ముకులే వృక్షే వాసనే కలితాయుధే । అళకాపనయే దీపే తిలకోష్ణీషధారణే । కటుగన్ధరసాఘ్రాణే నాసాగ్రస్య సంస్పర్శనే । ఆక్రన్దనే నాసికాగ్రే పత్రలేఖనే । పాతే ఖగవిశేషాణాం కీకిలాభివ్యాఘాతే । క్షత్రజాతౌ రక్తవర్ణే త్రిపతాకో నియుజ్యతే॥

తా॥ ఆవాహనము, దిగుట, మొగమెత్తుట, వంచుట, మంగళవస్తువులను ముట్టుట, గురుతిడుట, నమ్మకములేమి, దుర్జనుడు, సందేహము, కిరీటము, వృక్షము, ఇంద్రుడు, వజ్రాయుధము, ముంగురులనెగదువ్వుట, దీపము, బొట్టుపెట్టుకొనుట, పాగాపెట్టుకొనుట, కారైన వాసనగలద్రవ్యమును పూయుట, ముక్కుచెక్కులను మూసికొనుట, గుడ్డనుతోముట, బాణము, మొగలిపువ్వు, మకరికాపత్రములను వ్రాయుట, కొన్నిపక్షులయొక్క పాటు, నిప్పుమంటలు లేచుట, క్షత్రియజాతి, ఎఱ్ఱవన్నె దీనియందు ఈహస్తము వినియోగించును.

అర్ధపతాకహస్తలక్షణమ్.




శ్లో॥ త్రిపతాకే కనిష్ఠా చేద్వక్రార్ధపతాకికః

తా॥ త్రిపతాకహస్తమందు చిటికెనవేలు వంచబడెనేని యది అర్ధపతాకహస్తమనబడును.

వి॥ శ్లో॥ పల్లవే ఫలకే తీరే ఉభయోరితి వాచకే । క్రకచే చ్ఛురికాయాం చ ధ్వజే గోపురశృఙ్గయోః । యుజ్యతేఽర్ధపతాకోఽయం తత్తత్కర్మప్రయోగతః॥

తా॥ చిగురు, పలక, గట్టు, ఇద్దరని చెప్పుట, నూరుకత్తి, రంపము, ధ్వజము, గోపురము, కొమ్ము, వీనియందు ఈహస్తము వినియోగించును.

కర్తరీముఖహస్తలక్షణమ్.



శ్లో॥ అస్యైవచాఽపిహస్తస్యతర్జనీచకనిష్ఠికా।
బహిఃప్రసారితేద్వేచేత్సకరఃకర్తరీముఖః॥

తా॥ అర్ధపతాకహస్తమందలి చిటికెనవ్రేలును చూపుడువ్రేలును పైటికిచాపబడునేనికర్తరీముఖహస్తమగును.

వి॥ శ్లో॥ స్త్రీపుంసయోస్తువిశ్లేషేవిపర్యాసపదేఽపిచ । లుణ్టనేనయనాన్తే చమరణేభేదభావనే। విద్యుదర్థేఽప్యేకశయ్యావిరహేపతనేతథా।లతాయాంయుజ్యతేచాఽయంకర్తరీముఖ ఇష్యతే॥

తా॥ స్త్రీపురుషులయెడబాటు, వ్యత్యస్తస్థానము, దొంగిలించుట, కడకన్ను, చావు, భేదించుట, మెరపు, ఒకపానుపునందలి పడుకవలన నెడబాయుట, క్రిందపడుట, తీగె, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరే.


శ్లో॥ త్రిపతాకేబహిర్యాతాతర్జనీయదికర్తరీ । శశాఙ్కశేఖరః పూర్వంజడన్ధరవధప్రవృతి । చక్రంలిఖతతర్జన్యానిక్షిప్యభువిమధ్యమామ్ ॥ తదాప్రభృతికర్తర్యుత్పన్నేతిమునిభిస్స్మృతః । కర్తరీశఙ్కరాజ్జాతఃఋషిఃపర్జన్యదేవతా । క్షత్రజాతిస్తామ్రవర్ణశ్చక్రపాణిరధీశ్వరః॥

తా॥ త్రిపతాకహస్తమందు తర్జని బయలుచాచబడెనేని కర్తరీహస్తమగును. పూర్వకాలమునందు శివుడు జడంధరాసురసంహారము కొరకు భూమిలో మధ్యమనుంచి తర్జనిచేచక్రమునువ్రాసెను. అది మొదలుకొనికర్తరిగలిగెననిఋషులు చెప్పుచున్నారు. కర్తరీహస్తముశివునివలన బుట్టినది. ఇదిక్షత్రియజాతి. ఋషిదేవత పర్జన్యుడు. రక్తవర్ణము. అధిదేవత చక్రపాణి.

వి॥ శ్లో॥ పాదాలక్తకనిర్మాణే పతనేలేఖ్యవాచకే । దమ్పత్యోర్విరహేచైవవిపర్యాసేరమాధవే । చపలాయామేకశయ్యావియోగేమహిషేమృగే । చామరే శైలశృఙ్గేచ వారణే వృషభే గవి । కేశపాశస్యశోధిన్యాంక్షత్రియేతామ్రవర్ణకే । కర్తర్యాం గోపురే సోఽయంకర్తరీవినియుజ్యతే॥

తా॥ కాళ్లకులత్తుకపెట్టుట, వ్రాయుట, దంపతులవిరహము, వ్యత్యాసము, విష్ణువు, మెరపు, ఒకపడుకవలనియెడబాటు, మహిషము, మృగము, చామరము, కొండశిఖరము, ఏనుగు, వృషభము, ఆవు, దువ్వెన, క్షత్రియుడు, రక్తవర్ణము, కత్తెర, గోపురము, వీనియందు ఈహస్తము వినియోగపడును.

౫. మయూరహస్తలక్షణమ్.




శ్లో॥ అస్యైవానామికాఙ్గుష్ఠశ్లిష్టౌ చాఽన్యే ప్రసారితే।
మయూరహస్తః కథితః కరటీకావిచక్షణైః॥

తా॥ కర్తరీముఖ హస్తమందు అనామికను అంగుష్ఠముతో జేర్చి తక్కిన వ్రేళ్లనుచాచిపట్టినయెడ మయూరహస్తమగును.

వి॥ శ్లో॥ మయూరాఽస్యే లతాయాంచ శకునే వమనే తథా । అలక స్యాపనయనే లలాటే తిలకేషుచ । నేత్రోదకప్రక్షేపే శాస్త్ర వాదే ప్రసిద్ధకే । ఏవమర్థేషు యుజ్యన్తే మయూరకరభావనా॥

తా॥ నెమిలిముఖము, తీగె, పక్షి, క్రక్కుట, ముంగురులుదిద్దుట, నొసలు, తిలకము, కన్నీరు ఎగజిమ్ముట, శాస్త్రమును వ్యవహరించుట, ప్రసిద్ధి, వీనియందు ఈహస్తము వినియోగించును.

౬. అర్ధచన్ద్రహస్తలక్షణమ్.



శ్లో॥ అర్ధచన్ద్రకరస్సోఽయం పతాకేఽఙ్గుష్ఠసారణాత్॥

తా॥ పతాకహస్తమందు అంగుష్ఠముచాచబడినయెడ అర్ధచన్ద్రహస్తమగును.

వి॥ శ్లో॥ చన్ద్రే కృష్ణాష్టమీదృష్టే హస్తాయాం గళకేఽపిచ । భల్లాయుధే దేవతానామభిషేచనకర్మణి । భుక్పాత్రే చోద్భవే కట్యాం చిన్తాయామాత్మవాచకే । ధ్యానే చ ప్రార్థనే చాఽపి అఙ్గసంస్పర్శనే తథా । ప్రాకృతానాం నమస్కారేఽప్యర్ధచన్ద్రో నియుజ్యతే॥

తా॥ కృష్ణాష్టమీ చంద్రుడు, మెడపట్టిగెంటుట, భల్లాయుధము, దేవాభిషేకము, కంచము, పుట్టుక, మొల, చింత, తన్నుదాను చెప్పుకొనుట, ధ్యానము, ప్రార్థించుట, అవయవములను అంటుట, సలాముచేయుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థ అర్ధచన్ద్రహస్తలక్షణమ్.


శ్లో॥ పతాకే విరళాంగుష్ఠే సోఽర్ధచన్ద్రకరో భవేత్ । భూమణేశ్చావతంస్యార్థ రతసీముకుళాకృతిః । జాతశ్చన్ద్రాదర్ధచన్ద్రో ఋషిరస్యాత్రిరుచ్యతే । వైశ్య జాతిర్ధూమ్రవర్ణో మహాదేవోఽధిదేవతా॥

తా॥ పతాకహస్తము చాచబడిన బొటనవ్రేలు గలదగునేని అర్ధచంద్రహస్తమగును. ఇది భూమణేచ్ఛగల శివునినిమిత్తమై చంద్రునినుండి పుట్టినది. ఇది వైశ్యజాతి. దీనికి ఋషి అత్రి. వర్ణము ధూమ్రము. అధిదేవత మహాదేవుడు.

వి॥ శ్లో॥ వలయే మణిబన్ధే చ దర్పణస్య నిరూపణే । ఆశ్చర్యే చ ప్రయాణే చాప్యామితే నిఖిలేషు చ । తాళమానే మాలిబన్ధ నిర్మాణే బాలపాదపే । ఖేదాత్కపోలవహనే గజకర్ణనిరూపణే । పాపరాధివినిష్కృతే ఫాలస్వేదనివారణే । యువార్థే చ సమర్థే చ శస్త్రే ప్రాకృతానతే । అభిషేకే భ్రూలతాయాం మం

శుకే కార్ముకేధికే । కటిపట్టదృఢీకారే కలశారచనేజ్గకే । చరణాభినయేబాల
వహానేపశ్చిమాజ్గకే । గౌరవర్ణేవైశ్యజాతా వర్ధచన్ద్రోనియుజ్యతే॥

తా॥ ముంజేతికడియము, మణికట్టు, అద్దమునుజూచుట, ఆశ్చర్యము, ప్రయాసము, మేరలేమి, సకలము, తాళమానము, సిగముడివేయుట, లేతచెట్టు, దుఃఖమువలన చెక్కిట చెయిచేర్చుట, ఏనుగుచెవులనుచూపుట, తప్పుచేసినవారిని వెడలగొట్టుట, నొసటి చెమటతుడుచుట, యౌవనవంతుడు, సమర్థుడు, చంద్రుడు, ప్రాకృతులు నమస్కరించుట, అభిషేకము, కనుబొమ్మ, వస్త్రము, ధనుస్సు, చిక్కిలి యనుట, నడికట్టు బిగించుట, కుంభచేయుట, కాళ్లనుచూపుట, బిడ్డనెత్తుకొనుట, వీపు, తెలుపు, వైశ్యజాతి, వీనియందు ఈహస్తము వినియోగపడును.



౭. అరాళహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకేతర్జనీ వక్రానామ్నా సోఽయమరాళకః॥

తా॥ పతాకహస్తమందు చూపుడువ్రేలు వంపడినయెడ అరాళహస్తమగును

వి॥ శ్లో॥ విషామృతాదిపానేషు ప్రచణ్డపవనేపిచ । యుజ్యతేఽరాళ
హస్తోయం భరతాఽగమకోవిదైః॥

తా॥ జలము అమృతము మొదలగువానిని త్రాగుటయందును గాలియందును ఈహస్తము ఉపయోగింపబడును.


గ్రన్థాన్తరస్థాఽరాళహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకాఙ్గుష్ఠతర్జన్యా వక్రితౌస్యాదరాళకః ॥ సప్తానాం జలధీనాంయో
ఆపోశనకృతేపురా। అరాళఃకుమ్భజాజ్జాతో సఏవఋషిరుచ్యతే । పాటలాం
శుర్మిశ్రజాతి ర్వాసుదేవోధిదేవతా । ఏవమేతస్యానుపూర్వ్య ముక్త్రిభర
తాదయః॥

తా॥ పతాకహస్తమున అంగుష్ఠతర్జనులు వంచబడినయెడ అరాళహస్తమవును. ఇదిపూర్వకాలమునందు అగస్త్యమహామునివలన సప్తసముద్రములను ఆపోశనముచేయునపుడు పుట్టెను. ఇదిమిశ్రజాతి. దీనికి అగస్త్యుడు ఋషి. ఎరుపువర్ణము. వాసుదేవుడు అధిదేవత. దీని ఆనుపూర్వ్యము ఇటువంటిదని భరతాదులుచెప్పిరి.

వి॥ శ్లో॥ ఆపోశనేబ్రాహ్మణానా మాశీర్వచనకర్మణి । విటానాంప్రియవైము
ఖ్యేకేశానాంచవిశీర్ణకే । ఆయాహీశీఘ్రమిత్యుక్తౌ సన్ధ్యాకర్మప్రదక్షిణే ।
లలాటస్వేదహరణే కజ్జలాలేపనేదృశోః । ఏవమాదిషు యుజ్యన్తే అరా
ళకరభావనాః॥

తా॥ బ్రాహ్మణులయొక్క ఆపోశనము, ఆశీర్వాదముచేయుట, విటులప్రియవైముఖ్యము, వెండ్రుకలచిక్కుదీయుట, వేగరమ్మనుట, సంధ్యాకర్మమునందలిప్రదక్షిణము, నొసటిచెమ్మట తుడుచుట, కన్నులకు కాటుకపెట్టుట, వీనియందు ఈహస్తముచెల్లును.



౮ శుకతుణ్డహస్తలక్షణమ్.

శ్లో॥ అస్మిన్ననామికా వక్రా శుకతుణ్డకరో భవేత్॥

తా॥ ముందుచెప్పిన అరాళహస్తమందు అనామిక వంపబడెనేని శుకతుణ్డహస్తమగును.

వి॥ శ్లో॥ బాణప్రయోగకున్తార్థే మర్మోక్త్యాముగ్రభావనే । శుకతుణ్డకరో జ్ఞేయో యోజనాయ విచక్షణైః॥

తా॥ బాణప్రయోగము, ఈటె, మర్మమైనమాట, తీక్ష్ణభావము, వీనియందీహస్తము ఉపయోగింపబడును.


గ్రన్థాన్తరస్థశుకతుణ్డహస్తలక్షణమ్.

శ్లో॥ వక్రే పతాకతర్జన్యనామికా శుకతుణ్డకః । నటయిత్వా త్వేవ కోపం నాట్యప్రవర్తిన సదాశివమ్ । దుర్గాయాం శుకతుణ్డాఖ్యో దుర్వాసా ఋషిరుచ్యతే । ద్విజాన్వయశ్శోణవర్ణో దేవతా స్యాన్మరీచికః॥

తా॥ పతాకహస్తమందు తర్జని అనామికలు వంపబడెనేని శుకతుండహస్తమగును. ఇది సదాశివునివలన పార్వతీదేవికి ప్రణయకలహము గలిగినప్పుడు పార్వతీదేవియందు పుట్టెను. ఇది బ్రాహ్మణజాతి, ఋషి దుర్వాసుడు, రక్తవర్ణము, మరీచి అధి దేవత.

వి॥ శ్లో॥ బ్రహ్మాస్త్రే స్యాత్సభాగ్రే చ కౌటిల్యే చాపి వర్తనే । భిన్దిపాలే చ భావే చ క్రమణే కలహే పిచ ॥ అనాదరే ప్రేమకోపే యుద్ధే చైవ విసర్జనే । మాయాతాత్పర్యకే చాస్త్రే శుకశారనిరూపణే । ఉగ్రభావే చ మర్మోక్తౌ తామ్రే బ్రాహ్మణజాతిజః । శుకతుణ్డకరో భావ నేతృభిః పరికీర్తితః॥

తా॥ బ్రహ్మాస్త్రము, మొగమతుడగ, వంకర, వస్తువులమార్పు, భిందిపాలమను ఆయుధము, నడవబోవువిషయము, పాటుట, కలహము, ప్రీతిలేమి, ప్రణయకలహము, అభిప్రాయము, విడుపు, జూదవుగాయి, ఈటె, చిలుకగోరు వంకలనుజూపుట, ఉగ్రభావము, మర్మోక్తి, తామ్రవర్ణము, వీనియందు బ్రాహ్మణజాతియైన ఈహస్తము చెల్లును.



౯. ముష్టిహస్తలక్షణమ్.

శ్లో॥ మేళనాదఙ్గుళీనాఞ్చ కుఞ్చితానాం తలాన్తరే।
అఙ్గుష్ఠేనోపరి యుతో ముష్టిహస్తోఽయముచ్యతే॥

తా॥ నాలుగువ్రేళ్లనుజేర్చి యరచేతిలోనికి వంచి యంగుష్ఠమును మీదజేర్చినెడ ముష్టిహస్తమగును.

వి॥ శ్లో॥ స్థిరే కచగ్రహే దార్ఢ్యే వస్త్వాదీనాం చ ధారణే।
మల్లానాం యుద్ధభావే చ ముష్టిహస్తోఽయముచ్యతే॥

తా॥ స్థిరమనుట, పిగబట్టుట, దృఢత్వము, పదార్థముల నందుకొనుట, జెట్టీల జగడము, వీనియందు ఈముష్టిహస్తము వినియోగింపబడును.

గ్రన్థాన్తరస్థ ముష్టిహస్తలక్షణమ్.


శ్లో॥ మధ్యోపరికృతాఙ్గుష్ఠో ముష్టిస్తూర్ధ్వాకృతిః కరః । మధుకైటభయోర్యుద్ధే జాతో విష్ణోరయం కరః । అమరేన్ద్రో ఋషిర్నీల వర్ణశ్శూద్రశ్చన్ద్రోఽధిదేవతా॥

తా॥ నడిమివ్రేలిమీద అంగుష్ఠమును మడిచి పిడికిలి పటినట్లు పట్టబడెనేని యది ముష్టిహస్తమగును. ఇది విష్ణువు మధుకైటభులతో యుద్ధముచేయు కాలమందు విష్ణువు వలన పుట్టెను. ఇది శూద్రజాతి. దీనికి ఋషి అమరేంద్రుడు. వర్ణమునీలము. చంద్రుడు, అధిదేవత.

వి॥ శ్లో॥ ఆలవ్బనేమధ్యభావే ఫలేసఙ్కేతభావనే । భద్రార్థేబలిదానేచ ప్రణామే ప్రాకృతైః కృతే॥ ఉరుసంవహనేగన్థ గ్రహణేతిప్రధావనే । లాఘవేమల్లయుద్ధేచ ఖేటక ది గ్రహేస్థిరే॥ కచాకర్షేముష్టిఘాతే గదాకున్తాదిధారణే। నీలవర్ణేశూద్రజాతౌ ముష్టిహస్తోయముచ్యతే॥

తా॥ పట్టు, నడుము, ప్రయోజనము, సంకేతము, క్షేమము, బలియిచ్చుట, ప్రాకృతజనుల నమస్కారము, గట్టిపట్టు, పుస్తకమునుపట్టుట, పడిగాపరుగెత్తుట, తేలిక, జెట్టిపోట్లాట, కేడెము, ఆయుధమునుపట్టుట, నిలుకడ, తలవెండ్రుకలుపట్టుట, పిడికిటిపోటు, గదయీటె మొదలయిన ఆయుధములను పట్టుట, నీలవర్ణము, శూద్రజాతి, వీనియందు ఈహస్తము వినియోగింపబడును.

౧౦. శిఖరహస్తలక్షణమ్.



శ్లో॥ చేన్ముష్టిరున్నతాఙ్గుష్ఠ స్సఏవశిఖరఃకరః॥

తా॥ ముందుచెప్పిన ముష్టిహస్తమందు అంగుష్ఠమును పొడవుగా నెత్తినయెడ శిఖరహస్తమగును.

వి॥ శ్లో॥ మదనేకార్ముకేస్తమ్భే నిశ్శబ్దేపితృతర్పణే। ఓష్ఠేనాఘేచరదనే ప్రవిష్టేప్రశ్నభావనే । అఙ్గేనాఽస్తీతి వచనే స్మరణేఽభినయాన్తరే । కటిబన్ధాఽకర్షణేచ పరిరమ్భవిధౌ దవే । శక్తితోమరయోర్మోక్షేఘణ్టానాదేచషేషణే । శిఖరో యుజ్యతే సోఽయంభరతాగమవేదిభిః॥

తా॥ మన్మథుడు, ధనుస్సు, స్తంభము, శబ్దములేమి, పితృతర్పణము, పెదవి, పెనిమిటి, దంతము, ప్రవేశించుట, ప్రశ్నచేయుట, అవయవము, లేదనుట, తలచుట, ఇతరాభినయము, నడికట్టు నీడ్చుట, కౌగిలింత, ప్రియుడు, శక్త్యాయుధము, తోమరాయుధము, వానిని ప్రయోగించుట, ఘంటానాదము, వీనియందు ఈ హస్తము ఉపయోగింపబడును.

గ్రన్థాన్తరస్థ శిఖరహస్తలక్షణమ్.

శ్లో॥ ముష్టిరూర్ధ్వకృతాఙ్గుష్ఠ స్సఏవశిఖరఃకరః । సమేరుకార్ముకీకృత్య తన్మధ్యేచన్ద్రశేఖరః । హస్తేనయేనజగ్రాహ సోభవచ్ఛిఖరస్స్మృతః। శిఖరంమేరుధనుషో జాతంతస్యఋషిర్జినః । గన్ధర్వజాతిశ్శ్యామాంశు రధీశోరతివల్లభః॥

తా॥ ముష్టిహస్తము పైకెత్తిన బొటన వ్రేలుగలదియ్యేనేని శిఖరహస్తమగును. ఇది పూర్వకాలమందు శివుడు త్రిపురాసురులతో యుద్ధము చేయుటకు మేరుపర్వతమును విల్లుగాచేసి దాని నడిమిభాగమును పట్టినప్పుడు పుట్టినదని బుద్ధిను. ఇది గంధర్వజాతి. దీనికి ఋషి జీవుడు, వర్ణము శ్యామవర్ణము, అధిదేవత మన్మథుడు.

వి॥ శ్లో॥ పితృణాంతర్పణే స్థైర్యే కుటుమ్బస్థాపనేఽపి చ । నాయకే శిఖరేమిత్రే లిఙ్గ్యచ్ఛేదస్థాపనే ॥ వ్యజనే తాలవ్యే సన్ధ్యే గణ్డే తిలకానని । ధృత్వా ధనుర్యసోపానే చతుస్సఙ్ఖ్యావిభావనే । శక్త్యాయుధయోర్ముక్తేష్ఫలాంశకపరిగ్రహే । విలాసినీనమ్రభావే లజ్జాయాం కార్యకేస్మరే । పురుషేఽశ్వయేస్తమ్భే ఘంటవాద్యేపన గస్తే । నాస్తీతివచసేకావే స్థాయీ మారే సేవికాయకే । మహిషాసురమర్దిన్యాం వీరాంశే హాస్యే స్తనే । అర్ధచన్ద్రతిలకే కబరీచిహ్నధారణే । ఇన్ద్రియభోగాభావే శిఖరస్సంప్రయుజ్యతే ।

తా॥ పితృతర్పణము, కుటుంబమును నిలుపుట, నాయకుడు, శిఖరము, స్నేహితుడు, అడ్డముగ బట్టినయెడ పండ్లుతోముకొనుట, వింజామరము, విసనకఱ్ఱ, ఏమునియు దుగుట, గిండిచెంబు, నీళ్లు త్రాగుట, నాలుగని లెక్కపెట్టుట, శక్తిఅను ఆయుధము వైచుట, ఈటెను విసరుట, ఫలాంశమును గ్రహించుట, అనువాదయపడుచు, సిగ్గు, విల్లు, మన్మథుడు, మగడు, నిశ్చయము, స్తంభము, గంటవాయించుట, బోగమాట, లేదనుట, ఈవి, నిలుకడగలిగియుండుట, పిళ్లారి, మహిషాసురమర్దని, వీరుడు, గుఱ్ఱము నదాటించుట, అర్ధచంద్రతిలకము మొదలగునవి, కొప్పునకు పూలుచుట, ఇంద్రియనిగ్రహము, దృఢత్వము, వీనియందు ఈహస్తము ఉపయోగింపబడును

౧౧. కపిత్థహస్తలక్షణమ్.



శ్లో॥ అఙ్గుష్ఠమూర్ధ్ని శిఖరేవక్రితా యదితర్జనీ।
కపిత్థాఽఖ్యకరస్సోఽయం తన్నిరూపణముచ్యతే॥

తా॥ ముందుచెప్పిన శిఖరహస్తాంగుష్ఠమందు చూపుడువ్రేలువంపబడెనేని కపిత్థహస్తమగును.

వి॥ శ్లో॥ లక్ష్మ్యాంచైవసరస్వత్యాం వేష్టనే తాళధారణే । గోదోహనేచాఽఞ్జనే చ లీలాత్తసుమధారణే । చేలాఞ్చలాఽదిగ్రహణే పటస్యైవాఽవకుణ్ఠనే । ధూపదీపార్చనే చాఽపి కపిత్థస్సంప్రయుజ్యతే॥

తా॥ లక్ష్మీదేవియందును, సరస్వతియందును, చుట్టుట, తాళమును పట్టుట, పాలుపిదుకుట, కాటుకపెట్టుకొనుట, వినోదముగా పూలచెండ్లుధరించుట, కొంగు మొదలగువాని పట్టుకొనుట, గుడ్డముసుగు వేసికొనుట, ధూపదీపార్చనము వీనియందును ఈహస్తము వినియోగింపబడును.

గ్రన్థాన్తరస్థకపిత్థహస్తలక్షణమ్.


శ్లో॥ శిఖరాఙ్గుష్ఠ తర్జన్యా లగ్నా చేత్స కపిత్థకః । సముద్రమథనే పూర్వం మన్దరాకర్షణోచితః । జాతః కపిత్థో శ్రీవిష్ణోర్హ్నాదపో ఽనుకీర్త్యతే । ఋషిర్జాతిర్గారవర్ణః పద్మగర్భోఽధిదేవతా॥

తా॥ శిఖరిహస్తమునందలి బొటనవ్రేలును చూపుడు వ్రేలును చేర్పబడు నేని కపిత్థహస్తమగును పూర్వకాలమునందు సముద్రమును చిలుకుటకు అనుకూలముగా మందరపర్వతమును పట్టునపుడు ఈ కపిత్థహస్తము విష్ణువువలన బుట్టెను ఇది ఋషిజాతి. దీనికి ఋషి నారదుడు, వర్ణము తెలుపు, అధిదేవత పద్మగర్భుడు.

వి॥ శ్లో॥ మన్థానాఽఽకర్షణే లక్ష్మ్యాం ధూపదీపనివేదనే। వరాటకానాం విక్షేపే వహనేఽఙ్కుశవజ్రయోః। ద్వేపణగ్రహణే తళధారణే నాట్యదర్శనే। లీలాబ్జధారణే వాణ్యాం జపదామనిరూపణే। పేషణే యావకాదీనాం చేలాఞ్చలసమాహృతౌ। ఋషిజాతౌ గౌరవర్ణే కపిత్థోఽయం నియుజ్యతే॥

తా॥ కవ్వమును బట్టి చిలుకుట, లక్ష్మి, ధూపదీపములను నివేదించుట, గవ్వలను ఎగజిమ్ముట, అంకుశ వజ్రాయుధములను పట్టుట, ఒడిసెల త్రిప్పుట, తాళము పట్టుట, నాట్యమును జూపుట, వినోదముగా తామరపువ్వు చేతపట్టుకొనుట, సరస్వతి జపమాలికను ధరించుట, లత్తుక మొదలగువాని మెదుపుట, కొంగును లాగుట, ఋషిజాతి, గౌరవర్ణము, వీనియందు ఈ హస్తము వినియోగించును.

౧౨. కటకాముఖహస్తలక్షణమ్.



శ్లో॥ కపిత్థే తర్జనీ చోర్ధ్వం మిశ్రితాఽఙ్గుష్ఠమధ్యమా।
కటకాముఖహస్తోఽయం కీర్తితో భరతాదిభిః॥

తా॥ ముందు చెప్పిన కపిత్థహస్తమందు చూపుడు వ్రేలిని నడిమి వ్రేలితోను బొటనవ్రేలితోను జేర్చిపట్టబడు నేని కటకాముఖహస్తమగును.

వి॥ శ్లో॥ కుసుమాఽపచయే ముక్తాస్రజాం దామ్నాం చ ధారణే। శరమన్దాఽఽకర్షణే చ నాగవల్లీప్రదానకే। కస్తూరికాఽఽదివస్తూనాం పేషణే గన్ధవాసనే। వచనే దృష్టిభావే చ కటకాముఖ ఇష్యతే॥

తా॥ పువ్వులుకోయుట, ముత్యాలసంఖ పూలదండలు ధరించుట, బాణమును మెల్లగా ఆకర్షించుట, ఆకుమడుపులిచ్చుట, కస్తూరి మొదలగు ద్రవ్యములను కలపుట, వాసనద్రవ్యములు చేర్చుట, మాట, చూపు, వీనియందు ఈ హస్తము ఉపయోగింపబడును.

గ్రన్థాన్తరస్థకటకాముఖలక్షణమ్.

శ్లో॥ అత్ర్యఙ్గుష్ఠయుతోత్క్షిప్తో కపిత్థో కటకాముఖః। అభ్యస్య చ ధనుర్విద్యాం గుహేన శివసన్నిధౌ। కటకాముఖహస్తోఽభూద్భార్గవో ఋషిరుచ్యతే। దేవజాతిస్తామ్రవర్ణో రఘురామోఽస్య దేవతా॥


తా॥ కపిత్థహస్తముయొక్క బొటనవ్రేలు ఎత్తిపట్టబడు నేని కటకాముఖహస్తమగును. శివునియొద్దకు మారస్వామి విలువిద్య నేర్చునపుడు కటకాముఖహస్తము పుట్టెను. ఇది దేవజాతి. దీనికి ఋషి భార్గవుడు, వర్ణము తామ్రము, అధిదేవత రఘురాముడు.

వి॥ శ్లో॥ ముక్తాస్రజాం పుష్పదామ్నాం చామరాణాం చ ధారణే। ఆకర్షణే శరాదీనాం దర్పణాభిముఖగ్రహే। ఖలీవేవాహనే వృన్తభేదనే దన్తధావనే। కుసుమాపచయే నాగవల్లీదళపరిగ్రహే। కస్తూరికాదినిష్పేషే వారస్త్రీణాం ని

గూహనే । ధనురాకర్షణే చక్రధారణే వ్యజనగ్రహే । స్వర్ణవర్ణే దేవ జాత్యాంయుజ్యతేకటకాముఖః॥

తా॥ ముత్యాలసరము పూలదండ వింజామరము వీనినిధరించుట, బాణము మొదలైనవానిని ఆకర్షించుట, అస్త్రమునెదుటికితెచ్చుట, కస్తైము, వాహనము, తోడివును త్రుంచుట, పంక్తులతోముట, పుష్పాలుకోయుట, అద్దముదుప్పుటిచ్చుట, కస్తూరిమొదలగు వస్తువులనుమెదుపుట, బోగముదానికౌగిలింత, వింటినితిగుచుట, చక్రాయుధమునుధరించుట, వీసనకఱ్ఱపట్టుట, బంగారువన్నె, దేవజాతి. వీనియందు ఈహస్తమువినియోగించును.

౭. సూచీహస్తలక్షణమ్.



శ్లో॥ ఊర్ధ్వం ప్రసారితా యత్ర కటకాముఖతర్జనీ । దవేసూచీ కరస్సోఽయముచ్యతే భరతాఽగమే॥

తా॥ మున్నుచెప్పిన కటకాముఖహస్తమునందలి చూపుడువ్రేలు పొడుగుగాచాచబడినయెడ సూచీహస్తమగును.

వి॥ శ్లో॥ ఏకార్థేఽపిపరబ్రహ్మభావనాయాం శతేఽపిచ । రవౌ నగర్యాం లోకార్థే తథేత్యపివచనేఽపిచ । యచ్ఛబ్దేఽపిచత చ్ఛబ్దేవ్యజనార్థేఽపితర్జనే। కార్శ్యే శలాకావపుషో రాశ్చ ర్యవేణిభావనే। ఛత్రేసమర్థే కోణేచ॥ రోమాళ్యాంభేరిభేదనే। కులాలచక్రభ్రమణే రథాఙ్గమణ్డలేతథా। వివేచనేదినాన్తేచసూచీహస్తః ప్రకీర్తితః॥

తా॥ ఒకటిఅనుఅర్థము, పరబ్రహ్మము, తలపు, నూరుఅనుట, సూర్యుడు, నగరము. లోకము అనుఅర్థము, అట్లు అనుట, ఎవడు ఎవతె ఏదియనుట, వాడు ఆమె అదియనుట, విసనకఱ్ఱ, వెరపించుట, కృశించుట, సలాక, దేహము, ఆశ్చర్యపడుట, జడనుచూపుట, గొడుగు, నేర్పరితనము, మూల అనుట, నూగారు, భేరివాయించుట, కుమ్మరవానిచక్రముతిరుగుట. బండిచక్రము, సమూహము, వివరించుట, సాయంకాలము,వీనియందు ఈహస్తమువినియోగించును.

గ్రన్థాన్తరస్థసూచీముఖహస్తలక్షణమ్.


శ్లో॥ సూచీముఖోభవేదూర్ధ్వం కటకాముఖతర్జనీ । అహమేక ఇతి బ్రహ్మానిర్దే శమకరోద్యదా । తస్మాత్పరాత్పరాజ్జాతో సూచిరస్యఋషీరవిః । దేవజాతిశ్శ్వేతవర్ణో విశ్వకర్మాధిదేవతా॥

తా॥ కటకాముఖహస్తముయొక్క చూపుడు వ్రేలుపైకెత్తబడెనేని సూచీహస్తమగును పూర్వకాలమునందు బ్రహ్మ నేనొకడనేయని నిర్దేశించునపుడు ఆబ్రహ్మవలన ఈసూచీ హస్తము పుట్టెను ఇదిదేవజాతి. దీనికిఋషి. సూర్యుడు. వర్ణము శ్వేతము. అధిదేవత విశ్వకర్మ.

వి॥ శ్లో॥ శ్లాఘాయాంసత్యవచనేమారదేశనిరూపణే । ప్రాణార్థేచపురోగేఽపి ఏకవక్త్ర్యనిరూపణే । సఖ్యాశ్రయాం విజనేవాశే సాధువాదేనిరీక్షణే । తథేత్యపిచనేలోకే పరబ్రహ్మనిరూపణే । ఏకార్థేపిశలాకాయాం దక్షాఙ్గళ్యేమ నేరవా । ఉదయాస్తమయేబాణే పక్షేనాయకదర్శనే । కీటముఖేఽపయష్ట్యాజే

తచ్ఛబ్దేలోహనాళయోః। తర్జనేనీచసంబుద్ధౌ శ్రవణేవిరహేస్మృతౌ।ఘ్రాణే
చఝాచ్ఛ్వాంశ్వేతవర్ణేదర్శనేసూచికాకరః॥

తా॥ శ్లాఘించుట, నిజము, దూరమునుజూపుట, ప్రాణమనుట, ముందుగబోవు
వానిజూపుట, పదినిజూపుట. సంధ్యాకాలము, ఏకాంతప్రదేశము, తూడు, బాగను
ట, చూపు, అట్లేయనుట, లోకము, పరబ్రహ్మనిరూపణము, ఒకటేయనువర్థము, సలా
క, చక్రమునుత్రిప్పుట, సూర్యుడు, ఉదయాస్తమయములు, బాణము, రహస్యము, నా
యకునిజూచుట, అలుగుగలబాణము, ఎది అదిఅనుట, ఇనుము, కమ్మి, బెదరించుట,
నీచునిపిలుచుట, వినుట, విరహము, తలచుట, ముక్కు, పక్షిముక్కు, తెల్లవర్ణము, చూ
చుట, వీనియందు ఈహస్తము వినియోగపడును.



౧౪. చన్ద్రికలాహస్తలక్షణమ్.

వి॥ శ్లో॥ సూచ్యామఙ్గుష్ఠమోక్షేతుభవేచ్చన్ద్రికలాకరః।
ఏషాచన్ద్రికలాచన్ద్రికలాయామేవయుజ్యతే॥

తా॥ ముందుచెప్పిన సూచీహస్తమునందు బొటనవ్రేలిని విడి
చినయెడచన్ద్రికలాహస్తమగును. ఈచంద్ర కలాహస్తము కలా
మాత్రచంద్రునియందు వినియోగింపబడును.



౧౫. పద్మకోశహస్తలక్షణమ్.

శ్లో॥ అఙ్గుళ్యోవిరళాఃకిఞ్చిత్కుఞ్చితాస్తలనిమ్నగాః।
పద్మకోశాఽభిధోహస్తస్తన్నిరూపణముచ్యతే॥

తా॥ అయిదువ్రేళ్లను ఎడముగాచాచి కొంచెమువంచి అర
చేయిపల్లమగునట్లుపట్టబడునెడపద్మకోశహస్తమగును.

వి॥ శ్లో॥ ఫలేబిల్వకపిత్థాఽదౌ స్త్రీణాంచకుచకుమ్భయోః।
వర్తులేకన్దుకేస్వల్పభోజనే పుష్పకోశకే॥సహకారఫలేపుష్పవర్షేమఞ్జరికాఽదిషు।
జపాకుసుమభావేపిఘణ్టారూపవిధానకే॥వల్మీకేకుముదేప్యణ్డేపద్మకోశోభిధీయతే॥

తా॥ మారేడుపండు, వెలగపండు, స్తనములు, వర్తులు, పువ్వుచెండు, అల్పాహారము,
పూమొగ్గ, మామిడిపండు, పూలవాన, పూగుత్తిమొదలుగునది, మంకెనపువ్వు, ఘంటా
రూపమును జూపుట, పాములపుట్ట, నల్లకలువ, గ్రుడ్డు, వీనియందు ఈ హస్తము
ఉపయోగించును.

గ్రన్థాన్తరస్థపద్మకోశహస్తలక్షణమ్.

శ్లో॥ వరశ్వేతామ్బుజాకారో పద్మకోశోభిధీయతే। చక్రార్థేపద్మనికరైః శ్శమ్భు
పూజాంవితన్వతః। నారాయణాత్పద్మకోశో జాతోపద్మధరోఋషిః। యక్ష
స్వయః కిన్నరాంశో అధిదేవోస్యభార్గవః॥

తా॥ శ్రేష్ఠమయిన తెల్లదామరయాకృతిగాపట్టబడినది పద్మకోశహస్తమన బడు
ను. పూర్వకాలమునందు చక్రాయుధముకొరకుపద్మసమూహములచేత శివపూజ చేయు
చున్నవిష్ణుదేవునివలన ఈపద్మకోశహస్తముగలిగెను. ఇదియక్షజాతి. కిన్నరాంశము.
దీనికి బ్రహ్మఋషి, భార్గవుడు అధిదేవత.

వి॥ శ్లో॥ కుక్కుటాయాంధాకారదర్శేచ హేమరౌప్యాదిభాజనే । గ్రంథిల్లోచమిత్యాహ్వే లావణ్యసానువాదనే॥ ఘంటాయాంకన్దుకేవత్సేవల్మీకేవర్తులే స్తనే । నారికేళే చూతఫలే కర్ణికాకారేచదర్పణే । శాఖావతౌపుష్పవర్షే కలశేగ్రావికాసనే॥బిల్వకపిత్థేయుజ్యేత పద్మకోశాహ్వయఃకరః॥

తా॥ ఏనుగుతొండము, గడగళయనుకాంతి, బంగారువెండి మొదలయినపాత్రము, కొప్పు, కొలని, అందము, బాగుఅనుట, ఘంట, పుట్టచెండు, తామర, పుట్ట, గుండ్రన, కుచము, టెంకాయ, మామిడిపండు, కొండగోగు, అద్దము, రొమ్మువంగుట, పూలవాన, మారేడుపండు, వెలగపండు, వీనియందు ఈహస్తము వినియోగించును.

౧౭. సర్పశీర్షహస్తలక్షణమ్.



శ్లో॥ పతాకతలనిమ్న [illegible] కరో౽థ వేత్॥

తా॥ పతాకహస్తముయొక్క అరచెయ్యికొంచెముపల్లముగ నంపబడిన యెడసర్పశీర్షహస్తమగును.

వి॥ శ్లో॥ చన్దనేభుజగేమన్దే ప్రోక్షణే పోషణాదిషు । దేవర్షిదకదానేషుస్ఫాలే గజకుమ్భయోః। భుజాస్ఫాలేతు మల్లానాం యుజ్యతే సర్పశీర్షకః॥

తా॥ గంధము, పాము, మెల్లగాననుట, నీళ్లుచిలుకరించుట, ప్రోచుట మొదలగునవి, దేవర్షితర్పణములు, ఏనుగుకుంభస్థలములనుచరచుట, జెట్టీలు బుజముచరచుట, వీనియందు ఈహస్తము ఉపయోగపడును.

గ్రన్థాన్తరస్థసర్పశీర్షహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకేనిమ్నమధ్యత్వంసర్పశీర్ష ఇతిస్మృతః। నికేత్యనిర్జరాన్భీతా నక్రారవిన్యాసపూర్వకమ్।బలింవఞ్చయితుంఖర్వో౽ధివేయమితి భావతః।వామనాత్సర్పశీర్షో౽యం వాసవఋషిరుచ్యతే । హరిద్వర్ణో దేవజాతిః కాలకంఠో౽ధిదేవతా॥


తా॥ పతాకహస్తమునందలి అరచేయిపల్లముగా పట్టబడునేని సర్పశీర్షహస్తము. పూర్వకాలమునందు బలిచక్రవర్తికి వెరచితన్ను శరణుచొచ్చిన దేవతలనుగూర్చి విష్ణుదేవుడు వామనావతారమెత్తి బలినివంచించెదము కాపాడెదనని చేయిచాచిచెప్పినపుడు ఆవామనునివలన ఈసర్పశీర్షహస్తముపుట్టెను. ఇది దేవజాతి. దీనికిఇంద్రుడుఋషి, పసుపువర్ణము, శివుడుఅధిదేవత.

వి॥ శ్లో॥ కుఙ్కుమేపఙ్కభావేపి ప్రాణాయామనిరూపణే।ముఖప్రక్షాళనవిధౌ దానవేళావివేచనే । చన్దనేచగజేఖర్వే మల్లాస్ఫాలేచలాలనే । క్షీరేనీరేచకాశ్మీరేలజ్జాయాం గోప్యకేశికౌ । ప్రతిమాయాం పయఃపానే లీనేసత్త్వరిభావనే । బ్రహ్మజాతౌ హరిద్వర్ణేయుక్తమిత్యుత్రకీర్తితౌ । పటవాసవరిక్షేపే గన్ధనాదివిలేపనే । కుచాదిగ్రహణేస్త్రీణాంసర్పశీర్షో౽యముచ్యతే॥

తా॥ కుంకుమము, అడుసు, ప్రాణాయామమునుజూపుట, మొగముకడుగుకొనుట, దానకాలమునునిరూపించుట, గంధము, ఏనుగు, పొట్టివాడు, జెట్టీలుబుజము చరచుట, బుజ్జగించుట, పాలు, నీరు, కుంకుమపువ్వు, సిగ్గు, దాచదగినవస్తువు, పనిబిత్త,

బొమ్మ, నీళ్లుత్రాగుట, ఐక్యము, మంచిదనుట, బ్రహ్మజాతి, పసుపువన్నె, తగుననుట, ఉత్తరముచెప్పుట, గుండపాడిచల్లుట, గంధముమొదలగువానిపూత, స్తనముమొదలగువానిని పట్టుకొనుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

౧౩. మృగశీర్షహస్తలక్షణమ్.



శ్లో॥ అస్మిన్ కనిష్ఠికాఙ్గుష్ఠే ప్రసృతే మృగశీర్షకః॥

తా॥ ముందుచెప్పిన సర్పశీర్షహస్తమందలి చిటికెనవ్రేలును బొటనవ్రేలును చాచబడునేని మృగశీర్షహస్తమగును.

వి॥ శ్లో॥ స్త్రీణామర్థే కపోలేచ క్రమమర్యాదయోరపి । భీతే వివాదే నైపథ్యేఽప్యావాసే చ త్రిపుణ్డ్రకే। ముఖాముఖే రఙ్గవల్ల్యాం పాదసంవాహనేఽపిచ । సర్వసమ్మేళనే కార్యే మన్దిరే ఛత్రధారణే । సోపానే పదవిన్యాసే ప్రియాఽఽహ్వానే తథైవచ । సఞ్చారేచ ప్రయుజ్యేత భరతాఽఽగమకోవిదైః॥

తా॥ స్త్రీవిషయము, చెక్కిలి, క్రమము, మర్యాద, వెరపు, వాదు, అలంకారము, ఉనికిపట్టు, విబూదిపెట్టుకొనుట, ఎదురెదురు, ముగ్గు, కాళ్లుపిసుకుట, అన్నిటినికూర్చుట, ఇల్లు, గొడుగుపట్టుకొనుట, మెట్టు, అడుగుపెట్టుట, ప్రియులనుబిలుచుట, తిరుగుట, వీనియందు ఈహస్తము వినియోగించును.


గ్రన్థాన్తరస్థ మృగశీర్షహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వగశ్చతురాఙ్గుష్ఠో మృగశీర్షకరః స్మృతః । శివం ప్రతి తపః కర్తుం ధారయిత్వా త్రిపుణ్డ్రకమ్ । మృగశీర్షోఽభవద్గౌర్యాః ఋషిరస్య మృకణ్డుజః । ఋషిజాతిశ్శుభ్రవర్ణోఽస్యాధిదేవో మహేశ్వరః॥

తా॥ చతురహస్తాంగుష్ఠము వెలుపలికెత్తబడెనేని మృగశీర్షహస్తమగును మహేశ్వరునిగూర్చి తపస్సుచేయుటకు పార్వతీదేవి త్రిపుండ్రమును ధరింపగా ఈహస్తము పుట్టెను. ఇది ఋషిజాతి. దీనికి ఋషి మార్కండేయుడు. వర్ణము తెలుపు, అధిదేవత మహేశ్వరుడు.

వి॥ శ్లో॥ భిత్తౌ విచారే సమయే ఆవాసే ఛత్రధారణే । పద్మిన్యామపి శఙ్ఖిన్యాం హస్తిన్యాం మన్దవాచకే ॥ లేపనే చన్దనాదీనాం స్త్రీణామభినయక్రమే । తిరస్కరిణ్యాం సోపానే సాక్షాత్కారే పిచక్రమే । త్రిపుణ్డ్రధారణే చైవ వితర్కే చ మృగాననే । అస్మదర్థే శరీరే చ సంజ్ఞాపూర్వసమాహృతౌ । ఋషిజాతౌ సుధావర్ణే మృగశీర్షకరః స్మృతః॥

తా॥ గోడ, విచారము, సమయము, నివాసస్థానము, గొడుగుపట్టుట, పద్మినీశంఖినీ హస్తినీ జాతిస్త్రీలు, మెల్లగాననుట, గంధము మొదలగువానిపూత, స్త్రీబోధకాభినయము, త్రిపుండ్రధారణము, వితర్కము, మృగముయొక్క మొగము, తెర, మిద్దెసోనగుదాని మెట్లు, ప్రత్యక్షము, క్రమము, నేను అనుట, దేహము, సైగచే గ్రహించుట, ఋషిజాతి, తెల్లనివన్నె. వీనియందు ఈహస్తము ఉపయోగించును.




౧౮. సింహముఖహస్తలక్షణమ్.

శ్లో॥ మధ్యమాఽనామికాఽగ్రాభ్యామఙ్గుష్ఠో మిళితో యది।
శేషౌ ప్రసారితౌ యత్ర స సింహముఖ ఈరితః॥

తా॥ నడిమివ్రేలు ఉంగరపువ్రేలు ఈరెంటికొనలను బొటనవ్రేలితోచేర్చి తక్కినవ్రేళ్లనుజాచి పట్టినయెడ సింహముఖహస్తమగును.

వి॥ శ్లో॥ విద్రుమే మౌక్తికే చైవ సుగన్ధేలకస్పర్శనే । ఆకర్ణనే చ పృషతి మోక్షే హృద్యాసంస్థితః ॥ హోమే శశే గజే దర్భచలనే పద్మదామని। సింహాననే వైద్యపాకశోధనే సింహవక్త్రకః॥

తా॥ పగడము, ముత్యము, మంచివాసన, ముంగురులుదిద్దుట, వినుట, నీటిబొట్టు, (రొమ్మననిలిపినయెడ) మోక్షవిషయము, హోమము, కుందేలు, ఏనుగు, దర్భను విదలించుట, తామరపూలదండ, సింహముయొక్క మొగము, వైద్యుడుమందువండుటను శోధించుట, వీనియందు ఈహస్తము వినియోగించును.



౧౯. లాఙ్గూలహస్తలక్షణమ్.

శ్లో॥ పద్మకోశేఽనామికా చేన్నమ్రా లాఙ్గూలకో భవేత్॥

తా॥ పద్మకోశహస్తమందు ఉంగరపువ్రేలు వంచిపట్టినయెడ లాంగూలహస్తమగును.

వి॥ శ్లో॥ లికుచస్య ఫలే బాలాకుచే కల్హారకే తథా। చకోరే క్రముకే బాలకకిఙ్కిణ్యాం ఘుటికాదికే। చాతకే యుజ్యతే చాఽయం లాఙ్గూలకరనామకః॥

తా॥ గజనిమ్మపండు, పడుచులచన్నులు, వాసనగలయెఱ్ఱకలువ, చకోరము, పోక, చిరుగజ్జెలు, రసగుండు మొదలుగునవి, చాతకపక్షి, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థలాఙ్గూలహస్తలక్షణమ్.

శ్లో॥ మధ్యమాఙ్గుష్ఠతర్జన్యో నారికేళాక్షవత్కృతా । లాఙ్గూలేఽనామికా వక్రా ప్రోన్నతా చ కనిష్ఠికా । క్షీరోదధిజః కాలకూటః గుళికాకృతి కేపురా । లాఙ్గూలో హరసఞ్జాతో ఋషిః క్రౌఞ్చవిదారణః । సిద్ధజాతిస్స్వర్ణవర్ణః పద్మాతస్యాధిదేవతా॥

తా॥ నడిమివ్రేలు బొటనవ్రేలు చూపుడువ్రేలు వీనిని టెంకాయకన్నులతీరున నిలిపి ఉంగరపువ్రేలినివంచి చిటికెనవ్రేలినిపైకెత్తి పట్టబడునది లాంగూలహస్తముఅనబడును. ఈహస్తము పూర్వకాలమునందు పాలసముద్రమునందుబుట్టిన కాలకూటవిషమును మ్రింగుటకై శివుడుగుళికగాజేసిపట్టినపుడు శివునివలనబుట్టినది. దీనికి ఋషికుమారస్వామి. వన్నెబంగారు. అధిదేవతలక్ష్మి.

వి॥ శ్లో॥ ద్రాక్షాఫలే చ రుద్రాక్షే చుబుకగ్రహణేఽపి చ । కుచప్రరోహే క్రముకే కిఙ్కిణ్యాముత్పలే ఫలే । విద్రుమే చ మితగ్రాసే నత్యాం తే బదరీఫలే। వర్తులాయాం

పక్వాన్నే చకోరే చాతకే ఽల్పకే । కరకాయాంసిద్ధజాతౌ హేమ్నిలాఙ్గూలసంస్థితే । ఏవమాదిషు యుజ్యేత హస్తో లాఙ్గూలసంజ్ఞికః॥

తా॥ ద్రాక్షపండు, రుద్రాక్ష, నిమ్మపండు, గట్టిగ పట్టుకొనుట, మొలకచన్ను, పోక, చిరుగజ్జెలు, కలువ, పండు, పగడము, కొద్దిపాటి కబళము, నక్షత్రము, రేగుపండు, ఎత్రుటు, మల్లెపువ్వు, చకోరపక్షి, చాతకపక్షి, అల్పవస్తువు, వడగల్లు, సిద్ధజాతి, కరకకాయ, బంగారు, ఇవి మొదలగు వానియందు ఈహస్తము వినియోగించును.

౨౦. సోలపద్మహస్తలక్షణమ్.



శ్లో॥ కనిష్ఠాద్యావర్తితాశ్చేద్విరళాస్సోలపద్మకః॥

తా॥ చిటికెనవ్రేలు మొదలగు వ్రేళ్లనంటులుగలవిగా త్రిప్పి పట్టబడిన యెడ సోలపద్మహస్తమగును

వి॥ శ్లో॥ వికచాబ్జేకపిత్థాదిఫలే ఽప్యావర్తకేకుచే । విరహే ముకురేపూర్ణచన్ద్రే సౌన్దర్యభాజనే । ధమ్మిల్లచన్ద్రశాలాయాం గ్రామే ఽప్యుచ్ఛ్రతకోపయోః । తటాకేశకటేచక్రవాకేకలకలారవే । శ్లాఘనేసోలపద్మశ్చ కీర్తితో భరతాగమే॥

తా॥ విరిసినతామర, వెలగపండు మొదలగుపండు, తిరుగుడు, చన్ను, ఎడబాటు, అద్దము, పూర్ణచంద్రుడు, అందమయిన పాత్రము, కొప్పు, మేడమీదియిల్లు, ఊరు, ఎత్తు, కోపము, చెరువు, బండి, చక్రవాకపక్షి, కలకలధ్వని, మెప్పు, వీనియందు ఈహస్తమువినియోగించునని భరతశాస్త్రమునందుచెప్పబడియున్నది.

గ్రన్థాన్తరస్థ సోలపద్మ హస్తలక్షణమ్.


శ్లో॥ వ్యావృత్తికరణం యత్రనభవేదలపల్లవః । వ్యావృత్తహస్తఃకలశనవనీతముషఃపురా । జజ్ఞేలపల్లవః కృష్ణాత్ వసంతోఋషిరుచ్యతే।గన్ధర్వజాతిశ్శ్యామాంశురధీశోస్యదినేశ్వరః॥

తా॥ వ్రేళ్లనువిరళములుగత్రిప్పిపట్టినయెడ అలపల్లవహస్తమవును. ఈయలపల్లవహస్తముపాలువెన్నలు దొంగిలించిన కృష్ణునివలనబుట్టెను. ఇదిగంధర్వజాతి. దీనికివసంతుడు ఋషి, శ్యామమువర్ణము, సూర్యుడు అధిదేవత.

వి॥ హైయంగవీనేవిరహే మాళామోదకభావనే । ఫుల్లపద్మేచ మఞ్జర్యాం కిరీటేవర్తులేపిచ ॥ శ్లాఘాయాంరూపసౌన్దర్యే నర్తనేదుర్గసౌధయోః । ధమ్మిల్లే చన్ద్రశాలాయాం మాధుర్యేసాధువాదనే । నియుజ్యతే తాళఫలేహస్తోయమలపల్లవః॥

తా॥ అప్పుడుకాచిన నెయ్యి, విరహము, తల, కుడుమునుజూపుట, వికసించినతామరపువ్వు,పూగుత్తి, కిరీటము, చక్రాకారము, శ్లాఘించుట, ఆకృతి, చక్కదనము, బోగమాట, కోట, మేడ, కొప్పు, మేడమీదియిల్లు, బాగుబాగుఅనుట, తాటిపండు, వీనియందు ఈహస్తము వినియోగించును.

౨౧. చతురహస్తలక్షణమ్.



శ్లో॥ తర్జన్యాద్యాస్తిస్రశ్శ్లిష్టాః కనిష్ఠా ప్రసృతా యది।
అఙ్గుష్ఠోనామికామూలే తిర్యక్చేచ్చతురః కరః॥

తా॥ తర్జనిమొదలైన మూడువ్రేళ్లను జేర్చిచాచి అఙ్గుష్ఠమును అనామికమూలమం దడ్డముగనుంచి పట్టినది చతురహస్తమనబడును.

వి॥ శ్లో॥ కస్తూర్యాం కిఞ్చిదర్థే స్యాత్తామ్రాదిలోహకే। ఆర్ద్రే ఖేదే రసాస్వాదే లోచనే వర్ణభేదకే। ప్రమాణే సరసే మన్దగమనే శకలీకృతే। ఆసనే ఘృతతైలాదౌ యుజ్యతే చతురః కరః॥

తా॥ కస్తూరి, కొంచెమనుట, బంగారు, రాగిమొదలగు లోహములు, తడి, ఖేదము, రసమును త్రాగుట, మెల్లగనడచుట, తునుక, పీట, నేయినూనె మొదలగు ద్రవవస్తువులు వీనియందు ఈహస్తము ప్రయోగించును.

గ్రన్థాన్తరస్థ చతురహస్తలక్షణమ్.


శ్లో॥ యత్రాఙ్గుష్ఠః పతాకస్య మధ్యమామధ్యపర్వగః। కనిష్ఠికా బహిర్యాతా చతురం తం కరం విదుః। అమృతం హర్తుమనసః అస్మానుమతిమిచ్ఛతః। సుధాం హరేతి హస్తేన గరుడప్రతిజల్పితః। కాశ్యపాచ్చతురో జాతః వాలఖిల్యో మహానృషిః। చిత్రవర్ణో మిశ్రజాతిః వైనతేయశ్చ దేవతా.

తా॥ పతాకహస్తమునందలి అంగుష్ఠమును నడిమివ్రేలినడిమిగనుపునందు పొందించి చిటికెనవ్రేలిని బయటచాచి పట్టబడినది చతురహస్తమనబడును. ఇది పూర్వకాలమునందు అమృతమును హరించుటకై తనయభిమతమును అపేక్షించు గరుత్మంతునికి సుధను హరింపుమని హస్తముచేత జాడచూపినకశ్యపునివలన బుట్టెను. ఇది మిశ్రజాతి. దీనికి వాలఖిల్యుడు ఋషి, చిత్రవర్ణము, వైనతేయుడు దేవత.

వి॥ శ్లో॥ గోరోచనాయాం ధూమ్ర్యాంచ సరసే లత్తకేపి చ। చిత్తావధానే కర్పూరే లోచనే చుబుకే తథా॥ తాటఙ్కే వదనే ఘ్రాణే కటాక్షే చ ప్రియే నయే। కస్తూర్యాం శర్కరాయాం చ తైలే మధుని సర్పిషి। చాతుర్యే దర్పణే స్వర్ణే వజ్రే మరతకేపి చ। ఇయత్తాయామీషదర్థే వస్తూనాం మితదర్శనే। నీలశ్వేతాదివర్ణే మిశ్రజాతౌ చ శాద్వలే। గణ్డస్థలే పాలికాయాం ప్రష్టవ్యశ్చతురః కరః॥

తా॥ గోరోజనము, దుమ్ము, సరసము, లత్తుక, మనసునునిలుపుట, కర్పూరము, కన్ను, చెవి, గడ్డము, కమ్మ, ముఖము, నొసలు, కడకంటిచూపు, ప్రియవస్తువు, నయము, కస్తూరి, చక్కెర, నూనె, తేనె, నెయ్యి, నేర్పు, అద్దము, బంగారు, రవ, పచ్చ, కొలది, కొంచెమనుట, వస్తువులకొలది, నలుపు తెలుపు మొదలగు వన్నెలు, మిశ్రజాతి, పచ్చిక, నేల, చెక్కిలి, పాలిక, వీనియందు ఈహస్తము చెల్లును.

౨౨. భ్రమర హస్తలక్షణమ్.



శ్లో॥ మధ్యమాఙ్గుష్ఠసంస్పర్శే తర్జనీవక్రితా యది। శేషాః ప్రసారితా యత్ర భ్రమరాఽభిధహస్తకః॥

తా॥ నడిమివ్రేలిచేత బొటనవ్రేలిని తాకి చూపుడువ్రేలిని వంచి తక్కిన రెండు వ్రేళ్లను చాచిపట్టినయెడ భ్రమరహస్తమగును.

వి॥ శ్లో॥ భ్రమరే చ శుకే యోగే సారసే కోకిలాఽదిషు। భ్రమరాఽభిధహస్తోఽయం కీర్తితో భరతాగమే॥

తా॥ తుమ్మెద, చిలుక, యోగాభ్యాసము, బెగ్గురుపక్షి, కోయిలమొదలైన పక్షులు, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థ భ్రమర హస్తలక్షణమ్.


శ్లో॥ హంసాస్యతర్జనీనమ్రా యది స్యాద్భ్రమరః కరః। కర్ణపూరం రచయతో దేవమాతుః కదాచన। కశ్యపాద్భ్రమరో జాతః కపిలో ఋషిరుచ్యతే। మేచకః ఖచరో జాతిః పక్షిరాజోఽధిదేవతా॥

తా॥ హంసాస్యహస్తమునందలి చూపుడువ్రేలు వంచిపట్టునెడ భ్రమరహస్తమగును ఇదిపూర్వమందు కశ్యపబ్రహ్మ అదితిదేవికి కమ్మలుచేయునపుడు ఆయనవలన బుట్టినది. ఇదిగంధర్వజాతి. దీనికిఋషికపిలుడు, చామనచాయ, పక్షిరాజు అధిదేవత.

వి॥ శ్లో॥ యోగే మౌనవ్రతే శృఙ్గే గజదన్తనిరూపణే। దీర్ఘనాళప్రసూనానాం గ్రహణే భ్రమరేఽపి చ। కర్ణమన్త్రస్య రచనే కణ్టకోద్ధరణేఽపి చ। నీవీమోక్షే ద్వ్యక్షరాణాం అవ్యయానాం నిరూపణే। ఖేచరే మేచకే వర్ణే భ్రమరోఽయం నియుజ్యతే.

తా॥ యోగాభ్యాసము, మౌనవ్రతము, కొన, ఏనుగుదంతమును జూపుట, నిడుకాడగలపువ్వులను కోయుట, కర్ణమంత్రము చెప్పుట, ముల్లుతీయుట, పోకముడివిప్పుట, ద్వ్యక్షరముల (రెండక్షరముల) అవ్యయములను నిరూపించుట, ఆకాశమునందు తిరిగెడి ప్రాణి, చామనిచాయ, వీనియందు ఈహస్తము వినియోగించును.

౨౩. హంసాస్య హస్తలక్షణమ్



శ్లో॥ మధ్యమాఽద్యాస్త్రయోఙ్గుళ్యః ప్రసృతా విరళా యది। తర్జన్యఙ్గుష్ఠసంయోగే హంసాస్యకర ఈరితః॥

తా॥ నడిమివ్రేలు మొదలు మూడువ్రేళ్లను ఎడముగలవిగా చాచి చూపుడువ్రేలిని బొటనవ్రేలితో చేర్చి పట్టినయెడ హంసాస్యహస్తమగును.

వి॥ శ్లో॥ మాఙ్గళ్యసూత్రబన్ధే చాఽప్యుపదేశే వినిశ్చయే। రోమాఞ్చే మౌక్తికాఽదౌ చ చిత్రసంలేఖనే తథా। దంశే తు జలబిన్దౌ చ దీపవర్తిప్రసారణే। నికషే శోధనే మల్లికాఽదౌ రేఖావలేఖనే। మాలాయాం వహనే సోఽహం భావనాయాం చ

రూపకే। నాఽస్తీతివచనే చాఽపినిశపాణాంచభావనే। కృతకృత్యేఽపిహంసాస్యః ఈరితోభరతాఽగమే॥

తా॥ బొట్టుకట్టుట, ఉపదేశము, నిశ్చయము, గగుర్పాటు, ముత్యము మొదలైనవి, చిత్రము వ్రాయుట, అడవియీగ, నీటిబొట్టు, దీపపువత్తినెగసనద్రోయుట, ఒరయుట, శోధించుట, మల్లెమొగ్గలు మొదలైనవి, గీతగీయుట, పూలదండ, నేనే బ్రహ్మమనుట, రూపించుట, లేదనుట, ఒరపిమాడదగినవస్తువులను భావించుట, సిద్ధముగానున్నదనుట, వీనియందు ఈహస్తము వినియోగించును.


గ్రన్థాన్తరస్థ హంసాస్య హస్తలక్షణమ్.

శ్లో॥ శ్లిష్టాగ్రమధ్యమాఙ్గుష్ఠతర్జన్యాపు ప్రసారితౌ। అనామికాకనీయాంసౌ హంసాస్యకరో భవేత్। న్యగ్రోధమూలమాశ్రిత్యమునీనాంతత్త్వదర్శినామ్। హంసాస్యో దక్షిణామూర్తిరాశిషస్యబుధైస్స్మృతః। శుభ్రవర్ణో మిశ్రజాతి ఋషిశ్చతురాననః॥

తా॥ బొటనవ్రేలిని చూపుడునడిమివ్రేళ్లను చేర్చి ఉంగరపువ్రేలిని చిటికెన వ్రేలిని చాచిపట్టినయెడ హంసాస్యహస్తమగును. ఇది వట్రిమానిక్రిందమునులకు జ్ఞానోపదేశము చేయునప్పుడు దక్షిణామూర్తివలన బుట్టెను. ఇది మిశ్రజాతి. దీనికి కుకుడుఋషి, వర్ణము తెలుపు, బ్రహ్మ అధిదేవత.

వి॥ శ్లో॥ జ్ఞానోపదేశే పూజాయాం నిర్ణయే చ తిలాఽహుతౌ। భాషణే పఠనే గానే ధ్యానే భావనిరూపణే। రచనే యావకాదీనాం పులకే మౌక్తికే మణౌ। వేణువాదే సంయుతశ్చైవాసనాయాం నిజాత్మని। జలబిన్దౌ లక్ష్యభావే ముద్రికాయాంచ చుమ్బనే। విప్రజాతౌ శుభ్రవర్ణే హంసాస్యః పరికీర్తితః॥

తా॥ జ్ఞానోపదేశము, పూజచేయుట, నిర్ణయించుట, తిలాహుతి, మాటలాడుట, చదువుట, పాడుట, ధ్యానముచేయుట, భావములను నిరూపించుట, లత్తుక మొదలైనవానిని పెట్టుట, గగుర్పాటు, ముత్యము, రత్నము, పిల్లనగ్రోవియూదుట, వాసన చూచుట, మనస్సు, నీటిబొట్టు, గురిపెట్టుట, ముద్దుటుంగరము, ముద్దుపెట్టుట, బ్రాహ్మణజాతి, తెల్లవన్నె, వీనియందు ఈహస్తము వినియోగించును.



౨౪. హంసపక్షహస్తలక్షణమ్.

శ్లో॥ సర్పశీర్షకరే సమ్యక్కనిష్ఠా ప్రసృతాయది। హంసపక్షకరస్సోఽయం తన్నిరూపణముచ్యతే॥

తా॥ సర్పశీర్షహస్తమునందలి చిటికెనవ్రేలినిచాచిపట్టిన యెడ హంసపక్షహస్తమగును.

వి॥ శ్లో॥ షట్సంజ్ఞాయాం సేతుబన్ధే నఖరేఖాఽఙ్కనే తథా। విధానే హంసపక్షోఽయం కీర్తితో భరతాగమే॥

తా॥ ఆరుఅనెడిలెక్క, కట్టకట్టుట, గోటినొక్కుగురుతు, ఏదేనొకపని చేయుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థ హంసపక్షహస్తలక్షణమ్.

శ్లో॥ కనిష్ఠాసర్పశీర్షేసాసారితాహంసపక్షకః। తాణ్డవాభ్యాసనేహంసపక్షాకారః శరస్మృతః॥ తణ్డోర్జాతోహంసపక్షఃభరతోఋషిరుచ్యతే । నీలవర్ణోప్సరోజాతి ్రధీశోపఞ్చసాయకః॥

తా॥ సర్పశీర్షహస్తమునందలి చిటికెనవ్రేలినిచాచిపట్టినయెడహంసపక్షహస్తమగును. శివుని సన్నిధియందుతండువుతాండవమును అభ్యసించునపుడుహంసరెక్కవలె చేతినిపట్టెను గనుక ఆతండువువలన హంసపక్షహస్తముపుట్టెను. ఇదిఅప్సరోజాతి. దీనికిఋషి. భరతుడు, వర్ణమునీలము, మన్మథుడుఅధిదేవత.

వి॥ శ్లో॥ శుభనాట్యేసేతుబన్ధేవీణావాదేసమాహృతౌ । నియన్త్రణేపక్షిపక్షే పర్యాప్తౌరూపలేఖనే। శ్యామవర్ణేప్సరోజాతౌ హంసపక్షోనియుజ్యతే॥

తా॥ శుభనాట్యము, నీళ్లకు అడ్డకట్టకట్టుట, వీణవాయించుట, సంగ్రహించుట,కట్టుట, పక్షిరెక్క, ముగియుట, చిత్తరువువ్రాయుట, చామవన్నె, అప్సరోజాతి, వీనియందు ఈహస్తమువినియోగించును.

౨౫. సందంశహస్తలక్షణమ్.



శ్లో॥ పునఃపునఃపద్మకోశే సంశ్లిష్టాప్రసృతాయది । సందంశాఽభిధహస్తోఽయం కీర్తితోభరతాఽగమే॥

తా॥ ముందుచెప్పిన పద్మకోశహస్తముప్రేళ్లను మాటిమాటికిచేర్చి విడిచిపట్టినయెడ సందంశహస్తమగును.

వి-శ్లో॥ ఉదారేబలిదానేచ వ్రణేకీటేమనోభయే। అర్చనేపఞ్చవక్తవ్యే సందంశాఽఖ్యోఽభిధీయతే॥

తా॥ త్యాగమిచ్చుట, బలియిచ్చుట, పుండు, పురుగు, మనస్సునందలిభయము, అర్చించుట, అయిదు అనుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థ సందంశ హస్తలక్షణమ్.

శ్లో॥ హంసాస్యమధ్యమాబాహ్యే యదిసందంశకోభవేత్ । యేనాక్షమాలావాగ్దేవ్యా దశాహస్తాద్యతస్తతః। సందంశోభారతేర్జాతో ఋషిర్విశ్వావసుఃస్మృతః। విద్యాధరాన్వయోగౌరః వాల్మీకిరధిదేవతా॥

తా॥ హంసాస్యహస్తమందు నడిమివ్రేలు చాచిపట్టబడినయెడ సందంశ హస్తమగును. సరస్వతీదేవి అక్షమాలధరింపగా ఆమెవలన ఈ సందంశహస్తము పుట్టెను. ఇది విద్యాధరజాతి. దీనికి ఋషి విశ్వావసుడు, వర్ణము గౌరము, అధిదేవతవాల్మీకి.

వి-శ్లో॥ రదనేసూక్ష్మముకులే శృఙ్గీతేలాస్యనర్తనే । టీకాయాంజ్ఞానముద్రాయాం తులాయాంరజనప్రవణే । యజ్ఞోపవీతేరేఖాయాం శోధనేచిత్రలేఖనే । సత్యేనాస్తీతివచనేకిఞ్చిదర్థేక్షణేశ్రుతౌ । నికషేకవకాదీనాంసితేలక్ష్యేనఖేఙ్కురే।గుఞ్జాయామష్టసంజ్ఞాయాం ఇన్ద్రగోపేవిశేషతృణే । పిపీలికాయాంమశకే గ్రహణే

[illegible] మూర్ఛ్యే [illegible]
[illegible] మహానేత్ర [illegible]
[illegible] సంకీర్తితః॥

తా॥ [illegible], [illegible], [illegible] చిత్రము
వ్రాయుట, నిజము, లేదు అనుట, [illegible] వినుట, [illegible]
[illegible]వానిని [illegible], [illegible], [illegible]
[illegible], ముత్యాలు [illegible]
ఈగ, పూలచెండు, [illegible], జావి, ఏకాంతము, [illegible], [illegible], మాట
[illegible], [illegible], [illegible], [illegible], [illegible], కాటుక,
[illegible] ము, [illegible] వినియోగించును

౨౧. ముకుళ హస్తలక్షణము.

శ్లో॥ అగ్ర [illegible] ముకుళహస్తోఽయం [illegible]॥

తా॥ అయిదు వ్రేళ్ళను చేర్చి [illegible] ముకుళహస్తమనబడును.

వి-శ్లో॥ కుముదే భోజనే [illegible] । [illegible] కుడ్మలే [illegible]॥

తా॥ కలువపువ్వు, భోజనము చేయుట, [illegible], [illegible] అరటిపువ్వు, ఏలినవాని [illegible] ఈ హస్తము వినియోగించును.

[illegible] ముకుళ హస్తలక్షణమ్.

శ్లో॥ [illegible] పద్మకోశో యదిస్యాన్ముకుళకః । [illegible] పూర్వం [illegible] మేవతి [illegible]యా । మారుతేర్ముకుళో జాతః ఋషిః [illegible] విశాఖిలః । సంకీర్ణజాతో కపిలో వర్ణశ్చంద్రో ధిదేవతా॥

తా॥ పద్మకోశహస్తము యొక్క వ్రేళ్ళను చేర్చి [illegible] ముకుళహస్తమవును పూర్వకాలమునందు అంజనేయుడు [illegible] శంకచేత సూర్యుని పట్టబో యినపుడు అతనివలన ఈ ముకుళహస్తముపుట్టెను ఇది సంకీర్ణజాతి. దీనికి విశాఖిలుడు ఋషి, కపిలవర్ణము, చంద్రుడు అధిదేవత.

వి-శ్లో॥ దానే జపే దీనవాక్యే భోజనే పద్మకోశకే । అస్త్రాని ప్రాణ నిర్దేశే [illegible] నిరూపణే । కాముకోచ్చరితే బాల చుమ్బనే దేవపూజనే । ఛత్రాదీనాంచ ముకుళే ఫలగ్రహనిరూపణే । సంకీర్ణజాత్యాం కపిలే ముకుళ శ్శికరం [illegible]॥

తా॥ దానము, జపము, పేదమాట, భోజనము, తామరమొగ్గ, తాను, ప్రాణ ములను నిర్దేశించుట, అయిదంటి లెక్కను చూపుట, కాముకునిమాట, బిడ్డలను ముద్దు పెట్టుకొనుట, దేవపూజ, గొడుగు మొదలగు వానియొక్క ముడుగుట, ఫలములను గ్రహించుట, సంకీర్ణజాతి, కపిలవర్ణము, వీనియందు ఈ హస్తము వినియోగించును.

బంధము, ఖట్వా, భేరుండకము, అవహిత్థము, అనునియిరువది నాలుగుహస్తములు సంయుతహస్తములని భరతశాస్త్రమునందు చెప్పబడియున్నది.

గ్రన్థాన్తరే.

శ్లో॥ అసంయుతానాం సంయోగా త్సంయుతాఖ్యా భవన్తి తే । తేషాముత్పత్తిరేతై
షా యోజనీయ తమాబుధైః । తథాపిద్వన్ద్వతా భేదా దధిదేవః పృథక్పృథక్॥

తా॥ రెండుఅసంయుతహస్తములనుచేర్చిపట్టు నెడసంయుత హస్తమగును. అసంయుతహస్తములవలె ఉత్పత్తిజాతిఋషి మొదలగునవి ఒకటిగానేయుండినను అధిదేవతలు మాత్రము భేదపడియుండును.

౧ అఞ్జలిహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకతలయో ర్యోగాదఞ్జలిశ్చ కర ఈరితః॥

తా॥ రెండుపతాకహస్తములను అరచేతిలోజేర్చినయెడ యంజలిహస్తమగును.

వి॥ శ్లో॥ దేవతాగురువిప్రాణాం నమస్కారే ష్వనుక్రమాత్ । కార్యశ్శిరోముఖోర
స్స్వవినియోజ్యోఽఞ్జలిః కరః॥

తా॥ దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును, నమస్కారము చేయుటయందు ఈహస్తము చెల్లును. అందు దేవతలకు మ్రొక్కునపుడు, శిరస్సునందును, గురువులకుమ్రొక్కునపుడు ముఖమునందును, బ్రాహ్మణులకుమ్రొక్కునపుడు రొమ్మునందును క్రమముగానొప్పును

గ్రన్థాన్తరస్థ అఞ్జలి హస్తలక్షణమ్.

శ్లో॥ పతాకహస్తతలయో స్సంశ్లేషో యత్రజాయతే।
తమాహురఞ్జలిం హస్తః క్షేత్రపాలోఽధిదేవతా॥

తా॥ రెండుపతాకహస్తముల అరచేతులుచేర్చి పట్టబడునెడ అంజలిహస్తమగును. దీనికి అధిదేవత క్షేత్రపాలుడు

వి॥ శ్లో॥ ప్రణామే వినయే తాలఘాతే శమ్భునిరూపణే।
కిఙ్కరోమీతి వచనే ధ్యానే చాఞ్జలిరుచ్యతే॥

తా॥ నమస్కరించుట, వినయముతో వంగుట, తాళము వేయుట, శివస్వరూపమునని చూపించుట, ఏమి చేయుదననియనుట, ధ్యానముచేయుట, వీనియందు ఈహస్తము చెల్లును

కపోత హస్తలక్షణమ్.

శ్లో॥ కపోతస్సకరో జ్ఞేయశ్శ్లిష్టమూలాగ్రపార్శ్వతః।

తా॥ ముందుచెప్పిన అంజలిహస్తము మొదలుతుదలు పార్శ్వభాగములుచేరియుండ పట్టబడినయెడకపోతహస్తమగును

వి॥ శ్లో॥ ప్రమాణగురుసమ్భాషా వినయాఽఙ్గీకృతిష్వయమ్॥

తా॥ ప్రమాణము, పెద్దలతో మాటలాడుట, వినయముతో నొప్పుకొనుట, వీనియందు ఈహస్తము వినియోగించును

గ్రన్థాన్తరస్థ కపోత హస్తలక్షణమ్.

శ్లో॥ అఞ్జలేరన్తరం యత్ర జాయతే విరళీకృతే।
స ఏవ తు కపోతాఖ్యో హస్తస్యనోధిదేవతా॥

తా॥ అంజలిహస్తము ఎడమయినవ్రేళ్లనడిగా పట్టబడినయెడల కపోతహస్తమగును. దీనికి అధిదేవత చిత్రసేనుడు.

వి॥ శ్లో॥ అఙ్గీకారే నారికేళే పూగానాంపాదపాదిషు । కటిఖండమే శీర్తే వినతే వస్తుసఙ్గ్రహే । సమ్పుటే మాతులుఙ్గే చ కపోతో వినియుజ్యతే॥

తా॥ అంగీకారము, టెంకాయ, పోక, అన్యవృక్షములు మొదలగునది, అంటిపూవు, పలి అమృతము, వస్తుఫలనుసంగ్రహించుట, సంపుటము, మాదిఫలము, వీనియందు ఈహస్తము వినియోగపడును.

౩. కర్కటహస్తలక్షణమ్.

శ్లో॥ అన్యోన్యస్యాఙ్గుళీ మధ్యే యత్రాఙ్గుళ్యో నిస్సృతాః । అన్తర్బహిర్వా వర్తన్తే కర్కటస్సోఽభిధీయతే॥

తా॥ ముందుచెప్పిన కపోతహస్తమందు వ్రేలివ్రేలిసందునను వ్రేళ్లుదూర్పించి వెలికిగాని లోపలికిగాని చాచినట్టుబడునెడల కర్కటహస్తమగును.

వి॥ శ్లో॥ సమూహదర్శనే తున్దదర్శనే శఙ్ఖపూరణే । అఙ్గానాంమోటనే శాఖోన్నమనే చ నియుజ్యతే॥

తా॥ గుంపును చూపుట, లావైనదానిని చూపుట, శంఖనాదముచేయుట, దేహాలస్యముపోగొట్టుకొనుట, చెట్టుకొమ్మను వంచుట, వీనియందుఈ హస్తముపయోగించును.

గ్రన్థాన్తరస్థ కర్కటహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ణనాభాఙ్గుళీ యత్ర సంశ్లిష్టాః కర్కటో భవేత్। అస్యాధిదైవతం విష్ణుమాదిదేవం విదుర్బుధాః॥

తా॥ ఊర్ణనాభహస్తముయొక్క వ్రేళ్లసందులందు రెండవచేతి వ్రేళ్లను దూర్పించి పట్టినయెడ కర్కటహస్తమగును. దీనికి విష్ణువు అధిదేవత.

వి॥ శ్లో॥ విలాపే జృమ్భణే ఘాతే కర్కటే శఙ్ఖపూరణే । అఙ్గుళీమోటనే స్త్రీణాం కర్కటే వినియుజ్యతే॥

తా॥ దుఃఖవచనములాడుట, ఆవులింత, కొట్టుట, ఎండ్రకాయ, శంఖమునూదుట, స్త్రీలుమెటికలు విరుచుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

౪. స్వస్తికహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకయోస్సన్నియుక్తౌ కరయోర్మణిబన్ధయోః । సంయోగేన స్వస్తికాఖ్యో మకరార్థే నియుజ్యతే । భయవాదే వివాదే చ కీర్తనే స్వస్తికో భవేత్॥

తా॥ రెండుపతాకహస్తములందలి మణికట్టులను జేర్చిపట్టినయెడ స్వస్తికహస్తమగును. ఇది మొసలిని దెలుపుట, భయముతో మాటలాడుట. పొగడుట, వాదాడుట, వీనియందు ఉపయోగించును.

౫. డోలాహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకేవూర్యురుదేశస్థేడోలాహస్తోఽయముచ్యతే।నాట్యారమ్భేప్రయోక్తవ్య మితి నాట్యవిదోవిదుః॥

తా॥ రెండుపతాకహస్తములను తొడమీఁదికిఁ బ్రేలునట్లు పట్టినయెడ డోలాహస్తముఅగును. ఇదినాట్యారంభమందు వినియోగింపదగినదని నాట్యశాస్త్రజ్ఞులు చెప్పుదురు.

గ్రన్థాన్తరస్థడోలాహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకాపార్శ్వగాడోలా భారతీతస్య దేవతా । మోహమూర్ఛామదాలస్యవిలాసాదిషుకీర్తితః॥

తా॥ పతాకహస్తములుఇరుపార్శ్వములందు వ్రేలునట్లుపట్టఁబడినయెడడోలాహస్తమగును. దీనికిదేవతసరస్వతి. ఇదిమోహము, మూర్ఛ, మదము, ఆలస్యము, విలాసము మొదలగువానియందు వినియోగించును.

౬. పుష్పపుటహస్తలక్షణమ్.

శ్లో॥ సంశ్లిష్టకరణేసర్పశీర్షే పుష్పపుటఃకరః॥

తా॥ రెండుసర్పశీర్షహస్తములయొక్క మనికట్టుమొదల్లు చిటికెనవ్రేలివఱకుగల అంచేతివెలుపలిభాగములనుజేర్చిపట్టినయెడ పుష్పపుటహస్తమగును.

వి॥ శ్లో॥ నీరాజనవిధౌ బాలఫలాఽదిగ్రహణేతథా । సన్ధ్యాయామర్ఘ్యదానేచమన్త్రపుష్పేవియోజయేత్॥

తా॥ కర్పూరహారతి, బిడ్డలు పండ్లు మొదలైనవానిని దీసికొనుట, సంధ్యాకాలమందు అర్ఘ్యప్రదానముచేయుట, మంత్రపుష్పమిచ్చుట, వీనియందు ఈ హస్తముపయోగించును.

గ్రన్థాన్తరస్థపుష్పపుటహస్తలక్షణమ్.

శ్లో॥ సర్పశీర్షస్యపార్శ్వేతు అపరఃసర్పశీర్షకః । ధృతఃపుష్పపుటాఖ్యస్యాధిదేవఃకిన్నరేశ్వరః॥

తా॥ సర్పశీర్షహస్తముయొక్క పార్శ్వమందు రెండవచేతిసర్పశీర్షమును జేర్చిపట్టినయెడ పుష్పపుటహస్తమగును. దీనికికిన్నరేశ్వరుడు అధిదేవత.

వి॥ శ్లో॥ సుమధాన్యఫలాదీనా మర్పణేగ్రహణేతథా । అర్ఘ్యదానేపుష్పపుటఃకీర్తితోభావకోవిదైః॥

తా॥ పుష్పములు ధాన్యము పండ్లు మొదలయినవానిని ఇచ్చి పుచ్చుకొనుటలయందును, అర్ఘ్యప్రదానమునందును ఈహస్తము వినియోగించును.

౭. ఉత్సఙ్గహస్తలక్షణమ్.

శ్లో॥ అన్యోన్యబాహుమూలస్థౌ మృగశీర్షకరౌయది।
ఉత్సఙ్గనామాహస్తోఽయం కీర్తితోభరతాఽగమే॥

తా॥ రెండుమృగశీర్షహస్తములనుమూపులఁ సోకపట్టునెడఉత్సంగహస్తమగును.

వి॥ శ్లో॥ ఆలిఙ్గనేచలజ్జాయా మఙ్గదాఽదిప్రదర్శనే । బాలానాంశిక్షణేచాఽయముత్సఙ్గోయుజ్యతేకరః॥

తా॥ కౌగిలింత, సిగ్గు, భుజకీర్తులు మొదలగువాని జూపుట, బాలుర రక్షించుట వీని యందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థోత్సఙ్గహస్తలక్షణమ్.

శ్లో॥ అరాళౌ స్వస్తికస్థౌ వృత్సఙ్గస్త్వధీశ్వరః । గౌతమోఽస్య వినియోగస్తు లజ్జాయాం పరిరమ్భణే । అఙ్గీకారే చ శీతే చ సాధ్వస్త్రైయ(?)... । ఏవమాదిషు యుజ్యతే ఉత్సఙ్గకరభావనాః॥

తా॥ అరాళహస్తములను మూపులందు చేర్చిపట్టునది ఉత్సఙ్గహస్తమగును. దీనికి అధిదేవత గౌతముడు. ఇది సిగ్గు, కౌగిలింత, అంగీకారము, చలి, మేలనుట, చన్నులను కప్పుట మొదలగు వానియందు వినియోగించును.

౮. శివలిఙ్గహస్తలక్షణమ్.

శ్లో॥ వామేఽర్ధచన్ద్రే విన్యస్తశిఖరశ్శివలిఙ్గకః వినియోగస్తు తత్రైవ శివలిఙ్గప్రదర్శనే.

తా॥ ఎడమచేతి యర్ధచంద్ర హస్తమందు శిఖరహస్తముంచబడినేని శివలిఙ్గహస్తమగును. ఇది శివలింగమును జూపుటయందు వినియోగించును.

౯. కటకావర్ధన హస్తలక్షణమ్.

శ్లో॥ కటకాముఖయోర్హస్తయోస్స్వస్తికా మణిబన్ధయోః । కటకావర్ధనాఖ్యస్స్యాదితి నాట్యవిదో విదుః।

తా॥ కటకాముఖహస్తములయొక్క మణికట్లు స్వస్తికముగా జేర్చి పట్టబడునేని కటకావర్ధన హస్తమగును

వి॥ శ్లో॥ పట్టాభిషేకే పూజాయాం వివాహేఽపి యుజ్యతే।

తా॥ పట్టాభిషేకము, పూజ, పెండ్లిదీవన, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థకటకావర్ధన హస్తలక్షణమ్.

శ్లో॥ కటకావర్ధనాఖ్యస్స్యాత్ స్వస్తికా కటకాముఖా । తస్య దేవో యక్షరాజో భావజ్ఞైశ్చ నిరూపితః।

తా॥ కటకాముఖహస్తములను స్వస్తికములుగ బట్టినయెడ కటకావర్ధనహస్తమగును.

వి॥ శ్లో॥ వినియోగో విచారే చ శృఙ్గారే కోపసాన్త్వనే । జక్కిణీనటనే దణ్డలాస్యే ప వతి నిశ్చయే॥

తా॥ విచారము, శృంగారము, కోపసమాధానము, జక్కిణి అనుఆట, కోలాటము, నిశ్చయము వీనియందు ఈహస్తము వినియోగించును.

౧౦. కర్తరీస్వస్తికహస్తలక్షణమ్.

శ్లో॥ కర్తరీస్వస్తికాకారాత్ కర్తరీస్వస్తికో భవేత్॥

తా॥ కర్తరీముఖహస్తములను స్వస్తికాకారముగా బట్టినయెడ కర్తరీస్వస్తికహస్తమగును.

వి॥ శ్లో॥ శాఖాసు చాద్రిశిఖరే వృక్షే చాపి నియుజ్యతే।

తా॥ చెట్టుకొమ్మలు, పర్వతశిఖరము, వృక్షములు వీనియందు ఈహస్తము వినియోగించును

౧౧. శకటహస్తలక్షణమ్.

శ్లో॥ భ్రమరౌ మధ్యమాఙ్గుష్ఠ ప్రసారాచ్ఛకటో భవేత్ । రాక్షసాఽభినయే చాఽయం నియోజ్యో భరతాదిభిః॥

తా॥ భ్రమరహస్తములు రెండును బొటనవ్రేలిని నడిమివ్రేలిని చాచి పట్టినయెడల శకటహస్తమగును. ఇది రాక్షసులు మొదలయినవారల యభినయమునందు చెల్లును.

౧౨ శఙ్ఖహస్తలక్షణమ్

శ్లో॥ శిఖరాఽఙ్గుష్ఠతోఽఙ్గుష్ఠ ఇతరాఙ్గుష్ఠ సఙ్గతః । తర్జన్యాద్యాయతాశ్లిష్టాశ్శఙ్ఖహస్తః ప్రకీర్తితః । శఙ్ఖాదిషు నియోక్తవ్యోఽయమిత్యేవం భరతాదయః॥

తా॥ శిఖరహస్తములో పలియంగుష్ఠముతో రెండవచేతియంగుష్ఠమును చేర్చి తక్కినవ్రేళ్లను ఆశిఖర హస్తములపైకి చాచిపట్టినయెడ శంఖహస్తమగును. ఇది శంఖము మొదలైనవానియందు వినియోగించును.

౧౩ చక్రహస్తలక్షణమ్

శ్లో॥ యత్రాఽర్ధచన్ద్రౌ తిర్యఞ్చౌ అన్యోన్యతలసంస్పృశౌ । చక్రహస్తస్స విజ్ఞేయశ్చక్రార్థే వినియుజ్యతే॥

తా॥ అర్ధచంద్రహస్తమును అడ్డముగా రెండు అరచేతులను జేర్చి పట్టినయెడ చక్రహస్తమగును. ఇది చక్రార్థమందు చెల్లును.

౧౪ సమ్పుటహస్తలక్షణమ్.

శ్లో॥ కుఞ్చితాఙ్గుళియశ్చక్రే సమ్పుటః కర ఈరితః॥

తా॥ ముందు చెప్పిన చక్రహస్తము వ్రేళ్లను ముడిచి పట్టినయెడ సంపుటహస్తమగును.

వి॥ శ్లో॥ వస్త్వాచ్ఛాదే సమ్పుటే చ సమ్పుటాఖ్యకర ఈరితః॥

తా॥ వస్తువులను దాచుటయందును ముడువబడినదానియందును ఈహస్తము చెల్లును.

౧౫. పాశహస్తలక్షణమ్.

శ్లో॥ సూచ్యౌ నికుఞ్చితే శ్లిష్టే తర్జన్యౌ పాశ ఈరితః॥

తా॥ సూచీహస్తముల చూపుడు వ్రేళ్లను వంచి చేర్చిపట్టినయెడ పాశహస్తమగును.

వి॥ శ్లో॥ అన్యోన్యకలహే పాశే శృఙ్ఖలాయాం నియుజ్యతే॥

తా॥ పరస్పర కలహమునందును, త్రాటియందును, సంకెలయందును, ఈహస్తము చెల్లును.

౧౬. కీలకహస్తలక్షణమ్.

శ్లో॥ కనిష్ఠే కుఞ్చితే శ్లిష్టే మృగశీర్షే తు కీలకః॥

తా॥ మృగశీర్షహస్తము చిటికెనవ్రేళ్లను వంచి చేర్చిపట్టినయెడ కీలకహస్తమగును

వి॥ శ్లో॥ స్నేహేచసత్యాఽలాపేచవినియోగోఽస్యసమ్మతః॥
తా॥ స్నేహమునందును, ప్రియవచనమునందును ఈ హస్తము చెల్లును.

౧౭. మత్స్యహస్తలక్షణమ్.

శ్లో॥ కరపృష్ఠోపరిన్యస్తోయత్రహస్తస్త్వధోముఖః కనిష్ఠాఙ్గుష్ఠసారితాఽఙ్గుష్ఠకనిష్ఠౌ మత్స్యనామకః। ఏతస్యవినియోగస్తుమత్స్యార్థేసమ్మతోభవేత్॥

తా॥ పతాకహస్తములు ఒకటిమీదనొకటిచేర్చి చిటికెనవ్రేళ్లను బొటనవ్రేళ్లను కొంచెము చాచిపట్టినయెడ మత్స్యహస్తమగును. ఇదిమత్స్యార్థమునందుచెల్లును.

౧౮. కూర్మహస్తలక్షణమ్.

శ్లో॥ కుఞ్చితాఽగ్రాఽఙ్గుష్ఠకేచక్రేతర్జన్యాఽఙ్గుష్ఠకనిష్ఠకః। కూర్మహస్తస్సవిజ్ఞేయస్సకూర్మాఽర్థేవినియుజ్యతే।

తా॥ చక్రహస్తముయొక్క వ్రేళ్లనువంచిచిటికెన వ్రేలిని బొటనవ్రేలినిజాచిపట్టినయెడ కూర్మహస్తమగును ఇదితాబేటియొక్క అర్థమునందు ఉపయోగించును.

౧౯. వరాహహస్తలక్షణమ్.

శ్లో॥ మృగశీర్షేతస్యకనిష్ఠాఙ్గుష్ఠస్థితౌయది కనిష్ఠాఽఙ్గుష్ఠయోర్యోగాద్వరాహః కరఈరితః॥ ఏతస్యవినియోగస్తువరాహార్థేతుయుజ్యతే॥

తా॥ మృగశీర్షహస్తమును ఒకటిమీదనొకటిచేర్చి చిటికెన బొటన వ్రేళ్లనుకూడి పట్టబడినయెడవరాహహస్తమగును. ఇదిపందియొక్క అర్థమందువినియోగించును.

౨౦. గరుడహస్తలక్షణమ్.

శ్లో॥ తిర్యక్తలస్థితావర్ధచన్ద్రావఙ్గుష్ఠయోగతః। గరుడోగరుడార్థేష యుజ్యతే భరతాగమే॥

తా॥ అర్ధచంద్రహస్తములురెండునుఅడ్డముగాబొటనవ్రేళ్లకొరికతో పట్టబడినయెడ గరుడహస్తమగును. ఇదిగరుడునిఅర్థమందు ఉపయోగించును

౨౧. నాగబన్ధహస్తలక్షణమ్.

శ్లో॥ సర్పశీర్షాస్వస్తికాచేన్నాగబన్ధఇతీరితః॥
తా॥ రెండు సర్పశీర్షహస్తములు మణికట్టులు చేర్చిపట్టబడినయెడ నాగబంధహస్తమగును.

వి॥ శ్లో॥ ఏతస్యవినియోగస్తునాగబన్ధేనియుజ్యతే। భుజఙ్గదమ్పతీభావే నికుఞ్జానాంచదర్శనే।అథర్వణస్యమన్త్రేషు యోజ్యోఽయంకథితోవిదైః॥

తా॥ పాములపెనవంటరతిబంధమందును, పాములపెనగొనుటయందును, పొదరిండ్లను జూపుటయందును, అథర్వణమంత్రమునందును ఈహస్తముచెల్లును.

౨౨. ఖట్వాహస్తలక్షణమ్.

శ్లో॥ చతురేచతురంన్యస్యతర్జనీద్వయమోక్షతః। ఖట్వాహస్తోభవేదేషఖట్వాఽదిషునియుజ్యతే॥

తా॥ చతురహస్తముపై చతురహస్తమునుంచి చూపుడు వ్రేలిని బొటనవ్రేలినిచాచి పట్టినయెడ ఖట్వాహస్తమగును. ఇది, మంచము మొదలైనవానియందు ఉపయోగించును.

౨౩ - భేరుణ్డహస్తలక్షణమ్.

శ్లో॥ మణిబన్ధకపిత్థాభ్యాం భేరుణ్డకరఇష్యతే । భేరుణ్డపక్షిదమ్పత్యో ర్భేరుణ్డకరఈరితః॥

తా॥ కపిత్థహస్తములు రెండు మణికట్టులతోను జేర్చిపట్టబడినయెడ భేరుణ్డహస్తమగును. ఇది భేరుండపక్షి దంపతులయందు వినియోగించును.

౨౪ - అవహిత్థహస్తలక్షణమ్.

శ్లో॥ అలపద్మౌవక్షసిస్థౌ అవహిత్థకరోమతః॥

తా॥ రెండు అలపద్మహస్తములు రొమ్మునకెదురుగా బట్టబడినయెడ అవహిత్థహస్తమగును.

వి॥ శ్లో॥ శృఙ్గారనటనే హస్తౌలీలాకన్దుకధారణే। కుచార్థేయుజ్యతే సోఽయమవహిత్థకరాఽభిధః॥

తా॥ శృంగారనటనము, పుట్టచెండును పట్టుట, స్తనము యొక్క అర్థము వీనియందు ఈహస్తము వినియోగించును.

శ్లో॥ ఏవం సంయుతహస్తానాం నామలక్షణమీరితమ్॥

తా॥ ఈవిధముగా సంయుతహస్తములయొక్క నామలక్షణములు చెప్పబడియెను.

గ్రన్థాన్తరస్థావహిత్థహస్తలక్షణమ్.

శ్లో॥ హృదయాభిముఖౌ యత్రశుకతుణ్డౌ వధోగతౌ । సోవహిత్థోభవేదస్యమార్కణ్డేయోధిదేవతా॥

తా॥ శుకతుణ్డహస్తములు క్రిందినుండి హృదయాభిముఖములుగ బట్టబడినయెడ అవహిత్థహస్తమగును. దీనికి అధిదేవత మార్కండేయుడు

వి॥ శ్లో॥ దుర్బలత్వే దేహకార్శ్యకౌతుకేచకృశేమతః॥

తా॥ బలహీనత, దేహము చిక్కియుండుట, సంతోషము, చిక్కినది వీనియందు ఈ హస్తము చెల్లును.

గ్రన్థాన్తరస్థ గజదన్తహస్తలక్షణమ్.

శ్లో॥ బాహుమధ్యగతౌ సర్పశీర్షౌ స్వస్తికతామితౌ । యది స్యాద్గజదన్తోయంపరమాత్మాధిదేవతా॥

తా॥ సర్పశీర్షహస్తములు బాహుమధ్యమందు జేర్పబడినయెడ గజదంతహస్తమగును. దీనికి అధిదేవతపరమాత్మ.

వి॥ శ్లో॥ స్తమ్భగ్రహేశిలోత్పాటే భారగ్రాహేనియుజ్యతే॥

తా॥ స్తంభమును గ్రహించుటయందును, రాతిని పెల్లగించుటయందును, భారమును వహించుటయందును ఈహస్తము చెల్లును.

గ్రన్థాన్తరస్థ చతురశ్రహస్తలక్షణమ్.

శ్లో॥ చతురశ్రస్సమ్మితో వక్షఃపురోగౌకటకాముఖౌ । తస్యాధిదైవంవారాహీకీర్తితో భావకోవిదైః॥

తా॥ రొమ్మునకెదురుగ కటకాముఖహస్తములను బట్టినయెడ చతురశ్రహస్తమగును. దీనికి అధిదేవత వారాహి॥

వి॥ శ్లో॥ నియోగోదధిమన్థానే జక్కిణీనటనేపిచ । ధారణే దోహనవిధౌ పటానామవగుణ్ఠనే । వహనే ముక్తికాదీనాం రజ్వాదీనాఞ్చకర్షణే । నీవీబన్ధే కేశబన్ధే సుమాదీనాఞ్చధారణే । వీజనేచామరాదీనాం చతురశ్రో నియుజ్యతే॥

తా॥ పెరుగుచిలుకుట, జక్కిణియనుఆట, ధరించుట, పాలుపిదుకుట, వస్త్రములను కప్పుకొనుట, ముత్యములు మొదలగువానిని ధరించుట, త్రాడుమొదలగువానిని ఈడ్చుట, పోకముడి, రవికముడి, పువ్వులు మొదలగువానిని ధరించుట, వింజామరము మొదలగువానిని వీచుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

గ్రన్థాన్తరస్థతలముఖహస్తలక్షణమ్.

శ్లో॥ వక్షఃపురస్థాదుద్వృత్తౌ కరౌ త్వభిముఖౌ యది । తాదృక్తలముఖస్యాస్య విఘ్నరాజోఽధిదేవతా॥

తా॥ రొమ్మునకెదురుగ పతాకహస్తములను మీదికెత్తి పట్టినయెడ తలముఖహస్తమగును. దీనికి అధిదేవత విఘ్నేశ్వరుడు.

వి॥ శ్లో॥ ఆలిఙ్గనేస్థూలవస్తు మహాస్తమ్భాదిభావనే । బుధైరభిహతో మడ్డామర్దళే మధురస్వనే॥

తా॥ ఆలింగనము, పెద్దవస్తువు, లావైనస్తంభములను జూపుట, మనోజ్ఞమయిన ధ్వనిగలమద్దెల, వీనియందు ఈహస్తము చెల్లును.

౧౩ స్వస్తికాహస్తలక్షణమ్.

శ్లో॥ త్రిపతాకా వామభాగా యదిస్వస్తికతాంగతా । సభవేత్స్వస్తికాహస్తో గుహస్తస్యాధిదేవతా॥

తా॥ త్రిపతాకములు ఎడమతట్టు స్వస్తికాకారముగా బట్టబడినయెడ స్వస్తికహస్తమగును. దీనికి అధిదేవత గుహుడు.

వి॥ శ్లో॥ కల్పద్రుమేషుశైలేషు హస్తోఽయం వినియుజ్యతే॥

తా॥ కల్పవృక్షములయందును పర్వతములయందును ఇది వినియోగించును.

౧౪ - ఆవిద్ధవక్రహస్తలక్షణమ్.

శ్లో॥ వ్యావృత్తహస్తౌ సఞ్జాతౌ సవిలాసం సకూర్పరమ్ । పతాకావిద్ధవక్రస్యాత్తుమ్బురుస్త్వధిదేవతా॥

తా॥ రెండుపతాకహస్తముల మోచేతులను విలాసముతో గుడుకొనునట్లు విరివిగాబట్టినయెడ ఆవిద్ధవక్రహస్తమగును. దీనికి అధిదేవత తుంబురుడు.

వి॥ శ్లో॥ మేఖలావహనేభేదే మధ్యకార్శ్యనిరూపణే । దేశీయ నాట్యనటనే వినియోగస్తతయోర్విదుః॥

తా॥ మొలనూలిధరియించుట, భేదము, నడుముయొక్క సన్నదనమును తెలుపుట, దేశీయనాట్యము వీనియందు ఈహస్తముచెల్లును.

౧౪ - రేచితహస్తలక్షణమ్.

శ్లో॥ హంసపక్షౌకృతోత్తానతలావగ్రధృతౌయది । రేచితస్యకరోజ్ఞేయోయక్షరాడధిదేవతా॥

తా॥ రెండుహంసపక్షహస్తములను అరచేయి మీదుచేసిపట్టినయెడ రేచితహస్తమగును.

వి॥ శ్లో॥ శిశూనాంధారణేచిత్ర ఫలకస్యనిరూపణే । వినియోగోరేచితస్య ఏవమాదిషుయుజ్యతే॥

తా॥ బిడ్డలనుఎత్తుకొనుట, చిత్తరుపలకనుచూపుట, మొదలగువానియందు ఈహస్తము చెల్లును.

౧౫ - నితమ్బహస్తలక్షణమ్.

శ్లో॥ ఉత్తానితావధో వక్త్రౌపతాకా వంసదేశతః । నితమ్బస్థౌనితమ్బాఖ్యోఽగస్త్యస్త్వస్యదేవతా॥

తా॥ రెండుపతాకహస్తములను మూపులుమొదలుకొని క్రిందుమొగముగా పిరుదులుతాకునట్టు పట్టినయెడ నితంబహస్తమగును. దీనికి అధిదేవత అగస్త్యుడు.

వి॥ శ్లో॥ శ్రమేవతరణే చైవ విస్మయే వివశాయితే । ఏవమాదిషుయుజ్యేత నితమ్బాఖ్యకరస్మృతః॥

తా॥ బడలిక, దిగుట, ఆశ్చర్యము, పరవశత్వము; మొదలగువానియందు ఈహస్తము చెల్లును.

౧౬ - లతాహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకాడోలికాకారౌలతాఖ్యశ్శక్తి దేవతా॥

తా॥ రెండుపతాకహస్తములను డోలాకారముగ బట్టినయెడ లతాహస్తమవును దీనికి అధిదేవతశక్తి.

వి॥ శ్లో॥ ఏతస్య వినియోగశ్చ నిశ్చేష్టాయాం మదాలసే । స్వభావనటనారమ్భే రేఖాయాం యోగభావనే। ఏవమాదిషు యుజ్యేత లతాహస్తవిభావనా॥

తా॥ చేష్టలులేకయుండుట, మదాలస్యము, స్వభావనటనము, రేఖ, యోగభావనము, మొదలైనవానియందు ఈహస్తము చెల్లును.

౧౭ - పక్షవఞ్చితహస్తలక్షణమ్.

శ్లో॥ విన్యస్యాగ్రేకటీశీర్షే త్రిపతాక కరౌయది । పక్షవఞ్చితనామాసౌ అనయోర్దేవతార్జునః॥

తా॥ రెండుత్రిపతాకహస్తములను ముందుగానడుముమీదికి ఎగబట్టినయెడ పక్షవంచితహస్తమగును. దీనికి అధిదేవత అర్జునుడు.

వి॥ శ్లో॥ ఊర్వోరభినయే ఛేదేవినియోగో నియుజ్యతే॥

తా॥ తొడలయభినయమందును ఛేదమందును ఈహస్తము చెల్లును.

౧౯ - పక్షప్రద్యోతహస్తలక్షణమ్.

శ్లో॥ ఉత్తానితావిమౌపక్ష ప్రద్యోతో సిద్ధదేవతా॥

తా॥ ఈపక్షవంచితహస్తము మరి కొంచెము ఎగబట్టబడినయెడ ప్రద్యోతహస్తమవును. దీనికి సిద్ధుడు అధిదేవత.

వి॥ శ్లో॥ నిరుత్సాహేబుద్ధిజాడ్యే విపరీతనిరూపణే । మాయావరాహే కుణ్డాఖ్య అభినేయోఽథ వేదసా॥

తా॥ ఉత్సాహములేమి, బుద్ధిమాంద్యము, విపరీతమునునిరూపించుట, మాయావరాహము, కుండాభినయము, వీనియందు ఈహస్తముచెల్లును.

౨౦ - గరుడపక్షహస్తలక్షణమ్.

శ్లో॥ అర్ధచన్ద్రౌ కటిపార్శ్వే స్యాతోర్ధ్వస్థితాయది । స్యాత్తాంగరుడపక్షాఖ్యో తమోఽధికశ్చనన్దనః॥

తా॥ రెండుఅర్ధచంద్రహస్తములు పిరుదులప్రక్కలను ఎగబట్టబడినయెడ గరుడపక్షహస్తమగును. దీనికి అధిదేవతసనందనుడు.

వి॥ శ్లో॥ కటిసూత్రేధికే చైవ ఏవమాదిషుయుజ్యతే॥

తా॥ మొలనూలు, అధికము మొదలైనవానియందు ఈహస్తముచెల్లును.

౨౧ - నిషేధహస్తలక్షణమ్.

శ్లో॥ కపిత్థాఖ్యేనహస్తేన వేష్టితో ముకుళోయది । నిషేధోనామపథవేత్తుమ్బురుస్త్వధిదేవతా॥

తా॥ కపిత్థహస్తముచేత ముకుళహస్తము చుట్టబడినయెడ నిషేధహస్తమౌను. దీనికిఅధిదేవత తుంబురుడు.

వి॥ శ్లో॥ సిద్ధాన్తస్థాపనేసత్యే నూనమిత్యభిభాషణే । చూచుకగ్రహణే అఙ్గపూజాయాం వినియుజ్యతే॥

తా॥ సిద్ధాంతస్థాపనము, నిజము, నిశ్చయముచేయుట, చనుమొనలను అంటుట, అంగపూజ, వీనియందు ఇది వినియోగించును.

౨౨. మకరహస్తలక్షణమ్.

శ్లో॥ యత్రాన్యోన్యంపరిగతా అర్ధచన్ద్రావధోముఖా । చలాఙ్గుష్ఠేన మకరో మహేన్ద్రస్తస్య దేవతా॥

తా॥ రెండు అర్ధచంద్రహస్తములను జేర్చి దిగుమొగముగా బొటనవ్రేళ్లను కదలించి పట్టినయెడ మకరహస్తమవును. దీనికి అధిదేవత ఇంద్రుడు.

వి॥ శ్లో॥ కూలఙ్కషేనదీపూరే సింహేదైత్యేమృగాననే ।
కల్యాణేనిబిడేమత్స్యేనక్రేచాయం నియుజ్యతే॥

తా॥ గట్టుమెరయుట, ఏటివెల్లువ, సింహము, అసురుడు, మృగముయొక్కమొగము, బంగారు లేక పెండ్లి, నిండినది, మంచె, మొసలి, వీనియందు ఈహస్తము వినియోగించును.

౨౩. వర్ధమానహస్తలక్షణమ్.

శ్లో॥ అధోముఖౌ హంసపక్షౌ యస్మిన్నన్యోన్యమున్ముఖౌ । సవర్ధమానో భవతి వాసుకిస్తస్య దేవతా । అసౌ నృసింహేతి ద్దీప్తౌ రక్షోవక్షోవిదారణే॥

తా॥ అధోముఖములయిన హంసపక్షహస్తములను ఊర్ధ్వముఖములుగా బట్టినయెడ వర్ధమాన హస్తమవును. దీనికి అధిదేవత వాసుకి. ఇది నృసింహస్వామి, అతని తేజస్సు, హిరణ్యకశిపుని రొమ్మును చీల్చుట వీనియందు చెల్లును.

౨౪. ఉద్వృత్తహస్తలక్షణమ్.

శ్లో॥ అధరోత్తరయోరేక సమయే హంసపక్షయోః । ఉద్వృత్త ఇతి విఖ్యాతో వాసిష్ఠస్యాధిదేవతా॥

తా॥ ఒక సమయమందు క్రిందుమీదులుగ హంసపక్షహస్తములు పట్టబడినయెడ ఉద్వృత్త హస్తమవును. దీనికి అధిదేవత వాసిష్ఠమహర్షి.

వి॥ శ్లో॥ లజ్జాయాముపమార్థే చ సన్తాపే కణ్టకాదిషు ।
భేదే భయే విచారే చ ఉద్వృత్తకర ఈరితః॥

తా॥ సిగ్గు, సాదృశ్యము, సంతాపము, ముల్లు మొదలయినది, భేదము, భయము, చింత, వీనియందు ఈ హస్తము వినియోగించును.

౨౫. విప్రకీర్ణహస్తలక్షణమ్.

శ్లో॥ స్వస్తికో శీఘ్రవిశ్లేషాత్ విప్రకీర్ణస్స ఉచ్యతే । దక్షిణామూర్తిరేతస్య అధిదేవః ప్రకీర్తితః । చేలాఞ్చలస్య విస్రంసే సయుజ్యేత విధూననే॥

తా॥ ముందుచెప్పిన స్వస్తికహస్తమును వడిగా ఎత్తిపట్టినయెడ విప్రకీర్ణహస్తమవును. దీనికి అధిదేవత దక్షిణామూర్తి. ఇది కొంగుతొలగించుట యందును, వదలించుటయందును చెల్లును.

౨౬. అరాళకటకాముఖహస్తలక్షణమ్.

శ్లో॥ అరాళకటకౌ స్యాతామరాళకటకాముఖః । ప్రాప్తేయః స్వస్తికతాం అనయోర్వామనోధిపః॥

తా॥ అరాళహస్త కటకాముఖహస్తములను స్వస్తికాకారముగ బట్టినయెడ అరాళకటకాముఖ హస్తమవును. దీనికి అధిదేవత వామనుడు.

శ్లో॥ తామ్బూలదళఖణ్డానాం దానే చిన్తావిషాదయోః। వినియోజ్య ఇతి ప్రోక్తః అరాళకటకాముఖః॥

తా॥ ఆకుమడుపులువక్కపలుకులునిచ్చుట, చింత, విషాదము వీనియందు ఈ హస్తము చెల్లును

౨౭. సూచ్యాస్యహస్తలక్షణమ్.

శ్లో॥ సూచీముఖౌ పురోదేశా ద్యుగపత్పార్శ్వగామినౌ । సూచ్యాస్య ఇతి విజ్ఞేయః అనయోర్నారదోధిపః॥

తా॥ సూచీహస్తములను ఎదుటనుండి పార్శ్వములకు ఒకటిగా చేరబట్టినయెడ సూచ్యాస్యహస్తమగును. దీనికి అధిదేవత నారదుడు.

వి॥ శ్లో॥ కింకరోమీతివచనే విరహే సకలార్థకే । విలోకయేతి వాక్యేచ తయో రభినయం విదుః॥

తా॥ ఏమిచేయుదుననుట, విరహము, సమస్తమనుట, చూడుమనుట, వీనియందు ఈహస్తము చెల్లును.

౨౮. అర్ధరేచితహస్తలక్షణమ్.

శ్లో॥ ఏకంత్వధోముఖం గృహీత్వా తౌ హస్తావథ రేచితౌ । అర్ధరేచితనామాస్య నన్దికేశోధిదేవతా॥

తా॥ రేచితహస్తమందలి యొకహంసపక్షహస్తమును అధోముఖముగ బట్టినయెడ అర్ధరేచిత హస్తమవును. దీనికి అధిదేవత నందకేశుడు.

వి॥ శ్లో॥ ఆవాహనోపవాదీనాం కార్యానుష్ఠావిపూమతౌ॥

తా॥ ఆవాహనము కానిక మొదలగునది, కార్యము ను మరుకుచేయుట. వీని యందు ఈహస్తము చెల్లును.

౨౯. కేశబన్ధహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకావ్యాత్కేశబన్ధౌ తయోర్దుర్గాధిదేవతా । రత్నస్తమ్భే కేశబన్ధే కపోలాదిషుయుజ్యతే॥

తా॥ రెండు పతాకహస్తములు కేశబంధహస్తమవును. దీనికి అధిదేవత దుర్గ. ఇది రత్నస్తంభము, కొప్పు, చెక్కిళ్లు మొదలయినవానియందు వినియోగించును.

౩౦. ముష్టిస్వస్తికహస్తలక్షణమ్.

శ్లో॥ ముష్టిహస్తౌ స్వస్తికౌతాం కుక్షిస్థానే తౌ యది । ముష్టిస్వస్తికతాం స్యాత్తాం దేవః కిమ్పురుషః స్మృతః॥

తా॥ కడుపుమీదుగా ముష్టిహస్తములను స్వస్తికములుగ బట్టినయెడ ముష్టిస్వస్తికహస్తమగును. దీనికి అధిదేవత కింపురుషుడు.

వి॥ శ్లో॥ క్రీడాకన్దుకసన్థానే ద్వన్ద్వయుద్ధనిరూపణే । క్రీడాధిరేనీవిబన్ధే వినియోగస్తయోర్భవేత్॥

తా॥ చెండాడుట, ద్వంద్వయుద్ధము, మిక్కుటప్రసిద్ధ, పోకముడి, వీనియందు ఈహస్తము వినియోగించును.

౩౧ - నళినీపద్మకోశహస్తలక్షణమ్.

శ్లో॥ వ్యావర్తితౌ పద్మకోశౌ యదిస్వస్తికతాం గతౌ । నళినీపద్మకోశాఖ్య స్స్యాత్తాం శేషోధిదేవతా॥

తా॥ పద్మకోశహస్తములను వెనుకకుత్రిప్పి స్వస్తికములుగబట్టినయెడ నళినీపద్మకోశహస్తమగును. దీనికి అధిదేవత ఆదిశేషుడు.

వి॥ శ్లో॥ నాగబన్ధేచ ముకుళే సమయోర్దానకర్మణి । స్తబకే దశవక్త్ర్యాయాం గణ్డభేరుణ్డకే మతౌ॥

తా॥ నాగబంధము, మొగ్గ, సమముగనిచ్చుట, పూవుగుత్తి, పదియనుట, గండభేరుండపక్షి, వీనియందు ఈహస్తము వినియోగించును.

3౨ - ఉద్వేష్టితాలపద్మహస్తలక్షణమ్.

శ్లో॥ ఉద్వేష్టితక్రియాపన్నౌ వక్షస్థానేఽగ్రేలపల్లవౌ । ప్రవృత్తావలపద్మాఖ్యౌ భవేతాంశక్తిదేవతా॥

తా॥ అలపల్లవహస్తములను చుట్టుకొనబడినవి అగునట్లు రొమ్మునకెదురుగాబట్టినయెడ ఉద్వేష్టితాల పద్మహస్తమగును దీనికి అధిదేవతశక్తి.

వి॥శ్లో॥ ప్రాణేశేదీనవచనే స్తనయోర్వికచామ్బుజే । మోహితాస్మీతివాక్యేచ ప్రలాపస్యనిరూపణే । కామితార్థప్రకరణే ఏతేషువినియుజ్యతే॥

తా॥ ప్రాణనాథుడు, దీనవచనము, స్తనములు, వికసించినకమలము, మోహితురాలనైతిననుట, ప్రలాపమును నిరూపించుట, కోరికను తెలియజేయుట మొదలైనవానియందు ఈ హస్తము వినియోగించును.

33 - ఉల్బణహస్తలక్షణమ్.

శ్లో॥ తౌనేత్రదేశగావుల్బణాఖ్యౌవిఘ్నేశదేవతా । స్తబకేషువిశాలేషునేత్రేషు చనియూహితః॥

తా॥ ఆయల పద్మహస్తములేకంటి కెదురుగబట్టబడినయెడ ఉల్బణహస్తమగును. దీనికి అధిదేవత విఘ్నేశుడు. ఇది పెద్దపెద్ద పూగుత్తులయందును, కన్నులందును, వినియోగించును.

3౪ - లాలితహస్తలక్షణమ్.

శ్లో॥ స్వస్తికాకరణావేతౌ శిరోదేశేలపల్లవౌ । లాలితోఽదితావేతౌ దేవతావైష్ణవీమతా । ఏతస్యవినియోగస్తు సాలేదుర్గేమహీధరే॥

తా॥ అలపల్లవహస్తములను తలమీద స్వస్తికాకారముగ పట్టినయెడ లాలితహస్తమగును. దీనికి అధిదేవతవైష్ణవి. ఇది ప్రాను, శత్రువులకు చొరరాని కోట, కొండ, వీనియందు వినియోగించును.

౧ - గ్రన్థాన్తరేవిప్రకీర్ణహస్తలక్షణమ్.

శ్లో॥ హస్తౌతుత్రిపతాకాఖ్యౌ తిర్యక్కూర్పరసంయుతౌ।కథ్యతేవిప్రకీర్ణోఽయం హస్తోనాట్యవిశారదైః॥

తా॥ రెండు త్రిపతాకహస్తముల మోచేతులను అడ్డముగా గూడబట్టినయెడ విప్రకీర్ణహస్తమగును.

వి-శ్లో॥ కవచేచకరన్యాసే మన్త్రావాహేక్షమాగుణే । విచారేచప్రయోక్తవ్యో విప్రకీర్ణఇతీరితః॥

తా॥ కవచము, కరన్యాసము, మంత్రావాహనము, క్షమాగుణము, విచారము, వీనియందు ఈ హస్తము వినియోగింపబడును.

౨ - గజదన్తహస్తలక్షణమ్.

శ్లో॥ కరాభ్యాంశిఖరాధృత్వా కనిష్ఠేప్రసృతేయది । గజదన్తకరఃఖ్యాతఃకరో భరతవేదిభిః॥

తా॥ రెండు శిఖరహస్తములును చిటికెనవ్రేళ్లు చాచిపట్టబడినయెడ గజదంతహస్తమగును.

వి॥ శ్లో॥ జలావగాహేద్విరద దన్తయోర్భూమిమార్జనే ।
శఙ్ఖస్థాపనభావేషు గజదన్తో నియుజ్యతే॥

తా॥ నీళ్లయందుమునుగుట, ఏనుగుకొమ్ములు, భూమిమార్జనము, శంఖస్థాపనము చేయుట, వీనియందు ఈహస్తము వినియోగించును.

3 - తాలముఖహస్తలక్షణమ్.

శ్లో॥ కరౌ పతాకనామానౌ అన్యోన్యాభిముఖీకృతౌ । చలితౌ చేత్తాలముఖః ప్రోక్తో భరతవేదిభిః॥

తా॥ రెండు పతాకహస్తములను ఎదురెదురుగాబట్టి చలింపజేయునెడ తాలముఖహస్తమవును.

వి॥ శ్లో॥ భుజఙ్గనాట్యనాట్యేచ ముఖనాట్యేచమేళనే । గ్రహస్థూలపదార్థేచ తాలవక్త్రోభిధీయతే॥

తా॥ పాముయొక్క కొంచెపుఆట, ముఖనాట్యము, కూడిక, గ్రహింపటకులావైనపదార్థము, వీనియందు ఈహస్తము చెల్లును.

౪ - సూచీవిద్ధహస్తలక్షణమ్.

శ్లో॥ అన్యోన్యమభిసంస్పృష్టౌ సూచీవక్త్రాభిధాకరౌ । సూచీవిద్ధకరః సోయం నృత్తహస్తానుసారిభిః॥

తా॥ రెండుసూచీముఖహస్తములు ఎదురెదురుగ చేరబట్టబడునెడ సూచీవిద్ధహస్తమగును.

వి॥ శ్లో॥ హల్లీసలీనాభినయే లగ్నార్థే మేళనేదృఢే । శాఖాద్వయస్య సంయోగే సూచీవిద్ధకరోభవేత్॥

తా॥ కోలాటము నందలికలగలుపు, చేరిక, గట్టి, రెండుకొమ్మలచేరిక, వీనియందు ఈహస్తము చెల్లును.

౫ - పల్లవహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకౌ మణిబన్ధస్యచలితౌ చేదధోముఖౌ । కరౌ పల్లవనామాయం యుజ్యతే నాట్యవేదిభిః॥

తా॥ పతాకహస్తములు క్రిందుమొగముగ మనికట్లు కదలునట్లు పట్టబడినయెడ పల్లవహస్తమవును

వి॥ శ్లో॥ ఫలపుష్పాతిభారేణ నమ్రశాఖాసులమ్బనే । నమ్రతార్థేనియోక్తవ్యో పల్లవస్సోభిధీయతే॥

తా॥ పుష్పఫలాదులచే వంగినకొమ్మలు, వ్రేలాడుట, వంగుట, వీనియందు ఈహస్తము చెల్లును.

౬ - నితమ్బహస్తలక్షణమ్.

శ్లో॥ అంసదేశం సమారభ్య నితమ్బాన్తవిచాలితౌ । పార్శ్వయోస్తు పతాకాఖ్యౌ నితమ్బకర ఉచ్యతే॥

తా॥ రెండుపతాకహస్తములు మూపులు మొదలుకొని పిరుదులవరకు ప్రక్కలలో కదలుచుండునట్లుపట్టబడినయెడ నితంబహస్తమవును.

వి॥ శ్లో॥ పరివేషేచసూర్యేన్ద్వో రజ్జలావణ్య దర్శనే । ప్రాకారేదేవతానాం చనైవద్యే భ్రమణేపిచ । పార్శ్వసౌన్దర్య భావేచనితమ్బాఖ్య కరోభవేత్॥

తా॥ సూర్యచంద్రుల పరివేషము, చక్కదనమును కనిపించుట, ప్రాకారము, దేవతాదులవేషము, భ్రమించుట, ప్రక్కలచక్కదనము, వీనియందు ఈహస్తము చెల్లును.

౭ - కేశబంధహస్తలక్షణమ్.

శ్లో॥ ఏతావేవనితమ్బాది కేశపర్యన్తచాలితౌ ।
యదిచేత్కేశబన్ధాఖ్య కరస్సమ్యఙ్నిరూప్యతే ॥

తా॥ ముందుచెప్పిన నితంబహస్తమే పిరుదులుమొదలు తలవెండ్రుకలదాక చలింపజేయుచు పట్టబడినయెడ కేశబంధహస్తమగును.

వి-శ్లో॥ వృక్షద్వయేధికేమేరౌ రథ్థేబహువిభావనే ।
ఉల్లిఖ్యేతివచోభావే యుజ్యతేకేశబన్ధకః॥

తా॥ రెండువృక్షములు, అధికము, మేరుపర్వతము, సేనాఅనుట, లెమ్మంఅనుట వీనియందు ఈహస్తము చెల్లును.

౮ - లతాహస్తలక్షణమ్.

శ్లో॥ అలపద్మావగ్రభాగ ప్రసృతౌచలితౌయది । లతాహస్తస్సవిజ్ఞేయః ప్రోక్తో నాట్యవిశారదైః॥

తా॥ రెండు అలపద్మహస్తములు ఎదురెదురుగ చలించునట్లు పట్టబడినయెడ లతాహస్తమగును అని నాట్యశాస్త్రజ్ఞులుచెప్పెదరు.

వి-శ్లో॥ భ్రమరాభిధనాట్యేచ వాయోశ్చలితకోరకే । లతాయాంపుష్పితాయాం చ స్తబకాచలనేపిచ । లీలాకన్దుకభావేచ లతాహస్తోవియుజ్యతే ॥

తా॥ భ్రమరనాట్యము, గాలిచే గదలెడిమొగ్గ, పూదీగ, గుత్తులకదలిక, చెండాట, వీనియందు ఈహస్తముచెల్లును

౯ - ద్విరదహస్తలక్షమ్.

శ్లో॥ పతాకనామ్నాహస్తేన స్కన్దదేశేనివేశ్యచ । పద్మకోశమధోవక్త్రం దక్షిణేహస్తకేయది । సహాధృతౌచేద్ద్విరద హస్తోయంపరికీర్తితః॥

తా॥ ఎడమచేత పతాకహస్తమును కుడిచేత అదోముఖముగ పద్మకోశహస్తమును సమముగ బట్టబడినయెడ ద్విరదహస్తమవును.

వి-శ్లో॥ గజస్యశుణ్డాభినయే గజవక్త్రప్రదర్శనే । యుజ్యతేకరిహస్తోసౌ వర హస్తానుసారతః॥

తా॥ ఏనుగుతొండమునందును, విఘ్నేశ్వరుని జూపుటయందును, ఈహస్తము చెల్లును.

౧౦ - ఉద్ధృతహస్తలక్షణమ్.

శ్లో॥ ఊరసోగ్రేహంసపక్షౌ వన్యోన్యాభిముఖీకృతౌ ।
భవేదుద్ధృతహస్తోయం వినియోగోత్రకథ్యతే ॥

తా॥ రొమ్మునకెదురుగ హంసపక్షహస్తములను ఎదురెదురుగ జేర్చిపట్టినయెడ ఊర్ధ్వ తహస్తమవును.

వి-శ్లో॥ ఆవర్తత్వప్యధాక్యర్థే భావనాయాంస్వరూపకే । స్థిరోభవేతివచనే డోలాయాంస్థూలకేపిచ । గృహేప్యర్థ్వతహస్తోయం ప్రకృతార్థేనియుజ్యతే ॥

తా॥ నీటిసుడి, అధికము, తలపు, స్వరూపము, స్థిరపడవుఅగుమనుట, ఉయ్యాల, పెద్దఅనుట, ఇల్లు, ప్రకృతార్థము, వీనియందు ఈహస్తముచెల్లును.

౧౧ - సంయమహస్తలక్షణమ్.

శ్లో॥ తర్జనీమధ్యమాహస్త తలేనప్రోక్ళృతాయది ।
ఇతరాప్రసృతాసోయం కరస్సంయమనామకః ॥

తా॥ చూపుడువ్రేలిని నడిమివ్రేలిని అరచేతి తట్టువంచి తక్కినవ్రేళ్లను వంచి పట్టినయెడ సంయమహస్తమవును.

వి-శ్లో॥ ప్రాణాయామేమహాయోగే యుజ్యతేచార్యభావనే ॥

తా॥ ప్రాణాయామము, యోగాభ్యాసము, పూజ్యులు అనుట, వీనియందు ఈ హస్తముచెల్లును.

౧౨ - ముద్రాహస్తలక్షణమ్.

శ్లో॥ కరయోర్మధ్యమాఙ్గుష్ఠే యోగాన్ముద్రాకరోభవేత్ ॥

తా॥ రెండుచేతుల నడిమివ్రేళ్లను బొటనవ్రేళ్లనుజేర్చి పట్టినయెడ ముద్రాహస్త మవును.

వి-శ్లో॥ అణౌత్యణేగోముఖేచ త్రోటీపుటనిదర్శనే ।
ముద్రాహస్తోయుజ్యతేసా భరతాగమకోవిదైః ॥

తా॥ అణువు, గడ్డిపోచ, ఆవుమోర, పక్షిముక్కు వీనిని జూపుటయందు ఈ హస్తముచెల్లును.

౧౩ - అజాముఖహస్తము.

శ్లో॥ సింహాననాభిధకరే తర్జనీచకనిష్ఠికా ।
మధ్యమానామికాస్పృష్టే యోగాద్భూయాదజాముఖః ॥

తా॥ సింహముఖహస్తముయొక్క బొటన చిటికెనవ్రేళ్లను, నడిమివ్రేళ్లకును ఉంగరపువ్రేళ్లకును మీదుగాజేర్చి పట్టినయెడ అజాముఖహస్తమగును.

వి-శ్లో॥ అజాదికానాంవక్త్రేషు నిర్విషాణముఖేషుచ । గజకుంభేమల్లయుద్ధే అజావక్త్రోనియుజ్యతే ॥

తా॥ మేకమొదలైన జంతువుల మోరలందును, కొమ్ములులేని జంతువులముఖము లందును, ఏనుగు కుంభస్థలమునందును, జెట్టిపోట్లాటయందును ఈహస్తముచెల్లును.

౧౪ - అర్థముకుళహస్తలక్షణమ్.

శ్లో॥ లాఙ్గూలాఖ్యకరేసమ్యక్కనిష్ఠావక్రితాయది । ప్రోక్తోర్థముకుళాఖ్యోసౌ భరతాగమవేదిభిః ॥

తా॥ లాంగూలహస్తపు చిటికెనవ్రేలు బాగుగ వంపబడినయెడ అర్ధముకుళహస్తమగును.

వి-శ్లో॥ లికుచేశిలభావేచా వృచితేపికుచేపిచ ।
లోభేముకుళపద్మేచ కరణేవినియుజ్యతే ॥

తా॥ గజనిమ్మపండు, మంచిస్వభావము, ఉచితము, కుచము, లోభము, తామరమొగ్గ, ఉపకరణము, వీనియందు ఈహస్తము వినియోగించును.

౧౫ రేచితహస్తలక్షణమ్.

శ్లో॥ అలపద్మకరౌయత్ర శ్లిష్టౌపార్శ్వప్రసారితౌ।
తత్త్రప్రయోగకుశలైః రేచితోఽయంనిరూప్యతే॥

తా॥ అలపద్మహస్తములను చేర్చి, పార్శ్వమందుచాచిపట్టినయెడ రేచితహస్తమగును.

వి॥ శ్లో॥ చారీయేపార్శ్వనటనే నారికేళేప్రలాపకే। సర్వనాట్యేషువేళాయాం యుజ్యతేరేచితఃకరః॥

తా॥ చారీనాట్యమునందును, పార్శ్వనాట్యమునందును, టెంకాయయందును ప్రలాపమునందును, ఎల్ల నాట్యసమయములయందును ఈహస్తము చెల్లును.

౧౬ కుళలహస్తలక్షణమ్.

శ్లో॥ అన్యోన్యాభిముఖావర్ధ చన్ద్రౌకుళలసంజ్ఞికః। భూచారేనయనేపూర్ణ వస్తునిర్దేశభావనే । జలావగాహేపద్మేచ యుజ్యతేకుళలఃకరః॥

తా॥ అర్ధచంద్ర హస్తములను ఎదురెదురుగ పట్టినయెడ కుళలహస్తమౌను. ఇది భూసంచారము, నేత్రము, పూర్ణవస్తువుల నిర్దేశించుట, నీటిలో మునుగుట, తామరపూవు వీనియందుచెల్లును.

౧౭ - పక్షవఞ్చితహస్తలక్షణమ్.

శ్లో॥ కటిదేశగతావేతౌ పక్షవఞ్చితకోభవేత్ । పక్షిణాంపక్షభావేతు రశనాయాంనితమ్బకే । పక్షవఞ్చితహస్తోఽయం యుజ్యతేత్రపురాతనైః ॥

తా॥ ఈకుళలహస్తమునందలి అర్ధచంద్రహస్తములను కటిప్రదేశమునవుంచినయెడ పక్షవంచిత హస్తమగును. ఇదిపక్షులరెక్కలు, మొలనూలు, కటిపశ్చాద్భాగము వీనియందుపయోగించును.

౧౮ - తిలకహస్తలక్షణమ్.

శ్లో॥ త్రిపతాకాభిధౌహస్తౌ లలాటేహృదయేస్థితౌ । తిలకాభిధహస్తోఽయం కీర్తితోభావవేదిభిః । దేవపుష్పాఞ్జలౌగన్ధ వస్త్వాదితిలకేషుచ । తిలకాభిధహస్తోఽయం కీర్తితోభావవేదిభిః॥

తా॥ త్రిపతాకహస్తములను నొసటను రొమ్మునందును నుంచినయెడ తిలకహస్తమౌను. ఇది దేవతాపుష్పాంజలి, వాసనగలవస్తువు మొదలైనది, తిలకభేదములు వీనియందు వినియోగించును.

౧౯ - ఉత్థానవఞ్చిత హస్తలక్షణమ్.

శ్లో॥ త్రిపతాకావంసదేశ గతావుత్థానవఞ్చితః । విష్ణోరభినయేస్తమ్భ భావనాయాంబుధోదితః । ఉత్థానవఞ్చితాభిఖ్య స్సర్వాచార్యైషుకీర్తితః ॥

తా॥ త్రిపతాకహస్తములను భుజమూలములకు సమీపమున జేర్చిపట్టినయెడ ఉత్థానవంచితహస్తమౌను. ఇది మహావిష్ణువును అభినయించుట, స్తంభములనుజూపుట వీనియందు చెల్లునని పెద్దలచేత చెప్పబడెను.

౨౦ - వర్ధమానహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వభాగోన్ముఖౌహస్తౌ శిఖరౌవర్ధమానకః । సర్వదేతివచోభావే దత్తమిత్యర్థకేపిచ । కింకిమిత్యుక్తిసమయే కదాచిదితిభాషణే । వర్ధమానఃకరః ప్రోక్తః భరతాగమవేదిభిః॥

తా॥ శిఖరహస్తములను మీదికెత్తి పట్టినయెడ వర్ధమానహస్తమౌను. ఇది ఎల్లప్పుడని చెప్పుట, ఇయ్యబడినదియనుట, ఏమియేమియనెడి సమయము, ఒకానొకప్పుడనుట వీనియందుచెల్లును.

౨౧ - జ్ఞానహస్తలక్షణమ్.

శ్లో॥ ఆదౌపతాకాధృత్వాతుఅంసాదూర్ధ్వముఖౌవహేత్ । భవేజ్జ్ఞానాభిధకరో కథితోనృత్తకోవిదైః । గ్రహేచహృదయేధ్యానే జ్ఞానహస్తోవిధీయతే॥

తా॥ మొదట పతాకహస్తములనుబట్టి భుజమూలముల కెదురుగ నిక్కించినయెడ జ్ఞానహస్తమౌను. ఇది గ్రహము, హృదయము, ధ్యానము, వీనియందు వినియోగించును.

౨౨ - రేఖాహస్తలక్షణమ్.

శ్లో॥ అఙ్గుష్ఠేకుఞ్చితో భూయా న్మధ్యమానామికాతథా । కుఞ్చితాస్యాత్కనిష్ఠాచ తర్జనీప్రసృతాయది । రేఖాభిధకరస్సోయం ముద్రాయాంసమ్ప్రయుజ్యతే॥

తా॥ అఙ్గుష్ఠమును మధ్యను అనామిక కనిష్ఠలను వంచి చూపుడు వ్రేలిని చాచినయెడ రేఖాహస్తమౌను ఇది ముద్రయం దుపయోగింపబడును.

౨౩ - వైష్ణవహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వగౌత్రిపతాకౌచే ద్వైష్ణవఃకరఈరితః । విష్ణోరభినయేయోజ్య ఇతి భావవిదోవిదుః ॥

తా॥ త్రిపతాకహస్తములను ఎదుమొగములుగ బట్టినయెడ వైష్ణవహస్తమౌను. ఇది మహావిష్ణువునందుచెల్లును.

౨౪ - బ్రహ్మోక్తశుకతుణ్డహస్తలక్షణమ్.

శ్లో॥ కపిత్థేఙ్గుష్ఠతర్జన్యౌ సమానాగ్రౌధృతౌయది । బ్రహ్మో, శుకతుణ్డస్స్యా ద్గురుడాస్త్రేనియుజ్యతే॥

తా॥ కపిత్థహస్తముయొక్క బొటనవ్రేలును చూపుడువ్రేలును సమాగ్రములుగ బట్టబడినయెడ బ్రహ్మాక్షశుకతుణ్డహస్తమౌను. ఇది గరుత్మంతునియందు చెల్లును.

౨౫ - ఖణ్డచతురహస్తలక్షణమ్.

శ్లో॥ చతురేతర్జనీత్యక్తా కనిష్ఠామిశ్రితాయది । నామ్నాయంఖణ్డచతురో కీర్తితో భరతాగమే ॥

తా॥ చతురహస్తముయొక్క చూపుడు వ్రేలినివిడిచి బొటనవ్రేలిని జేర్చిపట్టిన యెడ ఖణ్డచతురహస్తమవును.

వి-శ్లో॥ రుధిరాదిద్రవేచాపి కర్ణామృతమితీరితే । ఖణ్డాదిషుప్రయోక్తవ్యో ఖణ్డాఖ్యచతురఃకరః ॥

తా॥ రక్తము మొదలైన ద్రవవస్తువులయందు ఈహస్తముచెల్లును.

౨౬ - అర్ధచతురహస్తలక్షణమ్.

శ్లో॥ అస్మిన్కనిష్ఠికాత్యక్తా యద్యర్ధచతురోభవేత్ । మధురాదిరసాస్వాదే వినియోగోస్యకీర్తితః ॥

తా॥ ఈఖండచతురహస్తమందు చిటికెనవ్రేళ్లను విడిచినయెడ అర్ధచతురహస్తమౌను. ఇది మధురరసాదులను ఆస్వాదించుట యందుచెల్లును.

౬ - లీనముద్రాహస్తలక్షమ్.

శ్లో॥ ముద్రాఖ్యేతర్జనీనమ్రా లీనముద్రాకరోభవేత్ ॥

తా॥ ముద్రాహస్తమందు చూపుడువ్రేలిని వంచిపట్టినయెడ లీనముద్రాహస్తమవును.

శ్లో॥ అథైకాదశబాన్ధవ్యా స్తేషాంలక్షణముచ్యతే ॥

తా॥ ఇకనుపదునొకండు బాంధవ్యహస్తములయొక్క లక్షణములుచెప్పబడును.

౧ - దమ్పతీహస్తలక్షణమ్.

శ్లో॥ వామేతుశిఖరంధృత్వా దక్షిణేమృగశీర్షకమ్ । ధృతస్త్రీపుంసయోర్హస్తః ఖ్యాతోభరతకోవిదైః॥

తా॥ ఎడమచేత శిఖరహస్తమును, కుడిచేత మృగశీర్షహస్తమును, పట్టబడినయెడ దంపతీహస్తమగును. ఇది భార్యాభర్తలయందుపయోగించును.

౨ - మాతృహస్తలక్షణమ్.

శ్లో॥ హస్తేవామేఽర్ధచన్ద్రశ్చ సందంశోదక్షిణేకరే । ఆవర్తయిత్వాజఠరేవామహస్తేతతఃపరమ్ । స్త్రీయస్యకరోధృతో మాతృహస్త ఇత్యుచ్యతేబుధైః। జనన్యాంచకుమార్యాంచ మాతృహస్తోనియుజ్యతే॥

తా॥ ఎడమచేత అర్ధచన్ద్రహస్తమును, కుడిచేత సందంశహస్తమును, నాభికెదురగాపట్టి, ఆహస్తమునుద్రిప్పి పిమ్మట వామహస్తమునందు స్త్రీహస్తమును బట్టిన యెడమాతృహస్తమగును. ఇదితల్లియందును, కొమార్తయందును చెల్లును.

3 - పితృహస్తలక్షణమ్.

శ్లో॥ ఏతస్మిన్మాతృహస్తాన్తే శిఖరే దక్షిణే కరే । ధృతశ్చేన్నాట్య శాస్త్రజ్ఞైః
పితృహస్తోఽయముచ్యతే । అయంహస్తస్తుజనకే జామాతరినియుజ్యతే॥

తా॥ ముందుచెప్పినమాతృహస్తము కొనయందు కుడిచేయిశిఖరహస్తముగాబట్టబడినయెడ పితృహస్తమగును. ఇదితండ్రియందును, అల్లునియందును వినియోగించును.

౪ - శ్వశ్రూహస్తలక్షణమ్.

శ్లో॥ విన్యస్యకణ్ఠేహంసాస్యం సందంశం దక్షిణే కరే । ఉదరే చ పరావృత్య వామహస్తే తతః పరమ్। స్త్రీయః కరోధృతో శ్వశ్రూహస్తస్తస్యాం నియుజ్యతే॥

తా॥ కంఠమందుహంసాస్యహస్తమునుంచి కుడిచేతబట్టబడిననందంశహస్తమును నాభికెదురుగాత్రిప్పి ఎడమచేత స్త్రీహస్తమును పట్టినయెడ శ్వశ్రూహస్తమగును. ఇది అత్తయందుపయోగించును.

౫ - శ్వశురహస్తలక్షణమ్.

శ్లో॥ ఏతస్యాఽన్తేతుహస్తస్యశిఖరో దక్షిణే యది।
ధృతశ్శ్వశురహస్తస్స్యాత్తస్మిన్నేవ వినియుజ్యతే॥

తా॥ ముందుచెప్పబడినశ్వశ్రూహస్తము కుడితట్టు శిఖరహస్తముగలుగబట్టబడినయెడశ్వశురహస్తమగును. ఇదిమామయందుచెల్లును.

౬ - భర్తృభ్రాతృహస్తలక్షణమ్.

శ్లో॥ వామేతుశిఖరం ధృత్వాపార్శ్వయోః కర్తరీముఖమ్।
ధృతో దక్షిణహస్తేన భర్తృభ్రాతృకరస్స్మృతః॥

తా॥ ఎడమచేత శిఖరహస్తమునుబట్టి రెండుపార్శ్వములయందును కుడిచేత కర్తరీముఖహస్తము పట్టబడునేని భర్తృభ్రాతృహస్తమగును. ఇది పెనిమిటితోడబుట్టినవారియందువినియోగించును.

౭ - ననన్దాహస్తలక్షణమ్.

శ్లో॥ భర్తృభ్రాతృకరస్యాఽన్తే స్త్రీహస్తో దక్షిణే కరే।
ధృతో ననన్దాహస్తస్స్యాత్తస్యామేవ నియుజ్యతే ॥

తా॥ ముందుచెప్పబడిన భర్తృభ్రాతృహస్తము పట్టినపిదప స్త్రీహస్తముదక్షిణహస్తమందు పట్టబడెనేని ననన్దాహస్తమగును ఇదిఆడుబిడ్డయందు ఉపయోగించును

౮ - జ్యేష్ఠకనిష్ఠభ్రాతృహస్తలక్షణమ్.

శ్లో॥ మయూరహస్తః పురతః పశ్చాద్వాగే చ దర్శితః।
జ్యేష్ఠభ్రాతృకనిష్ఠస్యాఽప్యయంహస్తః ప్రకీర్తితః॥

తా॥ మయూరహస్తముముందు ప్రక్కను వెనుకప్రక్కను బట్టబడినయెడజ్యేష్ఠభ్రాతృకనిష్ఠ భ్రాతృహస్తమగును. ఇదిఅన్నదమ్ములయందు ఉపయోగించును.

౯ - స్నుషాహస్తలక్షణమ్.

శ్లో॥ ఏతస్యాన్తే దక్షిణేతు స్త్రీహస్తశ్చేద్ధృతోయది।
స్నుషాహస్తఇతిఖ్యాతః భరతాఽగమవేదిభిః॥

తా॥ ముందుచెప్పినజ్యేష్ఠకనిష్ఠభ్రాతృహస్తమును పట్టి పిమ్మటకుడిచేత స్త్రీహస్తమునుపట్టినయెడస్నుషాహస్తముగును ఇదికోడలియందుపయోగించును.

౧౦ - భర్తృహస్తలక్షణమ్.

శ్లో॥ విన్యస్యకణ్ఠేహంసాస్యౌశిఖరోదక్షిణేకరే।
భర్తృహస్తఇతిఖ్యాతస్తస్మిన్నేవనియుజ్యతే॥

తా॥ కంఠమందు హంసాస్యహస్తములనుంచి కుడిచేత శిఖరహస్తమునుపట్టినయెడ భర్తృహస్తమగును. ఇదిమగనియందుపయోగించును.

౧౧ - సపత్నీహస్తలక్షణమ్.

శ్లో॥ దర్శయిత్వాపాశహస్తం కరాభ్యాం స్త్రీకరావుభౌ।
ధృతౌసపత్నీహస్తస్స్యాత్తస్యామేవనియుజ్యతే।

తా॥ పాశహస్తమునుచూపి రెండుచేతులయందును స్త్రీహస్తములనుపట్టినయెడ సపత్నీహస్తమగును. ఇదిసవతియందుపయోగించును

శ్లో॥ ఇత్యేకాదశ బాన్ధవ్యహస్తాన్సన్దర్శితాః క్రమాత్।
అనుక్తానాంతు బన్ధూనాంజ్ఞేయాఃకర్మానుసారతః॥

తా॥ ఈరీతిగా పదునొకండుబాన్ధవ్యహస్తములు చెప్పబడినవి. ఇందుచెప్పబడని బంధువులకు వారివారి క్రియలను అనుసరించి హస్తములను తెలిసికోవలయును.

——(o)——

శ్లో॥ అథబ్రహ్మాదిదేవానాంభావనాఽభినయః క్రమాత్॥
మూర్తిభేదేఽయేహస్తాస్తేషాంలక్షణముచ్యతే॥

తా॥ ఇకనుబ్రహ్మమొదలగుదేవతలయొక్క మూర్తిభేదములననుసరించిహస్తములకులక్షణములుచెప్పబడును.

౧ - బ్రహ్మహస్తలక్షణమ్.

శ్లో॥ బ్రహ్మణశ్చతురోవామేహంసాస్యోదక్షిణేకరే॥

తా॥ ఎడమచేతచతురహస్తమును, కుడిచేత హంసాస్యహస్తమును బట్టబడునెడ బ్రహ్మహస్తమగును

౨ - శమ్భుహస్తలక్షణమ్.

శ్లో॥ శమ్భోర్వామేమృగశిరస్త్రిపతాకశ్చదక్షిణే॥

తా॥ ఎడమచేత చతురహస్తమును, కుడిచేత త్రిపతాకహస్తమును పట్టబడినయెడశంభుహస్తమగును.

౩ - విష్ణుహస్తలక్షణమ్.

శ్లో॥ హస్తాభ్యాంత్రిపతాకాభ్యాంవిష్ణుహస్తఃప్రకీర్తితః॥

తా॥ రెండుచేతులను త్రిపతాక హస్తములు పట్టబడినయెడ విష్ణు హస్తమగును.

౪ - సరస్వతీహస్తలక్షణమ్.

శ్లో॥ సూచీకృతేదక్షిణేఽర్ధచన్ద్రోవామకరేతథా।
సరస్వత్యాస్తుకరః ప్రోక్తః భరతాగమవేదిభిః॥

తా॥ కుడిచేతసూచీహస్తమును, ఎడమచేతఅర్ధచంద్రహస్తమునుపట్టబడినయెడ సరస్వతీహస్తమగును.

౫ - పార్వతీహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వాధఃప్రసృతావర్ధచన్ద్రౌహి వామదక్షిణౌ
అభయోవరదశ్చైవపార్వత్యాఃకరఈరితః॥

తా॥ కుడియెడమచేతులను మీదుక్రిందులుచేసి అర్ధచంద్రహస్తములుగాపట్టిన యెడఅభయవరదహస్తములగును. అవియే పార్వతీహస్తము.

౬ - లక్ష్మీహస్తలక్షణమ్.

శ్లో॥ అంసోపకణ్ఠేహస్తాభ్యాం కపిత్థాభ్యాంశ్రియఃకరః॥

తా॥ బాహుమూలమందు రెండు కపిత్థహస్తములు పట్టబడినయెడ లక్ష్మీహస్తమగును.

విఘ్నేశ్వరహస్తలక్షణమ్.

శ్లో॥ పురోగతాభ్యాంహస్తాభ్యాంకపిత్థోవిఘ్నరాట్కరః॥

తా॥ ఎదురెదురుగాను రెండుకపిత్థహస్తములు పట్టబడినయెడ విఘ్నేశ్వరహస్తమగును.

షణ్ముఖహస్తలక్షణమ్.

శ్లో॥ వామేకరేత్రిశూలంచ శిఖరందక్షిణేకరే ।
ఊర్ధ్వంగతేషణ్ముఖస్యకరఇత్యుచ్యతేబుధైః॥

తా॥ ఎడమచేతియందు త్రిశూలహస్తమును కుడిచేతియందు శిఖరహస్తమును బొడంవుగా పట్టబడినయెడ షణ్ముఖహస్తమగును.

౯ - మన్మథహస్తలక్షణమ్.

శ్లో॥ వామేకరేతుశిఖరం దక్షిణేకటకాముఖః। మన్మథస్యకరః ప్రోక్తో నాట్యశాస్త్రవిశారదైః॥

తా॥ ఎడమచేతియందు శిఖరహస్తమునుకుడిచేతియందుకటకాముఖహస్తమును పట్టబడినయెడ మన్మథహస్తమగును.

౧౦ - ఇన్ద్రహస్తలక్షణమ్.

శ్లో॥ త్రిపతాకాస్వస్తికాచేదిన్ద్రహస్తఃప్రకీర్తితః॥

తా॥ రెండుత్రిపతాకహస్తములమణికట్టులనుచేర్చిపట్టునెడఇన్ద్రహస్తమగును.

౧౧ - అగ్నిదేవహస్తలక్షణమ్.

శ్లో॥ త్రిపతాకందక్షిణేతు వామేలాఙ్గూలహస్తకమ్। అగ్నిహస్తస్సవిజ్ఞేయో నాట్యశాస్త్రవిశారదైః॥

తా॥ కుడిచేతియందుత్రిపతాకహస్తమును ఎడమచేతియందులాంగూలహస్తము నుపట్టబడినయెడఅగ్నిహస్తమగును.

౧౨ - యమహస్తలక్షణమ్.

శ్లో॥ వామేపాశందక్షిణేతు సూచీయమకరస్స్మృతః॥

తా॥ ఎడమచేతియందుపాశహస్తమును కుడిచేతియందుసూచీహస్తమును పట్టబడినయెడయమహస్తమగును.

౧౩ - నైఋతిహస్తలక్షణమ్.

శ్లో॥ ఖట్వాంచశకటంచైవకీర్తితోనైఋతేకరః॥

తా॥ ఖట్వాహస్తమునుశకటహస్తమునుబట్టినయెడనైఋతిహస్తమగును.

౧౪ - వరుణహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకందక్షిణేవామే శిఖరంవారుణఃకరః॥

తా॥ కుడిచేతియందుపతాకహస్తమును ఎడమచేతియందు శిఖరహస్తమును పట్టబడినయెడ వరుణహస్తమగును.

౧౫ - వాయుహస్తలక్షణమ్.

శ్లో॥ ఆరాళోదక్షిణే వామే హస్తేచాఽర్ధపతాకకః। ధృతౌచేద్వాయుదేవస్య హస్త ఇత్యభిధీయతే॥

తా॥ కుడిచేతియందు ఆరాళహస్తమును ఎడమచేతియందు అర్ధపతాకహస్తమును పట్టబడినయెడవాయుహస్తమగును.

౧౬ - కుబేరహస్తలక్షణమ్.

శ్లో॥ వామేపద్మందక్షిణేతుగదాయక్షపతేఃకరః॥

తా॥ ఎడమచేతియందుపద్మహస్తమును కుడిచేతియందుగదాహస్తమునుపట్టబడినయెడ కుబేరహస్తమగును

———(౦)———

అథ నవగ్రహహస్తానిరూప్యన్తే.

౧ - సూర్యదేవతాహస్తలక్షణమ్.

శ్లో॥ అంసోపకణ్ఠౌహస్తాభ్యాంసోలపద్మకపిత్థకౌ। ధృతౌయదిభవేచేద్దివాకరకరస్స్మృతః॥

తా॥ భుజశిరస్సులసమీపములందు రెండుచేతులచే సోలపద్మకపిత్థహస్తములుపట్టబడినయెడసూర్యహస్తమగును.

౨ - చన్ద్రహస్తలక్షణమ్.

శ్లో॥ సోలపద్మంవామకరే దక్షిణేచపతాకకః । నిశాకరకరస్సప్రోక్తో భరతాగమ కోవిదైః॥

తా॥ ఎడమచేతియందుసోలపద్మహస్తమును కుడిచేతియందు పతాకహస్తమును పట్టబడినయెడచంద్రహస్తమగును.

౩ - అఙ్గారకహస్తలక్షణమ్.

శ్లో॥ వామేకరేతుసూచీస్యాద్దక్షిణేముష్టిహస్తకః। కృతశ్చేన్నాట్యశాస్త్రజ్ఞైరఙ్గారకకరస్మృతః॥

తా॥ ఎడమచేతసూచీహస్తమును కుడిచేతముష్టిహస్తమునుపట్టబడినయెడఅంగారకహస్తమగును,

౪ - బుధహస్తలక్షణమ్

శ్లో॥ తిర్యగ్వామేముష్టినాఽథదక్షిణేనపతాకకః।బుధగ్రహాకరః ప్రోక్తోభరతాఽగమవేదిభిః॥

తా॥ ఎడమచేతనడ్డముగాముష్టిహస్తమునుకుడిచేత పతాకహస్తమునుపట్ట బడినయెడబుధహస్తమగును.

౫ - బృహస్పతిహస్తలక్షణమ్.

శ్లో॥ హస్తాభ్యాంశిఖరంధృత్వాయజ్ఞసూత్రప్రదర్శనే । ఋషిబ్రాహ్మణహస్తోఽయంగురోశ్చపరికీర్తితః॥

తా॥ రెండుహస్తములచేశిఖరహస్తమును జన్నిదమువలె పట్టిచూపినయెడ బృహస్పతిహస్తమగును. ఇది ఋషులయందును, బ్రాహ్మణులయందునుగూడ చెల్లును

౬ - శుక్రహస్తలక్షణమ్.

శ్లో॥ వామోర్ధ్వభాగేముష్టిస్స్యాదధస్తాద్దక్షిణేనచ। శుక్రగ్రహాకరఃప్రోక్తోభరతాఽగమవేదిభిః॥

తా॥ ఎడమప్రక్కమీదుగాను కుడిప్రక్కక్రిందుగాను ముష్టిహస్తముపట్ట బడినయెడశుక్రునిహస్తమగును.

౭ - శనైశ్చరహస్తలక్షణమ్

శ్లో॥ వామేకరేతుశిఖరంత్రిశూలం దక్షిణేకరే। శనైశ్చరకరః ప్రోక్తోభరతాఽగమవేదిభిః॥

తా॥ ఎడమచేతశిఖరహస్తమును కుడిచేతత్రిశూలహస్తమునుపట్టబడినయెడశనైశ్చరహస్తమగును.

౮ - రాహుహస్తలక్షణమ్.

శ్లో॥ సర్పశీర్షంవామకరేసూచీస్యాద్దక్షిణేకరే । రాహుగ్రహాకరఃప్రోక్తో భరతాఽగమవేదిభిః॥

తా॥ ఎడమచేతసర్పశీర్షహస్తమును కుడిచేతసూచీహస్తమునుపట్టబడినయెడ రాహుహస్తమగును.

౯ - కేతుహస్తలక్షణమ్.

శ్లో॥ వామేకరేతుసూచీస్యాద్దక్షిణేఽర్ధపతాకకః । కేతుగ్రహకరఃప్రోక్తో భరతాగమవేదిభిః॥

తా॥ ఎడమచేతసూచీహస్తమును కుడిచేతపతాకహస్తమునుపట్టబడినయెడ కేతుహస్తమగును.

అథ దశావతారహస్తానిరూప్యన్తే.

౧ - మత్స్యాఽవతారహస్తలక్షణమ్.

శ్లో॥ మత్స్యహస్తం దర్శయిత్వాతతస్కన్ధసమాకరౌ । త్రిపతాకౌయదిధృతౌ యుజ్యతేమత్స్యజన్మని॥

తా॥ మత్స్యహస్తమును జూపి రెండు త్రిపతాకహస్తములను భుజశిరస్సులకు సమముగా బట్టినయెడ మత్స్యావతారహస్తమగును. ఇది మత్స్యావతారమం దుపయోగించును.

౨ కూర్మావతారహస్తలక్షణమ్.

శ్లో॥ కూర్మహస్తందర్శయిత్వా తతస్కన్ధ సమాకరౌ।
త్రిపతాకౌయదిధృతౌయుజ్యతేకూర్మజన్మని॥

తా॥ కూర్మహస్తమునుజూపి భుజశిరస్సులకు సమముగా త్రిపతాకహస్తములు పట్టినయెడకూర్మావతారహస్తమగును. ఇదికూర్మావతారమందు చెల్లును.

3 - వరాహాఽవతారహస్తలక్షణమ్.

శ్లో॥ దర్శయిత్వావరాహంతుకటిపార్శ్వసమాకరౌ।
ధృతౌవరాహదేవస్యహస్తఇత్యభిధీయతే॥

తా॥ వరాహహస్తమునుజూపి పిరుదులయందుహస్తములనుంచునెడ వరాహావతారహస్తమగును,

౪ - నృసింహాఽవతార హస్తలక్షణమ్.

శ్లో॥ వామేసింహముఖంధృత్వాదక్షిణేత్రిపతాకకః।
నరసింహాఽవతారస్యహస్తఇత్యభిధీయతే॥

తా॥ ఎడమచేత సింహముఖహస్తమును కుడిచేత పతాకహస్తమునుబట్టిన యెడ నృసింహాఽవతారహస్తమగును.

౫ - వామనాఽవతారహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వాఽధోధృతముష్టిభ్యాం సవ్యాన్యాభ్యాంయదిస్థితః।
సవామనాఽవతారస్యహస్తఇత్యభిధీయతే॥

తా॥ మీదుగాను క్రిందుగాను ఎడమకుడిచేతులచే రెండుముష్టిహస్తములు పట్టబడినయెడవామనాఽవతారహస్తమగును.

౬ - పరశురామాఽవతారహస్తలక్షణమ్.

శ్లో॥ వామంకటితటేన్యస్య దక్షిణేఽర్ధపతాకకః।
ధృతోఽపరశురామస్య హస్తఇత్యభిధీయతే॥

తా॥ ఎడమచేతిని నడుమునందుంచి కుడిచేత అర్ధపతాకహస్తమునుబట్టు నెడ పరశురామా మతారహస్తమగును.

౭ - రఘురాఽమావతారహస్తలక్షణమ్.

శ్లో॥ కపిత్థందక్షిణేహస్తేవామేతుశిఖరఃకరః।
అధరోత్తరభాగేతురామచన్ద్రకరఃస్మృతః॥

తా॥ కుడిచేతకపిత్థహస్తమును ఎడమచేతశిఖరహస్తమును క్రిందుమీదులుగా పట్టబడినయెడ రామచంద్రావతారహస్తమగును.

౮ - బలరామాఽవతారహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకందక్షిణేహస్తేముష్టిర్వామకరేతథా।
బలరామావతారస్యహస్తఇత్యభిధీయతే॥

తా॥ కుడిచేతపతాకహస్తమును, ఎడమచేతముష్టిహస్తమునుపట్టబడినయెడ బలరామాఽవతారహస్తమగును.

౯ - కృష్ణావతారహస్తలక్షణమ్.

శ్లో॥ మృగశీర్షేతుహస్తాభ్యామన్యోన్యాభిముఖీకృతే।
అంసోపకణ్ఠేకృష్ణస్యహస్తఇత్యభిధీయతే॥

తా॥ రెండుమృగశీర్షహస్తములు భుజశిరస్సులసమీపమున ఎదురెదురుగా పట్టబడినయెడ కృష్ణాఽవతారహస్తమగును.

౧౦ - కల్క్యవతారహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకందక్షిణేవామేత్రిపతాకకరోధృతః।
కల్క్యవతారహస్తస్స్యాదితినాట్యవిదోవిదుః॥

తా॥ కుడిచేతపతాకహస్తమును ఎడమచేతత్రిపతాకహస్తమునుపట్టబడినయెడ కల్క్యవతారహస్తమగును.

రాక్షసహస్తలక్షణమ్.

శ్లో॥ ముఖేకరాభ్యాం శకటోరాక్షసానాంకరస్స్మృతః॥

తా॥ రెండుచేతులచేముఖమునందుశకటహస్తముపట్టబడెనేనిరాక్షసహస్తమగును.

అథ చతుర్వర్ణహస్తానిరూప్యన్తే.

బ్రాహ్మణహస్తలక్షణమ్.

శ్లో॥ కరాభ్యాంశిఖరంధృత్వాయజ్ఞసూత్రప్రదర్శనే।
దక్షిణేనకృతేతిర్యగ్బ్రాహ్మణానాంకరస్స్మృతః॥

తా॥ రెండుశిఖరహస్తములనుబట్టికుడిచేత అడ్డముగా జన్నిదమును జూపునెడ బ్రాహ్మణహస్తమగును.

క్షత్రియహస్తలక్షణమ్.

శ్లో॥ వామేనశిఖరంతిర్యగ్ధృత్వాఽన్యేనపతాకకః।
ధృతోయదిక్షత్రియాణాంహస్త ఇత్యభిధీయతే॥

తా॥ ఎడమచేతశిఖరహస్తమును అడ్డముగాబట్టికుడిచేతపతాకహస్తమునుపట్టునెడ క్షత్రియహస్తమగును.

వైశ్యహస్తలక్షణమ్.

శ్లో॥ వామేకరేతుహంసాస్యందక్షిణేకటకాముఖః।
వైశ్యహస్తోఽయమాఖ్యాతోభరతాగమవేదిభిః॥

తా॥ ఎడమచేతహంసాస్యహస్తమును కుడిచేతకటకాముఖహస్తమునుపట్టబడినయెడవైశ్యహస్తమగును.

శూద్రహస్తలక్షణమ్.

శ్లో॥ వామేతుశిఖరంసూచీదక్షిణేశూద్రహస్తకః॥

తా॥ ఎడమచేతశిఖరహస్తమును కుడిచేతసూచీహస్తమును పట్టబడినయెడ శూద్రహస్తమగును.

శ్లో॥ అష్టాదశానాంజాతీనాంకర్మతేనకరాస్మృతాః॥

తా॥ పదునెనిమిదిజాతులకును వారివారిక్రియలచే అందులకుతగినట్టు హస్తములు చెప్పబడును.

శ్లో॥ తత్తద్దేశజనానాంచఏవమూహ్యంబుధోత్తమైః॥

తా॥ ఆయాదేశముల జనులకును ఈరీతిగానేహస్తము లూహింపవలసినదని పెద్దల చేతచెప్పబడుచున్నది.

శ్లో॥ యావదర్థాఃప్రయోగాణాంతావద్భేదాస్తకరాస్మృతాః।
అర్థాత్ప్రకరణాల్లిఙ్గాదౌచిత్యాదర్థనిర్ణయః॥

తా॥ ప్రయోగములకెన్నివిధములయర్థభేదములుగలవో అన్నివిధముల హస్తభేదములునుగలవు. శబ్దార్థములచే ఆయాప్రకరణమునుజూచి స్త్రీలింగపుంలింగ భేదముల వలన ప్రకృతోచితాఽర్థనిర్ణయముచేసికోవలయును.

శ్లో॥ తత్తత్సమ్యక్సమాలోక్యసఙ్గ్రహేణోక్తమిదంమయా।
సమాలోచ్యప్రయోక్తవ్యంభావజ్ఞైరిహశాస్త్రితః॥

తా॥ ఈవిషయముబాగుగావిమర్శించిచూచిననాచేతసంగ్రహముగాచెప్పబడెను కనుకభావజ్ఞులీశాస్త్రరీతిని చక్కగానాలోచించి తత్తద్విషయానుగుణముగ ఉపయోగింప దగును.

—: (o) —

గ్రంథాన్తరస్థప్రసిద్ధరాజహస్తానిరూప్యన్తే.

శ్లో॥ శుకతుణ్డో హరిశ్చన్ద్రే మయూరో నలభూపతౌ । పురుకుత్సే లపద్మాఖ్యో ముష్టిహస్తః పురూరవే। అలపద్మశ్శిరస్థాయీ సగరార్థే నియుజ్యతే। దిలీపే త్వేపతాకస్స్యా దమ్బరీషే తు కర్తరీ। శిబిరాజ్ఞః కపిత్థస్స్యా త్త్వగ్రతో౽గ్రే ప్రచాలితః। ఉభౌ పతాకౌ భుజయో రన్తే దేవవిభావనే । కథితౌ కార్తవీర్యే తు విరళాఙ్గుష్ఠరన్ధ్రకః । ఏతావపిహిత్పృష్ఠతౌ చే ద్రావణార్థే ప్రకీర్తితౌ। భుజదేశే ప్రచలితో సూచిస్స్యాద్ధర్మరాజకే। త్రిపతాకో పురోభాగే చాలితశ్చ పునః పునః। అర్జునార్థే నాట్యవేదే యుజ్యతే నాట్యవేదిభిః । భీమే ముష్టిః పురోభాగే చలితో యది కల్ప్యతే। ఉక్తోత్తైజ్యే సూచిరేవ కనిష్ఠోద్వేష్టితాఙ్గుళః। కటకో నకులార్థేచ శిఖరస్సహదేవకే। నహుషే చలహస్తస్స్యా ద్యయాతౌ తామ్రచూడకః। అర్ధచన్ద్రకరస్సోయం త్రిపతాకాకృతిర్భవేత్। భగీరథార్థే యోజ్యస్స్యా ద్రామాగ్రస్థేన్దుమణ్డలే॥

తా॥ శుకతుండహస్తము హరిశ్చంద్రునియందును, మయూరహస్తము నలునియందును, అలపద్మహస్తము కుత్సునియందును, ముష్టిహస్తము పురూరవుని యందును, శిరస్సునందు జేర్చినయలపద్మహస్తము సగరునియందును, పతాకహస్తము దిలీపుని యందును, కర్తరీముఖహస్తము అంబరీషునియందును, ఎదురుగాచలింపచేయబడినకపిత్థహస్తము శిబియందును, ఎడముగాజేయబడి భుజముల కొనలయందు దేవభావనగాపట్టబడిన రెండుపతాకహస్తములు కార్తవీర్యునియందును, ఆపతాకహస్తములే ముందువెనుకలుగా గూర్చిపట్టినయెడ రావణునియందును, భుజప్రదేశమందు చలింపజేయబడినసూచీహస్తము ధర్మరాజునందును, త్రిపతాకహస్తము ఎదురుగ మాటికి మాటికిచలింపజేయబడెనేని అర్జునునియందును, ముష్టిహస్తము ఎదురుగచలింపజేయబడెనేనిభీమసేనునియందును రేచితాంగుళములుగలసూచీహస్తము సైబ్యునియందును, కటకాముఖహస్తము నకులునియందును, శిఖరహస్తము సహదేవునియందును, చలపతాకహస్తము నహుషునియందును, తామ్రచూడహస్తము యయాతియందును, అర్ధచంద్ర హస్తమును త్రిపతాకా కృతిగబట్టినయెడ భగీరథునియందును, రామాగ్రస్థమైన చంద్రమండలమందును చెల్లును.

శ్లో॥ మాన్ధాతాగ్రిమభూపాలే మరుత్వానితి భూభుజి । నిరూపణార్థే ముకుళసూచిర్ముష్టికరోపిచ । కరోప్యర్ధపతాకస్స్యాదుద్వేష్టిత తనుచ్ఛజః । ఏతేచతుర్విధాహస్తాః ప్రయోజ్యాస్తేయథాక్రమాత్ । రఘావజ మహీపాలే దక్షిణే తరభాగతః। క్రమేణ పరియోజ్యస్తే పూర్వోక్తార్ధ పతాకికా । అలపద్మస్స్వస్తి కశ్చేద్యోజ్యో దశరథేనృపే। రామే శిఖరహస్తోసౌ విశేషాచ్చాపపాణిషు ? యోజ్యోశాస్త్ర ప్రయోగేషు పూర్వ ధర్మ విశారదైః । శిఖరోయం దక్షిణాంస గామీచేద్భరతే భవేత్ । అయంవామాంసగామీచేల్లక్ష్మణార్థే నియుజ్యతే । అయంలలాటగామీచే చ్ఛత్రుఘ్నార్థే నియుజ్యతే। సోమవంశేజనిజుషాం యేతువామాంసయోజవాత్ । కల్పతో నాట్యకుశలైః యుక్త ధర్మప్రయోగతః॥

తా॥ మాంధాతయనెడి రాజశ్రేష్ఠుని యందును, మరుత్తుఅనెడి మహారాజునందును ముకుళహస్తము, సూచిహస్తము, ముష్టిహస్తము, ఉద్వేష్టిత త్రిపతాకహస్తము ఈనాలుగు హస్తములును చెల్లును.రఘుమహారాజు,అజమహారాజువీరియందుకుడిచేతిత్రిపతాకహస్తము చెల్లును. దశరథమహారాజునందు, స్వస్తికాలపద్మహస్తము చెల్లును.

శిఖరహస్తము రామునియందును, చాపపాణులైన రాజులయందును చెల్లును. శిఖరహస్తము కుడిమూపునందు జేర్చిపట్టబడినయెడ భరతుని యందును, ఎడమమూపునందు జేర్చిపట్టినయెడ లక్ష్మణునియందును, నొసటికిసరిగా పట్టబడినయెడ శత్రుఘ్నునియందును చెల్లును ఇట్లు ఈహస్తములు క్రమముగా సూర్యవంశపు రాజుల విషయమందు చెప్పబడెను. ఈహస్తములే యెడమప్రక్కగా పట్టబడునెడ చంద్రవంశపు రాజుల విషయమునందు వినియోగించునని నాట్యశాస్త్రజ్ఞులచేత జెప్పబడుచున్నది.

సప్తసముద్రహస్తానిరూప్యన్తే.

శ్లో॥ లవణేక్షుసురాసర్పి దధిక్షీరజలార్ణవాః।
ఏతేషాంహస్తకలనావిశేషాత్ప్రతిపాద్యతే॥

తా॥ లవణము, ఇక్షువు, సుర, సర్పి, దధి, క్షీరము, జలము, అనిసముద్రములు ఏడు. వీనియు హస్తసందర్భములు విశేషముగా జెప్పబడును.

లవణసముద్రహస్తమ్.

శ్లో॥ ముకుళాఖ్యాకరా చైవవ్యావృత్తౌ చాపవేష్టితౌ।
ప్రయోజ్యౌలవణాబ్ధిధాధిషణస్యమతాన్తరే॥

తా॥ విరివిగా త్రిప్పబడిన ముకుళహస్తములను అధోముఖములుగ బట్టినయెడల లవణసముద్రమందుచెల్లును అని బృహస్పతిమతము.

౨ - ఇక్షుసముద్రహస్తమ్.

శ్లో॥ అలపద్మౌతథాభూతౌ ఇక్ష్వబ్ధౌసమ్ప్రయుజ్యతే॥

తా॥ అలపద్మహస్తమును క్రిందచెప్పినప్రకారమే పట్టినయెడ ఇక్షుసముద్రమందు చెల్లును.

3 - సురాసముద్రహస్తమ్.

శ్లో॥ సఙ్కీర్ణాఖ్యపతాకాచ తథైవగుణమాశ్రితౌ।
సురామ్బుధౌప్రయోక్తవ్యౌ శుక్రాచార్యమతాన్తరే॥

తా॥ సంకీర్ణపతాకములను అదేరీతిని విరివిగాత్రిప్పి దిగుమొగములుగా బట్టినయెడ సురాసముద్రమందుచెల్లును. అని శుక్రాచార్యులమతము.

౪ - సర్పిసముద్రహస్తమ్.

శ్లో॥ సర్పిరబ్ధేస్తుచతురౌ వాయుసూనుమతాన్తరే॥

తా॥ సర్పి (నేతి) సముద్రమందు చతురహస్తముచెల్లును. అని హనుమంతుని మతము.

౫ - దధిసముద్రహస్తమ్.

శ్లో॥ త్రిపతాకాభిధాహస్తౌ గుణపూర్వపదాశ్రితౌ। దధ్యర్ణవేప్రయోక్తవ్యౌ దత్తిలాచార్యసమ్మతౌ॥

తా॥ త్రిపతాకహస్తములను ముందుచెప్పినరీతిని బట్టినయెడ దధిసముద్రమందు చెల్లును. అని దత్తిలాచార్యమతము.

౬ - క్షీరసముద్రహస్తమ్.

శ్లో॥ సర్పశీర్షాహ్వయౌహస్తౌ యథాపూర్వగుణాశ్రయౌ। క్షీరసాగరహస్తార్థే నారదాభిమతోఽభవత్॥

తా॥ సర్పశీర్ష హస్తములను మునుపటివలెనేపట్టినయెడ క్షీరసముద్రమందు చెల్లును అనినారదమహాముని మతము.

౭ - శుద్ధోదకసముద్రహస్తమ్.

శ్లో॥ పతాకౌ సంయుక్తౌ పూర్వవన్మిళితాకృతౌ। జలార్ణవే ప్రయోక్తవ్యౌ కోహళాచార్యసమ్మతౌ॥

తా॥ పతాకహస్తములను మునుపటివలెనే విరివిగాత్రిప్పి క్రిందుముఖముగబట్టినయెడశుద్ధోదకసముద్రమందుచెల్లును. అనికోహళాచార్యమతము.

ప్రసిద్ధనదీనాంహస్తానిరూప్యన్తే.

శ్లో॥ గఙ్గాదీనాంనిర్ణయేతు వాన్యత్ర తత్ప్రాపవేష్టితః। నదీనామపివర్ణ్యాసాం పతాకస్సముదాహృతః॥ గఙ్గాదీనాం విశేషేణతద్గుణాద్యనువర్ణనాత్। హస్తానాంభేదకలనా గురుణాపూర్వనిర్మితా। తత్స్వరూపంప్రవక్ష్యామి నాట్యాభినయరోగతః॥

తా॥ గంగమొదలైన నదులను నిర్ణయించుటయందు ముందరికిచాచిక్రిందుగా బట్టబడిన పతాకహస్తము వినియోగించును. ఆగంగాదినదులకు వానివాని విశేషగుణాదులనుబట్టివర్ణించుటవలన నాట్యాభినయమునందు కొన్నిహస్తములు వినియోగింపబడును గనుకవానిస్వరూపములిచ్చటచెప్పబడుచున్నవి.

గంగాదినదుల హస్తములు.

శ్లో॥ గంగాయాంతామ్రచూడస్స్యాత్సూర్యజాయాన్తురేఖికః। కృష్ణవేణ్యాంసింహముఖో కావేర్యాంచతురఃకరః పతాకచతురౌహస్తౌ సరస్వత్యాం ప్రకీర్తితౌ। నర్మదాయాంవిధేయస్స్యాత్కరోఽప్యర్ధపతాకికః॥ హంసాస్యస్తుఙ్గభద్రాయాంశరావత్యాన్తుబాణకః॥ సూచీహస్తో వేత్రవత్యాం చన్ద్రభాగార్థకేవలః। సరయ్వామపిపద్మాఖ్యోఽభినరథ్యామరాళకః॥ సువర్ణముఖనద్యాంచ కరోఽర్ధచతురో మతః। శుకతుణ్డో పాపనాశ్యాం యుజ్యతే భావవేదిభిః॥ అనుక్తానాంనదీనాంచ పతాకస్సంప్రయుజ్యతే॥

తా॥ తామ్రచూడహస్తము గంగానదియందును, రేఖాహస్తము యమునానదియందును, సింహముఖహస్తము కృష్ణవేణీనదియందును, చతురహస్తము కావేరీ నదియందును, పతాకచతురహస్తములు సరస్వతీనదియందును, అర్ధపతాకహస్తము నర్మదానది యందును, హంసాస్య హస్తము తుంగభద్రానదియందును, బాణహస్తము శరావతీ నదియందును, అలపద్మ హస్తము సరయూనదియందును, అరాళహస్తము భీమరథీనదియందును, అర్ధచతురహస్తము స్వర్ణముఖ నదియందును, శుకతుండ హస్తము పాపనాశనీనదియందును చెల్లును. ఇవిగాక తక్కిన నదులయందు పతాకహస్తముచెల్లును.



౧ - ఊర్ధ్వలోకహస్తమ్.

శ్లో॥ భూలోకశ్చభువర్లోక స్స్వర్గలోక స్తతఃపరః । జనోలోక స్తపోలోకః సత్యలోకాభిధ స్తతః । మహర్లోకశ్చసప్తైతే లోకాశ్చోర్ధ్వంసమాశ్రితాః । పతాకోద్వేష్టితముఖః ఏతేషువినియుజ్యతే॥

తా॥ భూలోకము, భువర్లోకము, స్వర్గలోకము, జనోలోకము, తపోలోకము, సత్యలోకము, మహర్లోకము, ఇవి మీది యేడులోకములు. వీనియందు ఉద్వేష్టిత పతాకహస్తము వినియోగించును

౨ - అధోలోకహస్తమ్.

శ్లో॥ అతలోవితలశ్చైవ సుతలశ్చతలాతలః । మహాతలఇతిఖ్యాతో రసాతల ఇతీరితః । పాతాళశ్చైవసప్తైతే హ్యధోలోకాఃప్రకీర్తితాః । అధోలోకే షుయుజ్యేత పతాకశ్చాపవేష్టితః॥

తా॥ అతలము, వితలము, సుతలము, తలాతలము, మహాతలము, రసాతలము, పాతాళము, ఈ యేడును క్రింది యేడులోకములు. వీనియందు అపవేష్టిత పతాకహస్తము వినియోగించును.

అథవృక్షభేదానాంహస్తానిరూప్యన్తే.

౧ - అశ్వత్థవృక్షహస్తమ్.

శ్లో॥ అలపద్మారేచితాచేదశ్వత్థేసమ్ప్రయుజ్యతే॥

తా॥ రెండుఅలపద్మహస్తములనుచలింపజేసినయెడఅశ్వత్థవృక్షమందుచెల్లును.

౨ - కదలీవృక్షహస్తమ్.

శ్లో॥ కదళ్యాంశ్లిష్టముకులో రేచితోద్వేష్టితోభవేత్॥

తా॥ శ్లిష్టముకుళహస్తమును పొడువుగ కదలించి పట్టినయెడ కదలీవృక్షమందుచెల్లును.

౩ - ౪ - నారఙ్గలికుచవృక్షహస్తమ్.

శ్లో॥ నారఙ్గేపద్మకోశస్స్యాద్భ్రమరోలికుచేభవేత్॥

తా॥ నారింజచెట్టునందు పద్మకోశహస్తమును, గజనిమ్మచెట్టునందుభ్రమర హస్తమును చెల్లును.

౫ - ౬ - పనసబిల్వవృక్షహస్తమ్.

శ్లో॥ పనసేచతురః ప్రోక్తో బిల్వార్కేచతురోభవేత్॥

తా॥ పనసబిల్వవృక్షములయందు చతురహస్తముచెల్లును,

౭ - పున్నాగవృక్షహస్తమ్.

శ్లో॥ పతాకచతురౌప్రోక్తౌ పున్నాగతరువిర్ణయే॥

తా॥ పతాకచతురహస్తములు పొన్నమ్రానియందుచెల్లును.

౧౦ - ౧౧ - మన్దారవకుళవృక్షహస్తమ్.

శ్లో॥ మన్దారే ఖణ్డచతురో సందంశో వకుళే భవేత్॥

తా॥ ఖండచతురహస్తము మందారవృక్షమందును, సందంశహస్తము వకుళవృక్షమందును చెల్లును.

౧౫ - ౧౬ - వటార్జున వృక్షహస్తమ్.

శ్లో॥ పతాకో వటవృక్షే స్యా దర్జునే సింహవక్త్రికః॥

తా॥ మఱ్ఱిమ్రానియందు పతాకహస్తమును, ఏరుమద్దిమ్రానియందు సింహముఖహస్తమును చెల్లును.

౧౮ - ౧౯ - పాటలీహిన్తాలవృక్షహస్తమ్.

శ్లో॥ పాటల్యాంశుకతుణ్డస్స్యా ద్ధిన్తాలే కర్తరీముఖః॥

తా॥ పాదిరిచెట్టునందుశుకతుణ్డహస్తమును, ఈదాటిచెట్టునందుకర్తరీముఖహస్తమును చెల్లును.

౨౦ - పూగవృక్షహస్తమ్.

శ్లో॥ పద్మకోశౌ స్వస్తికౌ స్యా త్పూగవృక్షనిరూపణే॥

తా॥ రెండుపద్మకోశహస్తములు స్వస్తికములుగ పట్టబడినయెడ పోకమ్రానియందు చెల్లును.

౨౨ - చమ్పకవృక్షహస్తమ్.

శ్లో॥ చమ్పకే పూర్వశాస్త్రజ్ఞై రధోలాఙ్గూలమిష్యతే॥

తా॥ సంపెగమ్రానియందు అధోలాంగూలహస్తమును వినియోగింపవలెనని పూర్వశాస్త్రజ్ఞులచే చెప్పబడెను.

౨3 - ఖదిరవృక్షహస్తమ్.

శ్లో॥ ఆరంభతస్తామ్రచూడో వ్యస్తఃఖదిరవర్ణనే॥

తా॥ తామ్రచూడహస్తమును మిక్కిలిక్రిందుమొగముగవంచిపట్టునెడ నల్లతుమ్మచెట్టునందు చెల్లును.

౨౪ - శమీవృక్షహస్తమ్.

శ్లో॥ శమీవృక్షే సమాఖ్యాతః కరో యస్త్రికర్తరీ.

తా॥ త్రిపతాకర్తరీహస్తముజమ్మిచెట్టునందు చెల్లును.

౨౫ - అశోకవృక్షహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకామణిబన్ధస్థా సమ్యక్తిర్యక్ప్రతాయది। పతాకస్వస్తికోహస్తః కథితో భరతాదిభిః। పతాకస్వస్తికోహస్తః అశోకాభినయేస్మృతః॥

తా॥ పతాకహస్తములు మణికట్టులందుచేర్చి యడ్డముగాబట్టబడినయెడ పతాకస్వస్తికహస్తమగును. ఇదిఅశోకవృక్షమునందు చెల్లును.

౨౬ - సిన్దువారవృక్షహస్తమ్.

శ్లో॥ సిన్దువారతరౌయోజ్యః కరశ్శిఖరమయూరకః॥

తా॥ వావిలిచెట్టునందుశిఖరమయూరహస్తముచెల్లును.

౨౭ - ఆమలకవృక్షహస్తలక్షణమ్.

శ్లో॥ తర్జనీమధ్యమాహస్తతలేనమ్మిశ్రితోయది। ఇతరే ప్రసృతాస్సోఽయం కరో నంయమనామకః । నంయమాభిధహస్తోపియుత్తదామలకేద్రుమే॥

తా॥ తర్జనీమధ్యమలను అరచేతిలోజేర్చితక్కినవ్రేళ్లను చాచిపట్టిన నదిసంయమహస్తమౌను. ఈహస్తము ఉసిరికచెట్టునందుచెల్లును.

౨౮ - కురవకవృక్ష హస్తమ్.

శ్లో॥ కర్తరీత్రిపతాకాచక్షేయాకురవకద్రుమే॥

తా॥ కర్తరీత్రిపతాకహస్తములు ఎఱ్ఱపువ్వులగోరంటచెట్టునందుచెల్లును.

౨౯ - కపిత్థవృక్షహస్తమ్.

శ్లో॥ అలపద్మౌస్వస్తికౌచేత్కపిత్థార్థేనియుజ్యతే॥

తా॥ అలపద్మహస్తములనుస్వస్తికములుగబట్టినయెడవెలగమ్రానియందు చెల్లును.

30 - కేతకీవృక్షహస్తమ్.

శ్లో॥ పతాకచతురాభిఖ్యౌస్వస్తికాన్మణిబన్ధయోః। కేతకీవృక్షభేదేపి యుజ్యతే దేవమన్త్రిణి॥

తా॥ పతాకచతురహస్తములను మణిబంధములందుస్వస్తికములుగబట్టినయెడపచ్చమొగలిచెట్టునందుచెల్లును. ఇదిదేవమంత్రిసమ్మతము.

3౧ - శింశపావృక్షహస్తమ్.

శ్లో॥ అర్ధచన్ద్రౌస్వస్తికౌస్యాత్ప్రయోజ్యోశింశపాతరౌ॥

తా॥ అర్ధచంద్రహస్తములను స్వస్తికములుగబట్టిన నది ఇరుగుడు మ్రానియందు చెల్లును.

3౨ - నిమ్బసాలవృక్షహస్తలక్షణమ్.

శ్లో॥ శుకతుణ్డౌస్వస్తికౌచేన్నిమ్బసాలేనిరూపితౌ॥

తా॥ శుకతుణ్డహస్తములను స్వస్తికములుగబట్టినయెడ వేపమ్రానియందును, ఏపెమ్రానియందును చెల్లును.

33 - పారిజాతవృక్షహస్తలక్షణమ్.

శ్లో॥ వామేపతాకకోహస్తస్తత్రసవ్యేపతాకికః । ఉద్వేష్టితకృతోహస్తస్త్రిజ్ఞానః పరికీర్తితః। త్రిజ్ఞానఃపారిజాతస్యక్రోడేయదిధృతఃకరః॥

తా॥ ఎడమచేతను కుడిచేతను పతాకహస్తము నపైకిత్రిప్పిపట్టినయెడ త్రిజ్ఞానహస్తమౌను. ఈహస్తము రొమ్మునకెదురుగబట్టినయెడ పారిజాతవృక్షమందుచెల్లును.

౩౪ - తిన్త్రిణీజమ్బూవృక్షహస్తమ్.

శ్లో॥ తిన్త్రిణ్యామపిలాఙ్గూలో జమ్బ్వామర్ధపతాకికః॥
తా॥ చింతచెట్టునందులాంగూలహస్తమును, నేరేడుచెట్టునందు అర్ధపతాకహస్తమునుచెల్లును.

౩౫ - పాలాశరసాలవృక్షహస్తమ్.

శ్లో॥ పాలాశేచార్ధచన్ద్రశ్చరసాలేత్రిపతాకికః॥
తా॥ మోదుగుచెట్టునందుఅర్ధచంద్రహస్తమును, తియ్యమామిడిచెట్టునందుత్రిపతాకహస్తమునుచెల్లును.

అథసింహాదిమృగాణాంహస్తానిరూప్యన్తే.

౧ - సింహహస్తమ్.

శ్లో॥ దక్షిణేసింహవక్త్రస్స్యాత్తత్పృష్ఠేవామహస్తకః। పతాకమూపమాశ్రిత్య
చలత్ప్రవిరళాఙ్గుళిః। శ్లిష్టసింహముఖస్సోఽయం సింహార్థేవినియుజ్యతే॥
తా॥ కుడిచేత సింహముఖహస్తముబట్టి దానివెనుక తట్టుపతాకహస్తమును ఎడమైనవ్రేళ్లు గలుగబట్టిన నదిశ్లిష్టసింహముఖహస్తమనబడును. ఈహస్తము సింహమునందు చెల్లును.

౨ - వ్యాఘ్రహస్తలక్షణమ్.

శ్లో॥ అర్ధచన్ద్రోఽధోముఖశ్చేద్వ్యాఘ్రార్థేసమ్ప్రయుజ్యతే॥
తా॥ అర్ధచంద్రహస్తమును అధోముఖముగబట్టినయెడల పెద్దపులియందుచెల్లును.

౩ - సూకరహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తమత్స్యహస్తేతు దక్షిణఃకుఞ్చితశ్చలః। అస్యాఙ్గుళ్యఃప్రవిరళాః
పశ్చాన్నక్ష్యాయథాక్రమమ్। యుజ్యతేస్తబ్ధరోమార్థే సఙ్కీర్ణమకరఃకరః॥
తా॥ ముందుచెప్పిన మత్స్యహస్తమందు దక్షిణహస్తము వంచికదలించుచు ఇతరహస్తము వ్రేళ్లనైదింటిని విరళములుగబట్టిన నది సంకీర్ణమకరహస్తమనబడును. ఈహస్తము పందియందు వినియోగించును,

౪ - కపిహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తముష్టిహస్తస్తు మధ్యమాఙ్గుష్ఠయోగతః।
నామ్నాధోముష్టిముకుళః కపేరర్థేనిరూప్యతే॥
తా॥ ముందుచెప్పిన ముష్టిహస్తము మధ్యమాంగుష్ఠములు చేరికవలన అధోముష్టి ముకుళహస్తమనబడును. ఈహస్తము కోతియందు వినియోగించును.

౫ - భల్లూకహస్తలక్షణమ్.

శ్లో॥ వామహస్తేపద్మకోశో ధోముఖత్వముపాశ్రితః । దక్షిణేతుపతాకాఖ్య హస్తస్యపృష్ఠతలశ్రితః । భల్లూకార్థేప్రయోగస్స్యాత్పద్మకోశపతాకకః॥

తా॥ ఎడమచేత దిగుమొగముగా పద్మకోశహస్తమునుబట్టి కుడిచేతపట్టబడిన పతాకహస్తమును దానిపై నుంచినయెడ పద్మకోశపతాకహస్తమగును. ఇది ఎలుగుగొడ్డునందు వినియోగించును.

౬ - మార్జారహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తముష్టిహస్తస్య నామికాఙ్గుష్ఠయోగతః ।
నామ్నాయమర్ధముకుళో మార్జారేసమ్ప్రయుజ్యతే ॥

తా॥ ముందుచెప్పబడిన ముష్టిహస్తముయొక్క అనామికాంగుష్ఠములను జేర్చిపట్టినయది అర్ధముకుళహస్తమగును. ఈహస్తము పిల్లియందుచెల్లును.

౭ - చమరీమృగహస్తలక్షణమ్.

శ్లో॥ వామేముష్టిర్దక్షిణేవా మణిబన్ధేనమిశ్రితః । ముద్రికాధోముఖో ముష్టిముద్రాహస్తోయమీరితః । ముష్టిముద్రాకరశ్చాపి చమర్యాంసమ్ప్రయుజ్యతే॥

తా॥ ఎడమచేత ముష్టిహస్తమును కుడిచేత ముద్రాహస్తమును మనికట్టుతోజేర్చి క్రిందుమొగముగాబట్టినయెడ ముష్టిముద్రాహస్తమగును. ఇది చమరీమృగమునందు వినియోగించును.

౮ - గోధాహస్తలక్షణమ్.

శ్లో॥ ఊర్ధ్వేకనిష్ఠికాఙ్గుష్ఠౌ పతాకేచేత్ప్రసారితా । నామ్నాతలపతాకోయం గోధాయాంవృక్షితోభవేత్॥

తా॥ పతాకహస్తమందు కనిష్ఠికాఙ్గుష్ఠములను కొంచెముమీదికి ఎత్తిపట్టినయెడ తలపతాకహస్తమగును. ఈహస్తము ఉడుమునందుచెల్లును.

౯ - శల్యమృగహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తమృగశీర్షస్య తర్జన్యర్ధప్రసారితా ।
నామ్నాచన్ద్రమృగోహస్త శ్శల్యార్థేసమ్ప్రయుజ్యతే॥

తా॥ మునుపుచెప్పిన మృగశీర్షహస్తమందు చూపుడువ్రేలు పైకెత్తబడినయెడ చంద్రమృగహస్తమగును. ఇది శల్యమృగమందు వినియోగించును.

౧౦ - కురఙ్గహస్తమ్.

శ్లో॥ కురఙ్గేచప్రయోక్తవ్యోమృగశీర్షకనామకః॥
తా॥ మృగశీర్షహస్తము జింకయందుచెల్లును.

౧౩ - కృష్ణసారహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తముష్టిహస్తేతుకనిష్ఠాఙ్గుష్ఠసారణాత్।
నామ్నామృగముఖోహస్తః కృష్ణసారేప్రయుజ్యతే॥

తా॥ మునుపుచెప్పిన ముష్టిహస్తమందు కనిష్ఠాఙ్గుష్ఠములనుచాచి పట్టినయెడమృగ హస్తమౌను. ఇదినల్లజింకయందుచెల్లును.

౧౪ - గోకర్ణహస్తమ్.

శ్లో॥ ధేనుకర్ణేనాగబన్ధోరేచితోయదిరాజితే॥

తా॥ నాగబంధహస్తములను మీదికిచలింపజేయుచుపట్టినయెడ గోకర్ణహస్తము నందుచెల్లును.

౧౫ - మూషికహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తముకుళేహస్తేతర్జనీసంప్రసారితా।
నామ్నాయంఖణ్డముకుళో మూషికార్థేనియుజ్యతే॥

తా॥ మునుపుచెప్పిన ముకుళహస్తమందు చూపుడువ్రేలిని బాగుగచాచిపట్టినయెడలఖండముకుళహస్తముఅనబడును. ఈహస్తము ఎలుకయందుచెల్లును.

౧౬ - గిరికాహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోక్తముకుళే భూయస్తర్జనీకుఞ్చితాయది।
తిర్యక్ప్రసారితఃఖడ్గముకుళోగిరికార్థకే॥

తా॥ మునుపుచెప్పినముకుళహస్తమందు చూపుడువ్రేలిని వంచి అడ్డముగ చాచి పట్టినయెడఖడ్గముకుళహస్తమౌను. ఇదిచిట్టెలుకయందుచెల్లును.

౧౭ - శశహస్తమ్.

శ్లో॥ హస్తస్తలపతాకాఖ్యోశశకేతిర్యగాశ్రయః॥

తా॥ వెలికిల బట్టిన పతాకహస్తము అడ్డముగ త్రిప్పబడినయెడ కుందేటి యందుచెల్లును

౧౮ - వృశ్చికహస్తము.

శ్లో॥ అధోముఖోరేచితశ్చేత్కర్కటోవృశ్చికేభవేత్॥

తా॥ కర్కటహస్తమును అధోముఖముగ చలింపజేయుచు పట్టినయెడ తేలు నందుచెల్లును.

౧౯ - శునకహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకాభిధహస్తేతు కుఞ్చితాచేత్కనిష్ఠికా।
నామ్నావ్యగ్రపతాకోయంశునకార్థేప్రయుజ్యతే॥

తా॥ పతాకహస్తమందు చిటికెనవ్రేలు ముడువబడెనేని మధ్యపతాకహస్తమగును. ఇది కుక్కయందు చెల్లును.

౨౦ - ఉష్ట్రహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వోదితాఞ్జలౌ కరే చాఙ్గుష్ఠౌ కుఞ్చితౌ యుతౌ । ప్రసారితే చోర్ధ్వభాగే
చలితౌ సోఽప్యధోముఖః ॥ నామ్నా ఖణ్డాఞ్జలిరయం ఉష్ట్రార్థే సంప్రయుజ్యతే॥

తా॥ మునుపు చెప్పిన అంజలిహస్తమందు అంగుష్ఠములను వంచిచేర్చి పొడుగుగ జాచి అధోముఖముగ చలింపజేయుచు పట్టినయెడ ఖండాంజలిహస్తమగును-ఇది ఒంటెయందు చెల్లును

౨౧ - అజహస్తమ్.

శ్లో॥ శిఖరౌ శ్లిష్టవదనౌ మేషార్థే సంప్రయుజ్యతే॥

తా॥ శిఖర హస్తములను ముఖభాగము చేర బట్టినయెడ మేకయందు వినియోగించును.

౨౨ - గార్దభహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వఖణ్డాఞ్జలౌ మిశ్రకుఞ్చితే తర్జనీద్వయే। భిన్నాఞ్జలిరయం నామ్నా గార్దభార్థే నియుజ్యతే॥

తా॥ మునుపు చెప్పిన ఖండాంజలిహస్తమందు తర్జనీ ద్వయమును జేర్చి వంచిపట్టినయెడ భిన్నాంజలిహస్తమగును. ఇది గాడిదయందు చెల్లును.

౨౩ - వృషభహస్తలక్షణమ్.

శ్లో॥ మధ్యమానామికే కిఞ్చిత్కుఞ్చితే తలమాశ్రితే । అఙ్గుష్ఠేనోపరియుతే శేషే
ద్వే చ ప్రసారితే తలసింహకరస్సోఽయం వృషభార్థే నియుజ్యతే॥

తా॥ మధ్యమానామికలను కొంచెము అరచేతితట్టునకు వంచి వానిమీద అంగుష్ఠమును జేర్చి తక్కిన రెండు వ్రేళ్లను చాచిపట్టినయెడ తలసింహహస్తమగును - ఇది వృషభార్థమందు వినియోగించును.

౨౪ - ధేనుహస్తలక్షణమ్

శ్లో॥ మధ్యమా వక్రితా యత్ర శేషాస్సర్వే ప్రసారితాః।
ధేనౌ యోజ్యో యన్త్రభేదే భవేత్సఙ్కీర్ణముద్రకః॥

తా॥ నడిమివ్రేలి నివంచి తక్కిన వ్రేళ్లను చాచిపట్టినయెడ సంకీర్ణముద్రహస్తమగును. ఇది ఆవునందును, యంత్రభేదమునందును చెల్లును,

అథ పక్షిభేదహస్తా నిరూప్యన్తే.

౧ - పారావతహస్తలక్షణమ్.

శ్లో॥ పారావతే కపోతాఖ్యకరస్స్యాత్పుఙ్ఖితాకృతిః॥

తా॥ కపోత హస్తమును పుంఖితాకారముగ బట్టినయెడ పావురాయియందు వినియోగించును.

౨ - కపోతహస్తమ్.

శ్లో॥ కపోతస్తిర్యగాకారః కపోతే వినియుజ్యతే॥
తా॥ కపోతహస్తమును అడ్డముగా బట్టినయెడ అది పావురాయియందు వినియోగించును

3 - శశాదనహస్తమ్.

శ్లో॥ బ్రహ్మోక్తశుకతుణ్డస్స్యాచ్ఛశాదననిరూపణే।
తా॥ బ్రహ్మోక్తశుకతుండహస్తము డేగయందు వినియోగించును

౪ - ఉలూకహస్తలక్షణమ్.

శ్లో॥ గజదన్తౌ శ్లిష్టముఖౌ సంశ్లిష్టగజదన్తకః।
సంశ్లిష్టగజదన్తోయములూకార్థే నియుజ్యతే।
తా॥ గజదంతహస్తముల మొనలను చేర్చిపట్టినయెడ సంశ్లిష్టగజదంతహస్తమగును - ఇది గుడ్లగూబయందు చెల్లును.

౫ - గణ్డభేరుణ్డహస్తలక్షణమ్.

శ్లో॥ మణిబన్ధే సమాశ్లిష్టావర్ధచన్ద్రావధోముఖౌ । సదాశ్లిష్టాస్తు విరళా నామ్నా స్వస్తికచన్ద్రికః । గణ్డభేరుణ్డకాఖ్యస్య వినియోగః ప్రకీర్తితః।
తా॥ అర్ధచంద్రహస్తములను అధోముఖములుగ మణికట్లు చేర్చిపట్టి వ్రేళ్లను విరళములుగా జేసినయెడ స్వస్తిక చంద్రహస్తమనబడును. ఇది గండభేరుండపక్షియందు వినియోగింపబడును.

౬ - చాతకహస్తమ్.

శ్లో॥ లాఙ్గూలశ్చాతకే భూయాత్ కుఞ్చితత్వముపాశ్రితః॥
తా॥ లాంగూలహస్తమును కుంచితముగబట్టినయెడ చాతకపక్షియందు చెల్లును.

౭ - కుక్కుటహస్తమ్.

శ్లో॥ పూర్వోక్తభ్రమరో భూయాత్ తామ్రచూడనిరూపణే॥
తా॥ మును చెప్పబడిన భ్రమరహస్తమే కోడియందు వినియోగించును.

౮ - పికహస్తలక్షణమ్.

శ్లో॥ అరాళః కుఞ్చితాకారః కోకిలార్థే నియుజ్యతే॥
తా॥ అరాళహస్తమును కుంచితముగబట్టినయెడ కోయిలయందు వినియోగించును.

౯ - వాయసహస్తలక్షణమ్.

శ్లో॥ భరతార్ణవసమ్ప్రోక్తభ్రమరాఙ్గుష్ఠకస్తథా । అగ్రభాగేన తర్జన్యాః మిళితో యది పుష్టితః । సందంశముకుళో భూయాద్వాయసార్థే నియుజ్యతే॥

తా॥ [illegible] చెప్పబడియుండెడి [illegible] చూపుడు [illegible] ముకుళహస్తమనబడును. ఇది [illegible] వినియోగించును.

౧౦ - కురరహస్తమ్.

శ్లో॥ [illegible] మాం కేవ ప్రయుజ్యతే॥

తా॥ [illegible] హస్తము అపట్టిము [illegible] కురరపక్షియందు చెల్లును.

౧౧ - శుకహస్తమ్.

శ్లో॥ [illegible] శుకా [illegible] కృతిః॥

తా॥ [illegible] హస్తము [illegible] పుంఖితాకారముగబట్టినయెడ చిలుకయందు విని [illegible] మును.

౧౨ - సారసహస్తలక్షణమ్.

శ్లో॥ ముకుళేతుకనిష్ఠాపి [illegible] భావితః ।
నామ్నా ప్రదేశముకుళో యోజ్యోయం సారసార్థకే॥

తా॥ ముకుళహస్తము నందలి చిటికెనవ్రేలు కొంచెము వంకరగాపట్టబడినయెడ ప్ర [illegible] ముకుళహస్తమవును. ఇది సారసపక్షియందు వినియోగించును.

౧౩-బకహస్తలక్షణమ్.

శ్లో॥ తర్జన్యఙ్గుష్ఠసంయోగే మధ్యమానామికాపిచ । ప్రసారితేకనిష్ఠాచే ద్వక్రితాతలమాశ్రితా । నామ్నా సఙ్కీర్ణహస్తోఽయం శుక్రాచార్యమతోదితః । బకార్థే మన్త్రభేదేషు యోజ్యస్సఙ్కీర్ణహంసకః॥

తా॥ తర్జనీ అంగుష్ఠములనుచేర్చి మధ్యమానామికలను చాచి కనిష్ఠను అరచేతి [illegible] వంచి [illegible] సంకీర్ణ హంసహస్తమనబడును. ఇది శుక్రాచార్యుని మతము. ఈహస్తము [illegible] యందును, మంత్రభేదమునందును చెల్లును.

౧౪ - క్రౌఞ్చపక్షిహస్తలక్షణమ్.

శ్లో॥ పూర్వాలపద్మహస్తేతు కనిష్ఠాతలకుఞ్చితా । లీనాలపద్మహస్తోఽయం క్రౌఞ్చార్థే సమ్ప్రయుజ్యతే॥

తా॥ ముందుచెప్పిన అలపద్మహస్తమందు చిటికెనవ్రేలు అరచేతిలోవంచబడిన యెడ లీనాలపద్మహస్తమనబడును. ఇది క్రౌంచపక్షి(గ్రుడ్డికొంగ)యందు వినియోగించును.

౧౫ - ఖద్యోతహస్తలక్షణమ్.

శ్లో॥ అఙ్గుష్ఠోమధ్యమాయాస్స్యా దగ్రపర్వనిపీడితః ।
ముఖహంసకరస్సోఽయం ఖద్యోతార్థేవవిద్ధకః॥

తా॥ [illegible] వ్రేలిచే నడిమివ్రేలి కొనగనుపు ఒరయునట్లు అపవిద్ధముగ బట్టినయెడ ముఖహంస హస్తమవును. ఇది మిడుగురు పురుగునందు వినియోగించును.

౧౭ - భ్రమరహస్తః.

శ్లో॥ అస్యభ్రమరకోహస్తో [illegible] ॥

తా॥ ఇటువంటి భ్రమరహస్తమును [illegible] వినియోగించును

౧౮ - మయూరహస్తః.

శ్లో॥ మయూరా[illegible]యోజ్యతా [illegible] ॥

తా॥ మయూరహస్తమును [illegible] వినియోగించును.

౧౯ - హంసహస్తః.

శ్లో॥ హంసా[illegible]

తా॥ మునుప్రశ్నించిన హంసాస్యహస్తము [illegible] వినియోగించును,

౨౦ - చక్రవాకహస్తః.

శ్లో॥ అలపద్మౌ [illegible] చక్రవాకే నియుజ్యతే

తా॥ అలపద్మహస్తములు [illegible] చక్రవాకపక్షియందు వినియోగించును.

౨౧ - కోయష్టికహస్తలక్షణమ్.

శ్లో॥ అరాళోదక్షిణేవామే పతాకేనసమన్వితః ।
నామ్నారాళపతాకోయం కోయష్టికనియోజనే ॥

తా॥ కుడిచేతి అరాళహస్తమును ఎడమచేతి పతాకహస్తముతో జేర్చిపట్టినయెడ అరాళపతాకహస్తమగును. ఇది కోయష్టికమనెడి పక్షియందు వినియోగించును.

౨౨ - వ్యాళీహస్తలక్షణమ్.

శ్లో॥ తర్జనీమధ్యమేచాగ్రే చాపవద్వక్రితేయుతే । అనామికాఙ్గుష్ఠసన్థౌ వక్రితా సంప్రతిష్ఠితా । కనిష్ఠావక్రితా [illegible] వ్యాళీ వ్యాళ్యాం నియుజ్యతే ॥

తా॥ తర్జనీమధ్యములనుజేర్చి [illegible] అనామికను అంగుష్ఠసంధియందుంచి కనిష్ఠను వంచిపట్టినచో వ్యాళీహస్తమనబడును. ఇది వ్యాళియనెడి పక్షియందు వినియోగించును.

అథ జలజన్తుహస్తానిరూప్యన్తే

౧ - శేకహస్తలక్షణమ్.

శ్లో॥ చక్రాఙ్గుష్ఠౌచతర్జన్యౌ [illegible] । మధ్యమేమిశ్రితేకిఞ్చిత్ కుఞ్చితేచాప్యనామికే । ప్రసారితేకనిష్ఠేచ శ్లిష్టచక్రోయమిష్యతే। ఏతస్యవినియోగస్తు శేకార్థేనప్రయుజ్యతే ॥

తా॥ చక్రహస్తములయొక్క అఙ్గుష్ఠతర్జనులను చేతిలోపలికిమడిచి మధ్యములను జేర్చి అనామికలనువంచి కనిష్ఠలను చాచిపట్టిన నదిశ్లిష్టచక్రహస్తమనబడును. ఈహస్తము శేకార్థమందుచెల్లును

నన్దికేశ్వరప్రోక్తాఽభినయదర్పణమ్.

౨ - కుళీరహస్తలక్షణమ్.

శ్లో॥ దక్షిణే కర్కటో భూత్వా హ్యపవేష్టితయోగతః । వామహస్తాంగుళీక్రాయా-
శ్లిష్టశ్చాపాఙ్గుష్ఠాగ్రమాత్ । శీనకర్కటకహస్తోऽయం కుళీరే సంప్రయుజ్యతే॥

తా॥ కర్కటహస్తమును కుడిచేతియందు అపవేష్టితముగ మీదికినాచి పట్టి క్రేళ్లనుంచేర్చినయది శీనకర్కట హస్తమగును. ఇది కుళీరార్థమందు వినియోగించును.

3 - శక్తిహాయిహస్తమ్.

శ్లో॥ శక్తిహాయినిమాపస్యా క్రీడితాతిర్యగానా॥
తా॥ హంసాస్యహస్తములను కదలించుచు అడ్డముగబట్టిన నది జలక్రీడయందు చెల్లును.

౪ - నక్రహస్తలక్షణమ్.

శ్లో॥ పతాకస్వస్తికో హస్తో మిళితశ్చ వివర్జితః ।
నక్రార్థే పేటికార్థే చ యోజితః పూర్వసూరిభిః ॥
తా॥ పతాకహస్తము స్వస్తికముగబట్టి విడిచిన నది నక్రహస్తమగును. ఇది మొసలియందును, పెట్టెయందును వినియోగించును

౫ - దుణ్డుభహస్తలక్షణమ్.

శ్లో॥ దక్షిణే కర్తరీభూతః కరస్యోర్ధ్వముఖో యది । అన్యప్రకోష్ఠే వామస్య
త్కటకాముఖరూపతః । కర్తరీదణ్డహస్తోऽయం దుణ్డుభార్థే ప్రయుజ్యతే ॥

తా॥ కుడిచేతియందు కర్తరీముఖహస్తమును ఊర్ధ్వముఖముగాబట్టి యెడమమణిం జేతియందు దక్షిణహస్తమున కర్తరీముఖమునుబట్టి అన్యప్రకోష్ఠమందు కటకాముఖహస్తమును బట్టిన నది కర్తరీదండహస్తమగును ఇది యిరుదలలపామునందు వినియోగించును.

శ్లో॥ సరసాభినయాదీనాం సాపాదననుభీజుషా । వేంకటాచార్యవర్యేణ నీడామఙ్గ
లవాసినా । భరతాగమగ్రన్థాది భావశాస్త్రేష్వనేకశః । సంగృహ్యావిష
యాన్సర్వాన్ పూర్వాచార్యైః ప్రకాశితాన్ । గ్రథితోऽయం సమాలోచ్య
నితరాం విదుషాం ముదే । ఏవమాలోక్య సుధియః స్తువ్యేయురితి సాదరమ్ ।
దర్పణాఖ్యేన గ్రన్థేన ముద్రితోऽస్యాయామతి ॥

తా॥ సరసాభినయాదులను జెప్పుటయందు సమర్థుడైన నీడామంగలం తిరువేంకటాచార్యులచే భరతశాస్త్రములవలననుండి అనేకవిషయములు సంగ్రహింపబడి అభిజ్ఞుల సంతోషముకొరకు అభినయ దర్పణము అను గ్రంథముతో జేర్చి అచ్చువేయింపబడెను.

ఇతి అభినయదర్పణాఖ్యో గ్రన్థః.

గ్రన్థాన్తరస్థ శిరోభేదాది సహితః

సమాప్తః.

శ్రీసజ్జన రామార్పణమస్తు.

శ్రీరస్తు.

శృంగారరసప్రధానంబగు

భరతరసప్రకరణము.

ఇది.

సీడామంగలం

తిరువేంకటాచార్యులవారిచేత

కూర్పబడి

తెనుగుభాషలో తాత్పర్యము వ్రాయబడి

వంగీపురం, రామకృష్ణమాచార్యులవారి

శ్రీసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను

౧౮౭౬ సం.

శ్రీరస్తు.

శ్రీసంతానరామపరబ్రహ్మణేనమః.

అభినయశాస్త్రమందు దానికి కావలసినహస్తములు మొదలయినవి చెప్పబడియున్నవి. వానినభినయమున జూపునపుడు భావములనుతదనుగుణముగా జూపవలయును కాబట్టి అభినయించువారికిని దాని జూచియానందించువారికిని భావజ్ఞానమవశ్యము. కావునశృంగారశాస్త్రములననేకములశోధించివానియందు ముఖ్యములయిన సాహిత్యచింతామణి, ప్రతాపరుద్రీయము, రసార్ణవసుధాకరము మొదలయినగ్రంథములనుండి అవశ్యమయిన విషయములనెత్తిహార్చివానికి తెలుగున అర్థమువ్రాసి భరతరసప్రకరణంబను పేర ఈ గ్రంథమురచించితిని. ఇదిశృంగారరసము దానిభావములు మొదలగువానినివిచారించువారికిని భరతవిద్యనువిచారించువారికిని మిక్కిలియుపయుక్తము. అభినయవిషయమును దెలుపు నభినయదర్పణమను గ్రంథము పూర్వమే ముద్రింపబడియున్నది. ఇదియునుంగాక ఈ గ్రంథము మొదలగునలంకారగ్రంథములయందుండు నాయికానాయకరసవ్యభిచారిభావాలంకార సహితములగు రాజమన్నారుగుడిలోనుండు భరతవిద్యాప్రవీణులగు సభాపతయ్యగారిచే రచింపబడినకొన్నిపదములు ముద్రింపబడబోవుచున్నవి.

విషయసూచికా.

పుట.	పఙ్క్తి.	అసాధు.	సాధు.
౧౪	౩౧	మసమా	మసహాత
౩౨	౧౦	మరలక్షణం	మరణలక్షణం
౪౯	౮	స్వర్గాను	స్వరాను
	౩౨	శ్లేదాస్యాత్	ఖేదాస్తా

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

భరతరసప్రకరణమ్.

శ్లో॥ శృంగారరససందోహం శ్రితకల్పమహీరుహం।
శ్రయే శ్రీనాథమేవాహం శ్రాంతలోకసుఖావహం॥౧

తా॥ శృంగారవ్యాపారములకూటమైయున్న, స్వాశ్రిత[illegible]దేర్చు కల్పవృక్షమును, సంసారాదితాపత్రయశ్రాంతులగు జనులకు శాశ్వతసుఖ[illegible]గువాడు నగు లక్ష్మీవల్లభుని నామనోరథసంపూర్తికొరకు నాశ్రయించెదను. *

శ్లో॥ కంఠేనాలంబయేద్గీతం హస్తేనార్థం ప్రదర్శయేత్।
చక్షుర్భ్యాం దర్శయేద్భావం పాదాభ్యాం తాళమాచరేత్॥౨

తా॥ నటనము జేయునట్టి స్త్రీ మొదట గానముచేసి యావలగీతార్థమును హస్తాభినయములచే దెలుపవలయును. నేత్రములచే భావమును దెలుపవలయును. పాదములచే తాళమునాచరించవలయును. ... ... *

శ్లో॥ యతో హస్తస్తతో దృష్టిర్యతో దృష్టిస్తతో మనః।
యతో మనస్తతో భావో యతో భావస్తతో రసః॥౩

తా॥ ఎచ్చట హస్తము జూపబడుచున్నదో అచ్చట దృష్టినుంచవలయును. దృష్టియుండెడుచోట మనస్సునుంచవలయును. మనస్సుండెడుచోట భావముంచవలయును. ఎచ్చట భావమున్నదో అచ్చట రసము గలుగుచున్నది. ... *

సూ॥ విభావానుభావవ్యభిచారిసంయోగాద్రసనిష్పత్తిరితి భరతసూత్రం॥

తా॥ విభావ అనుభావ వ్యభిచారిభావములచేరికవలన రసము గలుగుచున్నదని భరతసూత్రము.

విభావో నామ.

శ్లో॥ రత్యాదిస్థాయినో యేన భావ్యంతే నితరామిహ।
అతో ౽సౌ భావపారజ్ఞైర్విభావ ఇతి కథ్యతే॥౪

తా॥ రతిమొదలగు స్థాయిభావములు దేనిచే మిక్కిలి భావింపబడుచున్నవో అవి భావజ్ఞులచే విభావమని చెప్పబడుచున్నది. ... ... *

అనుభావో నామ.

శ్లో॥ రత్యాదిస్థాయినస్సమ్యక్చింతాదీంశ్చ తతః పరం।
అనుభావయతీత్యేష త్వనుభావ ఇతీర్యతే॥౫

తా॥ ఏది రతిమొదలగు స్థాయిభావములను చింతమొదలగు వ్యభిచారిభావములను స్ఫురణమునకు తెచ్చుచున్నదో యది యనుభావమని చెప్పబడును.

సంచారిభావో నామ

శ్లో॥ విశేషేణాభిముఖ్యేన సంయాతి స్థాయినం ప్రతి।
వ్యభిచారీతి విజ్ఞేయో భావో భావార్థకోవిదైః॥౬

తా॥ విశేషముగా అభిముఖ్యముగా స్థాయిభావములకెదురుగా సంచరించుచున్నదో అది వ్యభిచారిభావమని భావార్థజ్ఞులచే నెరుగఁబడినది.

విభావాదిభావానాం స్థాయినాం చ సంయోగో యథా.

శ్లో॥ కార్యకారణతా ప్రోక్తా విభావస్థాయినోర్మిథః॥

తా॥ స్థాయికైనది విభావముచే పుట్టింపఁబడునది గనుక స్థాయివిభావములకొకటొకటికి కార్యకారణభావము సంబంధమని చెప్పఁబడుచున్నది.

స్థాయ్యనుభావసంబంధో యథా.

శ్లో॥ జ్ఞాప్యజ్ఞాపకసంయోగస్తథా స్థాయ్యనుభావయోః॥౭

తా॥ స్థాయి అనుభావములచే జ్ఞాపింపఁబడుచున్నది గనుక స్థాయ్యనుభావములకు జ్ఞాప్యజ్ఞాపకభావము సంబంధమని చెప్పఁబడుచున్నది.

స్థాయివ్యభిచారిసంబంధో యథా.

శ్లో॥ పోష్యపోషకసంయోగః స్థాయినాం వ్యభిచారిణాం॥

తా॥ స్థాయిభావములు వ్యభిచారిభావములచే పోషింపఁబడుచున్నది గనుక స్థాయివ్యభిచారులకు పోష్యపోషకభావము సంబంధమనఁబడుచున్నది.

శ్లో॥ అయం సూత్రస్థసంయోగశబ్దార్థః పరికీర్తితః॥౮

తా॥ ముందు చెప్పిన తెఱఁగు భేదములు సూత్రములో నుండెడు సంయోగ శబ్దార్థములని చెప్పఁబడును.

రసో నామ.

శ్లో॥ విభావైరనుభావైశ్చ వ్యభిచారిభిరేవ చ।
ఆనీయమానస్స్వాదుత్వం స్థాయీభావో రసస్స్మృతః॥౯

తా॥ స్థాయి విభావానుభావవ్యభిచారిభావములచే మనోజ్ఞత్వమును పొందింపఁబడి రసమగుచున్నది.

నిష్పత్తిర్నామ.

శ్లో॥ కార్యోత్పత్తిర్విభావస్య కార్యజ్ఞప్తిస్తతః పరం। అనుభావస్య కార్యస్య
సంపుష్టిర్వ్యభిచారిణః॥౧౦॥ ఇతి సూత్రస్థనిష్పత్తిశబ్దార్థః పరికీర్తితః॥

తా॥ విభావమునకు కార్యమును కలుగఁజేయుటయును, అనుభావమునకు కార్యమును జ్ఞాపించుటయును, వ్యభిచారిభావమునకు కార్యమును పోషించుటయును, నిష్పత్తిశబ్దార్థమని చెప్పఁబడును.

విభావో నిరూప్యతే.

శ్లో॥ ఆలంబనోద్దీపనాత్మా విభావో ద్వివిధో మతః॥ ౧౧

తా॥ విభావము ఆలంబనవిభావమనియును, ఉద్దీపనవిభావమనియును, ఇరుదెఱఁగులుగ చెప్పఁబడినది.

ఆలంబనవిభావోయథా-

శ్లో॥ యాంనాలంబ్యప్రజాయంతేరత్యాదిస్థాయినో౽ఖిలాః।
ఆలంబనాఖ్యాస్సైప్రోక్తానాయికాద్యావిచక్షణైః॥ ౧౨

తా॥ ఏవస్తువులనాశ్రయించిరతిమొదలగుస్థాయిభావములు రసములుగా నుండుచున్నవో నాయికమొదలగుఆవస్తువులు ఆలంబనములనిశాస్త్రప్రవీణులచే చెప్పఁబడెను.

స్థాయిరసాలంబనభూతానాయికాయథా.

శ్లో॥ రసాలంబనభూతాయానాయికాత్రనిరూప్యతే।
సాస్వీయాపరకీయేతిసామాన్యేతిత్రిధామతా॥ ౧౩

తా॥ ఏనాయిక రసమునకునాధారముగాఁజెప్పఁబడుచున్నదో ఆనాయిక స్వీయ-పరకీయ-సామాన్య-అనిమూఁడువిధములుగానుండును.

స్వీయాలక్షణం.

శ్లో॥ సంపత్కాలేవిపత్కాలే యానముంచతివల్లభం।
శీలార్జవగుణోపేతా స్వాస్వీయాపరికీర్తితా ॥ ౧౪
ముగ్ధామధ్యాప్రగల్భేతి త్రేధాసాతునిగద్యతే॥

తా॥ సంపత్కాలమందును, విపత్కాలమందును, శీలము-ఆర్జవము మొదలగుసద్గుణములుగలిగినాయకునివిడువకయున్నట్టిస్త్రీ స్వీయయనిచెప్పఁబడును. అదిముగ్ధయనియును, మధ్యయనియును, ప్రగల్భయనియును, మూఁడువిధములుగలది

ముగ్ధాలక్షణం.

శ్లో॥ ముగ్ధానవవధూఃకామరతౌవామామృదుఃక్రుధి ॥ ౧౫॥ యతతేరతిచే
ష్టాసుగాఢలజ్జామనోహరా। కృతాపరాధేదయితేవీక్షతేరుదతీసతీ।
౧౬॥అప్రియంవాప్రియంవాపినకించిదపిభాషతే॥

తా॥ ఏయువిదమన్మథవిహారమందు నూతనస్త్రీగాను, మన్మథక్రీడయందుఅస్వాధీనురాలుగాను,గాఢమైనలజ్జగలదిగాను,మనోహరగాను, కోపకాలమందు మితగాను,నాయకుడపరాధియయినను రోదనముచేయుచుచూచుచుండునదిగాను, రతివ్యాపారములయత్నముజేయుచుహితాహితములనుజెప్పకయుండునో యదిముగ్ధనాయిక

మధ్యానాయికాలక్షణం.

శ్లో॥ సమానలజ్జామదనా ప్రోద్యత్తారుణ్యశాలినీ ॥ ౧౭
మధ్యాకామయతేకాంతం మోహాంతేసురతక్షమా।
మధ్యాత్రిధామానవృత్త్యాధీరాధీరోభయాత్మికా॥ ౧౮

తా॥ సమానములైనసిగ్గును కామమునుగలదియును, వృద్ధిపొందుయౌవనముగలదియును, మోహవ్యాపారమధ్యమందు సురతయోగ్యతగలదియునగుచు నాయకునిఆపేక్షించునాయిక మధ్యయనబడును. ఆమధ్యనాయిక మానమనెడుకోపవ్యాపారముచే ధీర- అధీర- ధీరాధీర- అనిముత్తెఱంగులుగలది॥

మానలక్షణం.

శ్లో॥ ప్రియాపరాధావగమాత్ప్రేంజాతో మాన ఇష్యతే।
లఘుమానో మధ్యమానో గురుమాన ఇతి త్రిధా॥ ౧౯

తా॥ నాయకునియపరాధము దెలిసినపిమ్మట గలుగుమనోవ్యాపారవిశేషము మానమని చెప్పబడును. ఆమానము లఘుమానమనియును, మధ్యమానమనియును, గురుమానమనియును, మూడు తెఱగులుగ గలిగియుండును. ... ... *

లఘుమానలక్షణం

శ్లో॥ అన్యస్త్రీదర్శనాదిభ్యో లఘుమానః ప్రజాయతే।
వాగాద్యైర్మానసో మానస్త్వపనేయః ప్రకీర్తితః॥ ౨౦

తా॥ అన్యస్త్రీదర్శనము మొదలైనవానివలన గలుగుకోపము లఘుమానమనబడును, ఇది మంచిమాటలు మొదలయినవానిచే తొలగింపబడును. *

మధ్యమానలక్షణం.

శ్లో॥ మధ్యమానస్తు భార్యాన్యానామగ్రహణతో భవేత్।
విషమానోపనేతవ్యః శపథాద్యనువర్తనైః॥ ౨౧

తా॥ నాయకునితో దిగ్గరసల్లాపకాలమందు అన్యస్త్రీపేరు చెప్పుటవలన గలుగుమనోవ్యాపారము మధ్యమాన మనబడును. ఈమానము ప్రమాణము చేయుట మొదలగు అనుసరణములచేత తొలగింపబడును. ... ... *

గురుమానలక్షణం.

శ్లో॥ అన్యాసంభోగచిహ్నైస్తు గురుమానః ప్రజాయతే।
పాదప్రణామాద్యనసైరపనేయో భవేదసౌ॥ ౨౨

తా॥ అన్యస్త్రీసంభోగపుగుఱుతులు మొదలైనవానివలన గలుగుచిత్తావేగము గురుమానమనబడును. ఈమానము నమస్కరించుట అనునయించుట మొదలైనవానిచే తొలగింపబడును.

మధ్యాధీరాలక్షణం.

శ్లో॥ ధీరా తు వక్తి వక్రోక్త్యా సోత్ప్రాసం సాగసం ప్రియం॥

తా॥ అపరాధియైయుండు నాయకునిజూచి సాభిప్రాయమైన వంకరమాటలాడునది మధ్యాధీరానాయికయని చెప్పబడును. ... ... *

మధ్యాఅధీరానాయికాలక్షణం.

శ్లో॥ అధీరా పరుషైర్వాక్యైః ఖేదయేద్వల్లభం రుషా॥ ౨౩

తా॥ అపరాధియగు నాయకుని క్రూరమైనపలుకులచే ఖేదపఱుచునది మధ్యాధీరానాయికయనబడును. ... ... *

మధ్యాధీరాధీరానాయికాలక్షణం.

శ్లో॥ ధీరాధీరా తు వక్రోక్త్యా సబాష్పం వదతి ప్రియం॥

తా ॥ కన్నిరెంటిక నాయకుని ప్రాణవృత్తముకు... నాయిక మధ్యాధీరాధీరా నాయికయనబడును. ప్రగల్భానాయికాలక్షణం.

శ్లో॥ సంపూర్ణయౌవనోన్మత్తా ప్రగల్భా మదనవ్యథా ॥ ౨౪ ॥ రమయి
తాంగకప్రీనేవయత్తెరంతకేళిషు । రత్యారంభమాత్రేణ హ్యభ్యావనవి
మూర్ఛనాం॥ ౨౫॥ మానవృత్తౌ ప్రగల్భాపి త్రేధా ధీరాదిభేదతః ॥

తా॥ నిందుయౌవనముచే మదించినదిగాను, మన్మథవ్యాపారపారంగతురాలుగాను ఉండునది ప్రగల్భానాయికయనబడును. అది రతికేళియందు నాయకునియందు లీనమగుటకు యత్నపడుచున్నది. క్రీడారంభములో నేతాపము మూర్ఛము బొందును. ఆప్రగల్భానాయిక మానవ్యాపారముచే మూడింగులైన ధీరాదిభేదములను బొందును.

ప్రగల్భాధీరాయథా.

శ్లో॥ ఉదాస్తే సురతే ధీరా సావహిత్థా చ సాదరా ॥ ౨౬

తా॥ కపటమానసయై అపరాధియగు నాయకునియందు ప్రేమతో రతియందయిష్టము లోఉపేక్షచేయునది ప్రగల్భాధీరయనబడును. ...

ప్రగల్భాఅధీరాయథా.

శ్లో॥ సంతర్జ్యయత్యరంరోషా దధీరాతాడయేత్ప్రియం॥

తా ॥ అపరాధియగునాయకునిమిక్కిలి బెదరించికొట్టునది ప్రగల్భాధీరానాయికయనబడును. ప్రగల్భాధీరాధీరానాయికాయథా.

శ్లో॥ ధీరాధీరగుణోపేతా ధీరాధీరేతి కథ్యతే॥ ౨౭
ఏతేజ్యేష్ఠాకనిష్ఠైరిరాపతో ద్వివిధమతే॥

తా॥ అపరాధియగునాయకునియందు రతివ్యాపారములో ఉపేక్షయు, బెదిరింపు, తిట్లు కొట్టుటయుంగలది ప్రగల్భాధీరాధీరానాయికయని చెప్పబడును. ముందుచెప్పిన మధ్యాప్రగల్భలలో గలభేదముబొందిన నాయికలు జ్యేష్ఠ కనిష్ఠ అనుభేదమువలన ఇరుదెఱంగులగుదురు. జ్యేష్ఠాకనిష్ఠాలక్షణం.

శ్లో॥ ప్రియాధికప్రేమపాత్రం జ్యేష్ఠా సా యునిగద్యతే॥ ౨౮॥ న్యూనప్రేమ
పాత్రంచేత్కనిష్ఠా సా ప్రకీర్తితా। మధ్యాప్రగల్భే ద్వాదశధా ముగ్ధా త్వేక
విధా మతా॥ ౨౯॥ ఏవం త్రయోదశవిధా స్వీయా సా పరికీర్తితా॥

తా॥ నాయకునికి ఎవతెయందు ప్రేమ అధికముగా నుండునో ఆమె జ్యేష్ఠయనబడును. తక్కువప్రేమ ఎవతెయందుండునో ఆమె కనిష్ఠయనబడును. మధ్యాప్రగల్భానాయికలు పండ్రెండువిధములుగలవారనియు, ముగ్ధ ఏకవిధముగలదనియు చెప్పబడుచున్నది. ఈచెప్పినప్రకారము మొదట చెప్పబడిన స్వీయ పదమూడువిధములగుచున్నది.

పరకీయాలక్షణం.

శ్లో॥ పరానురాగవ్యాపారగోపనేదత్తమానసా॥ ౩౦ ॥ పరకీయేతి సా ప్రోక్తా
భర్తాగమవేదిభిః। సా చ కన్యా పరోఢేతి ద్వివిధా పరికీర్తితా॥ ౩౧॥

తా ॥ పరపురుషునియందుగల ఇచ్ఛావ్యాపారములను మరుగుపరచుకొనుచుండు నట్టిచిత్తవృత్తి గలిగియున్న నాయిక పరకీయయనబడును. అది కన్యయనియు, పరోఢయనియు, ఇరువిధంబులుగ కలిగియుండును. ... *

పరకీయాకన్యాలక్షణం.

శ్లో॥ కన్యాత్వనూఢా యా పితృస్వల్పలజ్జా పితృపాలితా।
సఖీకేళిషు విస్రబ్ధా ప్రాయో ముగ్ధగుణాన్వితా॥ ౩౨

తా॥ వివాహము కానిదిగాను, యౌవనవతిగాను, కొంచెము సిగ్గుకలదిగాను, తల్లిదండ్రులచే పోషింపబడునదిగాను, చెలులతో విహారములయందు నమ్మకము గలదిగాను, ప్రియునియందు ముగ్ధగుణము గలదిగాను యుండునది పరకీయకన్య॥ ... *

పరకీయాపరోఢాలక్షణం.

శ్లో॥ పరోఢా తు ప్రియే యోషా భావ్యస్య సంగమలాలసా।
నిష్ఠా ... సౌభాగ్యపాలినీ॥ ౩౩

తా॥ ప్రియునిచే వెంబడింపబడునదిగాను, ఎన్నటికిని మనస్సునకు సరియైన నడతలు గలదిగాను, ... పరపురుషసంగమము ... నదిపరోఢయనబడును. ... ... *

సామాన్యానాయికాలక్షణం.

శ్లో॥ సామాన్యాపి వనితా కలాప్రాగల్భ్యధౌర్త్యయుక్। విత్త-మాత్రాశ్రయా లోకే పురుషేష్వనురాగిణీ ॥ ౩౪ ॥ ఏతస్యా నానురాగ-స్య ... నాయకే। భగ్నకామాన్ ... బాలపాషం-డషండకాన్॥ ౩౫॥ రక్తైవరంజయేన్నిత్యం నిస్వాన్నాశువివాసయేత్ ।
తస్యా దౌత్యప్రభృతయో గుణాస్తు మమయోగినః॥ ౩౬ *

తా॥ సంగీతాభినయాద్యనేక విద్యాప్రాగల్భ్యధైర్యములుగలదిగాను, జనులయందు ధనాశచేతనే అనురాగముగలదిగానునుండునది సామాన్య, ఇదే గణిక. ఈనాయికకు నాయకుడు గుణవంతుడైనను ధనాగమము లేకున్నవాని యందు ప్రేమగలుగదు ధనాగమముగలవారు భగ్నకాములైనను, బాలురైనను, పాషండులైనను, షండులైనను, వారలయందు ప్రేమగలదానివలెనే వారిని సంతోషపఱచును. ఈచెప్పబడినవారు కపటములుగనివారుగానుండవలయును ధనములేనివానిని తరుముకొట్టును. దానికి దౌత్యము మొదలైనగుణములు సహాయములని చెప్పబడుచున్నవి. *

శ్లో॥ ఏతాష్షోడశనాయిక్యో వ్యవస్థాభేదతః క్రమాత్।
ప్రత్యేకమష్టధా ప్రోక్తా భావజ్ఞైర్విచక్షణైః॥ ౩౭

తా॥ ఈపదునారునాయికలకును శృంగారావస్థాభేదములచే ఒక్కొకతెకు నెనిమిదివిధములుగ భేదములు చెప్పబడినవి. ... ... *

శృంగారరసప్రకరణమ్.

అష్టవిధనాయికానిరూపణంబు.

శ్లో॥ స్వాధీనపతికా చైవ తథా వాసకసజ్జికా। విరహోత్కంఠితా ప్రోక్తా విప్రలబ్ధా చ ఖండితా। ౩౮। కలహాంతరితా చైవ తథా ప్రోషితభర్తృకా। అభిసారికా చైవమష్టధా నాయికామతాః॥ ౩౯

తా॥ స్వాధీనపతిక, వాసకసజ్జిక, విరహోత్కంఠిత, విప్రలబ్ధ, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, అభిసారిక, అని పూర్వము చెప్పఁబడిన నాయికలు ఒక్కొకరె యవస్థాభేదముచేత నెనిమిదివిధముల జెప్పఁబడును.

స్వాధీనపతికానాయికాలక్షణం.

శ్లో॥ ప్రియేణ లాలితా నిత్యం స్వాధీనపతికా మతా। అస్యాస్తు చేష్టాః కథితాః స్మరపూజోత్సవాదయః॥ ౪౦ ॥ వనకేళీజలక్రీడాకుసుమాపచయాదయః॥ ... ...

తా॥ నాయకునిచే నెల్లప్పుడు సంతోషపెట్టఁబడినది స్వాధీనపతిక. దీనివ్యాపారము మన్మథపూజామహోత్సవము మొదలయినవియును, వనవిహారము, జలక్రీడ, పుష్పాపచయము, మొదలయినవియును.

వాసకసజ్జికానాయికాలక్షణం.

శ్లో॥ ప్రియాగమనవేళాయాం మండయంతీ ముహుర్ముహుః॥ ౪౧॥ కేళిగృహం తథాత్మానం సాస్యాద్వాసకసజ్జికా। అస్యాస్తు చేష్టాస్సంకల్పమనోరథవిచింతనం॥ ౪౨ ॥ సఖీవినోదో నితరాం ముహుర్దూతీనిరీక్షణం। ప్రియాగమనమార్గావీక్షా ప్రభృతయో మతాః॥ ౪౩

తా॥ ప్రియుఁడువచ్చెడిసమయమందు తానలంకరించుకొని కేళీగృహము నలంకరించి సిద్ధముగానుండునది వాసకసజ్జికానాయిక. దీనివ్యాపారములు నాయకునిసంగమమనోభీష్టమును రోచించుట, సఖులతో వినోదముసల్పుట, అడుగడుగునకు దూతికను సాభిప్రాయముగ జూచుట, నాయకుఁడువచ్చెడిదారిని జూచుట మొదలైనవి.

విరహోత్కంఠితానాయికాలక్షణం.

శ్లో॥ అనాగసి ప్రియతమే చిరయత్యుత్సుకా తు యా। విరహోత్కంఠితా భావవేదిభిః పరికీర్తితా॥ ౪౪ ॥ అస్యాస్తు చేష్టాస్సంతాపో వేపథుశ్చాంగసాదనం। అరతిర్బాష్పమోక్షశ్చ స్వావస్థాకథనాదయః॥ ౪౫

తా॥ నిరపరాధియగు ప్రియుఁడు రాకజాగుచేయఁగా కాలవిలంబము నోర్వక యెదురుచూచుచుండు నాయిక విరహోత్కంఠితయనఁబడును. దీనివ్యాపారములు సంతాపము, వణకుదేహము, చిన్నబోవుట, వ్యాపారాంతరములయందు ప్రీతిలేకయుండుట, కన్నీరువిడుచుట, తనయవస్థను సఖులకు దెలుపుట మొదలైనవి.

విప్రలబ్ధానాయికాలక్షణం.

శ్లో॥ క్వచిత్సంకేతమావేద్య తత్ర నాథేన వంచితా। స్మరార్తా విప్రలబ్ధేతి కథి

తాఽనాగతోఽవిప్రలబ్ధా ॥ ౪౬ ॥ అస్యాస్తు చేష్టా నిర్వేదశ్చింతా ఖేదో౽థ దీనతా।
అశ్రునిశ్వాసమూర్ఛాద్యాః కథితా భావవేదిభిః ॥ ౪౭

తా॥ ఒకానొకచోటిని సంకేతస్థానముగాజెప్పి అక్కడ నాయకునిచే వంచింపబడి అతఁ గానరానందున అక్కడికిరాకపోగా మన్మథపీడితురాలై యుండునది విప్రలబ్ధ యనఁబడును - దీని వ్యాపారములు నిర్వేదము, చింత, ఖేదము, దీనత, కన్నీరును విడుచుట, నిట్టూర్పులు విడుచుట, మూర్ఛజెందుట మొదలైనవి.

ఖండితానాయికాలక్షణం

శ్లో॥ ఉల్లంఘ్య సమయం యస్యాః ప్రేయానన్యోపభోగవాన్। భోగలక్ష్మాంకితః ప్రాతరాగచ్ఛేత్సా హి ఖండితా॥ ౪౮॥ అస్యాస్తు చేష్టా నిశ్వాసస్తూష్ణీం భావోఽశ్రుమోచనం। ఖేదో భ్రాన్తిః స్ఫుటాలాపా ఇత్యాద్యా విక్రియా మతాః.

తా॥ సంకేతసమయమును అతిక్రమించి అన్యోపభోగచిహ్నములతో ప్రాతఃకాలమున వచ్చిన నాయకునిగలదియైన ఖండితానాయిక యనఁబడును దీని వ్యాపారములు నిట్టూర్పువిడుట, పలుకకుండుట, కన్నీరుగారుచుట, ఖేదపడుట, భ్రమించుట, మూలుగుట మొదలయినవి

కలహాంతరితాలక్షణం.

శ్లో॥ యా సఖీనాం పురః పాదపతితం వల్లభం రుషా। నిరస్య పశ్చాత్తపతి కలహాంతరితా తు సా॥ ౫౦ ॥ అస్యాస్తు చేష్టా నిశ్వాసశ్చ్రాంతిర్వ్యర్థత్వావసాద్యనే। ముహుః ప్రలాప ఇత్యాద్యాశ్చేష్టాః ప్రోక్తా మనీషిభిః॥ ౫౧

తా॥ సఖులయెదుట చరణపతితుఁడగు నాయకుని నిరాకరించి పిదప పరితాపపడునది కలహాంతరితయనఁబడును దీని వ్యాపారములు నిట్టూర్పులిడుట, భ్రమించుట, మనస్తాపపడుట, స్తంభాది సాత్త్వికభావములు గలుగుట, మాటిమాటికి ప్రలపించుట, మొదలైనవి.

ప్రోషితభర్తృకాలక్షణం

శ్లో॥ దేశాంతరగతే కాంతే ఖిన్నా ప్రోషితభర్తృకా। అస్యాస్తు జాగరః కార్శ్యం నిమిత్తాద్యవలోకనం॥ ౫౨॥ మాలిన్యమనవస్థానం ప్రాయశ్శయ్యానిషేవణం। జాడ్యచింతాప్రభృతయో విక్రియాః కథితా బుధైః॥ ౫౩

తా॥ నాయకుఁడు దేశాంతరమును జెందియున్నప్పుడు ఖేదపడుచుండునది ప్రోషితభర్తృక దీని వ్యాపారములు నిద్రలేకయుండుట, కృశించుట, ప్రియుఁడెన్నాళ్లకు వచ్చునని శకునములు చూచుట - మలినయైయుండుట, ఒకచోట నిలువకపోవుట, ఎప్పుడు పండుకొనియుండుట, పిలిచిన పోవకయుండుట, చింత మొదలైనవి.

అభిసారికానాయికాలక్షణం.

శ్లో॥ మదనానలసంతప్తా యాఽభిసారయతి ప్రియం।
స్వయం నాభిసరేద్వా తు సా భవేదభిసారికా॥ ౫౪
అస్యాస్సంతాపచింతాద్యా విక్రియాస్స్యుర్యథోచితం।

తా॥ మదనానలసంతప్తయై తనస్థలమునకు నాయకుని వచ్చునట్లు చేయుచున్నదిగాని

తానేనాయకునిస్థలమునకుఁబోవుచున్నదిగాని, అభిసారికయనఁబడును. దీనివ్యాపార
ములు సంతాపపడుట చింతమొదలైనవియనాయాసముమొదలినవియు నగుచుండును.

శ్లో॥ ఏతాసాంనాయికానాంతు త్రైవిధ్యంపరికీర్తితం।
ఉత్తమామధ్యమాచైవాప్యధమేతిప్రభేదతః॥౧౫॥

తా॥ముందుచెప్పిన ౧౬భేదములుగలనాయికలు- ఉత్తమ, మధ్యమ, అధమ యను భేదములచేత మూఁడువిధములుగలవారగుదురు ... ...

ఉత్తమాలక్షణం.

శ్లో॥ విదధత్యప్రియంపత్యౌ ప్రియమాచరతిస్వయం।
వల్లభేసాపరాధేపి తూష్ణీంతిష్ఠతిసోత్తమా॥౧౬॥

తా। నాయకుడు అహితముజేయుచుండఁగాఁదానతనికిఁ బ్రియముగానే పెనగుచున్నదో, అపరాధియగువల్లభునిచూచియే పెడరకయున్నదో, ఆమెఉత్తమనాయిక.

మధ్యమనాయికాలక్షణం

శ్లో॥ పుంసిస్వయంకామయతి కామయేద్యాపతింవధూః। సక్రోధక్రుధ్యతిముహుః సూనృతేసత్యవాదినీ॥౧౭॥ సాపరాధేపతౌస్త్రీస్యాత్ స్నిగ్ధస్నిహ్యతివల్లభే।ఏవమాదిగుణోపేతా మధ్యమాసాప్రకీర్తితా॥ ౧౮

తా॥ నాయకుడు ఇచ్ఛించినతానిచ్ఛించుట, అతఁడుకోపించుకొనినతానుకోపించుట, అతఁడునిజముపలికినతానునిజముపలుకుట, అతఁడపరాధముచేసినతానపరాధముఁ జేయుట, అతఁడుస్నేహించినతానుస్నేహించుట, ఈరీతిగుణములుగలది మధ్యమనాయికయనబడును.

అధమనాయికాలక్షణం

శ్లో॥అకస్మాత్కుప్యతిరుషం ప్రార్థితాపినముంచతి। సురూపంవావిరూపం వా గుణవంతమథాగుణం॥౧౯॥స్థవిరంతరుణంవాపి యావాకామయతేద్రుతం।ఈర్ష్యాకోపవిషాదేషు నియతాసాధమామతా॥ ౨౦

తా ॥ ఏనాయికఅకారణముగఁగోపించుచున్నదో, ప్రార్థించినను కోపమును విడువదో. చక్కనివాఁడైనను అరూపుఁడైనను గుణవంతుఁడైనను అగుణవంతుఁడైనను ముసలివాఁడైనను తరుణుఁడైనను ఎట్లున్నను నాయకుని నిచ్ఛించుచున్నదో, ఈర్ష్య కోపము వ్యసనము వీనినిగలదిగనున్నదో, యదియధమనాయికయనబడును.

నాయికాసంఖ్యాప్రకరణం

శ్లో॥స్వీయాత్రయోదశవిధా ద్వివిధాచపరాంగనా। వేశ్యైవంషోడశైతా శ్చావస్థాభిరష్టభిః॥౨౧॥ ప్రత్యేకమష్టధాతాసా ముత్తమాదిప్రభేదతః। త్రైవిధ్యమేవంసచతు రశీతిత్రిశతంభవేత్ ॥ ౨౨

తా॥ స్వీయ ౧౩విధములు గలదియు,పరకీయ౨విధములు గలదియు, సామాన్య౧విధముగలదియునగును ఈ౧౬విధములుగల నాయికలు ప్రత్యేకముగా ఎనిమిదియవస్థ

[illegible]లుగలుగుటచే నానాయికావిశేషములుగలవారగుదురు వీరలు మరల ప్రోషితభే
దములు మానసిక భేదములుగలవారగుదురు ... ... *

అథ దూత్యో నిరూప్యంతే

శ్లో॥ దాసీ వాసీ సఖీ చేటీ ధాత్రేయీ ప్రాతివేశినీ ।
లింగినీ శిల్పినీ త్వాద్యా స్వయం దూతీ చ కీర్తితా॥ ౬౩

తా॥ ఈనాయికలకు సహాయపడువారు దాసి సఖి చేటి ధాత్రేయి ప్రాతివే
శినీ మొదలగువారు ... . *

అథ శృంగారనాయకా నిరూప్యంతే

శ్లో॥ పతిశ్చోపపతిశ్చైవ వైశికశ్చేతి తే త్రిధా ।
స్వీయాపరకీయాసామాన్యానాయికానాం నాయకాః క్రమాత్॥ ౬౪

తా॥ పతి, ఉపపతి, వైశికుడు, అనువీరు- స్వీయా, పరకీయా, సామాన్యలకు నాయ
కులని చెప్పబడుదురు

పతిలక్షణం

శ్లో॥ వేదశాస్త్రానుసారేణ పాణిగ్రాహో యః స్త్రియః ।
స పతిరిత్యుక్తః విద్వద్భిరిహ శాస్త్రతః॥ ౬౫॥

తా॥ ఏపురుషుడు వేదశాస్త్రోక్తముగ ఏస్త్రీని పాణిగ్రహణము చేసికొనుచున్నాడో ఆ
పురుషుడా స్త్రీకి పతియని విద్వాంసులు శాస్త్రమందు చెప్పియున్నారు. *

ఉపపతిలక్షణం

శ్లో॥ ప్రలోభ్యాన్యస్త్రియం యస్తు ఉపాయైర్వివిధైరపి ।
స తూపపతిరిత్యుక్తః విద్వద్భిరిహ శాస్త్రతః॥ ౬౬

తా॥ అన్యవనితను వివిధోపాయములచే నాసక్తురాలిని అనుభవించునతడు ఉపపతియ
నబడును.

వైశికలక్షణం

శ్లో॥ వేశ్యోపభోగసంభోగ సమాసాదితగౌరవః ।
విత్తవ్యయీ విలాసీ చ వైశికః పరికీర్తితః॥ ౬౭

తా॥ ఎవడు వేశ్యోపభోగములచే పొందబడిన గౌరవముగలవాడును, అర్థవ్యయము
చేయువాడును విలాసముగలవాడునై యుండునో వాడు వైశికుడని చెప్పబడును. *

చతుర్విధశృంగారనాయకలక్షణం

శ్లో॥ పతిశ్శృంగారవిషయా శ్చత్వారస్సన్తి నాయకాః ।
అనుకూలో దక్షిణశ్చ ధృష్టశ్శఠ ఇతి స్మృతాః॥ ౬౮

తా॥ శృంగారవిషయమైన ఈనాయకులు అనుకూలుడు, దక్షిణుడు, ధృష్టుడు, శ
ఠుడు, అని వేర్వేఱుగ నలుగురగుదురు *

అనుకూలనాయకలక్షణం

శ్లో॥ ఏకాయత్తోనుకూలస్స్యాత్ సదా తామనురంజయన్ ।
అన్యస్త్రీసంగనాదిభ్యో నిస్పృహో [illegible]॥ ౬౯

[illegible]రసప్రకారము

తా॥ [illegible] బహుపరాక్రమయుక్త [illegible] యున్నవాడు, స్వస్త్రీయందే [illegible] యుండువాడు అనుకూలుడనబడును ...

దక్షిణనాయకలక్షణం

శ్లో॥ [illegible] నానాసు [illegible] నిరంతరః।
సమప్రేమప్రవృత్తిర్యః స దక్షిణ [illegible] ॥౭౦

తా॥ తన్నాశ్రయించిన అనేకస్త్రీలయందు సమానమైన ప్రేమగలవాడు దక్షిణనాయకుడనబడును

ధృష్టనాయకలక్షణం

శ్లో॥ [illegible] ప్యాగాంసి [illegible] తో [illegible]।
[illegible] ప్రకాశమానసమాఖ్యాత [illegible]॥౭౧

తా॥ ఎవడు [illegible] నాయిక [illegible] తొలగింపబడినను, నాయికనే [illegible] అనుసరించునో, వాడు ధృష్టుడనబడును ... ...

శఠనాయకలక్షణం

శ్లో॥ ప్రియాయామనురక్తాయాం గూఢవిప్రియకృచ్ఛఠః।
[illegible] శాస్త్రవిశారదైః॥ ౭౨

తా॥ అనురాగముగల ప్రియకు [illegible] చేయువాడు శఠుడనబడును

విశేషాంసహాయాన్నిరూప్యంతే.

శ్లో॥ పీఠమర్దో విటశ్చేటః విదూషక ఇతిస్మృతాః।
చత్వారః కామతంత్రజ్ఞా విశేషాంసహాయకాః॥ ౭౩

తా॥ ముందుచెప్పినశృంగారనాయకులకు సహాయులగువారు పీఠమర్దుడనియు, విటుడనియు, చేటుడనియు, విదూషకుడనియు, నలుగురుగులుగుదురు.

పీఠమర్దాదిలక్షణం

శ్లో॥ కించిదూనః పీఠమర్దః విటవిద్యో [illegible]।
సంధానచతురశ్చేటః హాస్యప్రాయో విదూషకః॥ ౭౪॥

తా॥ నాయకునికికొంచెముతక్కువగానుండువాడు పీఠమర్దుడు కామశాస్త్రప్రవీణుడైయుండువాడు విటుడు. నాయికానాయకులకు సంధిచేయువాడు చేటుడు హాస్యప్రధానుడైయుండువాడు విదూషకుడు. ...

[illegible] ఉద్దీపనవిభావో నిరూప్యతే

శ్లో॥ ఉద్దీపనాశ్చతుర్ధాస్యు [illegible]।
గుణాశ్చేష్టాలంకృతయ స్తటస్థాశ్చేతి భేదతః॥ ౭౫

తా॥ ఆలంబనవిభావమునాశ్రయించియుండు గుణములు చేష్టలు అలంకృతులు [illegible]ను, తటస్థములును, [illegible] గుణ [illegible] నగును

అథ గుణప్రకరణమ్

ఆలంబనగుణాయథా

శ్లో॥ యౌవనం రూపలావణ్య సౌందర్యాణ్యభిరూపతా।
మార్దవం సౌకుమార్యం చేత్యాలంబనగతా గుణాః॥౭౬

తా॥ యౌవనము, రూపము, లావణ్యము, సౌందర్యము, అభిరూపత్వము, మార్దవము, సౌకుమార్యము, ఇవి ఆలంబనగుణములు. .. *

యౌవనం నిరూప్యతే.

శ్లో॥ సర్వాసామపి నారీణాం యౌవనం త్రివిధం మతం।
ప్రతియౌవనమేతాసాం చేష్టితాని పృథక్ పృథక్॥౭౭

తా॥ సమస్తస్త్రీలకును యౌవనము మూడు తెఱగులౌను. ఆయా యౌవనముల చేష్టలు వేర్వేరుగ నుండును. ప్రథమయౌవనలక్షణం.

శ్లో॥ ఈషచ్చపలనేత్రాంతం స్మరస్మేరముఖాంబుజం। సగర్వజరజోగంధమనభ్రస్తనకాధరం॥౭౮॥ లావణ్యోచ్ఛేదరమ్యాంగం విలసద్భావసౌరభం। ఉన్మీలితాంకురకుచం అస్ఫుటాంగికసంధికం॥౭౯॥ ప్రథమం యౌవనం తత్ర వర్తమానా మృగేక్షణా। అపేక్షతే మృదుస్పర్శం సహతే నోచ్చతాం రతేః॥౮౦॥ సఖీకేళిరతా స్వాంగసంస్కారకలితాదరా। నకోపహర్షౌ భజతే సపత్నీదర్శనాదిషు॥౮౧॥ నాతిలజ్జావతీ కాంతసంభోగే కింతు శఙ్కతే। ... ... *

తా॥ కించిచ్చపలములైన కడకండ్లను గలదిగాను, మన్మథుని చేతి కాసము నొందినముఖపంకజము గలదిగాను, గర్వము వలన గలిగిన రజోగంధముతో గూడినదిగాను, నిండు ఎఱుపులేని పెదవులు గలదిగాను, లావణ్యము యొక్క ప్రకాశమువలన మనోహరమైన దేహము గలదిగాను, వెలయుచుండు భావసౌరభము గలదిగాను, వృద్ధిబొందు మొలకచన్నులు గలదిగాను, చక్కగా నేర్పడని అంగముల సంధులు గలదిగాను నుండునది ప్రథమయౌవనమనబడును. ఈ యౌవనము గల నాయిక మృదుస్పర్శము నపేక్షించును ఉచ్చరతిని సహింపదు సఖులతో నాడుటయందు ప్రియము. తన్ను తానలంకరించుకొనుటయందు ప్రియము సవతిని జూచుట మొదలైన కార్యములందు కోపసంతోషములు లేనిదిగానుండుట, ప్రియునియందు అధికము సిగ్గులేకుండుట, రతియందు భయము, ఈ గుణములు కలిగియుండును. .. .. *

ద్వితీయయౌవనలక్షణం

శ్లో॥ స్తనౌ పీనౌ తనుర్మధ్యః పాదే పాణౌ చ రక్తిమా॥౮౨॥ ఊరూ కరికరాకారౌ అంగం వ్యక్తాంగసంధికం। నితంబో విపులో నాభిర్గభీరా జఘనం ఘనం॥౮౩॥ వ్యక్తరోమావలిః స్నిగ్ధమంగప్రత్యంగసౌష్ఠవం। ద్వితీయం యౌవనం తత్ర వర్తమానా సులోచనా॥౮౪॥ సఖీషు స్వాశయజ్ఞాసు స్నిగ్ధా ప్రాయేణ భామినీ। న ప్రసీదత్యనునయైః సపత్నీష్వక్ష

సాయిస్॥ [illegible] నాయకావాప్నోతి [illegible]
చేష్టితాని [illegible] ।

తా॥ గొప్పవస్త్రములను నవ్యమైనవనుగాను, [illegible] దండము వంటి తొడలును, [illegible] గంభీరమైననాభియు, ఘనమయిన [illegible] ను, అంగప్రత్యంగములు [illegible] ఈయౌవనముగలనాయిక తనమనోభావమును తెలిసినసఖులు [illegible] గాను సమాధానపుమాటలచేత [illegible] నదిగాను [illegible] అపరాధములను [illegible] ప్రియకాము [illegible] వగాను [illegible] మితగా [illegible] నదిగానున [illegible]

తృతీయయౌవనము

శ్లో॥ అస్నిగ్ధతానయనయో ర్గండయో ర్మ్లానతాంతతా । [illegible]
స్పర్శో౽ప్యంగానాం శ్లథతా మనాక్॥ [illegible] అథ [illegible] తృతీయే
యౌవనే భవేత్। తత్రశ్రీ [illegible] యంచెష్టా రతి [illegible]
శ్లథస్య [illegible] తదాకర్షణ [illegible] సపత్ని
ష్వప్యమత్సర॥

తా॥ నేత్రములయందు తేటమాసినదియు, చెక్కిళ్లయందు వాడినదియు, దేహకాంతి యతప్పినదిగాను, కఠినమైనస్పర్శము గలదిగాను, కొంచెముదేహపటుత్వము తప్పినది గాను, పెదవులమెఱుపుమీఱినదిగాను, ఉండునదితృతీయయౌవనమనబడును, ఈయౌ వనముగలనాయిక వ్యాపారములు, రతితంత్రములయందు విశేషచాతుర్యము, నాయ కునివిడవకయుండుట, నాయకునిస్వాధీనపఱచుకొను పాండిత్యము, నాయకాపరాధ ములయందు అసూయలేకయుండుట, సవతులయందుమాత్సర్యములేక యుండుట మొద లయినవి.

శ్లో॥ తత్రశ్శృంగారయోగ్యత్వం రసాస్వాదనకారణం।
ఆద్యద్వితీయయోరేవ నతృతీయస్యవర్ణ్యతే॥

తా॥ ఈమూడువిధములయౌవనములయందును మొదటిరెండుయౌవనములే రస ముచేసంతోషపఱుచుటకు కారణమైనశృంగారయోగ్యత కలది. మూడవయౌవన మునకు ఈయోగ్యతలేదు॥ రూపలక్షణం.

శ్లో॥ అంగాన్యభూషితాన్యేవ ప్రక్షేపాద్యైర్విభూషణైః।
యేనభూషితవద్భాతి [illegible]॥

తా॥ అంగములు [illegible] నభూషణనములు [illegible] చేతనే అలంకరించబడినట్లు దే నిచేతశోభించునోయదిరూపమనబడును

[illegible]

[illegible] లక్షణం

[illegible]

[illegible]

తా॥ [illegible] చెప్పబడును.

[illegible] లక్షణం

శ్లో॥ [illegible] సన్నివేశో యథోచితం ।

[illegible] ॥

తా॥ [illegible] యథోచితసన్నివేశము [illegible] మనను ... ...

అభిరూప్యలక్షణం

శ్లో॥ [illegible]

[illegible] ॥

తా॥ [illegible] రూప్య [illegible] మనను ... ...

మార్దవలక్షణం.

శ్లో॥ స్పృష్టం యత్రాంగ [illegible] సంహితత్ ।

తా॥ దేహమును అంటినంతనే [illegible] బడినిదానివలెనుండునది మార్దవమనబడును.

సౌకుమార్యలక్షణం.

శ్లో॥ [illegible] ॥

[illegible] ।

తా॥ [illegible] స్పర్శమును సహింపమి సౌకుమార్యము. ఆ సౌకుమార్యము ఉత్తమ-మధ్యమ-అధమ-భేదములవలన ముత్తెఱగులౌను.

ఉత్తమసౌకుమార్యలక్షణం.

శ్లో॥ [illegible] పుష్పాదిసంస్పర్శాన్న సహాంగం యేన తదుత్తమం॥ [illegible]

తా॥ ఏ గుణముచేత అంగము పుష్పముల స్పర్శమును గూడ నోర్వదో యది ఉత్తమ సౌకుమార్యము ... ...

మధ్యమ సౌకుమార్యలక్షణం.

శ్లో॥ న సహేత కరస్పర్శం యేనాంగం మధ్యమం హితత్ ।

తా॥ ఏ గుణముచేత అంగము కరస్పర్శమును సహింపదో యది మధ్యమ సౌకుమార్యము

అధమ సౌకుమార్యలక్షణం

శ్లో॥ [illegible]

[illegible]

తా॥ [illegible]
[illegible]వ్యము చేష్టా [illegible]

శ్లో॥ [illegible]

తా॥ [illegible]

అలం[illegible]

శ్లో॥ [illegible]

తా॥ [illegible] వస్త్రము, భూషణములు [illegible]
ము చేసలు డెంగులాను [illegible] తటస్థానుభా

శ్లో॥ తటస్థాశ్చంద్రికా ధారా [illegible] చంద్రోదయ [illegible] కోకిల [illegible]
[illegible]
ధారవా। ప్రాసాదో [illegible]
మాహార్యం [illegible] ముపభోగోపయోగి స।

తా॥ చంద్రికాధారములైన [illegible] చంద్రోదయము [illegible] కోకిలలు
నిండియుండురసాలవృక్షము, మంద[illegible] భ్రమరములు, [illegible]
ము, దీర్ఘికలు, మేఘనాదము, ప్రాసాద[illegible]ము, [illegible]ము, [illegible]లు, [illegible]
లు మొదలైనవి ఉపభోగోపయోగవస్తువులు తటస్థాననుభావ [illegible]
నూహించుకోవలసినది. అథ అనుభావ లక్షణం

శ్లో॥ భావం మనోగతం సాక్షాత్ స్వహేతుం వ్యంజయంతి యే। [illegible]
తేనుభావా ఇతి ఖ్యాతా భ్రూవిక్షేపస్మితాదయః।
తే చతుర్ధా చిత్తగాత్ర వాగ్బుద్ధ్యారంభసంభవాః॥ [illegible]

తా॥ స్వహేతువైన మనోగతాభిప్రాయమును ప్రత్యక్షముగా తెలియజేయు [illegible]
వియనుభావములు ఇవి చిత్తజానుభావములు, గాత్రజానుభావములు, వాగారంభా
నుభావములు, బుద్ధ్యారంభానుభావములు. అనినాలుగు [illegible]

చిత్తజానుభావాస్స్యంతె

శ్లో॥ తత్ర చ భావో హావో హేలా శోభా చ కాంతిర్దీప్తిశ్చ।
ప్రాగల్భ్యం మాధుర్యం ధైర్యౌదార్యే చ చిత్తజా భావాః [illegible]

తా॥ అసలు డెంగులలనుభావములయందు భావము, హావము [illegible], శోభ, కాం
తి, దీప్తి, ప్రాగల్భ్యము, మాధుర్యము, ధైర్యము, ఔదార్యము, ఇవి చిత్తజానుభావము
లనబడును. భావలక్షణం.

శ్లో॥ నిర్వికారస్య చిత్తస్య భావస్స్యాదాద్యవిక్రియా।
గ్రీవారేచకసంయుక్తో భ్రూనేత్రాదివిలాసకృ[illegible]

తా॥ వికారములేని మనసు [illegible] భావమనబడును, అది గ్రీవా [illegible]
క్తమై భ్రూనేత్రాదు[illegible] విలాసము [illegible]

హావలక్షణం

శ్లో॥ భావ ఈషన్నేత్రికాశో యః సహావ ఇతికథ్యతే।

తా॥ ఆభావమునే నేత్రాదులవలన ఇంచుక ప్రకాశింపబడెనేని యది హావమనబడును

హేలాలక్షణం

శ్లో॥ భావవిశేషవద్వేలా లలితాభినయాత్మికా॥౧౦౫

తా॥ ఆభావమే లలితాభినయమై స్ఫుటమగునప్పుడు హేలయనబడును.

శోభాలక్షణం

శ్లో॥ సాశోభారూపభోగాద్యైర్యత్స్యాదంగవిభూషణం।

తా॥ రూపభోగాదులచే దేహమునలంకరించుకొనుట శోభయనబడును.

కాంతిలక్షణం

శ్లో॥ శోభైవకాంతిరాఖ్యాతా మన్మథాప్యాయనోజ్జ్వలా॥౧౦౬

తా॥ ఆశోభయే మన్మథవిషయతృప్తిజేయుటయందు ప్రకాశించెనేనియది కాంతి యనబడును.

దీప్తిలక్షణం

శ్లో॥ కాంతిరేవవయోభోగ దేశకాలగుణాదిభిః।
ఉద్దీపితాతివిస్తారం యాతాచేద్దీప్తిరుచ్యతే॥౧౦౭

తా॥ ఆకాంతియేవయోభోగదేశకాలగుణాదులచే మిక్కిలి యధికమాయెనేనియది దీప్తియనబడును

ప్రాగల్భ్యలక్షణం.

శ్లో॥ నిశ్శంకత్వంప్రయోగేషు ప్రాగల్భ్యంపరికీర్తితం।

తా॥ ప్రయోగములయందునిశ్శంకవృత్తిప్రాగల్భ్యమనబడును.

మాధుర్యలక్షణం

శ్లో॥ మాధుర్యంనామచేష్టానాంసర్వావస్థాసుమార్దవం॥౧౦౮

తా॥ సర్వావస్థలయందును వ్యాపారములయొక్కమృదుత్వమేమాధుర్యమనబడును.

ధైర్యలక్షణం

శ్లో॥ స్థిరాచిత్తోన్నతిర్యాతు తద్ధైర్యమితిసంజ్ఞితం।

తా॥ దృఢమైనచిత్తవృత్తిధైర్యమనబడును. ... ...

ఔదార్యలక్షణం

శ్లో॥ ఔదార్యంవినయంప్రాహుఃసర్వావస్థానుగంబుధాః॥౧౦౯

తా॥ సర్వావస్థలయందునుసరించినవినయమునుఔదార్యమనిచెప్పుదురు.

అథ గాత్రజానుదావానిరూప్యంతే

శ్లో॥ లీలావిలాసోవిచ్ఛిత్తిఃవిభ్రమఃకిలకించితం।
మోట్టాయితంకుట్టమితం బిబ్బోకంలలితంతథా॥౧౧౦
విహృతంచేతివిజ్ఞేయాః స్త్రీణాంతుదశగాత్రజాః।

తా॥ లీల, విలాసము, విచ్ఛిత్తి, విభ్రమము, కిలికించితము, మోట్టాయితము, కుట్టమితము, బిబ్బోకము, లలితము, విహృతము, ఈపదియు స్త్రీ [illegible] నఁ బడును

లీలాలక్షణం.

శ్లో॥ ప్రియానుసరణంయత్తు మధురాలాపపూర్వకైః॥౧౧౧
చేష్టితైర్యత్తథిత్యాహి సాలీలేత్యభిధీయతే।

తా॥ మధురాలాపము మొదలైనచేష్టలచే నాయకుని ననుసరించుట లీలయనఁబడును.

విలాసలక్షణం

శ్లో॥ ప్రియసంప్రాప్తిసమయే భ్రూనేత్రాననకర్మభిః।౧౧౨
తాత్కాలికో విశేషోయః సవిలాసఃప్రకీర్తితః।

తా॥ నాయకుఁడువచ్చెడిసమయమందు కనుబొమలును కన్నులును మొగమును మొదలగువానిచేష్ట లుగలుగువిశేషమెద్దో,యదివిలాసమనఁబడును. ... ... *

విచ్ఛిత్తిలక్షణం.

శ్లో॥ఆకల్పకల్పనాకల్పావిచ్ఛిత్తిరతికాంతికృత్॥౧౧౩

తా॥అలంకారవిన్యాసములకుసమానమైపెరయుచునుండునదివిచ్ఛిత్తియనఁబడును.

విభ్రమలక్షణం.

శ్లో॥ప్రియాగమనవేళాయాం మదనావేశసంభ్రమాత్।
విభ్రమోగంధహారాది భూషాస్థానవిపర్యయః॥౧౧౪

తా॥ప్రియుడువచ్చెడిసమయమందుమన్మథావేశసంభ్రమముచే గంధమును హారమును మొదలైనభూషణస్థానవిపర్యయమువిభ్రమమనఁబడును. ... *

కిలికించితలక్షణం.

శ్లో॥శోకరోషాశ్రుహర్షాదెస్సంకరఃకిలికించితం

తా॥ శోకమును రోషమును కన్నీరును సంతోషమును వీనికూడిక కిలికించితమనఁబడును. *

మోట్టాయితలక్షణం.

శ్లో॥ స్వాభిలాషప్రకటనం మోట్టాయితమిరీతం॥౧౧౫

తా॥తనకోరికనుబయలుపఱచుట మోట్టాయితమనఁబడును. ... *

కుట్టమితలక్షణం.

శ్లో॥కేశాధరాదిగ్రహణే మోదమానాపిమానసే।
దుఃఖితేనబహిఃకుప్యే ద్యత్రకుట్టమితంతు తత్॥౧౧౬

తా॥ రతికాలమునందువిద కొప్పుఅధరము మొదలైన వానియొక్క గ్రహణమందుమ నసులోసంతోషముగలదై యుండినను బయటికి దుఃఖితురాలువలె నేకోపించుట కుట్టమితమనఁబడును.

బిబ్బోకలక్షణం

శ్లో॥ ఇష్టేప్యనాదరోగర్వాత్ మనాక్‌బిబ్బోకఇష్యతే।

తా॥ గర్వముచేతఁ బ్రియవస్తువందుకొంచెముఅనాదరణము బిబ్బోకమనఁబడును.

లలితలక్షణం

శ్లో॥ విన్యాసభంగిరంగానాం భ్రూవిలాససమనోహరాః ॥౧౧౭
సుకుమారా భవేద్యత్ర లలితం తదుదీరితం।

తా॥ అంగవిన్యాసభేదములు, మనోహరభ్రూవిలాసములు, సుకుమారము లై యుండిన అది లలితమనఁబడును. ... ... •

విహృతలక్షణం.

శ్లో॥ ఈర్ష్యయా మానలజ్జాభ్యాం మదత్తం యోగ్యముత్తరం ॥౧౧౮
క్రియయా వ్యజ్యతే యత్ర విహృతం తదుదీరితం।

తా॥ ఈర్ష్యచేతగాని, కోపముచేతగాని, సిగ్గుచేతగాని, తగుపాటియుత్తరమియ్యక క్రియలచే తెలుపఁబడెనేని అది విహృతమనఁబడును ... •

వాగారంభానుభావా నిరూప్యంతే.

శ్లో॥ ఆలాపశ్చ విలాపశ్చ సల్లాపశ్చ ప్రలాపకః ॥౧౧౯॥ అనులాపోపలాపశ్చ సందేశశ్చాతిదేశకః। నిర్దేశశ్చాపదేశశ్చ వ్యపదేశోపదేశకౌ ॥౧౨౦
ఏవం ద్వాదశధా ప్రోక్తా వాగారంభా విచక్షణైః॥ ... •

తా॥ ఆలాపము, విలాపము, సల్లాపము, ప్రలాపము, అనులాపము, అపలాపము, సందేశము, అతిదేశకము, నిర్దేశము, అపదేశము, వ్యపదేశము, ఉపదేశము, ఈపండ్రెండును వాగారంభానుభావములనఁబడును. ... •

ఆలాపవిలాపలక్షణె.

శ్లో॥ తత్రాలాపః ప్రియోక్తిస్స్యా ద్విలాపో దుఃఖజం వచః ॥౧౨౧

తా॥ అందు సంతోషపుమాట ఆలాపమౌను. దుఃఖముచే గలుగుపలుకు విలాపమౌను.

సల్లాపలక్షణం.

శ్లో॥ ఉక్తిప్రత్యుక్తిమద్వాక్యం సల్లాపః పరికీర్తితః।

తా॥ ఉక్తిప్రత్యుక్తిగలమాట సల్లాపమనఁబడును. ... •

ప్రలాపానులాపలక్షణె.

శ్లో॥ వ్యర్థాలాపః ప్రలాపస్స్యా దనులాపో ముహుర్వచః ॥౧౨౨

తా॥ ఉపయోగములేనిమాట ప్రలాపమనఁబడును. చెప్పినమాటలనే చెప్పుట అనులాపమనఁబడును.

అపలాపలక్షణం.

శ్లో॥ అపలాపస్తు పూర్వోక్తస్యాన్యథా యోజనం భవేత్।

తా॥ మొదట చెప్పినమాటను వేఱువిధముగా త్రిప్పుట అపలాపమౌను. •

సందేశలక్షణం.

శ్లో॥ సందేశస్తు ప్రోషితస్య స్వవార్తాప్రేషణం భవేత్ ॥౧౨౩

తా॥ ఊరికిపోయియుండు నాయకునికి తనసంగతులను సుఖదుఃఖములను తెలుపుట సందేశమనఁబడును. ... ... •

అతిదేశలక్షణం

శ్లో॥ సోఽతిదేశో మదుక్తాని తదుక్తానీతి యద్వచః॥

తా॥ నేను చెప్పినమాటలే అతడు చెప్పినమాటలనుట అతిదేశమనఁబడును.

నిర్దేశలక్షణం.

శ్లో॥ నిర్దేశస్తు భవేత్సోఽయ మహమిత్యాదిభాషణం॥ ౧౭౪

తా॥ వాడు, వీడు, వాడు, నేను, మొదలైన పలుకులు నిర్దేశమనఁబడును.

అపదేశలక్షణం.

శ్లో॥ అన్యార్థకథనం యత్ర సోఽపదేశ ఇతీరితః॥

తా॥ అర్థాంతరమును తెలియఁజేయు పలుకు అపదేశమనఁబడును.

ఉపదేశలక్షణం.

శ్లో॥ యచ్ఛిష్యార్థం తు వచన ముపదేశస్స ఉచ్యతే॥ ౧౭౫

తా॥ శిష్యులకొఱకు ఆచార్యులచే జెప్పఁబడు పలుకు ఉపదేశమనఁబడును.

వ్యపదేశలక్షణం.

శ్లో॥ వ్యాజేనాత్మాభిలాషోక్తి ర్యాసా స్యాద్వ్యపదేశకః॥

తా॥ ఇతరవ్యాజమున తనకోరికను దెలుపుట వ్యపదేశమనఁబడును

అథబుద్ధ్యారంభానుభావాన్నిరూప్యంతే

శ్లో॥ బుద్ధ్యారంభా స్తథా ప్రోక్తా రీతివృత్తిప్రవృత్తయః॥ ౧౭౬

తా॥ ఈబుద్ధ్యారంభానుభావములు రీతియనియు, వృత్తియనియు, ప్రవృత్తియని
యు, ముత్తెఱంగులగును.　…　…

శ్లో॥ ప్రబంధాదిషు తే జ్ఞేయా భావశాస్త్రవిచక్షణైః॥

తా॥ ఇవి ప్రబంధము మొదలైనవానియందు భావశాస్త్రజ్ఞులచే ఎఱుఁగఁదగినవి.

అథసాత్త్వికభావాన్నిరూప్యంతే.

శ్లో॥ అన్యేషాం సుఖదుఃఖాది భావేషు కృతభావనం॥ ౧౭౭॥ ఆనుకూల్యేన య
చ్చిత్తం భావకానాం ప్రవర్తతే। తత్సత్త్వమితి విజ్ఞేయం ప్రాజ్ఞైస్తత్సో
ద్భవానిమాః॥ ౧౭౮॥ సాత్త్వికా ఇతి జానంతి భరతాద్యా మహర్షయః॥
తే స్తంభస్వేదరోమాంచ స్వరభేదాశ్చ వేపథుః॥ ౧౭౯॥ వైవర్ణ్యమ
శ్రుప్రళయ ఇత్యష్టౌ సాత్త్వికా మతాః॥　…

తా॥ ఇతరులయొక్క సుఖదుఃఖములు మొదలైన భావములయందు ఆనుకూల్యము
తో కృతభావనలై యేమనసు ప్రవర్తించుచున్నదో యది సత్త్వమనబడును అందునుండి క
లుగుభావములు సాత్త్వికములౌను. అవి స్తంభమనియు, రోమాంచమనియు, స్వరభేదమని
యు, వేపథువనియు, వైవర్ణ్యమనియు, అశ్రువనియు, ప్రళయమనియు, ఈయెనిమిది
సాత్త్వికభావములనబడును.　…　…

స్తంభలక్షణం.

శ్లో॥ స్తంభోహర్షభయామర్ష విషాదాద్భుతసంభవః॥౧౩౦

అనుభావోభవేదత్ర నిష్క్రియాంగత్వమేవహి।

తా॥ స్తంభమను సాత్త్వికభావము సంతోషము, భయము, కోపము, విషాదము, అద్భుతము, వీనిచేఁ గలుగును. నిష్క్రియాంగత్వము. ... ...

స్వేదలక్షణం

శ్లో॥ నిదాఘహర్ష వ్యాయామ శ్రమక్రోధభయాదిభిః॥౧౩౧

స్వేదస్సంజాయతే తత్ర త్వనుభావా భవంత్యమీ।

స్వేదాపనయవాతేచ్ఛా వ్యజనగ్రహణాదయః॥౧౩౨

తా॥ ఎండ, సంతోషము, వ్యాయామము, శ్రమము, క్రోధము భయము, మొదలైనవానిచేత స్వేదము అనఁగా చెమటకలుగును. అప్పుడు చెమటను తుడుచుకొనుట, గాలిని ఇచ్ఛించుట, వ్యజనగ్రహణము మొదలైన అనుభావములు గలుగును.

రోమాంచలక్షణం.

శ్లో॥ రోమాంచో విస్మయోత్సాహ హర్షాద్యైస్తత్రవిక్రియాః॥

రోమోద్గమాద్యాః కథితా విక్రియాస్తత్రకోవిదైః॥౧౩౩

తా॥ ఆశ్చర్యము, ఉత్సాహము, సంతోషము, మొదలైనవానిచేత రోమాంచము కలుగును. అందు గగుర్పాటు చెందుట మొదలయినవికారములు కలుగును.

స్వరభేదలక్షణం.

శ్లో॥ స్వరభేదస్సుఖాద్యైస్స్యా త్తత్ర స్యుర్గద్గదాదయః॥

తా॥ సుఖాదులచే స్వరభేదము గలుగును. ఇందు డగ్గుత్తిక మొదలైనవి గలుగును.

వేపథులక్షణం

శ్లో॥ వేపథుర్హర్షసంత్రాస జ్వరక్రోధాదిభిర్భవేత్॥౧౩౪

అత్రానుభావాః స్మరణ గాత్రకంపాదయోమతాః।

తా॥ సంతోషము, బెదరించుట, జ్వరము, కోపము, మొదలైనవానిచే వేపథువు గలుగును. ఇందు స్మరించుట, దేహము వణకుట, మొదలైనవి గలుగును.

వైవర్ణ్యలక్షణం.

శ్లో॥ విషాదమదరోషాద్యై ర్వైవర్ణ్యముపజాయతే॥౧౩౫

ముఖవర్ణపరావృత్తిః కార్శ్యాద్యాస్తత్రవిక్రియాః॥

తా॥ విషాదము, ఇతరులయందుగల రోషము, మొదలైనవానిచే వైవర్ణ్యము గలుగును. ఇందు ముఖతేజస్సు మారుట, చిక్కిపోవుట, మొదలైనవి గలుగును.

అశ్రులక్షణం.

శ్లో॥ విషాదరోషసంతోష ధూమాద్యై రశ్రువిక్రియాః॥౧౩౬

బాష్పబిందుపరిక్షేప నేత్రసమ్మార్జనాదయః।

తా॥ వ్యసనము కోపము సంతోషము, భయము, మొదలైనవానిచే అశ్రుపూతము
ను ఇందు కన్నీరు విడిలించుట, కన్నులను తుడుచుకొనుట, మొదలయినవి కలుగును

ప్రళయలక్షణం.

శ్లో॥ ప్రళయస్సుఖదుఃఖాద్యైశ్చేతస్సర్వవిసంజ్ఞతా॥౧౩౭

తా॥ ప్రళయమనగా సుఖదుఃఖాదులచే గలుగు ప్రజ్ఞాభంగము.

శ్లో॥ ఏతేషాం సత్వమూలత్వాత్ భావానాం సాత్వికప్రథా।
అనుభావాశ్చ కథితాః భావసంసూచనాదయః॥౧౩౮
ఏవం ద్వైవిధ్యమేతేషాం తస్మిత్ భావకోవిదైః॥

తా॥ సత్వమూలములైనవి గనుక వీనికి సాత్వికభావములని పేరు. భావసంసూచనాధము
లు అనుభావములనబడును ఇట్లు అనుభావములు రెండువిధములుగ నెరయబడును.

శ్లో॥ విభావా అనుభావాశ్చ తేభవంతి పరస్పరం॥౧౩౯
కార్యకారణభావాశ్చ జ్ఞేయా భావవిశారదైః।

తా॥ విభావానుభావములు ఒకటికొకటి కార్యకారణభావములుగాను భావజ్ఞులచే నె
రుగదగినవి. ... ...

ఇత్యనుభావాస్సమాప్తాః.

అథవ్యభిచారిభావానిరూప్యంతే.

శ్లో॥ వ్యభిఇత్యుపసర్గౌద్వౌ విశేషాభిముఖత్వయోః॥ ౧౪౦
విశేషేణాభిముఖ్యేన చరంతి స్థాయినం ప్రతి।
వాగంగసత్వయుక్తాయే జ్ఞేయాస్తే వ్యభిచారిణః॥౧౪౧

తా॥ పలుకు, దేహము, సత్వము, వీనితో గూడినవై స్థాయికి విశేషాభిముఖములు
గాదిరుగు భావములు వ్యభిచారిభావములని తెలియవలయును.

శ్లో॥ విచారయంతి వా సమ్యగితి సంచారిణోపి తే।

తా॥ ఆ స్థాయియైన వానిని గదలింపజేయుచున్నవి గనుక సంచారులనియును జెప్ప
బడును. ... ...

శ్లో॥ ఉన్మజ్జంతో నిమజ్జంత స్థాయిన్యంబునిధావివ॥౧౪౨
ఊర్మివద్వర్ధయంత్యేనం యాంతి తద్రూపతాం చ తే।

తా॥ ఏ భావములు స్థాయియందు సముద్రమందుండు నలలవలె దానిని వృద్ధిబొందించి
తద్రూపతను పొందుచున్నవో అవి వ్యభిచారిభావములనబడును.

నిర్వేదాదయోనిరూప్యంతే.

శ్లో॥ నిర్వేదగ్లానిశంకాశ్చ తథాసూయామదశ్శ్రమః॥౧౪౩॥ ఆలస్యంచై
వదైన్యంచ చింతా మోహో ధృతిః స్మృతిః। వ్రీడా చపలతా హర్ష ఆవేగో

జడతా తథా ॥౧౪౪॥ గర్వో విషాద ఔత్సుక్యం నిద్రాపస్మారవిప్రభ।
సుప్తిర్విబోధోఽమర్షశ్చాప్యవహిత్థోగ్రతా॥౧౪౫॥ మతివ్యాధిస్త
థోన్మాదః తథామరణమేవచ । త్రాసశ్చైవవితర్కశ్చ విజ్ఞేయావ్యభి
చారిణః॥ త్రయస్త్రింశదమీభావాః సమాఖ్యాతాస్తునామభిః ।

తా॥ నిర్వేదము, గ్లాని, శంక, అసూయ, మదము, శ్రమము, ఆలస్యము, దైన్యము, చింత, మోహము, ధృతి స్మృతి, వ్రీడ, చపలత, హర్షము, ఆవేగము, జడత, గర్వము, విషాదము, ఔత్సుక్యము, నిద్ర, అపస్మారము, సుప్తి, విబోధము, అమర్షము, అవహిత్థ, ఉగ్రత, మతి, వ్యాధి, ఉన్మాదము, మరణము, త్రాసము, వితర్కము, ఈముప్పదిమూడును వ్యభిచారిభావములనిచెప్పబడును. ... *

నిర్వేదలక్షణం.

శ్లో॥ తత్త్వజ్ఞానాచ్చతాగ్రత్యా దారిద్ర్యాద్ వ్యాధితోఽగతేః॥ ౧౪౭
దుఃఖాదేరసిదైన్యాద్యా మతిర్నిర్వేద ఉచ్యతే।

తా॥ తత్త్వజ్ఞానము, వేదనీకము, సంకటము, వియోగము, దుఃఖము మొదలైనవాని చేఁగలుగుభావము నిర్వేదమనఁబడును. ... *

గ్లానిలక్షణం.

శ్లో॥ ఆధివ్యాధిజరాతృష్ణా వ్యాయామసురతాదిభిః॥౧౪౮
నిష్ప్రాణతాగ్లానిరత్ర క్షామాంగవచనక్రియాః।
కంపానుత్సాహవైవర్ణ్య నయనభ్రమణాదయః॥౧౪౯

తా॥ మనోవ్యాధి, రోగము, ముసలితనము, దప్పి, వ్యాయామము, సురతము, ఇవి మొదలైనవానిచేఁగలుగు దౌర్బల్యము గ్లానియగును. ఇందు- దేహముచిక్కుట, సన్నపలుకులు, మెల్లనపనులు, కళావిషయములయందు ఉత్సాహము లేకయుండుట, దేహవైవర్ణ్యము, కన్నులు తిరుగుట, ఇవి మొదలైనవికారములుగల్గు. ... *

శంకాలక్షణం.

శ్లో॥ శంకాచౌర్యాపరాధాద్యైః స్వానిష్టోత్ప్రేక్షణం మతం।
తత్రచేష్టా ముహుః పార్శ్వవీక్షణం ముఖశోషణం॥ ౧౫౦
అవకుంఠనవైవర్ణ్య కంఠస్వరాదయోఽపిచ।

తా॥ చౌర్యాపరాధాదులచే దనకహితమును త్ప్రేక్షించుట శంకయనఁబడును. ఇందు మాటిమాటికి పార్శ్వములను చూచుట, నోరెండిపోవుట, ముసుఁగిడుట, వైవర్ణ్యము, కంఠగద్గదము, మొదలైనచేష్టలుగల్గు. ... ...

శ్లో॥ ద్వివిధా చేయమాత్మోత్థా పరోత్థాచేతి భేదతః॥౧౫౧॥ స్వకార్యజనితా
సోఽత్ర ప్రాయోవ్యంగ్యేయమింగితైః । ఇంగితానిత్రపక్ష్మభ్రూకారకా
దృష్టివిక్రియాః॥౧౫౨॥ పరోత్థాతుపరస్మాదః పరస్యాకారతోభవేత్ ।

గ్రాహ్యేణాకారచేష్టాద్యైః తామిమామనుభావయేత్ ॥౧౫౩॥ ఆకారస్సా
త్త్వికశ్చేష్టా స్త్వంగప్రత్యంగజాః క్రియాః । ... *

తా॥ ఈశంక ఆత్మోత్థశంకయనియు, పరోత్థశంకయనియు, ఇరుదెఱంగులౌను. కార్యమువలనకలుగునది స్వోత్థశంక. ఇంద్రియంగితములు చెప్పు, కనుబొమలు, నల్లగ్రుడ్లు, చూపు, వీనియందుగలుగువికారములు ఇతరులఆకారమువలనగలుగుచెమటలు పరోత్థశంకయనబడును వరుసగానాకారచేష్టలచే ఈరెండువిధములశంకను ఊహింపవచ్చును. ఆకారము, సాత్త్వికము, చేష్టలు, అంగప్రత్యంగములయందుగలుగు క్రియాభేదములు.

అసూయాలక్షణం.

శ్లో॥పరసౌభాగ్యసంపత్తి విద్యాశౌర్యాదిహేతుభిః ॥౧౫౪॥
గుణేపిదోషారోపస్స్యా దసూయాతత్రచక్రియాః ।
ముఖాపవర్తనంగర్హా భ్రూభేదానాదరాదయః ॥౧౫౫॥

తా॥ఇతరులసౌభాగ్యము, సంపత్తి, విద్య, శౌర్యము, మొదలగుహేతువులచే గుణమందుకూడ దోషారోపణము జేయుట అసూయయనబడును. ఇందు మోమునుత్రిప్పుట నిందించుట, భ్రూభేదము, ఉపేక్ష, ఇవిమొదలయిన క్రియలుగలవు *

మదలక్షణం.

శ్లో॥మదస్త్వానందసమ్మోహః సంభేదోమదిరాదిజః ।
సత్రిధాతరుణోమధ్యో ప్యకృష్టశ్చేతిభేదవాన్ ॥౧౫౬॥

తా॥మదమనునది మద్యముమొదలయినవానిచే గలుగు ఆనందసమ్మోహములయొక్క సంభ్రమము. ఆమదము–తరుణమదమనియు, మధ్యమదమనియు, అపకృష్టమదమనియు, మూడువిధములు. ... ... *

శ్లో॥దృష్టిస్స్మేరాముఖేరాగః సస్మితాకులితంవచః ।
లలితావిద్ధగత్యాద్యా శ్చేష్టాస్స్యుస్తరుణేమదే ॥౧౫౭॥

తా॥ తరుణమదమందు గర్వపుజూపులు, ముఖమందు ఎఱుపు, చిఱునగవును సంభ్రమమును గలపలుకు, ఒయ్యారపునడ, ఇవిమొదలయినచేష్టలుగలుగును. *

శ్లో॥మధ్యమేతుమదేవాచి స్ఖలనంఘూర్ణనందృశోః ।
గమనేవక్రతాబాహ్వో ర్విక్షేపస్స్రస్తతాదయః ॥౧౫౮॥

తా॥ మధ్యమమదమందు వాక్కుతడబాటు, గుడ్లుతిరుగుట, వంకరగనడచుట, చేతులనాడించుట వ్రేలవేయుట, మొదలయినచేష్టలుగలవు ... *

శ్లో॥అపకృష్టేతుచేష్టాస్స్యు ర్గలితాంగోవిసంజ్ఞతా ।
నిష్ఠీవనంముహుశ్శ్వాసో హిక్కాఛర్ద్యాదయస్తథా ॥౧౫౯॥

తా॥ అపకృష్టమదమందు గలితాంగము, మూర్ఛిల్లుట, తెలివితప్పియుండుట, ఉమియుట, ఎక్కిళ్లు వాంతి, మొదలైనచేష్టలుగలుగును. ... *

శ్లో॥ ఉత్తమప్రకృతిశ్శేతే మధ్యోహసతిగాయతి।
అధమప్రకృతిర్గ్రామ్యం పరుషంవక్తిరోదితి॥ ౧౬౦

తా॥ ఉత్తమమదమునుగలవాడు పండుకొనియుండును. మధ్యమమదమునుగలవాడు నవ్వుచుపాడుచునుండును అధమమదమునుగలవాడు క్రూరముగను వికారముగను మాటలాడుచునుదుఃఖించుచునుండును. ... ... •

శ్రమలక్షణం

శ్లో॥ శ్రమోమానసఖేదస్స్యాదధ్వనృత్తరతాదిభిః। అంగమర్దననిశ్వాస పాదసంవాహనానిచ। ౧౬౧ ॥ జృంభణంమందయానత్వం ముఖనేత్రవికూణనం।సీత్కృతిశ్చేతివిజ్ఞేయా అనుభావాశ్శ్రమాశ్రితాః॥ ౧౬౨

తా॥ త్రోవనడచుట, నృత్తమాడుట, క్రీడమొదలైనవ్యాపారములచేగలుగుమానసఖేదముశ్రమమనబడును. ఇందు అంగమర్దనము,నిట్టూర్పు, కాళ్లుపిసుకుట, ఆవలింత, మందముగనడచుట, ముఖమునుకన్నులనువంకరచేసికొనుట, సత్కారముచేయుట, ఈఅనుభావములుగలుగును. ... ... •

ఆలస్యలక్షణం.

శ్లో॥ స్వభావభయసౌహిత్య గర్వనిర్భయతాదిభిః। కృచ్ఛ్రక్రియోన్ముఖత్వంయత్తదాలస్యమిహక్రియాః॥ ౧౬౩ ॥ అంగభంగక్రియాద్వేషజృంభణాక్షివిమర్దనాః।శయ్యాసనైకప్రియతా తంద్రీనిద్రాదయోపిచ॥ ౧౬౪

తా॥ స్వభావము,భయము,తృప్తి,గర్వము,భయములేకయుండుట, మొదలగువానివలనవిళంబనముగపనులను యత్నించుట ఆలస్యమనబడును. ఇందు అంగభంగము, క్రియాద్వేషము, ఆవలింత, నేత్రములునలుపుట, పండుకొనుటయందును కూర్చుండుటయందును ముఖ్యముగాప్రియముగలుగుట, కన్నులుమూతలుపడుట, నిదురమొదలైనక్రియలుగలుగును.

దైన్యలక్షణం

శ్లో॥ హృత్తాపదుర్గతత్వాద్యైరనౌద్ధత్యంహిదీనతా।
అత్రానుభావామాలిన్య గాత్రస్తంభాదయోమతాః॥ ౧౬౫

తా॥ మనస్తాపము, పేదఱికము, మొదలయినవానిచేగలుగు అణుకువదైన్యమనబడును. ఇందుమాలిన్యదేహస్తంభాద్యనుభావములుగలుగును. ... •

చింతాలక్షణం.

శ్లో॥ ఇష్టవస్త్వపరిప్రాప్త్యైశ్వర్యభ్రంశనాదిభిః।
చింతాధ్యానాత్మికాతస్యా మనుభావాభవంత్యమీ॥ ౧౬౬
కార్శ్యాధోముఖ్యసంతాపనిశ్వాసోచ్ఛ్వసనాదయః॥

తా॥ ప్రియవస్తువులులభింపనందువలన ఐశ్వర్యభ్రంశనము మొదలయినవానిచేతగలుగుధ్యానమేచింతయనబడును ఇందు మేనుచిక్కుట, తలవంపు, సంతాపము,నిట్టూర్పు, మొదలైనవిగలుగును. ... ... •

మోహలక్షణం

శ్లో॥ ఆపద్భీతివియోగార్తైర్మోహః స్యాచ్చిత్తమూఢతా।
విక్రియా తత్రవిజ్ఞేయా ఇంద్రియాణాం చ మూఢతా॥ ౧౬౭
నిశ్చేష్టతాంగభ్రమణ పతనాఘూర్ణనాదయః।

తా॥ ఆపత్తు, భయము, వియోగము మొదలైనవానిచే మనస్సునకేమియుదెలియక పోవుట మోహమనబడును. ఇందు ఇంద్రియములకు జాడ్యము కలుగుట, చేష్టలులేక యుండుట, దేహముదిరుగుట, పడుట, గిర్రున తిరుగుచుండుట, ఇవి మొదలైన విక్రియలు గలుగును.

ధృతిలక్షణం.

శ్లో॥ జ్ఞానవిజ్ఞానగుర్వాది భక్త్యైర్నానార్థసిద్ధితః॥ ౧౬౮॥ లోభాదిభిశ్చ చిత్తస్య నైస్పృహ్యం ధృతిరుచ్యతే। అత్రానుభావా విజ్ఞేయా ప్రాప్తస్యానుభవస్తథా॥ ౧౬౯॥ అప్రాప్తాతీతనష్టానామసంప్రత్యయః।

తా॥ మోక్షవిషయకజ్ఞానము, శాస్త్రజ్ఞానము, గురుభక్తి, నానావిషయముల సిద్ధి, మొదలైనవానిచేత మనస్సునకు ఇచ్ఛలేక యుండుట ధృతియనబడును. ఇందు లభించినదానిని అనుభవించుట, పొందబడనివిషయములు కడచినవిషయములు నష్టవిషయములు వీనికిగా మనస్సునచింతలేక యుండుట, మొదలయినవి గలుగును.

స్మృతిలక్షణం.

శ్లో॥ స్వతశ్చిత్తదృఢాభ్యాసాత్ సదృశాలోకనాదిభిః॥ ౧౭౦
స్మృతిః పూర్వానుభూతార్థ ప్రతీతిస్తత్రవిక్రియాః।
కంపనోద్వేపనే మూర్ధ్నో భ్రూవిక్షేపాదయోపిచ॥ ౧౭౧

తా॥ మనోభ్యాసబలముచేత తనంతటను సమానవస్తువులచూపు మొదలైనవానిచే గలుగుపూర్వానుభూతార్థజ్ఞానము స్మృతియనబడును. ఇందు శిరస్సునుఆడించుట, ఊచుట, కనుబొమలవిక్షేపములు మొదలైనవిగలుగును.

వ్రీడాలక్షణం.

శ్లో॥ అకార్యకరణావజ్ఞా స్తుతినూతనసంగమైః। ప్రతీకారక్రియాద్యైశ్చ వ్రీడాత్వనతిధృష్టతా॥ ౧౭౨॥ తత్ర చేష్టా నిగూఢోక్తి రాధోముఖ్యా విచింతనే। అనిర్గమో బహిర్వాపి దూరాదేవావకుంఠనం॥ ౧౭౩ ॥ నఖానాం కృంతనం భూమి లేఖనం చైవ మాదయః॥

తా॥ అకార్యముజేయుట, అవమానము, స్తోత్రము, నూతనసంగమము, ప్రతీకారక్రియ మొదలైనవానిచేత అతిధార్ష్ట్యము లేకయుండుట వ్రీడయనబడును. ఇందు మెల్లగమాటాడుట, తలవంపు, యోచించుట, బయటరాకుండుట, దూరముగానే ముసుగిడుట, గోళ్లుగిల్లుట, నేలగీరుట, ఇవిమొదలైనవిగలుగును.

చపలతాలక్షణం.

శ్లో॥ రాగద్వేషాదిభిశ్చిత్తె లాఘవం చాపలం భవేత్ ॥ ౧౭౪

చేష్టాస్తత్రానుభావేన ప్రతిరంగావలోకనే।
నిశ్వాసనూత్నిపారుష్య తాడనాఘ్రాణనాదయః॥౧౭౫॥

తా॥ ఆస్వాద్యము, మొదలైనవానిచేమనస్సులో గలుగులాఘవము చాపలమౌను. దాని కంగమువంచి కోకిలించుకొనుట, చూచుట, వెళ్లమనుట, కఠినపుమాటలు కొట్టుట ఆఘ్రాణించుట, మొదలైనచేష్టలుగలుగును ... *

హర్షలక్షణం.

శ్లో॥ మనోరథస్యలాభేన సిద్ధియోగ్యస్యవస్తునః। మిత్రసంగాచ్చదేవాదిప్రసాదేనపతిర్భవేత్॥౧౭౬॥ మనఃప్రసాదోహర్షస్స్యాత్ తత్రనేత్రాస్యఫుల్లతా। ప్రియభాషణమాశ్లేషః పులకానాంప్రరోహణం॥౧౭౭॥ స్వేదోద్గమశ్చహస్తేన హస్తసంతాడనాదయః। ... *

తా॥ మనోరథముయొక్కసిద్ధి యోగ్యమైనవస్తువుయొక్కలాభముచేతను, మిత్రుల సంగముచేతను, దేవతాదులప్రసాదముచేతను గలిగింపబడినమనఃప్రసాదము హర్షమనబడును ఇందు ముఖము కన్నులు వికసించుట, ప్రియభాషణము, ఆశ్లేషము, పులకరించు, చెమటగలుగుట, చేతులుతట్టుట మొదలైనవిగలుగును. ... *

ఆవేగలక్షణం.

శ్లో॥ చిత్తస్యసంభ్రమోయస్స్యాదావేగోయంసచాష్టధా॥౧౭౮
ఉత్పాతవాతవర్షాగ్ని మత్తకుంజరదర్శనాత్।
ప్రియాప్రియశ్రుతేశ్చాపి శాత్రవవ్యసనాదపి॥౧౭౯

తా॥ మనస్సుయొక్కతడబాటుఆవేగమౌను. అయావేగము ఉత్పాతావేగమనియు, వాతావేగమనియు, వర్షావేగమనియు, అగ్న్యావేగమనియు, మత్తకుంజరదర్శనావేగమనియు, ప్రియశ్రవణావేగమనియు, అప్రియశ్రవణావేగమనియు. శాత్రవవ్యసనావేగమనియు, కారణానుసారముగా నెనిమిదివిధములౌను. *

ఉత్పాతావేగోయథా.

శ్లో॥ తత్రోత్పాతస్తుశైలాది కంపకేతూదయాదయః।
తజ్జస్స్యాదంగవిస్రంసో వైమనస్యాపసర్పణే॥౧౮౦

తా॥ అందు కొండమొదలైనవికదలుట, ధూమకేతువుదయమౌట, మొదలైనవి ఉత్పాతమౌను దీనివలనగలిగిన సర్వాంగవిస్రంసము, వైమనస్యము, అపసర్పణము, ఇవి ఉత్పాతావేగమనబడును. ... ... *

వాతావేగోయథా.

శ్లో॥ త్వరయాగమనంవస్త్ర హరణంచావకుంఠనం।
నేత్రావమార్జనాద్యాశ్చ వాతావేగభవాః క్రియాః॥౧౮౧

తా॥ వేగముగనడచుట, వస్త్రములనుతీసికొనుట, కప్పుకొనుట, కన్నులునుతుడుచుకొనుట, మొదలైనవి పెద్దగాలిచేగలుగుక్రియలు. ... *

వర్షావేగో యథా.

శ్లో॥ ఛత్రగ్రహాంగసంకోచ ధావనస్థానకధావనే।
ఛన్నాశ్రయణమిత్యాద్యా వర్షావేగభవాః క్రియాః॥ ౧౨౨

తా॥ గొడుగును గ్రహించుట, దేహము చిన్నచేయుట. చేతులను భుజములమీఁదను జేర్చుట, పాఱుట, గుప్తస్థలము నాశ్రయించుట, మొదలైనవి వర్షావేగమునఁ గలుగు క్రియలు.

అగ్న్యావేగో యథా.

శ్లో॥ అగ్న్యావేగభవాశ్చేష్టా వీజనం చాంగధూననం।
వ్యత్యస్తపాదవిక్షేప నేత్రసంకోచనాదయః॥ ౧౨౩

తా॥ అగ్న్యావేగమందుఁ గలుగుచేష్టలు వీజనము, అంగధూననము, వ్యత్యాసముగ నడుగులుంచుట, నేత్రసంకోచము, ఇవి మొదలైనవి. ...

మత్తకుంజరదర్శనావేగో యథా.

శ్లో॥ ఆవేగే కుంజరోద్భూతే సత్వరం చాపసర్పణం।
విలోకనం ముహుః పార్శ్వే త్రాసకంపాదయోఽపి చ॥ ౧౨౪

తా॥ ఏనుఁగుచేఁ గలుగు నావేగమందు త్వరగా పరుగెత్తిపోవుట, వెనుకప్రక్కలఁ దిరిగిచూచుట, భయము, వణకు, మొదలైనవి గలుగును. ...

ప్రియశ్రవణజావేగో యథా.

శ్లో॥ ప్రియశ్రవణజేప్యస్మి న్నభ్యుత్థానోపగూహనే।
ప్రీతిదానం ప్రియం వాక్యం రోమహర్షాదయోఽపి చ॥ ౧౨౫

తా॥ ఈప్రియశ్రవణజావేగమందు అభ్యుత్థానము, ఆలింగనము జేసికొనుట, ప్రీతిపురస్సరముగ వస్త్రాభరణాదుల నిచ్చుట, ప్రియమైనవాక్యము, రోమాంచము మొదలైనవి గలుగును.

అప్రియశ్రవణావేగో యథా

శ్లో॥ అప్రియశ్రుతిజేప్యస్మి న్విలాపః పరిలుంఠనం।
ఆక్రందితం చ పతనం పరితో భ్రమణాదయః॥ ౧౨౬

తా॥ అప్రియశ్రవణావేగమందు ఏడుపు, పొరలాడుట, మొఱపెట్టుట, క్రిందఁబడుట, నాలుగుప్రక్కల దిరుగుట, మొదలైనవి గలుగును ...

శాత్రవవ్యసనావేగో యథా.

శ్లో॥ చేష్టాస్స్యుశ్శాత్రవావేగే వర్మశస్త్రాదిధారణం।
గజవాజిరథారోహ సహసావిక్రమాదయః॥ ౧౨౭
ఏతేస్యురుత్తమాదీనా మనుభావా యథోచితం।

తా॥ శాత్రవావేగమందు కవచము ఆయుధము మొదలైనవస్తువులను ధరించుట, ఏనుఁగ అశ్వము రథము వీనినెక్కుట, త్వరగా విక్రమించుట మొదలైనవి గలుగును. ఇవి ఉత్తమాదులకు యథోచితముగఁ గలుగును. ...

శ్రీరసరత్నప్రకరణమ్.

చాపలలక్షణం.

శ్లో॥ మాత్సర్యద్వేషరాగాదేశ్చాపల్యం త్వనవస్థితిః॥
తత్ర భర్త్సనపారుష్య స్వచ్ఛందాచరణాదయః।
అత్ర విచారరహస్యం చ తూష్ణీంభావాదయో మతాః॥

తా॥ ఇష్టానిష్టములు వినినప్పుడుగాని, కష్టము వచ్చినప్పుడుగాని, విరహము మొదలైనవానివలనగాని, కలుగు చాపల్యము చాపల్యమనబడును. ఇందు చెప్పపాటులేకయుండుట, ఆలోచనలేకయుండుట, పరుషముగ మాటలాడుట, ఊరకయుండుట, మొదలగుచేష్టలు గలుగును. *

గర్వలక్షణం.

శ్లో॥ ఐశ్వర్యరూపతారుణ్య కులవిద్యాబలైరపి। ఇష్టలాభాదినాన్యేషా మవ జ్ఞా గర్వ ఈర్యతే॥ సభావాభవంత్వత్ర గుర్వాద్యాజ్ఞావ్యతిక్ర మాః। అనుత్తరప్రదానం చ వైముఖ్యాభాషణాదయః॥ విభ్రమా పహ్నుతిర్వాక్య పారుష్యమనవేక్షణం। ఆక్షేపణం నిజాంగానా మంగభే దావలోకనం॥ ... ... *

తా॥ ఐశ్వర్యము, రూపము, యౌవనము, కులము, విద్య, బలము, ఇష్టలాభము మొదలైనవానిచేత నితరులనవమానించుట గర్వమనబడును ఇందు అహంభావము, ఆజ్ఞోల్లం ఘనము, అనుత్తరప్రదానము, వేళాకోళ్ళాడుకొనుట, మాటలాడకయుండుట, మొదలైనవియు, పరుషముగ మాటలాడుట, చూడకయుండుట, తనఅవయవములను జూచు కొనుట, ఒడలువిఱుచుకొనుట, మొదలైనయనుభావములుగలుగును. *

విషాదలక్షణం.

శ్లో॥ ప్రారబ్ధకార్యాసిద్ధ్యాది ర్విప్రాప్తేర్విపత్తితః। అపరాధపరిజ్ఞానా దనుతాపస్తు యో భవేత్ ॥ విషాదః పరికీర్త్యతో భరతార్ణవపార గైః। స విషాదస్త్రిధా జ్యేష్ఠ మధ్యమాధమసంశ్రయాత్ ॥

తా॥ తానారంభించినపని సాగకుండుట ఇష్టపదార్థాప్రాప్తి, విపత్తు, తప్పునెఱుగు ట, వీనివలనగలుగు ననుతాపము విషాదమనబడును ఆవిషాదము- ఉత్తమ,మధ్యమ, అధమముల నాశ్రయమువలన మూడుతెఱగులుగలదియగును. ... *

జ్యేష్ఠవిషాదో యథా.

శ్లో॥ సహాయాన్వేషణోపాయ చింతాద్యా ఉత్తమే స్మృతాః।

తా॥ ఉత్తమునివిషాదమందు సహాయమును వెతకుట, ఉపాయచింత మొదలైన వ్యాపారములుగలుగును. ... ... *

మధ్యమవిషాదో యథా.

శ్లో॥ అనుత్సాహశ్చ వైచింత్యం వైక్లబ్యమవిలోకనం॥
విషాదే మధ్యమే ప్రోక్తా భ్రాంత్యాద్యాశ్చైవ విక్రియాః।

తా॥ మధ్యమునివిషాదమందు ఉత్సాహములేకయుండుట, దిక్కులుచింతించుట,

భరతరస ప్రకరణమ్.

కార్యాకార్యములు తెలియకయుండుట, ఎవనినిగాని చూడకుండుట, భ్రమించుట మొదలైన క్రియలుగలుగును ... *

అథమనోవికారోయథా

శ్లో॥ రోదనశ్వసితధ్యాన ముఖ్యహేతావమోఘపే। ౧౯౭

తా॥ అథమునివిషాదమందు రోదనము, నిట్టూర్పు, ధ్యానము, ముఖ్యమగునవి మొదలైనవిగలుగును

ఔత్సుక్యలక్షణం.

శ్లో॥ కాలాక్షమత్వమౌత్సుక్యం ... హేతుకం।
త్వరయాగమసంశయ్యా స్థితేరుత్థానచింతనే॥ ౧౯౮
శరీరగౌరవాద్యాశ్చ అనుభావాః ...తాః॥

తా॥ ఆసమయమైనవానిపొందుగుజాగును తాళలేకయుండుట ఔత్సుక్యమనబడును ఇందు వేగముగనడచుట, పడకలోనుండిలేచుట, చింతించుట, శరీరము బరువగుట, మొదలైనవిగలుగును

నిద్రాలక్షణం.

శ్లో॥ మందస్వభావవ్యాయామ నిశ్చింతత్వసమాధిభిః॥ ౧౯౯॥ మనోనిమీలనంనిద్రా చేష్టాతత్రాస్యగౌరవం। అఘూర్ణమాననేత్రత్వ మంగానాంపరివర్తనం॥ ౧౯౯॥ నిశ్వాసోచ్ఛ్వసితేగాత్రస్వేదోనేత్రనిమీలనం। శరీరస్యతుసంకోచో జాడ్యంచేత్యేవమాదయః॥ ౨౦౦ *

తా॥ మందస్వభావము, వ్యాయామము నిశ్చింతత, సమాధి వీనిచేగలుగు మనోనిమీలనము నిద్రయనబడును. ఇందు ముఖగౌరవము, కన్నులుజోగాయించుట, అంగములపరివర్తనము, ఉచ్ఛ్వాసనిశ్వాసములు, దేహమందుచెమటపోయుట, నేత్రములు మూతపడుట, దేహసంకోచము, తెలివిలేకయుండుట, కలుగును. *

అపస్మారలక్షణం.

శ్లో॥ ధాతువైషమ్యదోషేణ భూతావేశాదినాకృతః। చిత్తక్షోభస్త్వపస్మారః తత్రచేష్టాఃప్రకంపనం॥ ౨౦౧॥ ధావనంపతనంస్తంభో భ్రమణం నేత్రవిక్రియా। స్ఫోటదంశభుజాక్షేప లాలాఫేనాదయోపిచ॥ ౨౦౨

తా॥ వాతపిత్తశ్లేష్మధాతువులహెచ్చుతక్కువ, దోషము, దయ్యముసోకుట. మొదలైనవానిచేత జేయబడినమనస్సుయొక్క క్షోభము అపస్మారమనబడును ఇందు వణకుట, పరుగెత్తుట, పడుట, స్తంభము, తిరుగుట, నేత్రములవిక్రియ, స్ఫోటనము, పండ్లుకొఱుకుట, చేతులువిసరుట, నోటజొల్లుకారుట, నురుగుగలుగుట, మొదలైనవిగలుగును.

సుప్తిలక్షణం.

శ్లో॥ ఉద్రేకఏవనిద్రాయాః సుప్తిస్స్యాన్నేత్రవిక్రియాః।
ఇంద్రియోపరతిర్నేత్రమీలనంస్రస్తగాత్రతా॥ ౨౦౩
ఉత్స్వప్నాయితనైశ్చల్య శ్వాసోచ్ఛ్వాసాదయోపిచ।

తా॥ నిదురయొక్క ఆధిక్యము సుప్తియనబడును. ఇంద్రియములుఉపరతినిపొంది

యుండుట, కన్నులు మూసియుండుట, గాత్రము ప్రస్తవించియుండుట, కలగనుట, దీర్ఘ నిశ్వాసము కలిగియుండుట, ఉచ్ఛ్వాసనిశ్వాసములు మొదలైనవి కలుగును.

విబోధలక్షణం.

శ్లో॥ విబోధశ్చేతనావాప్తి శ్చైవాస్త్రాత్ జృమ్భణం ॥ ౨౦౪
శయ్యామోక్షణం బాహు విక్షేపోంగుళిమోటనం ।
శిరఃకంపాయసంచాంగ వలనం చైవమాదయః ॥ ౨౦౫

తా॥ నిద్రమేలుకొనుట విబోధమనబడును ఇందు కన్నులు నలుపుకొనుట, పడక నుండి దిగుట, బాహువిక్షేపము, అంగుళిమోటనము, తలనుగోకుకొనుట, దేహమును త్రిప్పుట, మొదలైనవి కలుగును. ... ...

అమర్షలక్షణం.

శ్లో॥ అధిక్షేపావమానాద్యైః క్రోధోమర్ష ఇతీరితః ।
తత్ర స్వేదః శిరఃకంప అధోముఖ్యవిచింతనే ॥ ౨౦౬
ఉపాయాన్వేషణోత్సాహ వ్యవసాయాదయః క్రియాః ॥

తా॥ తిరస్కారము చేయుట, అవమానము చేయుట, మొదలయినవానిచేత గలుగు క్రోధము అమర్షమనబడును - అందు స్వేదము, శిరఃకంపము, తలవంచుకొనుట, చింతించుట, ఉపాయములను వెతకుట, ఉత్సాహము, వ్యవసాయము మొదలయినవి గలుగును.

అవహిత్థాలక్షణం.

శ్లో॥ అవహిత్థాకారగుప్తిః ధైర్యప్రాభవనీతిభిః ॥ ౨౦౭ ॥ లజ్జాసాధ్వసదాక్షి
ణ్యప్రాగల్భ్యాపజయాదిభిః ॥ అన్యథాపాదనం మిథ్యా ధైర్యమన్యత్రవీ
క్షణం ॥ ౨౦౮ ॥ కథాభంగాదయోప్యస్యా అనుభావాభవంత్యమీ ।

తా॥ ధైర్యము, ప్రాభవము, నీతి, సిగ్గు, సాధ్వసము, దాక్షిణ్యము, ప్రాగల్భ్యము, అపజయము, ఇవి మొదలయినవానిచే గలుగు ఆకారగుప్తి అవహిత్థయనబడును. ఇందు వేరుగ జెప్పుట, అబద్ధపుధైర్యము, మఱియొకప్రక్క జూచుట, కథాభంగము, మొదలయినవి గలుగును.

ఉగ్రతాలక్షణం

శ్లో॥ అపరాధావమానాభ్యాం చౌర్యనిగ్రహణాదిభిః ॥ ౨౦౯ ॥ అసత్ప్రలాప
నాద్యైశ్చ కృతం చండత్వముగ్రతా । క్రియాస్తత్రాస్య నయన రాగో
బంధనతాడనే ॥ ౨౧౦ ॥ శిరఃకంపనం స్వేద వర్ధనం భర్త్సనాదయః ।

తా॥ అపరాధము, అవమానము, దొంగతనము, నిగ్రహము, అసత్ప్రలాపము, మొదలయినవానిచే జేయబడిన త్వరఉగ్రతయనబడును అందు కన్నులు ముఖము ఎఱ్ఱనౌట, బంధనము జేయుట, కొట్టుట, తలయాడించుట, చెమటపోయుట, బెదరించుట, మొదలయినవి కలుగును. ... ...

మతిలక్షణం.

శ్లో॥ నానాశాస్త్రార్థకథనా దర్శస్థారణం మతిః ॥ ౨౧౧

అత్రచేష్టాస్తర్కగ్రంథ కరణాంసంశయస్తథా।
శిష్యోపదేశోభ్రూక్షేప ఊహాపోహాదయోపిచ॥౨౧౨

తా॥ అనేకశాస్త్రార్థములను చెప్పుటవలన కలుగు అర్థనిర్ణయము వితర్కమనఁబడును. ఇందు యుక్తముగు పనులను జేయుట, సంశయమును పోగొట్టుట, శిష్యోపదేశము, కనుబొమలనాడించుట, ఊహాపోహములు మొదలయినవి కలుగును.

వ్యాధిలక్షణం.

శ్లో॥ దోషోద్రేకవియోగాద్యైః జ్వరాద్యా వ్యాధిరుచ్యతే। గాత్రస్తంభశ్లథాంగత్వం కూజితం ముఖకూణనం॥౨౧౩॥ వృథాకృతాంగవిక్షేపో నిశ్వాసాద్యాస్తు విక్రియాః। సశీతో దాహయుక్తశ్చ ద్వివిధః పరికీర్తితః॥

తా॥ దోషోద్రేకముచేతను, వియోగాదులచేతను గలుగుజ్వరము వ్యాధియనఁబడును. ఇందు దేహము స్తంభించుట అంగములు శిథిలత్వపోవుట, అఱచుట, ముఖము వంకరపోవుట, వ్యర్థముగు అంగవిక్షేపము జేయుట, నిట్టూర్పు మొదలయినవి గలుగును. ఆజ్వరము శీతజ్వరమని, దాహజ్వరమనియు ఇరుదెరంగులౌను.

శీతజ్వరవ్యాధిర్యథా.

శ్లో॥ శీతజ్వరేతు చేష్టాస్స్యుస్తాపః కంపోంగసాదనః।
హనుసంచలనం బాష్పః సర్వాంగోత్కుంచనం హజితే॥౨౧౪
జానుకంపనరోమాంచ ముఖశోషాదయోపిచ।

తా॥ శీతజ్వరమందు తాపము, దేహము చిక్కుట, చెక్కిళ్లు చలించుట, కన్నీరు, సర్వాంగమును వణకుట, అఱచుట, మోకాళ్లు వణకుట, పులకరింపు, ముఖము వాడుట, మొదలయినవి కలుగును.

దాహజ్వరో యథా.

శ్లో॥ దాహజ్వరేతు విజ్ఞేయా శ్శీతమాల్యాదిధారణం॥౨౧౫
పాణిపాదపరిక్షేప ముఖశోషాదయోపిచ।

తా॥ దాహజ్వరమందు చల్లనిపూలదండ మొదలయినవానిని ధరించుట, చేతులు కాళ్లు ఎత్తియెత్తివేయుట, మొగము వాడిపోవుట, మొదలయినవి కలుగును.

ఉన్మాదలక్షణం.

శ్లో॥ ఉన్మాదశ్చిత్తవిభ్రాంతిః వియోగాదిష్టనాశతః॥౨౧౬

తా॥ వియోగము, ఇష్టనాశనము, వీనివలన కలుగు చిత్తవిభ్రమము, ఉన్మాదమనఁబడును.

వియోగజోన్మాదో యథా.

శ్లో॥ వియోగజేతు చేష్టాస్స్యుర్వృథాటనం పరిదేవనం।
అసంబద్ధప్రలపనం శయనం సహసోత్థితిః॥౨౧౭
అచేతనైస్సహాలాపో నిర్నిమిత్తస్మితాదయః॥

తా॥ వియోగజోన్మాదమందు పరుగెత్తుట, పరిదేవనము, సంబంధములేనిపలుకులు

పెనుకేకలు వేయుచుండుట, త్వరగా లేచుట, ప్రాణములేనివానితో మాటలాడుట, కారణములేకి నవ్వుట, మొదలయినవి గలుగును.

ఇష్టనాశోన్మాదో యథా

శ్లో॥ ఇష్టనాశకృతోన్మాదె భస్మాదిపరిలేపనం। ౨౧౯
నృత్తగీతాదిరచనా తృణాదెర్మాల్యధారణం।
అత్రోన్మాదెపిసకలం ప్రాగుక్తా విక్రియామతాః॥ ౨౨౦

తా॥ ఇష్టనాశోన్మాదమందు భస్మము మొదలయినవానిని పూసికొనుట, నృత్తము గీతము మొదలయినవి చేయుట, తృణము మొదలయినవానిచే దండలను ధరించుట, ఇవియును వెనుకయున్మాదములందు జెప్పిన క్రియలును గలుగును.

మరణలక్షణం.

శ్లో॥ వాయోర్ధనంజయస్యాపి విప్రయోగో మహాత్మనః।
శరీరాద్యచ్చదివతో మరణం నామ తద్భవేత్॥ ౨౨౧
ఏతచ్చ ద్వివిధం ప్రోక్తం వ్యాధిజం చాభిఘాతజం।

తా॥ సర్వాంగవ్యాపిగానుండు ధనంజయవాయువుయొక్క నిర్గమము మరణమనబడును. ఈ మరణము వ్యాధిజమని, అభిఘాతజమని, ఇరుదెఱగులౌను.

వ్యాధిజమరణం యథా.

శ్లో॥ ఆద్యేతత్వసాధ్యవ్యాధ్యుత్థాలా విషూచ్యాదిసముద్భవె॥ ౨౨౨॥ అసుఖావా
అమీప్రోక్తా అవ్యక్తాతురభాషణం। వివర్ణగాత్రతా మందశ్వాసోక్తి
స్తంభమీలనాః॥ ౨౨౩॥ హిక్కాపరిజనాపేక్షా నిశ్చేష్టేంద్రియతాదయః।

తా॥ అసాధ్యమైనట్టి రోగము విషూచి మొదలయిన వానిచేత గలుగు వ్యాధిజమరణమందు మూలుగుచు మాటలాడుట, దేహకాంతి మాఱిపోవుట, మెల్లగా శ్వాసము విడుచుట, మాటనిలిచిపోవుట, నేత్రమీలనము, హిక్క, పరిజనముల నపేక్షించుట, ఇంద్రియచేష్టలణగుట, మొదలయినవి గలుగును.

అభిఘాతమరణం యథా.

శ్లో॥ ద్వితీయం ఘాతపతన దేహోద్బంధవిషాదిజం॥ ౨౨౪॥ తత్రఘాతభవే
భూమి పతనక్రందనాదయః। విషం తు వత్సనాభాద్యం మస్తావేతాస్తదుద్భ
వాః॥ ౨౨౫॥ కార్శ్యం కంపో దాహో హిక్కా ఫేనశ్చ కంధరాభంగః।
జడతాప్రతిరితి కథితాః పతనాద్యభిఘాతజాశ్చేష్టాః॥ ౨౨౬

తా॥ ఘాతము, పడుట, దేహబంధనము, విషము, వీనిచే గలుగునది యభిఘాతజమరణము. అందు ఘాతజమందు నేలబడుట, ఏడ్చుట, మొదలయినవి. వసనాభి మొదలయినదివిషము పతనాదులయిన యభిఘాతమువలన గలుగు చేష్టలు చిక్కిపోవుట, వణకుట, తాపము, హిక్క, ఫేనము, కంధరాభంగము, జడత్వ మరణము, మొదలయినవి.

త్రాసలక్షణం:

శ్లో॥ త్రాసస్స్యాచ్చిత్తచాంచల్యం విద్యుత్క్రవ్యాదగర్జితైః । తథా భూతభుజంగాద్యైర్నిర్దేశ్యా స్తత్ర విక్రియాః ॥ ౨౨౭ ॥ ఉత్కంపగాత్రసంకోచ రోమాంచస్తంభగద్గదాః । ముహుర్మోహనిమేషౌ చ పార్శ్వస్థాలంబనాదయః ॥ ౨౨౮ ... .. *

తా॥ మెఱపు, రాక్షసులు, ఉరుము, పిశాచములు, సర్పములు మొదలగువానిచే గలుగు చిత్తచాంచల్యము త్రాసమనబడును. ఇందు ఉత్కంపము, దేహసంకోచము, రోమాంచము, స్తంభము, గద్గదము, అడుగడుగునకు మైమఱపు, భ్రమ, ప్రక్కనుండువారి నిపట్టుకొనుట, మొదలైనవి గలుగును. ... .. *

వితర్కలక్షణం:

శ్లో॥ ఊహో వితర్కస్సందేహ ... ... ఊహాదిభిః
జనితో నిర్ణయాంతస్య అసత్యస్సత్యగోచరః ॥ ౨౨౯ ॥
అత్రానుభావాస్స్యురమీ శిరః కంపనాదయః ॥

తా॥ సందేహము, నిశ్చయము, మొదలైనవానిచే గలుగు ఊహాపోహము నసత్యాసత్యనిర్ణయము, వితర్కమనబడును. దీనియందు కనుబొమలెగురవేయుట, తలయూచుట మొదలయిన యనుభావములు గలుగును ... ... *

శ్లో॥ ఉత్తమాధమమధ్యేషు సాత్త్వికవ్యభిచారిణః ॥ ౨౩౦ ॥
విభావా అనుభావాశ్చ వర్ణనీయా యథోచితం ।

తా॥ ఉత్తమ అధమ మధ్యమ స్వభావములుగలవారియందు విభావానుభావసాత్త్వికభావవ్యభిచారిభావములు యథోచితముగ వర్ణింపదగినవి ... *

శ్లో॥ స్వాతంత్ర్యాత్పారతంత్ర్యాచ్చ ద్వివిధా వ్యభిచారిణః ॥ ౨౩౧ ॥
పరపోషకతాం ప్రాప్తాః పరతంత్రా ఇతీరితాః ।
తదభావే స్వతంత్రాస్స్యుః భావా ఇతి మతేక్ష్వతాః ॥ ౨౩౨

తా॥ వ్యభిచారిభావములు స్వాతంత్ర్య పారతంత్ర్యములవలన ఇరుదెఱగులై యున్నవి. ఇతరపోషణమును బొందినపుడు పరతంత్రములనియును, అటులేకున్నపుడు స్వతంత్రములనియును చెప్పబడును. ... ... *

వ్యభిచారిభావానాం దశాచతుష్టయలక్షణం.

శ్లో॥ ఉత్పత్తిసంధిశాబల్య శాంతయో వ్యభిచారిణాం । దశాశ్చతస్రస్స్యుస్తేషాముత్పత్తిర్భావసంభవః ॥ ౨౩౩ ॥ సరూపమసరూపం వా భిన్నకారణకల్పితం । భావద్వయం మిళితిచేత్సంధిరిత్యభిధీయతే ॥ ౨౩౪ ॥ శబలత్వం హి భావానాం సంమర్దస్స్యాత్పరస్పరం । ఉత్పన్నస్య హి భావస్య విలయశ్శాంతిరుచ్యతే ॥ ౨౩౫ ... ... *

తా॥ ఉత్పత్తియనియు, సంధియనియు, శాబల్యమనియు, శాంతియనియు, వ్యభిచారిభావములకు

మనోవిభేదములు ... ప్రకటింపబడుచున్న భావము కలుగుట సరూపములైనను,
అసమానరూపములైనను. భిన్నకారణములచేత కల్పితములైన రెండుభావములుచేరినే
ని సంధియనబడును. భావములు ఒకదానినొకటి మొరయుట శబలత్వమనబడును అ
త్యుత్కటమైన భావము యొక్క ఉపశాంతియనబడును.

శ్లో॥ ఆభాసతా భవేదేషా మనౌచిత్యప్రవర్తనం।
అసత్యత్వాదయోగ్యత్వా దనౌచిత్యంద్విధామతం॥ ౨౩౬

తా॥ ఈభావములకు అనౌచిత్యప్రవర్తనము ఆభాసతయనబడును ఆయనౌచిత్య
ము అసత్యానౌచిత్యమనియు, అయోగ్యానౌచిత్యమనియు, ఇరుదెఱగులౌను.

అనౌచిత్యద్వయలక్షణం.

శ్లో॥ అసత్యత్వకృతంతత్స్యా దచేతనగతంతుయత్।
అయోగ్యత్వకృతం ప్రోక్తం నీచతిర్యగ్జనాశ్రయం॥ ౨౩౭

తా॥ అచేతనగతమైయుండునది అసత్యముచేత జేయబడినదియగును. నీచతిర్యగ్జ
నాశ్రయమైయుండునది అయోగ్యత్వకృతమని చెప్పబడును.

అథస్థాయినోనిరూప్యంతే.

శ్లో॥ సజాతీయైర్విజాతీయై రభావైర్యత్వతిరస్కృతాః। క్షీరాబ్ధివన్నయం
త్యన్యాన్ స్వాత్మత్వంస్థాయినోహితే॥ ౨౩౮॥ తేత్వష్టావితివిజ్ఞేయా
స్థాయినోమునిసమ్మతాః। రత్యుత్సాహౌచశోకశ్చ విస్మయశ్చతతః
పరం॥ ౨౩౯ ॥ హాసోభయజుగుప్సేచ క్రోధోనాట్యేప్రకీర్తితాః।

తా॥ సజాతీయవిజాతీయభావములచేత అతిరస్కృతములై క్షీరసముద్రమువలె
నే ఇతరభావములను స్వాత్మత్వమును బొందించుకొనునవి స్థాయిభావములు అవి యెనిమి
దివిధములని ఋషులచే నొప్పబడెనవి వానిపేర్లు వివరింపబడుచున్నవి రతి, ఉత్సాహము,
శోకము, విస్మయము, హాసము, భయము జుగుప్స, క్రోధము— ఇవి నాట్యమందు జెప్పబ
డినవి

రతిస్థాయిలక్షణం.

శ్లో॥ యానోరసన్యోన్యవిషయా స్థాయినీచ్ఛారతిర్భవేత్॥ ౨౪౦॥ నిసర్గ
ణాభియోగేన సంసర్గేణాభిమానతః। ఆత్మోపమాదివిషయై రేతాస్స్యు
స్తత్రవిక్రియాః॥ ౨౪౧॥ కటాక్షపాతభ్రూక్షేప ప్రియవాగాదయోపిచ।

తా॥ స్వభావము, సహవాసము, సంబంధము, అభిమానము, ఆత్మోపమాదివిషయ
ములు వీనిచేత నాయికానాయకులమనస్సునగలుగు అన్యోన్యవిషయమైన ఇచ్ఛావిశే
షము రతిస్థాయియౌను అందు కడగంటిచూపు, కనుబొమతెగురవేయుట, ప్రియవా
క్యము మొదలైనవి గలుగును. ... ...

శ్లో॥ అంకురపల్లవకలికా ప్రసూనఫలభావభాగయంక్రమశః॥ ౨౪౨
ప్రేమామానః ప్రణయః స్నేహోరాగోనురాగఇతి।

తా॥ వృక్షశాఖలకు, చిగురు, మొగ్గ, పుష్పము, ఫలమును, పోరతిస్థాయిభావము.

రతిరసప్రకరణమ్.

ప్రేమయని, మానమని, ప్రణయమని, స్నేహమని, రాగమని, అనురాగమనియు, ఈ పే ర్లుబొందుచున్నది

ప్రేమలక్షణం

శ్లో॥ సప్రేమాప్రేమసహితం యూనోర్యద్భావబంధనం ౨౪౩

తా॥ నాయికానాయకుల ప్రీతిసహితమైన మనస్సు కలయిక ప్రేమయనబడును

మానలక్షణం

శ్లో॥ యత్తుప్రేమానుబంధేన స్వాతంత్ర్యాత్ప్రణయాన్వయః।
బధ్నాతిభావకౌటిల్యం సమానఇతికీర్త్యతే॥ ౨౪౪

తా॥ నాయికానాయకులకు ప్రేమబంధము చేతస్వాతంత్ర్యము వలన గలుగు భావ కౌటిల్యము మానమనబడును. ... ...

ప్రణయలక్షణం.

శ్లో॥ బాహ్యాంతరోపచారైర్యత్ప్రేమమానోపకల్పితైః।
బధ్నాతిభావవిస్రంభం సోయంప్రణయఉచ్యతే॥ ౨౪౫

తా॥ నాయికానాయకుల మానోపకల్పితములైన బాహ్యాంతరోపచారముల చేత భావవిస్రంభమును గలుగజేయు ప్రేమ ప్రణయమనబడును.

స్నేహలక్షణం.

శ్లో॥ విస్రంభే పరమాం కాష్ఠామారూఢే దర్శనాదిభిః।
యత్రద్రవత్యంతరంగం సస్నేహఇతికథ్యతే॥ ౨౪౬
సత్రేధాకథ్యతే ప్రౌఢ మందమధ్యమభేదతః।

తా॥ నాయికానాయకులకు విస్రంభము చూపు మొదలైన వానిచేత పూర్ణముగాగా విదశయందు మనసు కఱగుచున్నదో యది స్నేహమనబడును ఆ స్నేహము ప్రౌఢస్నేహమనియు, మందస్నేహమనియు, మధ్యస్నేహమనియు, ముత్తెఱగుల జెప్పబడినవి.

ప్రౌఢస్నేహలక్షణం.

శ్లో॥ ప్రవాసాదిభిరజ్ఞాత చిత్తవృత్తిప్రియోజనైః॥ ౨౪౭
ఇతరక్లేశకారీయః సప్రౌఢస్నేహఉచ్యతే।

తా॥ తోచుట మొదలైన వానిచేత నెఱుగబడని చిత్తవృత్తిగల నాయకుని యందు ఇతరక్లేశకారియైన స్నేహము ప్రౌఢస్నేహమనబడును. ...

మందస్నేహలక్షణం.

శ్లో॥ ద్వయోరన్యస్యమానాదౌ తదన్యస్యకరోతియః॥ ౨౪౮
నైవాపేక్షాంనచోపేక్షాం సస్నేహోమందఉచ్యతే।

తా॥ నాయికానాయకులలో ఒకరికి కోపము మొదలైనది కలిగియున్నప్పుడు రెండవ వారికి ఉపేక్షాపేక్షలను జేయకయుండునది మందస్నేహమనబడును.

మధ్యస్నేహలక్షణం.

శ్లో॥ ఇతరానుభవాపేక్షాం క్షమతేయస్సమధ్యమః॥ ౨౪౯

తా॥ ఇతరానుభవాపేక్షను విడిచి చూచుచున్నది మధ్యమస్నేహమనఁబడును. *

రాగలక్షణం

శ్లో॥ దుఃఖమప్యధికం చిత్తే సుఖత్వేనైవ రజ్యతే।
యేన స్నేహప్రకర్షేణ స రాగ ఇతి కథ్యతే॥ ౨౫౦
కుసుంభనీలమాంజిష్ఠరాగభేదేన స త్రిధా।

తా॥ ఏస్నేహాతిశయమువలనను దుఃఖము సుఖమువలెనే తోఁచుచున్నదో యది రాగమనఁబడును. ఆరాగము కుసుంభరాగమనియు, నీలరాగమనియు, మాంజిష్ఠరాగమనియు, మూఁడుగను ... *

కుసుంభరాగలక్షణం

శ్లో॥ కౌసుంభరాగస్స ప్రోక్తో యశ్చిత్తే రజ్యతే క్షణాత్॥ ౨౫౧
అతిప్రకాశమానోऽపి క్షణాదేవ వినశ్యతి।

తా॥ ఏరాగము మనస్సునందు క్షణకాలములోనే రంజింపఁజేయునో, అధికముగఁ బ్రకాశించుచున్నను క్షణకాలములోనే నశించునో అది కుసుంభరాగమనఁబడును *

నీలరాగలక్షణం

శ్లో॥ నీలీరాగస్తు యస్సక్తో నాత్యర్థం స ప్రదీప్యతే॥ ౨౫౨

తా॥ ఏది మనస్సున సక్తమై మాలిన్యముండకను, ప్రకాశించకుండను, ఉన్నదో యది నీలరాగమనఁబడును

మాంజిష్ఠరాగలక్షణం.

శ్లో॥ అచిరేణైవ సంసక్తశ్చిరాదపి న నశ్యతి।
అతీవ భాసతే యోऽసౌ మాంజిష్ఠారాగ ఉచ్యతే॥ ౨౫౩

తా॥ ఏది శీఘ్రముగ సంసక్తమై యెన్నటికిని మాయక ప్రకాశించుచున్నదో యది మాంజిష్ఠరాగమనఁబడును. ... *

అనురాగలక్షణం.

శ్లో॥ రాగ ఏవ స్వసంవేద్యదశాప్రాప్త్యా ప్రకాశితః।
యావదాశ్రయవృత్తిశ్చేదనురాగ ఇతీరితః॥ ౨౫౪
అన్యే ప్రీతిం రతేర్భేదమామనన్తి మనీషిణః।

తా॥ ముందుచెప్పిన రాగమే తనస్వసంవేద్యదశను పొందుటచేత ప్రకాశితమై ఆశ్రయము ఉండువఱకు ఉండెనేని యది అనురాగమనఁబడును. కొందఱు ప్రీతిని రతిభేదమని చెప్పుదురు.

ఉత్సాహస్థాయిలక్షణం

శ్లో॥ శక్తిధైర్యసహాయాద్యైః శ్లాఘ్యేషూత్తమకర్మసు॥ ౨౫౫॥ సత్వరా మా
నసీ వృత్తిరుత్సాహస్తత్ర విక్రియాః। కాలాద్యవేక్షణం ధైర్యత్యాగా
రంభాదయోऽపి చ ॥ ౨౫౬ ॥ సహజాహార్యభేదేన సద్విధా పరికీర్తితః॥

తా॥ శ్లాఘ్యములైన కార్యములయందు శక్తి, ధైర్యము, సహాయము, మొదలైనవానిచేత త్వరగాఁ బ్రవర్తించు మనోవ్యాపారము ఉత్సాహస్థాయియగును అందున

షయమును చూచుట, ధైర్యము, త్యాగము, ఆరంభము మొదలగువానిచే గలుగు ఉత్సాహము ఉత్సాహస్థాయియనబడును. అహంకారము, ఉత్సాహస్థాయి యొక్క చిహ్నములుగను.

శోకస్థాయిలక్షణం

శ్లో॥ బంధువ్యాపత్తిదౌర్గత్య ధననాశాదిసంభవః ।
చిత్తగ్లానికరశ్శోక స్తత్రచేష్టావిపర్యయాః ।
బాష్పస్రావో ముఖశోష స్తంభనిశ్వసితాదయః ॥

తా॥ బంధువిషయమైనవిపత్తు, దరిద్రత, ధననాశము మొదలైనవానిచే గలుగు చిత్తగ్లానికరమైనవృత్తి శోకస్థాయియనబడును. అందు దేహకాంతి మారుట, నిశ్వాసము గలుగుట, ముఖము వాడుట, స్తంభము, కన్నీరు మొదలైనవి గలుగును.

విస్మయస్థాయిలక్షణం

శ్లో॥ లోకోత్తరపదార్థానాం వీక్షణాల్లోకనాదిభిః ।
విస్తారశ్చేతసో యస్తు విస్మయస్స నిగద్యతే ॥
క్రియాస్తత్రాక్షివిస్తారో సాధువాదపులకాదయః ।

తా॥ లోకోత్తరమైనపదార్థములను ఆశ్చర్యముగా చూచుట, వినుట మొదలగువానిచే గలుగు విస్తారము విస్మయస్థాయియనబడును. ఇందు నేత్రవిస్తారము, శ్లాఘించుట, పులకరింపు మొదలైనక్రియలుగలవు. ... ...

హాసస్థాయిలక్షణం.

శ్లో॥ వాగంగాకృతివేషాణాం క్రియాయాశ్చ వికారతః ॥ ... ॥ ... నేపథ్య
స్థానాం ... తేరపి । వికారశ్చేతసో హాస స్తత్రచేష్టాస్సమీరితాః
॥ ... ॥ దృష్టేర్వికాసో నాసోష్ఠ కపోలస్పందనాదయః ।

తా॥ పలుకులు ఆకారము వేషము పని వీనివికారముచేతను, ఇతరుల స్థానములనైనయెడ సహజముగా ఉండినను, వెక్కిరించుటచేతను, గలుగు మనోవికారము హాసస్థాయియనబడును. ఇందు వికారపుచూపు, ముక్కు పెదవులు చెక్కిళ్లు వీనికదలిక, మొదలైనవి గలుగును ...

భయస్థాయిలక్షణం.

శ్లో॥ భయంతుమంతునాఘోర దర్శనశ్రవణాదిభిః ॥ ... ॥ చిత్తస్యాతీవ
చాంచల్యం తత్ప్రోక్తముత్తమమధ్యనీచగం । ఉత్తమస్యతు ... కరణై
రతికారణైః ॥ ... ॥ అనుభావో ... ।

తా॥ ఆకస్మికముగా భయంకరవస్తువులను జూచుట వినుట మొదలైనవానిచేతను, తప్పిదముచేతను, గలుగు మిక్కిలిచిత్తచాంచల్యము భయస్థాయియనబడును. ఇది ఉత్తమ మధ్యమ నీచాశ్రయమైనమూడు తెఱగులగును. దీనిని వణకుట, ముఖము వాడుట, మొదలైనవానిచే నెఱుగవచ్చును. ... ...

జుగుప్సాస్థాయిలక్షణం.

శ్లో॥ అహృద్యానాంపదార్థానాం దర్శనశ్రవణాదిభిః॥ ౨౦౪॥ మనస్సంకో
చనంయత్స్యా జ్జుగుప్సేతి త్రినిర్ణయాః। నాసాపిధానంత్వరితా గతిరా
స్యవిఘూర్ణనం ॥౨౦౫॥ సర్వాంగధూననంకుత్సా ముహుర్నిష్ఠీవనాదయః।

తా॥ అహృద్యవస్తువులను చూచుట వినుట మొదలైనవానిచేగలుగుమనస్సంకో
చముజుగుప్సాస్థాయియనబడును ముక్కుమూసికొనుట, వేగముగబోవుట, ముఖము
నువంకరచేసికొనుట, సర్వాంగధూననము, అసహ్యపడుట, మాటిమాటికిఉమ్మివేయు
ట, మొదలైనవిగలుగును ... .

క్రోధస్థాయిలక్షణం.

శ్లో॥ భవేత్ప్రజ్వలనంక్రోధః పురాక్షేపాదిసంభవః॥ ౨౦౬
ఫుల్లనాసాపుటోద్వృత్త తారకాద్యనుభావయుక్ ।
శత్రుభృత్యసుహృత్పూజ్యా శ్చేత్యస్యవిషయామతాః॥ ౨౦౭
తా॥ పురాక్షేపాదులచే గలుగుమనఃప్రజ్వలనము క్రోధస్థాయియనబడును ఇది ఫు
ల్లనాసాపుటము, గిరగిరతిరుగునల్లగ్రుడ్లు, మొదలైనఅనుభావములనుగలదై యుండును.
దీనికి శత్రువులు, భృత్యులు, స్నేహితులు, పూజ్యులు, ఈనలుగురువిషయులనబడుదురు.

శత్రువిషయక్రోధోయథా.

శ్లో॥ ముహుర్దష్టాధరాభంగో భ్రుకుట్యాదంతఘట్టనం।
హస్తనిష్పీడనంగాత్ర ప్రకంపోస్త్రనిరీక్షణం॥ ౨౦౮
స్వభుజాపేక్షణంకంఠ గర్జాద్యాశ్శత్రవక్రుధి।
తా॥ శత్రువిషయక్రోధమందు అదుగడుగునకుపెదవులుకొఱుకుకొనుట, కనుబొమ
లువంకరయగుట, పండ్లుకొఱుకుట, చేతులనుపిసుకుకొనుట, దేహమువణకుట, అ
స్త్రమునుజూచుట, తనభుజములనుజూచుకొనుట, గర్జించుట, మొదలైనవిగలుగును.

భృత్యవిషయక్రోధోయథా.

శ్లో॥ భృత్యక్రోధేతుచేష్టాస్స్యు ర్నేత్రాంతపతదశ్రుతా॥ ౨౦౯
తూష్ణీంధ్యానంచనైశ్చల్యం శ్వసితానిముహుర్ముహుః।
మౌనంవినమ్రముఖతా భుగ్నదృష్ట్యాదయోమతాః॥ ౨౧౦

తా॥ భృత్యక్రోధమందు కన్నీరుకారుట, ఊరకధ్యానించుట, కదలకయుండుట, అ
డుగడుగునకునిట్టూర్పులువిడుచుట, మాటలాడకయుండుట, తలవంచుకొనుట, భుగ్న
దృష్టి, మొదలైనవిగలుగును ... .

మిత్రక్రోధోయథా

శ్లో॥ మిత్రక్రోధేతుచేష్టాస్స్యుః భావగర్భవిభూషణం।
భ్రూభేదఃకటిలస్వేద కటాక్షారుణతాదయః॥ ౨౧౧

తా॥ మిత్రక్రోధమందు పార్శ్వములు ఘూర్ణించుట, కనుబొమ్మలు ముడివడుట, నొసట చెమటగలుగుట, కన్నులెఱ్ఱనౌట, మొదలైనవి గలుగును.

పూజ్యక్రోధో యథా.

శ్లో॥ పూజ్యక్రోధే తు చేష్టాస్స్యుస్స్వనిందానమ్రవక్త్రతా।
అనుత్తరప్రదానాంగస్వేదస్తబ్ధతాదయః॥ ౨౨౨

తా॥ పూజ్యక్రోధమందు తన్నుతాను నిందించుకొనుట, తలవంచుకొనుట, ప్రత్యుత్తరము చెప్పకుండుట, దేహమున చెమటగలుగుట, కంఠగద్గదము మొదలైనవి గలుగును.

శ్లో॥ భృత్యాదికోపత్రితయే తత్తత్ప్రోదితాః క్రియాః। మిథః స్త్రీపుంసయో రేవ రోషస్స్త్రీగోచరః పునః॥ ౨౨౩॥ ప్రత్యయావక్రతా త్రిస్యుః వికారాః కుటిలేక్షణం। అధరస్ఫురణాపాంగరాగనిశ్వసితాదయః॥ ౨౨౪

తా॥ భృత్యాదిక్రోధత్రితయమందును దానిదానికి జెప్పబడిన క్రియలు దానిదానికి గలుగును మిత్రక్రోధాంతర్గతమైన స్త్రీపురుషుల కోపములయందు స్త్రీమీది పురుషకోపము ప్రత్యయము గలుగునంతవఱకునుండును. ఇందు వంకరచూపు, పెదవులదిరుట, కడగన్నులెఱ్ఱనౌట, నిశ్వాసములు మొదలైనవి గలుగును.

శ్లో॥ ద్వేధా నిగదితస్త్రీణాం రోషః పురుషగోచరః। సపత్నీరోషహేతుస్స్యా దన్యస్స్యాదన్యహేతుకః॥ ౨౨౫॥ సపత్నీహేతుకో రోషః విప్రలంభే ప్రపంచ్యతే। అన్యహేతుకృతే త్వత్ర క్రియాః పురుషరోషవత్॥ ౨౨౬

తా॥ పురుషవిషయమైన స్త్రీకోపము సపత్నీహేతుకమనియు, అన్యహేతుకమనియు, ఇరుదెఱగులౌను సపత్నీహేతుకమైనరోషము విప్రలంభమందు జెప్పబడుచున్నది. అన్యహేతుకృతరోషమందు పురుషరోషమందువలె క్రియలు గలుగును.

శ్లో॥ ఏతే చ స్థాయినస్సర్వే విభావైర్వ్యభిచారిభిః। సాత్త్వికైరనుభావైశ్చ సటాభినయగోచరాః॥ ౨౨౭॥ సాక్షాత్కారమివానీతాః ప్రాపితాస్స్వాదురూపతాం। సామాజికానాం మనసి ప్రయాంతి రసరూపతాం॥ ౨౨౮

తా॥ విభావ వ్యభిచారిభావ సాత్త్వికానుభావ వ్యాపారరూపానుభావములచే సాక్షాత్కారమును బొందింపబడినట్లు అభినయగోచరములై స్థాయిభావములు స్వాదురూపతను బొందింపబడి సామాజికుల మనసున రసతను బొందుచున్నవి.

శ్లో॥ దధ్యాదివ్యంజనైశ్చించామరీచ్యాదిభిరౌషధైః। గుడాదిమధురద్రవ్యైః యథాయోగ్యం సమన్వితైః॥ ౨౨౯॥ యథా పాకవిశేషైశ్చ నిష్పాద్యో రసషాడవః। నిష్పాద్యతే విభావాద్యైః ప్రయోగేణ తథా రసః॥ ౨౩౦ ... స్వాద్యమానందసంభేదో భావకైరనుభూయతే।

తా॥ యథాయోగ్యముగ గూడిన పెరుగు మొదలైన వ్యంజనములచేతను, చింతపండు మిర్యాలు మొదలయిన యౌషధములచేతను, బెల్లము మొదలయిన మధురద్రవ్యములచే

లను, పాకభేదములచేతను, అన్నమునకు రసమెట్లు కలుగుచున్నదో అట్లే విభావాదిభావ ములచేతను సంయోగముచేతను, రసము నిష్పన్నమగుచున్నది. రసమనుసది మనస్సుచేతనే యాస్వాదింపఁబడు విశేషము అది రసజ్ఞులచే ఆస్వాదింపఁబడుచున్నది. *

రసభేదానాహ.

శ్లో॥ శృంగారవీరకరుణాద్భుతహాస్యభయానకాః॥౨౫॥
బీభత్సశ్శాంతభావౌ రౌద్రో నాట్యే నవరసాస్స్మృతాః।

తా॥ శృంగారము, వీరము, కరుణము, అద్భుతము, హాస్యము, భయానకము, బీభత్సము, రౌద్రము, అని నాట్యమునందు తొమ్మిది రసములు చెప్పఁబడుచున్నవి. *

శృంగారరసలక్షణం

శ్లో॥ రసేషుతత్ర శృంగారః ప్రథమం సముదీర్యతే॥౨౬॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతాసదస్యరస్యత్వం రతిశ్శృంగార ఉచ్యతే॥ ౨౭॥ నాయికానాయకావత్ర త్వాలంబనముదీరితౌ। రూపయౌవనలావణ్యకులశీలాదిభిర్గుణైః॥ ౨౮॥ వాగ్భిశ్చ మధురాలాపగీతవిద్యాదిభిస్తథా। చేష్టాభిర్భుజవిక్షేపకటాక్షహసితాదిభిః ౨౯॥ అలంకారైస్స్రగాలేపవసనాలంకృతాదిభిః। తటస్థైశ్చంద్రదీపాద్యైః భావైరుద్దీపితా ॥౩౦॥ ... దృష్టిప్రసన్నాస్యరాగాద్యైరాంగికైరపి। వాచికైర్మధురాలాపగుణసంకీర్తనాదిభిః ॥౩౧॥ సాత్త్వికస్తంభకంపాద్యైరనుభావైఃప్రకాశితా। ఔత్సుక్యచింతాహర్షాద్యైస్సంపుష్టా సహకారిభిః ॥౩౨॥ యారతిస్స్థాయినీ సైవ భావాద్యైరభిరంజితా। రస్యమానా సహృదయైస్స్యాత్ శృంగారతామియం॥౩౩॥ *

తా॥ క్రిందఁజెప్పినతొమ్మిదిరసములలో మొదట శృంగారరసము చెప్పఁబడుచున్నది. విభావానుభావ వ్యభిచారిసాత్త్విక భావములచే సహృదయాస్వాద్యత్వమును బొందిన రతిస్థాయిభావము శృంగారరసమని చెప్పఁబడును ఆరతిస్థాయి నాయికానాయకులను ఆలంబనముగఁగలది రూపము యౌవనము లావణ్యము కులము శీలము మొదలయిన నాయికానాయకుల గుణములచేతను, మధురమైనపలుకులచేతను, సంగీతవిద్య మొదలయినవానిచేతను, భుజవిన్యాసము కటాక్షము హాసము మొదలయినవానిచేతను, చేష్టలచేతను, పుష్పము గంధము వస్త్రము హస్తాభరణము మొదలయిన అలంకారములచేతను, చంద్రదీపాదులయిన తటస్థభావములచేతను, మరల ఉద్దీపితమై చక్కనిచూపు ప్రసన్నముఖరాగము మొదలయిన ఆంగికములచేతను, మధురాలాపము గుణకీర్తనము మొదలయిన వాచికములచేతను, స్తంభకంపాదులయిన సాత్త్వికానుభావములచేతను, ప్రకాశితమై ఔత్సుక్యము చింత హర్షము మొదలయిన సహకారులచేతను, పోషింపఁబడిన ఆరతియే భావములచే రంజితమై రసికులచే ఆస్వాద్యమానమై శృంగారరసతాటను పొందుచున్నది.

తం విభజతే

శ్లో॥ విప్రలంభశ్చ సంభోగ ఇతి స ద్వివిధో భవేత్॥

తా॥ ఆశృంగారరసము విప్రలంభశృంగారమని, సంభోగశృంగారమని రెండువిధములౌను.

విప్రలంభం లక్షయతి.

శ్లో॥ అప్రాప్తిర్విప్రలంభస్స్యాద్యూనో ర్జాతాభిలాషయోః॥ ౨౯ ॥ హాం
డిమగ్లానిదృష్ట్యాద్యా అనుభావా ఇహ స్మృతాః। హర్షగర్వజుగు
ప్సోగ్ర్యమదహాసశమైర్వినా ॥ ౩౦ ॥ అన్యే సంచారిణస్సర్వే
భవంత్యత్ర యథోచితం॥ ... ... *

తా॥ అత్యంతాసక్తిగల నాయికానాయకులకు పరస్పరము చేరలేకయుండుట విప్రలంభమనబడును. ఇందు విరహతాపాదులు, [illegible] కలుగును. హర్షము, గర్వము, జుగుప్స, ఉగ్రవాదము, మదము, హాసము, శమము, లివి వినా యితరసంచారిభావములన్నియును ప్రకృతానుగుణముగ గలుగును ... *

విప్రలంభం విభజతే.

శ్లో॥ అయోగో విరహో మానః ప్రవాసశ్శాప ఇత్యపి॥ ౩౧ ॥
విప్రలంభస్య పంచైతే హేతవః పరికీర్తితాః॥

తా॥ అయోగము, విరహము, మానము, ప్రవాసము, శాపము అని విప్రలంభమునకు అయిదు హేతువులు గలవు ... ... *

అయోగవిప్రలంభశృంగారలక్షణం

శ్లో॥ ప్రాగసంగతయోర్యూనో రనురాగే సజాగ్రతి ॥ ౩౨ ॥ అయోగః
పారతంత్ర్యాద్యైర్విప్రలంభోఽభిలాషజః। ప్రవేశనిర్గమాలోక్యతద్దృష్టి
పథగామితా ॥ ౩౩ ॥ స్వాభిప్రాయప్రకాశేచ్ఛా స్వాంగస్య చ ప్రకాశనం।
వ్యాజోక్తయశ్చ విజనే స్థితిరిత్యాదయోఽపి చ ॥ ౩౪ ॥ తత్ర సంచారి
ణో గ్లానిశంకాసూయాశ్రమా భయం। నిర్వేదౌత్సుక్యదైన్యాని చింతా
నిద్రా ప్రబుద్ధతా ॥ ౩౫ ॥ విషాదజడతోన్మాదా మోహో మరణమే
వ చ। తత్తత్సంచారిభావానాముచితాపి దశా భవేత్ ॥ ౩౬ ॥ క్రమే
ణ ప్రాప్తినైరస్య దశావస్థాస్సమాసతః। ప్రోక్తాస్తదనుసారేణ భరతేన
మహాత్మనా ॥ ౩౭ ॥ ... ... *

తా॥ అతిప్రేమగల నాయికానాయకులకు ప్రథమసమాగమమునకుమునుపు గలవిప్రలంభము అయోగవిప్రలంభమనబడును. ఇందు నాయకుని జూచి యింటిలోపలబోవుట, బయటవచ్చుట, ఊరక అతనిమాపునకగపడుట, తనఆశను బయలుపఱచుచేష్టలు, తనదేహమును ప్రకాశపఱచుట, వ్యాజోక్తులు, విజనస్థలమందుండుట మొదలైనవి గలవు- గ్లానియు, శంకయు, అసూయయు, శ్రమము, భయము, నిర్వేదము, ఔత్సుక్యము, దైన్యము, చింత, నిద్ర, ప్రబోధము, విషాదము, జాడ్యము, ఉన్మాద

ము, మోహము, మరణము, ఈవ్యభిచారిభావములకుయథోచితముగ ప్రవేశముగలదు.
ఇట్లు విప్రలంభశృంగారమునకు దశావస్థలుగలవని ప్రాచీనులమతమును సమ్మతించి భరతు నిచేతనుంజెప్పబడినది ... ... *

దశావస్థానిరూపయతి.

శ్లో॥ చక్షుఃప్రీతిశ్చింతా సంకల్పో గుణనుతిః క్రియాద్వేషః।
తాపోలజ్జాత్యాగో న్మాదౌమూర్ఛామృతిర్దశావస్థాః॥౨౯౯

తా॥ చక్షుఃప్రీతి, చింత, సంకల్పము, గుణనుతి, క్రియాద్వేషము, తాపము, లజ్జాత్యాగము, ఉన్మాదము, మూర్ఛ, మృతి అనునవి పదియవస్థలు. ... *

చక్షుఃప్రీతిలక్షణం- ౧టిది.

శ్లో॥ చక్షుఃప్రీతిస్స్పృహారమ్యే దృష్టేవాలంబనే శ్రుతే।
కౌతుకస్వేదరోమాంచ హర్షవిస్మయసాధ్వసైః॥ ౩౦౦
చాపలస్తంభలజ్జాద్యై రనుభావ్యోభవేదయం॥

తా॥ రమ్యమైన ఆలంబనము వినబడినదిగాని, చూడబడినదిగాని కాగాదాని యందుగలిగినఇచ్ఛ చక్షుఃప్రీతియనబడును ఇది సంతోషము, పులకరింపు, హర్షము, సాధ్వసము, చాపలము, స్తంభము, సిగ్గు మొదలైనవానిచేతభావింపదగినది. *

చింతాలక్షణం- ౨వది.

శ్లో॥ కేనోపాయేనసంసిద్ధ్యే త్కదాతేనసమాగమః॥ ౩౦౧॥ దూతీముఖేన కింవాచ్య మిత్యాద్యూహాపిచింతనం। అత్రానుభావానిశ్వాసధ్యానస్రస్తాంగతాదయః ॥ ౩౦౨ ॥ వలయాదిపరామర్శ స్వేదాంబుపులకాదయః। శయ్యాసనాదివిద్వేష ఇత్యాద్యాస్సురకల్పితాః॥ ౩౦౩॥ నిర్లక్ష్యవీక్షణంచైవ మాద్యాస్సుర్విక్రియామతాః॥ *

తా॥ కోరిక ఏయుపాయముచేత ఈడేరును అతనితోడఎప్పుడుకూడికకలుగును చెలులతోఏమిచెప్పవలవచ్చును అని ఊహించుటచింతయనబడును ఇందునిట్టూర్పు, ధ్యానము, దేహముసోలుట, హస్తాభరణాదులను చేతితోతడవుట, చెమట, పులకరింపు, శయ్యాసనాదులయందు విద్వేషము, నిర్లక్ష్యవీక్షణము మొదలైనవిగలుగును.

సంకల్పావస్థాలక్షణం- ౩వది

శ్లో॥ మనోరథస్స్యాత్సంకల్ప స్తత్సమాగమగోచరః॥ ౩౦౪
ఔత్సుక్యస్వేదరోమాంచ స్మృతిశ్వాసాక్షిమీలనైః।
బాహ్యార్థస్యాపరిజ్ఞానే నానుభావ్యోభవేదసౌ ॥ ౩౦౫

తా॥ నాయకసమాగమగోచరమైనమనోరథము సంకల్పమనబడును. ఈయవస్థయందు ఔత్సుక్యము, స్వేదము, రోమాంచము, స్మరణము, శ్వాసము, కన్నులు మూసికొనుట, బాహ్యవ్యాపారములనెరిఁగియుండకుండుట, మొదలైనవిగలుగును.

గుణానుకీర్తనలక్షణం- ౪వది

శ్లో॥ భవేద్గుణానుకీర్తిస్తస్య రూపాదివర్ణనం ॥౩౦౬॥ రోమాంచోగద్గదా
వాణీ భావావరణవీక్షణం। తత్సంగచింతనంసఖ్యా గండస్వేదాదయోఽపి
చ ॥౩౦౭॥ ఔత్సుక్యహర్షస్మృత్యాద్యా అనుభావా ఇహస్మృతాః॥*

తా॥ నాయకుని రూపము మొదలైనగుణములను పొగడుట గుణానుకీర్తనమనబడును
ఇందు రోమాంచము, డగ్గుత్తుకగలపలుకులు, సాభిప్రాయముగ జూచుట, చెలికత్తెల
తో అతనిసంగమమునుగురించియోచించుట, కపోలములయందుచెమటు, ఉత్సాహ
ము, హర్షము, స్మరించుట మొదలైనవిగలుగును. ... ... *

క్రియాద్వేషలక్షణం- ౫వది.

శ్లో॥ క్రియాద్వేషస్తతోఽన్యత్ర విద్వేషోభోజ్యవస్తుని ॥౩౦౮॥
చింతానిశ్వాసదైన్యాశ్రు కళాజాగరపాండుతాః।
విషాదోగ్లానిరిత్యాద్యా అనుభావాస్తదుద్భవాః॥౩౦౯॥

తా॥ నాయకునితప్ప ఇతరములైన భోజ్యవస్తువులయందుగలుగుద్వేషము క్రియా
ద్వేషమనబడును. ఇందు చింత, నిశ్వాసము, దైన్యము, కన్నీరువిడుచుట, నిదురలేక
యుండుట, వెలవెలపోవుట, విషాదము, సోలుట మొదలైనవిగలుగును. ... *

తాపలక్షణం- ౬వది

శ్లో॥ తత్ప్రాప్తేర్విప్రకర్షేణ తాపస్స్యాత్కామజోజ్వరః।
వైవర్ణ్యమశ్రువైస్వర్యం శయనేపరివర్తనం॥౩౧౦॥
నిశ్వాసముఖశోషాద్యా అనుభావాస్తదుద్భవాః।

తా॥ ప్రియునిరాకయొక్క విలంబమునగలుగుకామజ్వరము తాపావస్థయనబడు
ను ఇందు వైవర్ణ్యము, కన్నీరు, స్వరభంగము, పడకలో పొరలుట, నిట్టూర్పు, ముఖ
ము వాడుట, మొదలైనవిగలుగును. ... ... *

లజ్జాత్యాగలక్షణం- ౭వది.

శ్లో॥లజ్జాత్యాగస్త్రపాహాని రౌత్సుక్యాదిసముద్భవా॥౩౧౧॥
ఉల్లంఘనంభవేద్వాచాం గౌరవాగణనంతథా।
విషాదోవ్యగ్రతాదైన్య మిత్యాద్యైరనుభావ్యతే॥౩౧౨॥

తా॥ ఔత్సుక్యము మొదలైనవానిచేత సిగ్గునువదలుట లజ్జాత్యాగమనబడును. ఇ
ది ఆజ్ఞనుమీఱుట, గౌరవమునుతలపకుండుట, విషాదము, వ్యగ్రత, దైన్యము మొద
లైనవిగలుగును. ... ... *

ఉన్మాదలక్షణం- ౮వది.

శ్లో॥సర్వావస్థాసుసర్వత్ర తన్మనస్కతయాసదా। అతస్మింస్తదితిభ్రాంతి
రున్మాదోవిరహోద్భవః॥౩౧౩॥ తత్రచేష్టాస్తువిజ్ఞేయా ద్వేషస్స్వేష్టే
పివస్తుని। దీర్ఘముష్ణశ్చనిశ్వాసో నిర్నిమేషతయాస్థితిః॥౩౧౪॥ అనిమిత్త

స్మృతిధ్యానగానమోహాపస్మారాదిచ। అకాండగమనోత్థానకంపాద్యా అ
పిక్రియాః॥ ౩౧౫॥ విషాదమదరోషాద్యా అనుభావాఇహస్మృతాః॥ •

తా॥ ఎప్పుడును సర్వావస్థలయందును నాయకునియందు దత్తచిత్తురాలై యుండు
టచేత ఒకవస్తువుమీఁదియొకవస్తువుగాతోఁచుట విరహమువలనగలిగినయున్మాదమనఁబడు
ను ఇందు తనయిష్టవస్తువునందుగూడిద్వేషము, నిట్టూర్పు, ఱెప్పపాటులేమి, హే
తువులేకనవ్వుట, ధ్యానించుట, పాడుట, మూర్ఛపోవుట, నిమిత్తములేకనడచుట, లే
చుట, శంకమొదలైనవి, విషాదము, మదము, రోషము ఈయనుభావములుగలుగును.

మూర్ఛాలక్షణం - ౯వది

శ్లో॥ తాపోత్కర్షేణ సంప్రాప్తా మూర్ఛాజ్ఞానక్షయోముహుః॥ ౩౧౬॥ ఇ
ష్టమిష్టమనిష్టంతద్విదితే నకించన। నోత్తరంభాషతేప్రశ్నే నేక్షతేన
శృణోతిచ॥ ౩౧౭॥ క్రమేణమందాభూచ్ఛ్వాసనిశ్వాసానష్టచేష్టతా।
స్పర్శానభిజ్ఞతేత్యాద్యా భవంత్యత్రానుభావకాః॥ ౩౧౮ •

తా॥ నాయకుఁడు రానందున అధికతాపముచేత జ్ఞానముక్షయించుట మూర్ఛయన
బడును. ఇందు ఇష్టమును అనిష్టమును దెలియకుండుట, పిలిచినను పలుకకుండుట, చూ
పులేకుండుట, చెవివినకుండుట, క్రమముగా ఉచ్ఛ్వాసనిశ్వాసములు మందములగు
ట, చేష్టలులేకయుండుట, అంటినదెలియకుండుట ఇవిమొదలైనయనుభావములుగ
లుగును

మృతిలక్షణం-౧౦వది

శ్లో॥ స్మరోత్థామరణేచ్ఛాచే స్మృతిరిత్యభిధీయతే। లీలాశుకవినోదాది న్యా
సస్నిగ్ధసఖీకరే॥ ౩౧౯॥ కలకంఠకలాలాప శ్రుతిర్మందానిలాశ్రయః।
జ్యోత్స్నా ప్రవేశమాకంద మంజరీప్రేక్షణాదయః॥ ౩౨౦॥ ఉద్బంధ
నాదిసంనాహ స్సాసత్రిక్షాద్యాదయః స్త్విహ॥ ... •

తా॥ మన్మథవ్యాపారముచేఁగలుగుమరణేచ్ఛ మృతియనఁబడును. ఇందు విలాసశుచి
లుకతోడియాటమొదలయినవానిని సఖులచేతనప్పగించుట, కోవెలలముద్దుపలుకులను
వినుట, మందమారుతమును ఆశ్రయించుట, వెన్నెలలోనికిఁబోవుట, మామిడిపూగొత్తు
లను జూచుట, ఉరిమొదలైనవానిని సిద్ధపఱచుకొనుట, కన్నీటితోడిచూపుమొదలయి
నవిగలుగును

విరహవిప్రలంభలక్షణం.

శ్లో॥ కాలతేవస్తుసంప్రాప్తైః కార్యాద్వాపారతంత్ర్యతః॥ ౩౨౧
ఏకగ్రామస్థయోర్యూనో ర్విరహస్సోభిధీయతే।
ఔత్సుక్యచింతానిశ్వాస వితర్కాద్యనుభావభాక్॥ ౩౨౨

తా॥ ఒకేయూరిలోనుండెడినాయికానాయకులకు ప్రీతిసిద్ధమైయుండుగ కార్యవ
శమువలనగాని పరాధీనతవలనగాని కలియుటకు కాలహరణముకలిగెనా అదివిరహవి
ప్రలంభశృంగారమనఁబడును ఇందు ఉత్సాహము, చింత, నిట్టూర్పు, వితర్కము మొద
లయినవిగలుగును. ... ... ❋

మానవిప్రలంభలక్షణం.

శ్లో॥ ఈక్షణాలింగనాదీనాం నిరోధో మాన ఉచ్యతే ।
ప్రణయేర్ష్యాప్రభేదేన ద్వివిధస్సోభిధీయతే॥ ౩ ౨౩

తా ॥ చూచుట ఆలింగనము మొదలైన వ్యాపారములను నిరోధించియుండుట మానమనబడును. ఆమానము ప్రణయమానమనియు, ఈర్ష్యామానమనియు ఇరుదెఱఁగులౌను.

ప్రణయమానలక్షణం-గలిది

శ్లో॥ తత్ర ప్రణయమానస్స్యా దాజ్ఞాలంఘనతో మిథః।
అభాషణంచ వైముఖ్య మిత్యాద్యైరనుభావ్యతే॥ ౩ ౨౪

వానిలో నాయికానాయకులకు పరస్పరము ఆజ్ఞాలంఘనముచే గలుగునది ప్రణయమానము. ఇందు మాటలాడకయుండుట, ముఖము త్రిప్పుకొనియుండుట మొదలైనవి కలుగును

ఈర్ష్యామానలక్షణం

శ్లో॥ ఈర్ష్యామానస్తుయఃకోపః ప్రియే జ్ఞాతాన్యసంగమే । అభాషణముపాలంభో భర్త్సనం తాడనం తథా ॥ [illegible] వైముఖ్యం [illegible] మర్ష ఇత్యాద్యైరనుభావ్యతే । తజ్ఞానం శ్రవణాద్దృష్టి రనుమానాచ్చ వా భవేత్ ॥ ౩ ౨౫

తా॥ అన్యస్త్రీసంభోగము తెలియుటచే [illegible] ఈర్ష్యామానమనబడును ఇది అభాషణము, ఉపాలంభము, బెదిరించుట, కొట్టుట వైముఖ్య[illegible], కన్నీరు, ఓర్వమి, ఇవి మొదలైనవానిచే తెలియఁదగినది దీని తెలియుట వినుట చూచుట అనుమానము ఈమూటిలో దేనివలననైనను అగును ... .. *

శ్రవణాదీని నిరూపయతి

శ్లో॥ శ్రవణం దూతికాదిభ్యో దృష్టిస్స్యాత్స్వాద్విలోకనం।
అనుమానం స్వప్న గోత్ర [illegible]మిత్యుచ్యతే. ౩ ౨౬

తా॥ శ్రవణమనునది దూతిక మొదలయినవారివలన వినుట, దృష్టియనునది తెలియఁగ జూచుట, అనుమానమనునది స్వప్నమందు పేరుమార్చి పిలుచుట మొదలయినవానిచేత నుగలుగునని చెప్పబడుచున్నది ... ...

ప్రవాసవిప్రలంభలక్షణం

శ్లో॥ దేశాంతరస్థితిర్యాతు ప్రవాసస్సోభిధీయతే ।
కార్శ్యపాండిమనిశ్వాస చింతాదైన్యాశ్రు [illegible]దాః॥ ౩ ౨౭
లంబాళకత్వమిత్యాద్యా అనుభావాస్సమీరితాః॥

తా॥ నాయికానాయకుల దేశాంతరస్థితి ప్రవాసవిప్రలంభమనబడును ఇందు చిక్కిపోవుట, తెల్లనౌట, నిట్టూర్పు, చింత, దైన్యము, కన్నీరు, లంబాళకత్వము మొదలయిన యనుభావములు గలుగును. ... ... *

శాపవిప్రలంభలక్షణం

శ్లో॥ శాపస్తుజాడ్యజా చ్ఛాపాత్ సుమాదేవాధసన్నిధౌ. ౩ ౨౮॥ చింతాసం

తాపనిశ్వాస పాండిమాద్యనుభావభాక్। అయోగవిప్రలంభోక్తాదశావస్థా
యథోచితం ॥ ౩౩౦ ॥ అన్యేష్వపి విప్రలంభేషు భవేయురితి కీర్తితాః॥

తా॥ దూరములోనుండిన సమీపములోనుండిన జాడ్యముచేకలుగు కోపము శాపవిప్రలంభమనబడును. ఇందు చింత, సంతాపము, నిశ్వాసము, పాండిమము మొదలయిన అనుభావములు గలుగును. అయోగవిప్రలంభమందు జెప్పబడిన దశావస్థలు తదితరవిప్రలంభములయందును యథోచితముగ గలుగునని చెప్పబడియున్నది. ... *

సంభోగశృంగారలక్షణం.

శ్లో॥ అనుకూలౌ నిషేవేతే యత్రాన్యోన్యం విలాసినౌ॥ ౩౩౧॥ దర్శనస్పర్శనాదీని స సంభోగ ఉదాహృతః। స్మితభ్రూలలితా దృష్టిః లలితం మధురం వచః॥ ౩౩౨॥ స్తంభాద్యాస్సాత్త్వికాస్సర్వే చేష్టా లీలాదయోపి చ। ప్రసన్నముఖరాగశ్చ ఇత్యాద్యా అనుభావకాః॥ ౩౩౩॥ జుగుప్సా శమనిర్వేద వ్యాధ్యున్మాదా మదో మృతిః। విషాదోమర్ష ఆలస్య మపస్మారోత్ర వర్జితాః॥ ౩౩౪॥ ద్వివిధస్స తు సంక్షిప్త స్సంపన్నశ్చేతి కథ్యతే। యువానౌ యత్ర సంక్షిప్తాన్ సాత్త్వికవ్రీడితాదిభిః॥ ౩౩౫॥ ఉపచారాన్నిషేవేతే స సంక్షిప్త ఇతీరితః। ప్రోషితాగతయోర్యూనో ర్భోగస్సంపన్న ఈరితః॥ ౩౩౬ ... ... *

తా॥ పరస్పరానుకూల్యము విలాసముం గలవారై నాయికానాయకులు దర్శనస్పర్శనాదులను బొందునది సంభోగశృంగారమనబడును. అందు వికసించిన కనుబొమలచే తనందమయిన చూపు లలితము మధురమునైన పలుకు స్తంభాదిసాత్త్వికభావములన్నియు లీలాదిచేష్టలు ప్రసన్నమైన ముఖకాంతియు మొదలైనవి దీనికి అనుభావములు. జుగుప్స, శమము, నిర్వేదము, వ్యాధి, ఉన్మాదము, మదము, మృతి, విషాదము, అమర్షము, ఆలస్యము, అపస్మారము, వీనిని వర్జించి తదితరసంచారిభావములు గలుగును. ఈసంభోగశృంగారము సంక్షిప్తమనియు, సంపన్నమనియు ఇరుదెఱంగులౌను. యౌవనవంతులైన స్త్రీపురుషులు సాత్త్వికోదయము సిగ్గు మొదలగువానిచేత సంక్షిప్తములయిన యుపచారముల నుపొందినది సంక్షిప్తమనబడును. ఎడబాసియుండి కూడిన వారిసంభోగము సంపన్నమనబడును.

వీరరసలక్షణం.

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతస్సదస్యరస్యత్వ ముత్సాహో వీర ఉచ్యతే॥ ౩౩౭॥ యద్యాలంబనతత్తద్గుణదానాదిదీపితః। ప్రసన్నముఖరాగాద్యై రనుభావ్యో భవేదయం॥ ౩౩౮॥ ఔత్సుక్యచింతాహర్షాద్యైః పోష్యతే సహకారిభిః। యుద్ధవీరో దయావీరో దానవీరశ్చ స త్రిధా॥ ౩౩౯ ... ... *

తా॥ విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావములచే సదస్యరస్యత్వమును పొందింపబడినదై ఆలంబనగుణదానాదులచే నుద్దీపితమైన ఉత్సాహస్థాయి వీరరసమనబడుచున్నది. అది

ప్రసన్నవదనముఖకాంతి మొదలయినవానిచే భావింపదగినది. ఔత్సుక్యము, చింత, హర్ష
ము మొదలయిన సహకారులచే పోషింపబడును. ఆవీరరసము యుద్ధవీర దానవీర ద
యావీర రసములని ముత్తెఱగులౌను. ... ... *

యుద్ధవీరరసలక్షణం.

శ్లో॥ సహాయాన్వేషణం యుద్ధే సమరోచితపాటవం।
భీతాభయప్రదానాద్యా అనుభావాః ప్రకీర్తితాః॥౩౪౦
యుద్ధవీరే హర్షగర్వా మర్షాద్యా వ్యభిచారిణః॥

తా॥ యుద్ధవీరరసమందు యుద్ధమున సహాయమును వెతకుట యుద్ధమునకుచితమైన
పటుత్వము భయపడినవారలకు అభయమిచ్చుట మొదలయిన అనుభావములును, హర్ష
ముగర్వము అమర్షము మొదలయిన వ్యభిచారిభావములును గలవు. *

దయావీరరసలక్షణం.

శ్లో॥ స్వార్థప్రాణవ్యయేనాపి ప్రపన్నత్రాణశీలతా॥౩౪౧
ఆశ్వాసనోక్తయస్థైర్య మిత్యాద్యా విక్రియామతాః॥
దయావీరే మతిధృతి ప్రముఖా వ్యభిచారిణః॥౩౪౨

తా॥ దయావీరరసమందు తనఅర్థము ప్రాణము పోగొట్టుకొనియైనను తన్నుశరణు
జొచ్చినవారలను రక్షించెడి స్వభావము ఓదార్పుపలుకులు స్థిరత్వము ఇవిమొదలయిన
యనుభావములును, మతి ధృతి మొదలైన వ్యభిచారిభావములును గలవు. *

దానవీరరసలక్షణం.

శ్లో॥ స్మితపూర్వాభిభాషిత్వం స్మితపూర్వం చ వీక్షణం। ప్రసాదాద్బహుదా
తృత్వం తద్వాచామనుమోదనం॥౩౪౩॥ గుణాగుణవిచారాద్యా అను
భావాస్సమీరితాః॥ దానవీరే ధృతిర్హర్ష ఇత్యాద్యా వ్యభిచారిణః॥౩౪౪

తా॥ దానవీరరసమందు మందస్మితపూర్వకమైన పలుకు స్మితపూర్వకమయిన చూ
పు దయచేసి విశేషముగ ఇచ్చుట వారిపలుకులను అనుమోదించుట గుణాగుణవిచార
ము మొదలైన అనుభావములును, ధృతియు హర్షము ఇవిమొదలైన వ్యభిచారిభావములు
ను గలవు.

కరుణరసలక్షణం.

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। పదస్వాస్వాద్యతాం నీ
తః శోకః కరుణ ఈరితః॥౩౪౫॥ ఇష్టనాశోర్థనాశశ్చ బాంధవేష్టజన
క్షయః। వధో బంధో చ దారిద్ర్యం పదభ్రంశః పరాభవః॥౩౪౬॥ దై
వోపహతిధిక్కారా వ్యాధిశ్శాపోవశంసనం। ఇత్యాద్యాలంబనం దృ
ష్ట మనుభూతం శ్రుతం చ వా॥ ౩౪౭॥ యస్యచోద్దీపకం ఖ్యేయం ఆలంబ
నగుణాశ్రయం। కేశవాసోంగసంస్కార వైధుర్యం సస్త్రగాత్రతా॥
౩౪౮॥ రక్తాశోముఖరాగశ్చ సబాష్పా మంథరాచదృక్। భూపాతో
ముఖవైవర్ణ్యం బాహుపాతో వికత్థనం॥ ౩౪౯॥ నిశ్వాసోహ స్తతాడా

రోదనం నిశ్వాసోచ్ఛ్వాసదీర్ఘతా । ఉరస్తాడనముఖస్యాపి శోషప్రలపనం తథా ॥ ౩౪౭ ॥ హాహాకారస్తథాక్రందో విలాపః పరిదేవనం । స్తంభాదయశ్చ భావాస్స్యుః భవేయురనుభావకాః ॥ ౩౪౮ ॥ నిర్వేదో దైన్యమాలస్యం ఉన్మాదవ్యాధిసుప్తయః । నిద్రా మోహశ్శ్రమో గ్లానిశ్చింతా స్మృతిరపస్మృతిః ॥ ౩౪౯ ॥ విషాదో జాడ్యమౌత్సుక్యం శంకా మరణమేవ చ । ఏతేఽన్యే చాత్ర సంచారిణస్స్మృతాః ॥ ౩౫౦ ॥ ఉత్తమాధమమధ్యేషు యథాయోగం భవంత్యమీ ॥ ... *

తా॥ విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావములచేత సహృదయులకు ఆస్వాద్యత్వమును పొందింపఁబడిన శోకస్థాయి కరుణరసమనఁబడును. ఇందు ధర్మనాశము, అర్థనాశము, ఇష్టజనవియోగము, వధము, తూఁకు వేయుట, దారిద్ర్యము, పదభ్రంశము, అవమానము, దైవోపహతి, కారాగారము, వ్యాధి, శాపము, చెప్పుట, ఇవి మొదలయినవి చూడఁబడినను అనుభవింపఁబడినను వినఁబడినను ఆలంబనవిభావములగును. ఉద్దీపనవిభావములు శవాసనాదులు, మొదలయినవి. వెంట్రుకలు వస్త్రములు దేహము ఇవి వికారమును పొందుట దేహము నల్లబారుట ఏడ్చినముఖకాంతి కన్నీరు గలచూపు ఈ ఉద్దీపనములు. నిట్టూర్పు ముఖవైవర్ణ్యము చేతులు వ్రేల వేయుట అధికశ్వాసము చేతులను తలలో పెట్టుకొనుట నిట్టూర్పు విడుచుట రొమ్ము-తల-ముఖము-మొదలగువానిని బాదుకొనుట నేలలో పొరలుట హాహాకారము రోదనము విలాపము పరిదేవనము ఈ అనుభావములును, స్తంభప్రళయాదిసాత్త్వికభావములును, నిర్వేదము దైన్యము ఆలస్యము ఉన్మాదము వ్యాధి సుప్తి నిద్ర మోహము శ్రమము గ్లాని చింత స్మృతి అపస్మారము విషాదము జాడ్యము ఔత్సుక్యము శంక మరణము ఈ వ్యభిచారిభావములును, గలవు ఈ భావములు ఉత్తమమధ్యమాధమపాత్రములందు యథోచితముగ గలుగును. *

అద్భుతరసలక్షణం

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః ॥ ౩౫౧ ॥ ప్రాప్తస్వదస్యాస్వాద్యత్వం విస్మయోఽద్భుతతాం వ్రజేత్ । దుష్ప్రాప్యవస్తునః ప్రాప్తిః కర్మణా చాప్యతిమానుషం ॥ ౩౫౨ ॥ మరీచికాగంధర్వనగరాద్యవలోకనం । మాయేంద్రజాలనృత్తాది యస్య చాలంబనం మతం ॥ ౩౫౩ ॥ ప్రసన్నముఖరాగోఽక్షివిస్తారోఽనిర్నిమేషతా । శిరఃకపోలచలనం సాత్త్వికాశ్చానుభావకాః ॥ ౩౫౪ ॥ వితర్కచాపలావేగహర్షాద్యా వ్యభిచారిణః ॥

తా॥ విభావానుభావసాత్త్వికభావవ్యభిచారిభావములచే సభవారికి ఆస్వాద్యత్వమును పొందియుండు విస్మయస్థాయి అద్భుతరసమౌను. ఈ అద్భుతరసమునకు దుష్ప్రాప్యమైనవస్తువులప్రాప్తి, మనుష్యులకు అశక్యమైనపనులను జేయుట, కాంతిచే నిర్ణయింపఁదగిన గంధర్వనగరాదుల జూచుట, మాయ, ఇంద్రజాలవిద్య, నృత్యము మొదలయినవి ఆలంబనములు. అందు ప్రసన్నమైనముఖరాగము నేత్రవిస్తారము రెప్పపాటు లేకయుం

కుట, తల కపోలప్రదేశము వీనిని కదలించుట ఈ అనుభావములును స్తంభాదిసాత్త్వికానుభావములును, వితర్కము, చాపలము, ఆవేగము, హర్షము, మొదలయిన వ్యభిచారిభావములును గలవు ... ... *

హాస్యరసలక్షణం

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః ॥౩౫౮॥ నీతస్సదస్యరస్యత్వం హాసో హాస్య ఇతీరితః । అసౌ వికృతవేషోక్తిమత్తాద్యాలంబనాశ్రయః ॥౩౫౯॥ మల్లయుద్ధాహతికమణ నిర్లజ్జత్వాదితద్గుణైః । మృగపక్షిమనుష్యాణాం స్వరానుకరణైస్తథా ॥౩౬౦॥ వేదశాస్త్రకలావిద్యాదేశభాషాదికస్య చ । విడంబనైరసంబద్ధాసత్ప్రలాపైశ్చ దూషణైః ॥౩౬౧॥ పరక్రియానుకరణ వాగాద్యైరపి చేష్టితైః । తట్సైః ... ఉద్దీపితస్తతః ॥౩౬౨॥ ఓష్ఠనాసాకపోలాస్యస్పందనైర్దంతనిర్గమైః । అనుమోదసముద్భూతైస్సాధుసాధ్వితిభాషితైః ॥౩౬౩॥ స్తంభప్రళయవర్జైశ్చ సాత్త్వికైరనుభావితః । ఔత్సుక్యచాపలవ్రీడాహర్షస్మృతిమదశ్రమైః ॥౩౬౪॥ మతిగర్వావబోధైశ్చ విస్మయేన చ పోషితః । సోయం స్మితాదిభేదేన షడ్విధః పరికథ్యతే ॥౩౬౫॥ *

తా॥ విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావములచే సదస్యాస్వాద్యత్వమును బొందింపబడిన హాసస్థాయి హాస్యరసమనబడును. ఈరసము వికటవేషులు ఉన్మత్తులు మదించినవారు మొదలయినవారలను ఆశ్రయించినదై మల్లయుద్ధము ఆహతము చేయుట సిగ్గుమానుట మొదలయినవాని గుణములచేతను మృగపక్షిమనుష్యుల స్వరములయొక్క అనుకరణములచేతను, వేదములు శాస్త్రములు కలలు విద్యలు దేశభాషలు మొదలగు వానియనుకరణములచేతను, సందర్భములేనిమాటలచేతను, సత్ప్రలాపములచేతను, దూషణములచేతను, పరక్రియలను వెక్కిరించుట పలుకు మొదలయినవానిని వెక్కిరించుట మొదలయిన చేష్టలచేతను, దానిననుసరించిన ... చేతను, బాగుగ ఉద్దీపితమై పెదవులు ముక్కు చెక్కిళ్లు ముఖము వీనిని కదలించుటచేతను, దంతనిర్గమములచేతను, సంతోషముచే గలిగిన లెస్స లెస్స అను పలుకులచేతను, స్తంభప్రళయములను వర్జించి రోమాంచాదిసాత్త్వికానుభావములచేతను, భావింపబడినదై ఔత్సుక్యము, చాపలము, వ్రీడ, హర్షము, స్మృతి, మదము, శ్రమము, మతి, గర్వము, అవబోధము, విస్మయము, వీనిచేత పోషింపబడినదై ఆహాస్యరసము స్మితాదిభేదములచే ఆఱువిధములౌనని చెప్పబడుచున్నది. ... ... *

స్మితాదీన్ నిరూపయతి.

శ్లో॥ స్మితమథహసితం విహసితముపహసితం చాపహసితం చ।
అతిహసితం షడ్భేదాస్స్యుస్తేషూత్తమమధ్యమాధమప్రకృతౌ ॥౩౬౬॥

తా॥ స్మితము హసితము, విహసితము, ఉపహసితము, అపహసితము, అతిహసితము, అనునట్టి ఆఱును ఉత్తమమధ్యమాధమప్రకృతులయందు ఒక్కొకనికి రెండు రెండు వంతున కలుగును

స్మితలక్షణం- ౧.

శ్లో॥ ఈషద్వికసితైర్గండైః కటాక్షైస్సౌష్ఠవాన్వితైః।
అలక్షితద్విజాళీకం స్మితమిత్యభిధీయతే॥ ౩౬౭

తా॥ కడకంటిచూపులచేవ్యక్తమైనసౌష్ఠవముతోను కొంచెము వికాసమును బొందిన చెక్కిళ్లతోను గూడి తెలియబడని దంతపంక్తులు గలదిగాను ఉండునట్టి ఉత్తములకు కలుగును. ఇది స్మితమనబడును. ... ... *

హసితలక్షణం- ౨.

శ్లో॥ ఉత్ఫుల్లాననసేత్రంతు గండైర్వికసితైస్తథా।
కించిల్లక్షితదంతంచ హసితం తద్విధీయతే॥ ౩౬౮

తా॥ వికసితమైనగండప్రదేశములతో గూడి వికాసమునుబొందిన ముఖనేత్రములు గలదిగాను కొంచెము మాత్రమే కనబడు దంతములను గలదిగాను ఉండునది హసితమనబడును.

విహసితలక్షణం- ౩.

శ్లో॥ ఆకుంచితాక్షిగండం యత్ సస్వరం మధురం తథా।
కాలాగతం సాస్యరాగం తద్వై విహసితం భవేత్॥ ౩౬౯

తా॥ వంచబడినచూపును చెక్కిళ్లను గలదిగాను, మధురముగాను, ఆసమయమందు వచ్చినదిగాను, ముఖవిలాసముతో గూడినదిగాను ఉండునట్టి విహసితమనబడును *

ఉపహసితలక్షణం- ౪.

శ్లో॥ ఉత్ఫుల్లనాసికం యత్తు జిహ్మదృష్టినిరీక్షణం।
ఆకుంచితాంసకశిరః తచ్చోపహసితం భవేత్॥ ౩౭౦

తా॥ వికసించిన ముక్కు గలిగినదై నాలుకయందు కంటిచూపు గలదై వంచబడిన భుజములు శిరస్సును గలదిగా నున్నట్టి ఉపహసితమనబడును. ... *

అపహసితలక్షణం- ౫.

శ్లో॥ సస్వానహసితం యత్తు సాశ్రునేత్రం తథైవచ।
నిష్కంపితాంసకశిర స్తచ్చాపహసితం భవేత్॥ ౩౭౧

తా॥ ధ్వని గలిగి కన్నులనీళ్లతో గూడి భుజశిరస్సులు తలయును గదలక నవ్వెడునట్టి అపహసితమనబడును. ... ... *

అతిహసితలక్షణం- ౬.

శ్లో॥ సస్వరం సాశ్రునేత్రంచ విక్రుష్టస్వనముద్ధతం।
కరోపగూఢపార్శ్వం యత్ తచ్చాతిహసితం భవేత్॥ ౩౭౨

తా॥ స్వరముతో గూడినదిగాను, నేత్రమందు కన్నీరుగలదిగాను, అధికధ్వని గలదిగాను, గొప్పదిగాను, ప్రక్కలు పిసికికొనునదిగాను ఉండునట్టి అతిహసితమనబడును *

భయానకరసలక్షణం

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతస్సదస్యరస్యత్వం భయమేవభయానకః॥ ౩౨౩॥ రక్షఃపిశాచభల్లూకవ్యాఘ్రవ్యాళాదిదర్శనం। శూన్యారణ్యగృహారామశ్మశానాదిప్రవేశనం॥ ౩౨౪॥ ఘూత్కారశ్చనృపద్రోహో వికృతోగ్రస్వనా అపి। అస్యాలంబనముద్దీప్త్యై భవేయుస్స్వేదవేపథూ॥ ౩౨౫॥ ముఖశోషస్తాలుకంపస్స్యశోకః పార్శ్వావలోకనం। శ్యామాభో ముఖరాగశ్చ నిష్క్రాంతభ్రాంతతారకాః॥ ౩౨౬॥ ప్రణామః కాందిశీకత్వం మంగుః త్రాణపర్వణం। సహాయాన్వేషణాదిస్స్యాదాంగికైర్వాచికైస్తథా॥ ౩౨౭॥ శరణం భవమేయుష్మద్దాసోహం రక్షరక్షమాం। అభయం దేహిమే తాతేత్యాదిరస్య స్యసాత్త్వికాః॥ ౩౨౮॥ సర్వేనుభావకాయస్య త్రాసావేగౌ శ్రమోమృతి ర్విషాద శ్చాపలం మోహశ్చింతా జాడ్యమపస్మృతిః॥ ౩౨౯॥ ఏతేసంచారిణః ప్రోక్తా భరతాగమవేదిభిః॥ ... ... *

తా॥ విభావానుభావవ్యభిచారిసాత్త్వికభావములచేసదస్య రస్యత్వమును బొందినదై యుండు భయస్థాయిభయానకరసమగును ఈరసమునకు రాక్షసుడు - పిశాచము- భల్లూకము- వ్యాఘ్రము-పాము మొదలైనవానిని జూచుట, శూన్యమైనఅడవి- ఇల్లు-తోట-శ్మశానము మొదలయినవానియందు ప్రవేశించుట, గూబ- దొంగ- రాజద్రోహము-వికారముగను ఉగ్రముగను ఉండుస్వరము మొదలయినవి ఆలంబనములగును. ముఖము పెదవులు చెక్కిళ్లు వీనికంపము, [illegible] ప్రక్కలను జూచుట, ముఖమునల్లనౌట, నల్లగ్రుడ్లుచుట్టుట, ఒక్కప్రక్కకుపోవుట, దండముపెట్టుట, పారిపోవుట. వ్రేళ్లకవచమునుకజచుకొనుట, ఆంగికములచే వాచికములచేసహాయమును వెతకుట మొదలయినవి, నీకు నేదాసుడు నిన్నుశరణుపొందినాను నన్నుకాపాడుకాపాడు అభయమియ్యవలయును అనుట ఇవిమొదలయిన అనుభావములును, అన్నిసాత్త్వికభావములును, త్రాసము- ఆవేగము-శ్రమము-మృతి-విషాదము-చాపలము- మోహము-చింతయు-జాడ్యము-అపస్మారము-ఈసంచారిభావములును,గలవు. *

బీభత్సరసలక్షణం.

శ్లో॥ విభావాద్యైస్సదస్యానాం ప్రాపితోరస్యతామసౌ॥ ౩౩౦॥ జుగుప్సాస్థాయికస్తజ్జ్ఞైర్బీభత్సఇతికథ్యతే। రక్తమాంసవసాస్థ్యాది చ్ఛర్దిలాలాద్యుపాశ్రయః॥ ౩౩౧॥ అనుభావైః పరావృత్తి ముఖవ్యాకూణనాదిభిః। శ్యామేనముఖరాగేణ సాత్త్వికైః పులకాదిభిః॥ ౩౩౨॥ నిర్వేదశంకాపస్మార విషాదజడతాదిభిః దీనతామోహశోకైశ్చ సహితోవ్యభిచారిభిః॥ ౩౩౩॥ సపునర్ద్వివిధః క్షోభీచోద్వేగీతిచకథ్యతే। రక్తమాంసాదిభిః క్షోభీ ఛర్దిలాలాదిభిఃపరః॥ ౩౩౪॥ ... *

తా॥ విభావము మొదలైనభావములచే సభవారికి ఆస్వాద్యత్వమును బొందింపబడినదియు జుగుప్సాస్థాయియునైనది భీభత్సరసమనబడును. ఈభీభత్సరసము రక్తము-మాంసము-పులినీరు-ఎముకలు మొదలయినవియు, వాంతి-జొల్లు మొదలయినవియు, ఆశ్రయముగాగలది. వెనకకుతిరుగుట-ముఖము దృష్టియు వంకబోవుట మొదలయినవి-నల్లనిముఖము కాంతి-ఈఅనుభావములతోను, పులకము మొదలయినసాత్త్వికానుభావములతోను, నిర్వేదము-శంక-అపస్మారము-విషాదము-జాడ్యము-దైన్యము- మోహము-శోకము మొదలయినవ్యభిచారిభావములతోను, గూడియుండును ఇది క్షోభభీభత్సమనియు, ఉద్వేగిభీభత్సమనియు, ఇరుదెఱగులౌను రక్తమాంసాదులచేగలుగునది క్షోభభీభత్సము భస్త్రికాదులచేగలుగునది ఉద్వేగిభీభత్సము.

రౌద్రరసలక్షణం

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతస్సదస్యాస్వాద్యత్వం క్రోధో రౌద్రః ప్రకీర్తితః ॥ ౧౬౫ ॥ ఆతతాయీ చ పిశునః పాతకాద్యభియోజకః। క్షేపావమానాద్యాక్రోశ వధబంధాదిఘాతకృత్ ॥ ౧౬౬ ॥ ద్రోహా స్యాద్ద్రోహకారీ చ తస్యాలంబనమిష్యతే। దార్ఢ్యనిర్భయతాగర్వ సౌద్ధత్యాదియుతైర్గుణైః ॥ ౧౬౭ ॥ కో భవాన్ కిం కరోషి త్వమిత్యాద్యాః పరుషోక్తయః। ద్వేషవాక్యశిరఃకంప హాసవక్రేక్షణాదయః ॥ ౧౬౮ ॥ దష్టోష్ఠతా చ భృకుటీ రక్తోద్వృత్తా చ తారకా। భూతాడనభుజాస్ఫాల చపేటాముష్టితాడనం ॥ ౧౬౯ ॥ కపోలస్ఫురణం రక్త ముఖరాగో వధోద్యమః। ఛేదనాకర్షణాఘాత ఛేదసంపుటమోచనం ॥ ౧౭౦ ॥ భాషణం దండశస్త్రాస్త్ర గ్రహణం చాభిధావనం। మారణాశ్రువికష్టాస్య స్వానాన్యత్యభిధావనం ॥ ౧౭౧ ॥ అంహః పశ్య పశో ద్రోహిన్ తిష్ఠ తిష్ఠ క్వ ధావసి। ఉత్పాటయామి మూర్ధానం కుర్వే వక్షోవిదారణం ॥ ౧౭౨ ॥ ఉన్మూలయామి రదనాన్ గాత్రం సంచూర్ణయామి చ। ఇత్యాదివాచికం చైవ భయవర్జమసాత్త్వికం ॥ ౧౭౩ ॥ యస్యానుభావతాం యాంతి యస్యామర్షో మదస్మృతీ। ఔత్సుక్యావేగమోహాశ్చ గర్వాసూయాచాపలోగ్రతాః ॥ ౧౭౪ ॥ ఉన్మాదోత్సాహబోధాశ్చ భవేయుర్వ్యభిచారిణః ॥

తా॥ విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావములచే సదస్యాస్వాద్యత్వమును బొందింపబడిన క్రోధస్థాయి రౌద్రరసమని చెప్పబడును ఆతతాయియు, కొండెము జెప్పువాడు, పాపము మొదలయినవానిని జేయుమనువాడు, క్షేపము అవమానము మొదలయిన ఆక్రోశమును-బంధనము వధము మొదలయినహింసను జేయువాడు, ద్రోహము జేయువాడును, దీనికి ఆలంబనములు. దార్ఢ్యము-భయము లేకయుండుట-గర్వము-ఔద్ధత్యము మొదలైనగుణములును, ఎవడురా నీవు ఏమిచేయుచున్నావురా అనునవి మొదలయిన క్రూరవాక్యములును, విరోధపుపలుకులు-తలయూచుట-నవ్వుట- వంకరగజూచుట మొ

దరైనవియు, పెదవి కొఱుకుట, కనుబొమలవంకర, గ్రుడ్లు ఎఱ్ఱనై గిరగిర తిరుగుట, నేల
కొట్టుట, భుజాస్ఫాలనము జేయుట, చేయితట్టుట, గుద్దులిడుట, చెక్కిళ్లు అదరుట, ఎ
ఱ్ఱనిముఖకాంతి, చంపెదుయత్నము, భేదించుట, ఈడ్చుట, కొట్టుట, నఱుకుట, వ
స్త్రమును వదలించుట, మాటలాడుట, దండశస్త్రికలను గ్రహించుట, పరుగులిడుట,
చంపుట, కన్నీరిడుట, నెత్తురు త్రాగుట, మిక్కిలి తేజము, ఓరి పాపీ-మనుష్యపశువా
ద్రోహి-నిలువు నిలువు-ఎచటికి వోయెదవు-నీతల వగులగొట్టెదను- డొక్క చీల్చెదను- ద-
తములు రాలగొట్టెదను - దేహము నలియగొట్టెదను - ఇవి మొదలైన పలుకులును, భయ
ము లేకయుండుట, సత్వము లేకయుండుట, అనుభావములౌను. అమర్షము, మదము,
స్మృతి, ఔత్సుక్యావేగములు, మోహము, గర్వము, ఈర్ష్య, చాపలము, ఉగ్రత, ఈసం
చారిభావములును గలవు ... ... *

రసాద్రసోత్పత్తిర్యథా,

శ్లో॥ హాస్యోభవతి శృంగారాత్ కరుణో రౌద్రకర్మణః॥ ౩౯౫
అద్భుతశ్చ తథా వీరా ద్బీభత్సాచ్చ భయానకః॥

తా॥ శృంగారరసమువలన హాస్యరసము గలుగుచున్నది రౌద్రరసమువలన కరుణర
సముగలుగుచున్నది. వీరరసమువలన అద్భుతరసము గలుగుచున్నది బీభత్సమువలన
భయానకరసముగలుగుచున్నది ... ... *

రసానాం విరోధో యథా

శ్లో॥ ఉభౌ శృంగారబీభత్సౌ మిథో వీరభయానకౌ॥ ౩౯౬
రౌద్రాద్భుతౌ తథా హాస్యకరుణౌ ప్రకృతిద్విషౌ॥

తా॥ శృంగారరసమును బీభత్సరసమును పరస్పరము విరోధులు వీరరసమును భ
యానకరసమును విరోధులు. రౌద్రరసమును అద్భుతరసమును విరోధులు. హాస్యరస
మును కరుణరసమును విరోధులు. ... ... *

శ్లో॥ రసాః కార్యవశాత్సర్వే మిళంత్యేవ పరస్పరం॥ ౩౯౭
ప్రథమం యో రసః ఖ్యాతః స ప్రధానో భవిష్యతి॥

తా॥ అన్నిరసములును కార్యవశమువలన చేరుచున్నవి. వానిలో మొదట ఏ రసము చె
ప్పబడుచున్నదో అది ప్రధానరసమనబడును. ... ... *

శ్లో॥ ముఖ్యే రసేపి తేంగత్వం ప్రాప్నువంతి కదాచన॥ ౩౯౮

తా॥ రసములలో ముఖ్యమైనరసమందు తదితరరసములు ఒకానొకసమయమం
దు అంగత్వమును బొందుచున్నవి. ... ... *

శ్లో॥ సంచారిణాం రసానామ ప్యానుకూల్యమిహోచ్యతే।

తా॥ ఆరసములకును ౩౩ వ్యభిచారిభావములకును పరస్పరానుకూల్యము చెప్పబడు
చున్నది. ... ... *

౧ శృంగారవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ సర్వేభావాః ప్రయోక్తవ్యాః శృంగారే వ్యభిచారిణః॥ ౩౯౯

తా॥ శృంగారరసమందు ౩౩ వ్యభిచారిభావములును ప్రయోగింపదగినవి.

౨ - వీరవ్యభిచారిణామానుకూల్యం

శ్లో॥ అమర్షశ్చవిబోధశ్చ వితర్కోథమతిర్ధృతిః।
క్రోధాసూయామోహసంహర్షా ఆవేగశ్చాపిహర్షణం॥ ౪౦౦
గర్వోమదస్తథోగ్రత్వం భావావీరేభవంత్యమీ॥

తా॥ వీరరసమందు అమర్షము, విబోధము, వితర్కము, మతి, ధృతి, క్రోధము, అసూయ, సంమోహము, ఆవేగము, హర్షము, గర్వము, మదము, ఉగ్రత్వము, ఇవి గలుగును ※

౩ - కరుణవ్యభిచారిణామానుకూల్యం

శ్లో॥ దైన్యంచింతాతథాగ్లాని ర్నిర్వేదోజడతాస్మృతిః॥ ౪౦౧
వ్యాధిశ్చకరుణేప్రోక్తా భావాభావవిశారదైః॥

తా॥ కరుణరసమందు దైన్యము, చింత, గ్లాని, నిర్వేదము, జాడ్యము, స్మృతి, వ్యాధి ఈ వ్యభిచారములు గలుగును. ... ... ※

౪ - అద్భుతవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ ఆవేగోజడతామోహో హర్షణంవిస్మయస్మృతిః॥ ౪౦౨
ఇతిభావాః ప్రయోక్తవ్యా రసజ్ఞైరద్భుతేరసే॥

తా॥ ఆవేగము, జాడ్యము, మోహము, హర్షము, విస్మయము, స్మృతి, ఈ భావములు అద్భుతరసమందు గలుగును ... ... ※

౫ - హాస్యవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ శ్రమశ్చాపలతానిద్రా స్వప్నోగ్లాని స్తథైవచ॥ ౪౦౩
శంకాసూయావహిత్థాచహాస్యేభావాభవంత్యమీ॥

తా॥ శ్రమము, చాపలము, నిద్ర, స్వప్నము, గ్లాని, శంక, అసూయ, అవహిత్థ, ఈ వ్యభిచారిభావములు హాస్యరసమందు గలుగును. ... ※

౬ - భయానకవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ సంత్రాసోమరణందైన్యం గ్లానిశ్చైవభయానకే॥ ౪౦౪

తా॥ సంత్రాసము, మరణము, దైన్యము, గ్లాని, ఇవి భయానకరసమందు గలుగును.

౭ - బీభత్సవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ అపస్మారోవిషాదశ్చ భయంరోగోమృతిర్మదః।
ఉత్సాహశ్చేతివిజ్ఞేయా బీభత్సేవ్యభిచారిణః॥ ౪౦౫

తా॥ అపస్మారము, విషాదము, భయము, రోగము, మృతి, మదము, ఉత్సాహము, ఈ వ్యభిచారిభావములు బీభత్సరసమందు గలుగును ... ... ※

౮- రౌద్రవ్యభిచారిభావానుకూల్యం.


శ్లో॥ హర్షాసూయాతథాగర్వ ఉత్సాహోమదఏవచ।
చాపల్యముగ్రతా చేతి రౌద్రభావాః ప్రకీర్తితాః॥ ౮౦౯

తా॥ హర్షము, అసూయ, గర్వము, ఉత్సాహము, మదము, చాపల్యము, ఉగ్రత్వము, ఈభావములు రౌద్రరసమందుగలుగును. ...

శ్లో॥ రామాదేర్వ్యాదికారణోపజనితః కార్యైః ప్రతీతింగతః
సంపుష్టస్సహకారిభిర్జనయతిస్థాయీసుఖంవాసుఖం।
భావానామనువర్ణనానుకరణైః కావ్యేపినాట్యేపిచ
వ్యక్తాయంతునిరాశ్రయస్సుఖకరస్సైత్యైరసశ్చర్వ్యతే॥ ౮౧౦

తా॥ ఆలంబనభూతనాయికానాయకులమనస్సునకారణముచేగలిగినదై కార్యము లయినఅనుభావములచే జ్ఞానవిషయమునుబొంది సహకారులవ్యభిచారిభావములచే పోషింపబడినస్థాయి సంభోగశృంగారమునందు సుఖమును విప్రలంభశృంగారమందుదుఃఖమును గలుగజేసి భావములఅనువర్ణనానుకరణములచే కావ్యమందును నాట్యమందును వ్యక్తమై నిరాశ్రయమై సుఖకరమైనరసము రసికులచేనాస్వాదింపబడుచున్నది.

ఇతిభరతరసప్రకరణంసంపూర్ణం.



శ్రీరస్తు.

రాజవిద్వాంసకవి

సభాపతయ్యగారిచే రచియింపఁబడిన

రాధాగోపాలాదివిషయములగు శృంగారరసప్రధానములైన

పదములు

ఇవి

సి. - మా. - వేంకటాచార్యులవారిచే

సంగ్రహింపఁబడి ఆంధ్రవ్యాఖ్యారూపమును

నాయికానాయకాదిలక్షణములతోను

రసమంజరి ఉదాహరణ శ్లోకములతోను

ఆ.స. కృష్ణమాచార్యులవారి

శ్రీవాణీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

చెన్నపురి.

౧౮౮౪ సం. మార్చి నెల.

ప్రకటనము.

ఈపదములు రాజమన్నారుగుడిలో భరతశాస్త్రమునందు నతిప్రవీణులైయుండిన నటనపతయ్యగారిచే గోపాలనామాంకితములుగాను శృంగారరసప్రధానములుగాను రచియింపబడినవి॥ శ్లో॥ ప్రపంచాధికదేవ్యాదీన్ సర్వాన్నామాంకితాయవి। సావాదేవఘనాశే యానిపుణ్యాని గానమాత్రేయా॥ అనునట్లు ఇవి భాగవత్పరములుగను న్వయించుకొనను॥ శ్లో॥ రసేషుశృంగారసంప్రధానంహరేరభీష్టానమిసంస ఖాదిః॥ అనునట్లు భాగవత్ప్రీతికరమైనశృంగారరసాలంబనము మొదలయినవానే విషయములను తెలుపుచున్నవిగనుక నుపండితపామరరంజకములయియుండును. మరియుధర్మార్థకామమోక్షములనెడు చతుర్విధపురుషార్థప్రదములుగానుండును. అనికలంబిభావశ్లోతములకనుయితముగనుదపదమునట్లు ముందుఉపోద్ఘాతమును - అవలరాగము తాళము, పదము నాయిక, నాయకుడు సంచారిభావము, అలంకారమును ఒకటిరెండిటికొకటిక్రమముగాను-కడపటరసమంజరి శ్లోకోదాహరణమును జేర్చి-అతిప్రయాసముచేసు సవరించి ప్రతి అచ్చువేయించి ప్రచురించితిమి. ఇందు వ్రాయబడియుండు లక్షణములు భరతరసప్రకరణములోనిశ్లోకములకు తెనుగుతాత్పర్యముగానేరు కాదు. అలంకారలక్షణము కునుతెలుపునప్పుడు చంద్రాలోకములోనిశ్లోకములను తెనుగుమాటలుగామార్చివ్రాసియున్నాము - ఈలక్షణములు మంచిసంస్కృతమునందు చూడవలెనన్న భరతరసప్రకరణమును చంద్రాలోకమును చూడవలయును-క్షేత్రయగారిపదములు మొదలయినవానిలో లక్షణోక్తములయినకొన్నిపదములను సంగ్రహించియుంచవలెలక్షణములతోడ తూర్పుముద్రింపవలయునన్నంచియున్నాము.

గ్రంథసంకేతాక్షరములవానివివరణము.

ప-	పల్లవి
అ-	అనుపల్లవి
ల-	లక్షణము
ర-	రసమంజరి
శ్లో—	శ్లోకము
చూ	చూడవలసినది

చూ-అనుసంకేతాక్షరమునకు ముందుండు ౧- ఇత్యాదిసంఖ్యలు పదసంఖ్యను తెలుపును - పదములోని సంఖ్యలుచరణసంఖ్యను తెలుపును-

విషయవివరణపట్టిక

క్షేత్రయ భావప్రధానములయినపదములు మొదలగువానిని అభ్యసించి తెలిసికొనువారికిని విని యానందించువారికిని ఆయావిషయములు చక్కగ తెలియవలయుట అత్యావశ్యకము కనుక అట్టివారికి మిక్కిలియుపయోగమగునట్లు ఈదిగువ కనబరచినచొప్పున విషయవివరణము నెరుగవలయును.

ఉపోద్ఘాతము	రాగము	తాళము	పదము	నాయిక	నాయకుడు	రసము	సంచారిభావము	అలంకారము	పదమునకు ఉదాహరణరూపమైన రసమంజరీశ్లోకము.
పలికిరి గోపాలు. ఇత్యాదిగ ప్రియుడొకనాయికయొక్క గుణకథనశ్రవణాదులయందు ఆసక్తికలిగి యుండుట తెలిసి వారి ప్రీతిని మిక్కిలి కోరినదై ఆనాయికయొక్క భర్త [illegible] తో చెప్పుచున్నది.	[illegible]	ఝంప.	చిట్టిబాలా [illegible] ఈడేవరు ఘనసంపదిచ్చి [illegible]	స్వీయ	పతి.	శృంగారము.	ధృతి.	స్వాధీనపతికము	గతాగతకుతూహలం [illegible] గౌరవాంగావధి [illegible] ప్రియతమస్య [illegible] స్మృతి [illegible] ద్రష్టుం [illegible]

ఈ సంగ్రహంబులో [illegible] విషయములన్నియు [illegible] సంగ్రహముగ నుంచనైనది.

చూడుడు [illegible]

విషయసూచిక.

పాట సంఖ్య.	పేజీ సంఖ్య	పల్లవి.	నాయిక	రసమంజరీశ్లోకాది
౧	౧	...గుణశాలిని.	స్వీయ.	గతాగతకుతూహలం
౨	౨	...వతి.	ముగ్ధ	హాస్తైధృతాపి
౪	౩	...కసిగ్గు...జనసేత.	"	
"	౪	[illegible]	ము- అజ్ఞాతయౌవన	నీరాత్తీర
౫	౫	[illegible]	మధ్య.	స్వాపేప్రియాసన
౬	౬	[illegible]	మ ధీర	లోలాళిపుంజే
౭	౭	[illegible]	" "	జాతస్తేసఖి
"	౮	[illegible]	మ- అధీర.	
౯	౯	[illegible]	మ ధీరాధీర	కాంతానురాగ
౯	౧౦	...తసావధాన	ప్రౌఢ- రతిప్రీతి	సంస్పృశ్య స్తన
౧౦	౧౧	[illegible]	ప్రౌ- ధీర	...తల్పంభజసే
౧౧	౧౨	[illegible]	ప్రౌ- అధీర.	ప్రతిఫలనమవేక్ష్య
"	౧౩	...లెతెగదు	జ్యేష్ఠకనిష్ఠ	...ధైర్య
౧౨	౧౪	[illegible]	పరకీయ	...రేవా
౧౩	౧౫	[illegible]	" "	
౧౪	౧౬	...సినేన్నె	" "	
"	౧౭	[illegible]	ప- వృత్తసురతగోపక	...త్రతి
౧౫	౧౮	...లాగి...హంపెత	ప- వాగ్విదగ్ధ	...విదతర...మాల
౧౬	౧౯	...లదవి	" "	
౧౭	౨౦	[illegible]	ప- క్రియావిదగ్ధ	...స్తాం...భవననాథే
"	౨౧	...మాకేదిరి	ప ముదిత	గోష్ఠే...త్రతి
౧౮	౨౨	[illegible]	ప- లక్షిత	...త్రాతం
౧౯	౨౩	[illegible]	ప- కులట	...తేవా...కణా
"	౨౪	...పజనక	ప- అనుశయాన	సముపాగతవతి
౨౦	౨౫	సాహసంబు	ప- సాహసిక	
"	౨౬	...కన్నకే	ప- కన్య	...చిత్తు...ంచిత
౨౧	౨౭	ఏమి...బో...గాల	సామాన్య	...ప్వాహోంగణ
౨౩	౨౮	ఇటువంటి	" "	
౨౪	౨౯	చక్క...దనము	" "	
"	౩౦	ఇన్ని నేప్పకలి	స్వీ- అన్యసంభోగదు:ఖిత	...ందూతీరగా
౨౫	౩౧	...ఏలరొ...గ	" "	
"	౩౨	[illegible]	స్వీ- ప్రౌ- స్వాధీనపతిక	...స్యాధరపల్లవం
౨౬	౩౩	...పము...రెరా	" " "	
౨౭	౩౪	...కారిదూతు	స్వీ- మ- వాసకసజ్జ	...ఘుతుం

విషయసూచిక.

శుద్ధపత్రిక.

		శుద్ధము	అశుద్ధము
౧	౬	రొంక	యొక్క
౨	౪	జూ	జూచి
౧౦	౨౩	షేసవా	షేపవా
౧౧	౧౭	ఫలమనపేక్ష్య	ఫలనమపేక్ష్య
౧౨	౯	జూచుట,మో	జూచుట,మో
౨౩	౩౦	పపరా	పరో
౨౫	౧౬	యిలకరచు	యిట్లుకరచు
	౪౦	తానటె	తానట్టె
౨౮	౧౪	న కలుగును	సవికలుగును
	౨౮	కపటము	కతికింటోకపటము
౩౧	౧౨	యాతని	యందున
౩౪	౨౦	వేదునీతి	వేదునీపది
	౨౩	నె ౨	నెరిప్ర
	౨౪	న వ	నవ
	౩౧	భూజము	భూతజము
౩౫	౨	ప్రసక్త	ప్రసక్తి
	౩	హాంవి	హాంపి
	౮	జెప చున్నది	జెప్పుచున్నది
	౧౪	వాని	వానిపై
	౧౫	కట్టిబంగారు	కట్టినట్టిబంగారు
	౨౨	జగోపాలు	రాజగోపాలుని
	౨౮	జే ౨	జేప్చె
	౩౦	జూసివే	జూపివే
౩౬	౫	స్వియ	స్వీయ
	౧౨	తపుతేమో	తప్పులేమో
	౨౦	ప్రౌఢ	ప్రౌఢ-కలహాంతరిత
౩౭	౨౫	పదము	పలదెము
౩౮	౩	అన్యా	అనాన్యగం
	౬	ఖండిత	ఖండిత కలహాంతరిత
	౭	ధృష్టడు	శఠుడు
	౭	సచారిభావము	సంచారిభావము
	౧౫	దేకిబాల	దేవకీబాల
	౧౮	ఉప్పొగ	ఉప్పొంగు
	౧౯	తెప్పున	తెప్పన



శ్రీరస్తు

సభాపతయ్యగారి పదములు.

౧.— చెలికత్తె గోపాలునితో అత్యంతప్రీతియుతురాలైన నాయికయొక్క గుణకథనప్రసంగాదులయందు ఆ కావ్యసక్తికలిగియుండుటవలన వారిద్దరిని ఏకీకరింపదలచినదై, ఆ నాయికయొక్క భర్తృశుశ్రూషణము శీలసంరక్షణము మొదలయిన సద్గుణములను నాయకునితో చెప్పుచున్నది.

రాగము యదుకులకాంభోజి. తాళము ఝంప.

పల్లవి॥ ఇట్టిగుణశాలికి నీదేవరు ఘననీల- ఇది నీకు తగు సుశీల.

అనుపల్లవి ॥ అట్టి క్షీరాబ్ధిలో బుట్టిన శ్రీబాల- ఐననిజయొక్క కమల - గోపాల

చరణము॥౧॥ ఇరుగిల్లు పొరుగిల్లు ఇంటి త్రోవ నెరుగునా - ఇంటివాకిట నిలుచునా

పరసతులతో నైనపలుకరించి నవ్వునా - పరాకయింతయు నుల్గునా

పరిహాసముగనీవు పలుకగా నైనను-పలువురికగపడునా

తరుణులకుపురుషుడే దైవమనినమ్మిన- తలపెన్నటికి విడుచునా-ఈబాల ॥ ఇ॥

౨॥ కలనైన నాపదులనకన్నెత్తిచూచునా- గట్టిగామాటాడునా

పాలత్రాగమాతలుపోరుపెట్టినగాని - ఆలవాకిలిదాటునా

చలముచే నితరులుచాల దూరినగాని - శాంతగుణమును విడుచునా

సులభుడైతనరూపుచూచిచొక్కెదనని-మంతగర్వంబొందునా-సుఖసదన ॥ ఇ॥

౩॥ కారగానివార్తలు కోరియాలించునా - గురుభక్తి తా విడచునా

పరులవార్తల నింతపలుక నోరెత్తునా - పాపలేశం బెరుగునా

వెరవకనీయెదుట వేగముగ నడచునా - వరశీలమును మానునా

సరసుడా గోపాలస్వామిని నెన్నసిన - జాడచెలులకుదెలుపునా- ఎప్పుడైన ॥ ఇట్టి॥

నాయికస్వీయ॥లక్షణము॥ సంపత్కాలమందును విపత్కాలమందును శీలము ఆర్జవము మొదలగుసద్గుణములుగలిగి నాయకునివిడువకయున్నట్టి స్త్రీ స్వీయయని చెప్పబడును. అది, ముగ్ధయనియు, మధ్యయనియు, ప్రౌఢయనియు మూడువిధములుగ నుండును.

నాయకుడు పతి॥ లక్షణము ॥ ఏ స్త్రీనిగాని వేదశాస్త్రోక్తముగ పెండ్లాడినవాడు పతి అనబడును

●

సంభోగశృంగారపదములు.

రసము శృంగారము. ॥ లక్షణము ॥ విభావానుభావ వ్యభిచారిసాత్త్విక భావములచే నదనస్వాద్యత్వమును బొందినరతిస్థాయిభావము శృంగార రసమని చెప్పబడును. అరతి స్త్రీపురుషులను నాయికానాయకులను ఆలంబనముగ గలది. రూపము యౌవనము లావణ్యము కులము శీలము మొదలైన నాయికానాయకుల గుణములచేతను, మధురమైన పలుకుల చేతను, సంగీతవిద్య మొదలైనవానిచేతను, భుజవిన్యాసము కటాక్షము హాసము మొదలైన వానిచేతను, చేష్టలచేతను, పుష్పము గంధము వస్త్రము హస్తాభరణము మొదలైన అలంకారములచేతను, చంద్రకిరణాదులైన తటస్థ భావములచేతను, మరల ఉద్దీపితమై, చక్కని చూపు ప్రసన్నముఖరాగము మొదలైన ఆంగికములచేతను, మధురాలాపము గుణకీర్తనము మొదలయిన వాచికములచేతను, స్తంభకంపాదులయిన సాత్త్వికానుభావములచేతను ప్రకాశితమై, ఔత్సుక్యము చింత హర్షము మొదలయిన సహకారులచేతను పోషింపబడిన అరతియే భావములచే రంజితమై, రసికులచే ఆస్వాద్యమానమై, శృంగారరసమనుపేరు ను పొందుచున్నది.

సంచారిభావము ధృతి ॥ లక్షణము ॥ మోక్షవిషయిక జ్ఞానము శాస్త్రజ్ఞానము గురుభక్తి నానావిషయములసిద్ధి సిగ్గు మొదలయినవానిచేతమనస్సునకు ఇచ్ఛలేకయుండుట ధృతి యనబడును ఇందు లభించినదానిని అనుభవించుట, పొందబడనివిషయములు కదచిన విషయములు నష్టవిషయములు వీనికిగా మనస్సున చింతలేకయుండుట మొదలయినవి కలుగును.

అలంకారము వ్యస్తతాద్రూప్యరూపకము ॥ లక్షణము ॥ అభేదములైన ఉపమానోపమేయములకు తాద్రూప్యరంజకము రూపకము. అది ఆధికతాద్రూప్యము న్యూనతాద్రూప్యము అనుభయతాద్రూప్యము అని మూడు తెరగులు గలది. క్షీరాబ్ధిలో పుట్టనిదిబాల అయిన నీకకమల యనుచోట క్షీరాబ్ధిలో పుట్టనిది న్యూనము.

ఇందుకు రసమంజరియుదాహరణము ॥ శ్లో ॥ గతాగతకుతూహలం నయనయోరపాంగావధిస్మితం కులనతభ్రువామధర ఏవ విశ్రామ్యతి। వచః ప్రియతమశ్రుతేరతిథిరేవ కోపక్రమః కదాచిదపి చేత్తదా మనసి కేవలం మజ్జతి॥

